ఈనాడు

విజయవాడ 2-11-2025 ఆదివారం సిటీ సంపుటి 52 . సంచిక 82

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru


#HarGharKisna
kisna.com
SHOWROOM 121 ST EXCLUSIVE
KISNA
DIAMOND & GOLD JEWELLERY
BY HARI KRISHNA GROUP
ఎక్స్‌క్లూజివ్ షోరూం
గొప్ప శుభారంభం
ఈ రోజు
కరీంనగర్
UPTO 75% తగ్గింపు*
వజ్రాల ఆభరణాల తయారీ ఛార్జీలపై
UPTO 25% తగ్గింపు*
బంగారు ఆభరణాల తయారీ ఛార్జీలపై
90%* బైబ్యాక్ | 95%* ఎక్స్చేంజ్
వజ్రాల నగలపై తయారీ ఛార్జీలతో సహా
LUCKY DRAW
షాప్ అండ్ విన్
1000+ స్కూటర్లు మరియు 200+ కార్లు గెలుచుకునే స్వర్ణావకాశం!
KISNA
KISNA షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తోంది.
Blood Donation Drive
Karimnagar - 3-7-11/D, Gourishetty Complex, Jagithyal Road, Vavilalapally | 91215 99909
Our Existing Exclusive Showrooms: Telangana, Hyderabad - Sarath City Mall | Inorbit Mall - Cyberabad | Somajiguda | A. S. Rao Nagar |
Andhra Pradesh - Srikakulam | Visakhapatnam - Gajuwaka, Sampath Vinayaka Road | Vijayawada |
Upcoming Showrooms: Telangana, Hyderabad - Himayatnagar, Kukatpally | Andhra Pradesh - Guntur | Visakhapatnam - Inorbit Mall | Madhurawada
ICICI Bank 5% Instant Discount* on Credit & Debit Cards
KISNA is now available at 120+ Exclusive Showrooms and more than 1,500 Shop-In-Shop locations across India.
SCAN HERE

ఈనాడు

విజయవాడ 2-11-2025 ఆదివారం సిటీ సంపుటి 52 . సంచిక 82

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

గుడిమెట్లపై గుండె ఘోష

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట

9 మంది మృతి.. 25 మందికి తీవ్ర గాయాలు



కుమారుడు నిఖిల్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి అనసూయ

- మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, బాలుడు
- కార్తిక ఏకాదశి సందర్భంగా 15వేల మంది రాక
- వెళ్లడానికి, తిరిగి రావడానికి ఒకటే దారి కావడంతో ప్రమాదం

ఈనాడు డిజిటల్-శ్రీకాకుళం, న్యూస్‌టుడే-పలాస, సోంపేట, టెక్కలి

శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించగా, 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. కార్తిక ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఉదయం నుంచి ఆలయం కిటకిటలాడింది. భక్తులంతా ఒకేసారి ఆలయంలోకి ప్రవేశించే క్రమంలో ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగి.. అది తొక్కిసలాటకు దారితీసింది. (మిగతా 3లో)



ఆలయం మెట్ల మార్గంలో తొక్కిసలాట



పెద్దఎత్తున భక్తులు రావడంతోనే దుర్ఘటన

- మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థికసాయం
- తీవ్రంగా గాయపడిన ఒక్కొక్కరికి రూ.3.50 లక్షలు
- ప్రైవేటు ఆలయాలపై నిరంతర పర్యవేక్షణ
- తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

లోపలి పేజీలో



ఘటనాస్థలంలో మృతదేహాలు

సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ఈనాడు, అనంతపురం: కాశీబుగ్గలోని ఆలయంలో తొక్కిసలాటపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమానికి హాజరైన సీఎం ఈ దుర్ఘటనపై స్పందించారు. కార్యక్రమానికి ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. 'ఒక ప్రైవేట్ వ్యక్తి నిర్మించిన ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటే భద్రత కల్పించి ఉండేవారు. ప్రతి ఒక్కరి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు వ్యక్తుల కారణంగా ఇంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఘటనకు కారకులపై తగిన చర్యలు తీసుకుంటాం' అని సీఎం పేర్కొన్నారు.



ఆసుపత్రిలో క్షతగాత్రురాలిని పరామర్శిస్తున్న మంత్రి లోకేశ్, చిత్రంలో రామ్మోహన్‌నాయుడు, పల్లా శ్రీనివాస్, అనిత, శిరీష



గెలుపు దూరంలో కలల కప్పు

మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ నేడు

దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ

ఎన్నో ఆశలు.. ఎన్నో అంచనాలు. భారత క్రికెట్ అభిమానుల చూపంతా అటువైపే. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడానికి.. కప్పు కల సాకారం కావడానికి భారత మహిళలకు కావాల్సింది ఇంకొక్క విజయమే. ఆదివారమే వన్డే ప్రపంచకప్ ఫైనల్. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్.. తనలాగే తొలి ట్రోఫీ కోసం ఆరాటపడుతోన్న దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. గతంలో రెండు సార్లు అందినట్లే అంది చేజారిన కప్పును ఈసారైనా ఒడిసి పట్టాలని టీమ్ఇండియా పట్టుదలగా ఉంది. క్రికెట్ చరిత్రలో అత్యంత బలమైన జట్లయిన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలో ఒక్కటి కూడా లేకుండా జరుగుతున్న తొలి ప్రపంచకప్ ఫైనల్ ఇదే.

వివరాలు ఛాంపియన్ లో..

బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది



ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

లోపలి పేజీలో

మా లక్ష్యం.. ప్రజా క్షేమం

- సాంకేతికత, సుపరిపాలనతో మొంథాను సమర్థంగా ఎదుర్కొన్నాం
- వైకాపా ఓ ఫేక్ పార్టీ
- శ్రీసత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లిలో సీఎం చంద్రబాబు

ఈనాడు, పుట్టపర్తి: 'నా ఆలోచనంతా ఒక్కటే. రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తికీ, కుటుంబానికీ నష్టం వాటిల్లకుండా అందరినీ క్షేమంగా చూసుకోవడమే. నా ప్రాణాలు అడ్డుపెట్టయినా ప్రజల ప్రాణాలను రక్షించాలన్నదే నా లక్ష్యం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఆయా కుటుంబాలతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడారు. 'మొంథా తుపానును ఎదుర్కోవడానికి సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించాం. ఎక్కడ, ఎప్పుడు, ఏం జరుగుతోందో ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఏర్పాట్లు చేశాం. సీఎస్ నుంచి సచివాలయాల సిబ్బంది వరకు అందర్నీ (మిగతా 3లో)



పింఛను బాగా వస్తుందా అని వృద్ధురాలు గంగులమ్మ చేయి పట్టుకుని వాకబు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పోలవరం నిర్వాసితులకు ₹1,000 కోట్లు

లబ్ధిదారులకు పంపిణీ

2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న మంత్రి నిమ్మల

ఈనాడు, ఏలూరు: పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వైకాపా ప్రభుత్వం గాలికొదిలేస్తే కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. '2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం. అంతకన్నా 6 నెలలు ముందే నిర్వాసితుల కాలనీలు నిర్మించి సౌకర్యాలు కల్పిస్తాం' అని స్పష్టం చేశారు. వైకాపా హయాంలో నిర్వాసితులకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్రం రీయింబర్స్‌మెంట్ కింద ఇచ్చిన రూ.3,385 కోట్లను జగన్ దారి మళ్లించారని ధ్వజమెత్తారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పోలవరం నిర్వాసితులకు భూసేకరణ, పునరావాసం (మిగతా 3లో)

నా కుటుంబమే లక్ష్యంగా క్రిమినల్ కేసులు

రాజ్యాంగ విలువలు కాపాడిన న్యాయమూర్తులకూ వేధింపులు

రైతుల త్యాగాలతోనే అమరావతి

పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ

13లో

మొంథా ఫైటర్లు 137 మంది

సన్మానించిన సీఎం చంద్రబాబు

ఐదు అంశాల ఫార్ములాతో నష్టాన్ని తగ్గించగలిగాం

సత్కార కార్యక్రమంలో సీఎం వెల్లడి

2లో

నిరీక్షణలో ఉన్న 11 మంది ఎస్పీలకు పోస్టింగులు

రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

13లో

ఇదీ సంగతి!



ఇదంతా 'శాంతి' సాధించడానికేనట!!

ఏఐ...సామాన్యుడినీ నిపుణుడిగా మారుస్తుంది

- ఇది బుడగ అనుకోవడం భ్రమే
- ఆవిష్కరణలు కొనసాగుతూనే ఉండాలి
- జెన్‌ఇన్నోవ్ వ్యవస్థాపకుడు, ఫండ్ మేనేజర్ నీలేష్ జసానీ

గడ్డం మల్లారెడ్డి

ఈనాడు బిజినెస్ బ్యూరో

'ప్రపంచాన్ని శాసిస్తున్న ఏఐ.. మానవ నాగరికతను మరో మెట్టు ఎక్కించే సాంకేతిక విప్లవం. కొంతమంది దీనిని రెండు దశాబ్దాల క్రితం వచ్చిన 'డాట్-కామ్'తో పోలుస్తూ బుడగగా పేర్కొంటున్నారు. కానీ, ఏఐని ఇప్పటి వరకూ వచ్చిన ఏ సాంకేతికతతోనూ పోల్చలేం' అని చెబుతున్నారు సింగపూర్ కేంద్రంగా ఉన్న జెన్‌ఇన్నోవ్ సంస్థ వ్యవస్థాపకులు, ఫండ్ మేనేజర్ నీలేష్ జసానీ. స్మార్ట్‌ఫోన్లలో మాట్లాడే అసిస్టెంట్ల మొదలు వైద్య రంగంలో వ్యాధి నిర్ధారణల వరకు, వ్యాపార వ్యూహాల నుంచి నిత్య జీవితంలోని ప్రతి అంశంపైనా ఏఐ తనదైన ముద్ర వేస్తోందని అంటున్నారాయన. ప్రపంచ మార్కెట్లలో వినూత్న అవకాశాలను కనుగొనడమే లక్ష్యంగా పనిచేసే ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ జెన్‌ఇన్నోవ్. ఆవిష్కరణలపై ఉన్న ఆసక్తితో ఆయన ఈ సంస్థను ప్రారంభించారు. ఏఐ పోకడలు, పెట్టుబడులు, అంకురాలకు ఏఐ ఎలా మేలు చేయబోతోంది అనే అంశాలను 'ఈనాడు'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విశ్లేషించారు.



నీలేష్ జసానీ

- పూర్తి వివరాలు 3లో

డిజిటల్ అరెస్ట్‌లో తీగ లాగితే అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టు రట్టు

- మ్యూల్ ఖాతాలతో రూ.లక్షల్లో దోపిడీ
- దోచుకున్న సొత్తు క్రిప్టోలోకి మార్పు
- కాంబోడియా కేంద్రంగా వ్యవస్థీకృత నేర దందా
- చైనా హ్యాండ్లర్ల తరఫున ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న కొంతమంది
- 6 రాష్ట్రాల్లో ఆపరేషన్లు.. 11 మందిని అరెస్ట్ చేసిన ఏలూరు పోలీసులు




పట్టుబడిన సైబర్ నేరస్థులు ● విలేకర్లకు వివరాలు వెల్లడిస్తున్న సైబర్ నేరాల విభాగం ఐజీ ఆకే రవికృష్ణ, ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ తదితరులు

ఈనాడు, అమరావతి: ఒక్క డిజిటల్ అరెస్ట్ కేసు దర్యాప్తు చేస్తే 400కు పైగా నేరాలకు పాల్పడ్డ సైబర్ నేరాల ముఠా గుట్టురట్టయ్యింది. 150 మ్యూల్ ఖాతాలు, 112 చైనీస్ పేమెంట్ గేట్‌వేలు, వందల కొద్దీ టెలిగ్రామ్ గ్రూపులతో కాంబోడియా కేంద్రంగా సాగిస్తున్న వ్యవస్థీకృత నేర దందా బయటపడింది. ఈ కుంభకోణం కోసం చైనా, హాంగ్‌కాంగ్, సింగపూర్, అమెరికాల్లో క్లౌడ్ సర్వర్లు పెట్టుకుని మరీ దోచుకుంటున్న విషయం వెలుగుచూసింది. ఏలూరు రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో సెప్టెంబరులో నమోదైన ఓ డిజిటల్ అరెస్ట్ కేసు దర్యాప్తులో తీగ లాగితే.. అంతర్జాతీయ స్థాయి వరకు విస్తరించిన డిజిటల్ బెదిరింపులు, మనీ లాండరింగ్ ముఠా డొంక కదిలింది. 6 రాష్ట్రాల్లో ఆపరేషన్లు నిర్వహించిన ఏలూరు పోలీసులు మొత్తం 11 మందిని అరెస్ట్ చేశారు. ఈ నెట్‌వర్క్ సూత్రధారులు విదేశాల్లో ఉన్నట్లు గుర్తించారు. సైబర్ నేరాల విభాగం ఐజీ ఆకే రవికృష్ణ, ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ శనివారం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో విలేకర్లకు ఈ వివరాలు వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేనే లేదని, అలా ఎవరైనా బెదిరిస్తే టోల్‌ఫ్రీ నంబరు 1930కి ఫోన్ చేయాలని సూచించారు.

డిజిటల్ అరెస్ట్ పేరిట రూ.51.90 లక్షల దోపిడీ

ఏలూరుకు చెందిన న్యాయవాది రమాదేవికి (66) కొద్ది రోజుల కిందట వాట్సప్‌లో వీడియో కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను దిల్లీ ఈడీ విభాగానికి చెందిన పోలీసు అధికారినని పరిచయం చేసుకున్నారు. తర్వాత మరికొందరు వీడియోకాల్‌లోకి వచ్చి 'మీ ఆధార్ కార్డుతో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి. మీపై డిజిటల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. మిమ్మల్ని అరెస్ట్ చేయకుండా ఉండాలంటే మా ఖాతాల్లో డబ్బులు వేయండి. ఈ విషయం ఎవరికైనా చెబితే మిమ్మల్ని వెంటనే అరెస్ట్ చేస్తాం' అని బెదిరించారు. 72 గంటల పాటు డిజిటల్ అరెస్ట్‌లో ఉంచారు. పాస్‌పోర్టు రద్దు చేస్తామని భయపెట్టారు. రమాదేవి ఇదంతా నిజమేనని నమ్మేశారు. పాస్‌పోర్టు రద్దయితే అమెరికాలో ఉన్న తన పిల్లల దగ్గరకు వెళ్లలేనన్న భయంతో సైబర్ నేరగాళ్లు చెప్పినట్లుగా వారి ఖాతాల్లో రూ.51.90 లక్షలు జమ చేశారు. దీని కోసం ఆమె బంగారం తాకట్టు పెట్టారు. అప్పులు తీసుకున్నారు. అనంతరం మోసపోయానని గుర్తించి ఏలూరు ఎస్పీ ప్రతాప శివకిశోర్‌కు సెప్టెంబరు 20న ఫిర్యాదు చేశారు.

అరెస్టైన సైబర్ నేరగాళ్లు.. వారి పాత్రలు

1. **పూనమ్ ప్రవీణ్ సోనవానే (ముంబయి):** భారీ ఎత్తున నగదు లావాదేవీలు నిర్వహించడానికి అనువుగా ఉండే బ్యాంక్ ఖాతాల వివరాల్ని సేకరించి, సైబర్ నేరగాళ్లకు అందజేస్తారు. మాయా అనే మారుపేరుతో ఆమె ఈ దందా నిర్వహించారు.
2. **సచీంద్ర శర్మ (ఉత్తర్‌ప్రదేశ్):** చైనా హ్యాండ్లర్ల తరఫున భారత్‌లో ఏజెంట్. దోచుకున్న సొత్తును క్రిప్టో కరెన్సీలోకి మార్చిన తర్వాత సంబంధీకులకు కమీషన్ల పంపిణీలో కీలకపాత్ర.
3. **నితిన్ మిశ్రా (ఉత్తర్‌ప్రదేశ్):** బాధితుల ఫోన్లకు ఏపీకే ఫైల్స్ పంపించి, వారి బ్యాంకు ఖాతాల్లోని నిధులను మోసపూరితంగా మళ్లించుకోవడంలో దిట్ట.
4. **అభిషేక్ కశ్యప్, గోపాల్ యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్):** మ్యూల్ ఖాతాల్లో భారీ మొత్తాల్లో పడ్డ సొమ్మును క్రిప్టో వ్యాలట్లలోకి మళ్లించడంలో కీలకపాత్ర. బెంగళూరుకు చెందిన మ్యూల్ ఖాతాదారు మహ్మద్ హసన్‌ను బెదిరించి, నిర్బంధించింది వీరిద్దరే.
5. **సందీప్ సురేష్ అలోనీ (యవత్‌మల్, మహారాష్ట్ర):** బ్యాంకు ఉద్యోగి. భారీ మొత్తాల్లో లావాదేవీలు నిర్వహించేందుకు అనువైన ఖాతాల వివరాల్ని సైబర్ నేరగాళ్ల ముఠాకు ఇచ్చారు.
6. **సందీప్ వక్‌పంజర్ (కానిస్టేబుల్):** బ్యాంకు ఉద్యోగి, సైబర్ నేరగాళ్ల మధ్య అనుసంధానకర్త.


కర్ణాటకలో తీగ లాగితే యూపీ, మహారాష్ట్ర, బిహార్, గోవాల్లో కదిలిన డొంక

- రమాదేవి డబ్బులు జమ చేసిన ఖాతా బెంగళూరుకు చెందిన మహ్మద్ హసన్ 'ఎస్ బ్యాంక్' ఖాతా అని ఏలూరు పోలీసులు గుర్తించారు. బెంగళూరు వెళ్లి హసన్‌ను విచారించగా అతను ఆ ఖాతాను సైబర్ నేరగాళ్లకు అమ్మేసుకున్నట్లుగా తేలింది. దీన్నే మ్యూల్ ఖాతా అని పిలుస్తారు. హసన్ చెప్పిన వివరాల ఆధారంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని హర్దోయి, సీతాపూర్, బారాబంకి జిల్లాల్లో సోదాలు నిర్వహించి ఏడుగుర్ని అరెస్ట్ చేశారు. విచారణలో వీరు వెల్లడించిన అంశాల ఆధారంగా మహారాష్ట్రలోని నాగ్‌పూర్, యవత్మాల్, అమరావతిల్లో సోదాలు జరిపిన పోలీసులు ఈ ముఠా కార్యకలాపాల్లో ఒక బ్యాంక్ ఉద్యోగి, ఓ కానిస్టేబుల్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు.
- చైనాలోని హ్యాండ్లర్ల తరఫున పట్నా, చాప్రాల్లో భారీ నెట్‌వర్క్ పనిచేస్తున్నట్లు తేల్చారు. ఈ కుట్రదారులంతా గోవాలో తరచూ సమావేశమైనట్లు గుర్తించారు.

మ్యూల్ ఖాతాల కోసం టెలిగ్రామ్ గ్రూపులు

- కాంబోడియా నుంచి ఈ మోసపూరిత ఫోన్‌కాల్స్ చేస్తున్నారు. డార్క్‌వెబ్ ద్వారా సమాచారం సేకరించి, ప్రధానంగా వృద్ధుల్నే లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- డిజిటల్ అరెస్ట్‌ల పేరిట బెదిరించి, సొత్తును జమ చేయించుకోవడానికి అవసరమైన మ్యూల్ ఖాతాల కోసం ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకున్నారు. టెలిగ్రామ్ యాప్‌లో వందల గ్రూపులు నిర్వహిస్తూ.. మ్యూల్ ఖాతాలు సేకరిస్తున్నారు. ప్రతిగా వారికి కమీషన్ చెల్లిస్తున్నారు.
- సైబర్ నేరగాళ్లు బాధితులు, మ్యూల్స్ ఖాతాదారుల ఫోన్లకు ఏపీకే ఫైల్స్ (చైనాలోని అలీబాబా సర్వర్లకు లింకయి ఉన్నాయి) పంపించి వారి ఫోన్ మొత్తాన్ని తమ కంట్రోల్‌లోకి తీసుకుంటున్నారు. ఆ ఖాతాల్లోని డబ్బును తామే వేర్వేరు ఖాతాల్లోకి మళ్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని క్రిప్టో కరెన్సీలోకి మార్చి, అంతిమ లబ్ధిదారుకు చేరుస్తున్నారు. ఐదు క్రిప్టో వ్యాలట్ల ద్వారా ఈ ముఠా 40కి పైగా లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించారు.

న్యాయాధికారులకు మధ్యవర్తిత్వంపై కార్యశాల



ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి. చిత్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ రవినాథ్ తిల్హరి తదితరులు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వాన్ని ఉపయోగించుకొని కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శనివారం న్యాయాధికారులకు నిర్వహించిన మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సుకు జస్టిస్ మహేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యాన్ని వివరించారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జ్యుడీషియల్ అకాడమీ అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరి, జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ పురుషోత్తం కుమార్‌తోపాటు పలు జిల్లాల న్యాయమూర్తులు, హైకోర్టు రిజిస్ట్రార్లు, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జీఎస్టీ రాబడి.. పెరుగుదల ఒరవడి

- ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు పైపైకి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి 7 నెలల్లోనూ జీఎస్టీ నికర రాబడి కిందటి ఆర్థిక ఏడాదితో పోలిస్తే పెరుగుతూ వస్తోంది. కిందటి ఆర్థిక సంవత్సరం అక్టోబరుతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబరులో 8.77% పెరిగింది. ఈ ఏడాది అక్టోబరు 31 నాటికి రాష్ట్రంలో నికర జీఎస్టీ రాబడి రూ.3,021 కోట్లు. అదే కిందటి ఏడాది ఇదే నెలకు రూ.2,777 కోట్లు మాత్రమే. సెప్టెంబరుకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాల జీఎస్టీ రాబడి ఫలాలు అక్టోబరులో ప్రతిఫలిస్తాయి. సెప్టెంబరు 22 నుంచి జీఎస్టీ 2.0 ప్రారంభమైంది. అనేక అంశాలపై జీఎస్టీని కేంద్రం తగ్గించింది. శ్లాబులు కుదించింది. ఆ ప్రభావంతో సెప్టెంబరు 22 నుంచి సెప్టెంబరు 30 వరకు ఉన్న పరిస్థితులూ ఈ అంకెల్లో ప్రతిఫలిస్తున్నాయి. రాష్ట్ర ఆర్థికశాఖ ప్రధాన కమిషనర్ ఎ.బాబు ఈ లెక్కలను విశ్లేషించారు.

- స్థూల జీఎస్టీ రాబడి రూ.3,490 కోట్లుగా తేలింది. జీఎస్టీ శకం ప్రారంభమైన తర్వాత ఈ ఏడాది ఈ మొత్తం మూడో అత్యధిక రాబడిగా పేర్కొంటున్నారు. 2017 నుంచి 2025 వరకు అక్టోబరు ఆఖరుకు ఆ నెల జీఎస్టీ వసూళ్ల తీరు తెన్నులను పరిశీలిస్తే ఇది మూడో అత్యధికం. 2022 అక్టోబరులో రూ.3,579 కోట్లు, 2024 అక్టోబరులో 3,815 కోట్ల రాబడి వచ్చింది. 2025 అదే నెలలో 3,490 కోట్లు వచ్చింది.
- నికర జీఎస్టీ రాబడిని పరిగణనలోకి తీసుకుంటే ఈ అక్టోబరులో సాధించిన రాబడి రెండో అత్యధికం. 2023 అక్టోబరులో 3,098 కోట్లు రాగా.. ఈ ఏడాది రూ.3,021 వచ్చింది.
- రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు 2025 అక్టోబరులో అంతకు ముందు ఏడాది అక్టోబరుతో పోలిస్తే 6.20% పెరిగాయి. ఈ ఏడాది అక్టోబరులో రూ.1,247 కోట్లు వసూళ్లయితే.. 2023లోని ఆ నెలతో పోలిస్తే ఈ పెరుగుదల 13.42% అదనం.
- ఐజీఎస్టీ సర్దుబాట్ల ద్వారా రాష్ట్రానికి గడిచిన అక్టోబరులో రూ.1,773 కోట్లు దక్కింది. 2024 అక్టోబరుతో పోలిస్తే ఏకంగా 10.65% మేర పెరుగుదల కనిపిస్తోంది.
- పన్నుల చెల్లింపులపై నిఘా, ఐజీఎస్టీ సర్దుబాట్లను పూర్తి చేసే విధానం రూపకల్పన, పన్ను చెల్లింపుదారులను పెంచుకోవడం, వంటి అంశాల వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి బాబు పేర్కొన్నారు.

బ్రిటిష్ మ్యూజియం నుంచి అమరావతి కళాఖండాలు తెప్పించే ప్రయత్నం

- కేంద్ర విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ శ్రీవాస్తవ

ఈనాడు, దిల్లీ: లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న అమరావతి సున్నపురాయి కళాకృతులను భారత్‌కు తిరిగి రప్పించేందుకు కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ కళాఖండాలను భారత్‌కు తిరిగి రప్పించాలని కోరుతూ ఈ ఏడాది జులై 19న విజ్ఞాపన పత్రాలు సమర్పించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌కు ఈ విషయాన్ని తెలియజేస్తూ లేఖ రాశారు. లండన్‌లో ఉన్న కళాకృతులను తొలుత తాత్కాలికంగా (లోన్ కింద) భారత్‌కు రప్పించి తర్వాత వాటిని శాశ్వతంగా ఇక్కడే ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. "కళాఖండాలను భారత్‌కు రప్పించడంపై లండన్‌లోని భారత హైకమిషన్ బ్రిటిష్ మ్యూజియంతో సంప్రదింపులు మొదలుపెడుతోంది. తొలుత తాత్కాలిక ప్రాతిపదికన భారత్‌కు రప్పించడంపై దృష్టి సారించింది. వారు నిర్దేశించే షరతులకు అంగీకరించి, తర్వాత శాశ్వత ప్రాతిపదికన భారత్‌కు రప్పించడానికి సుదీర్ఘ సమయం పడుతుంది. అంతిమంగా వాటిని శాశ్వతంగా భారత్‌లోనే ఉంచడానికి అవసరమైన షరతులపై చర్చించాల్సి ఉంది. ఇక్కడికి సురక్షితంగా తరలించాక ఏ భారతీయ సంస్థ ఆ కళాఖండాల యాజమాన్య బాధ్యతలు తీసుకుంటుంది? ఎక్కడ ప్రదర్శిస్తారు? తగిన భద్రత, వసతులు ఎక్కడ కల్పిస్తారు? అన్నదానిపై స్పష్టత రావాలి. దీనిపై మీరు సాంస్కృతిక శాఖతో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు పంపండి" అని సూచించారు. ఈ లేఖ ప్రతులను అమరావతి డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ జాస్తి వీరాంజనేయులుకు, కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్‌లకు పంపారు.

మొంథా ఫైటర్లు 137 మంది

- సన్మానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- త్వరలో రాష్ట్రమంతటా మైకులతో హెచ్చరిక వ్యవస్థ
- సత్కార కార్యక్రమంలో సీఎం వెల్లడి




మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్‌లకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు. చిత్రంలో మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు

ఈనాడు, అమరావతి: రాజధానిలో చెబితే రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో హెచ్చరికలు వినిపించే వ్యవస్థను త్వరలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'గతంలో ఏదైనా అంశాన్ని గ్రామాల్లో చెప్పాలంటే టముకు వేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైకుల ద్వారా హెచ్చరికలు చేశాం. దీన్ని రాష్ట్రమంతటా అమలు చేస్తాం' అని వివరించారు. 'ప్రతి సంక్షోభమూ మనకు ఒక అవకాశం. తుపాను నష్టాన్ని తగ్గించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రజల తరఫున అభినందనలు తెలుపుతున్నా' అని చెప్పారు. క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరచిన 137 మందిని 'మొంథా ఫైటర్ల'గా గుర్తిస్తూ సన్మానించారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసపత్రాలు అందించారు. 'కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయపరచుకుంటూ ముందుకెళ్తోంది. తుపాను నష్టాన్ని తగ్గించడమే దానికి నిదర్శనం. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేశారు. ఈ అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణకు మాన్యువల్‌గా తయారు చేద్దాం' అని సూచించారు. 'ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించారు. బాగా పనిచేసే వారిని గుర్తించి అందరిలోనూ స్ఫూర్తిని నింపాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజలు దీనిని అందిపుచ్చుకోవాలి' అని సూచించారు. బాగా పనిచేసిన వారికి జిల్లా స్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

'అవేర్ వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైంలో హెచ్చరికలు పంపాం. వర్ష ప్రభావం, గాలుల తీవ్రత తదితర అంశాల్ని సాంకేతికతతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు సూచించాం. వీలైనంత వరకు ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూశాం' అని చంద్రబాబు చెప్పారు. 'ఉభయ గోదావరి జిల్లాలకు తుపాను వచ్చినప్పుడు 10 రోజుల్లోనే సాధారణ పరిస్థితులు తెచ్చాం. ఇప్పుడు మొంథా తుపానును ఎదుర్కొనేందుకు ప్రతిభావంతులైన అధికారులతో ఒక బృందాన్ని సిద్ధం చేశాం. సాంకేతిక మద్దతు అందించాం. వారంతా అద్భుతంగా పనిచేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడళ్లతో తుపానును సమర్థంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, ఎలెర్ట్ మెకానిజం, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ అనే ఐదు అంశాల ఫార్ములాను అనుసరించి నష్టాన్ని తగ్గించాం' అని వివరించారు.

'తుపాను సహాయ చర్యల్లో భాగంగా 602 డ్రోన్‌లను ముందే సిద్ధం చేసుకున్నాం. శాటిలైట్లు, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేశాం. కాలువల పూడికలు, అడ్డంకులను ముందస్తుగా తొలగించాం. అందుకే భారీ వర్షాలు కురిసినా నీరంతా కిందికి సులువుగా ప్రవహించింది' అని సీఎం చెప్పారు. తుపానులో చిక్కుకున్న వారి ప్రాణాలను డ్రోన్‌ల సాయంతో కాపాడామని వివరించారు.

మంత్రులు దుర్గేష్, సుభాష్, అనితలకు సత్కారం

మొంథా తుపాను రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులు, ప్రజాప్రతినిధుల్ని చంద్రబాబు సత్కరించారు. వారిని మొంథా ఫైటర్లుగా ప్రశంసించారు. నిడదవోలు నియోజకవర్గంలో మంత్రి కందుల దుర్గేష్, అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా జిల్లాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ మెరుగైన సేవలందించారని చంద్రబాబు ప్రశంసించారు. వారికి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందించారు. తుపాను సహాయ చర్యల్లో సమన్వయంతో వ్యవహరించిన హోంమంత్రి వంగలపూడి అనితను ఉత్తమసేవా అవార్డుతో సీఎం సత్కరించారు. ప్రశంసపత్రం అందించారు.

రిలయన్స్ ఫౌండేషన్ సేవలు భేష్



రైతులకు అవగాహన కలిగిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

తుపాను హెచ్చరికలతోపాటు వరదలు, ఇతర ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించడంలో రిలయన్స్ ఫౌండేషన్ విశేషంగా కృషి చేసిందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. రిలయన్స్ ప్రతినిధి ఎన్.చిట్టిబాబు తదితరులను మొంథా ఫైటర్లుగా గుర్తిస్తూ ప్రశంసపత్రాలు అందించారు. తుపాను తీరం దాటడానికి మూడు రోజుల ముందే విపత్తుల నిర్వహణ సంస్థ, ఇన్‌కాయిస్, ఐఎండీతో కలిసి రియల్‌టైం సమాచారాన్ని 24/7 టోల్‌ఫ్రీ నంబరు ద్వారా సకాలంలో చేరవేశామని రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. మొత్తంగా 1.65 లక్షల మందికి చేరువయ్యామని తెలిపారు.

నకిలీ మద్యం కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించండి

హైకోర్టులో వైకాపా నేత జోగి రమేశ్ వ్యాజ్యం

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం తయారీ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ములకలచెరువు, విజయవాడ-భవానీపురం పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలని కోరుతూ వైకాపా నేత జోగి రమేశ్ హైకోర్టులో తాజాగా వ్యాజ్యం వేశారు. ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు పోలీసు కస్టడీలో ఉండగా వీడియో వాంగ్మూలం నమోదు చేసి మీడియాకు విడుదల చేయడంపై తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విజయవాడ పోలీసు కమిషనర్ కేసు నమోదు చేయకపోవడాన్ని చట్ట విరుద్ధమైన చర్యగా ప్రకటించాలన్నారు. జనార్దనరావు వీడియో విడుదల వ్యవహారంపైనా సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. 'పోలీసు కస్టడీలో ఉన్నప్పుడు జనార్దనరావు ఓ వీడియోను విడుదల చేస్తూ నాపై నిరాధార ఆరోపణలు చేశారు. నకిలీ మద్యం కేసులో నేనే సూత్రధారిని అని ఆరోపించారు. ఈ కేసులో నన్ను నిందితుడిగా చేర్చేందుకు ఈ వీడియో విడుదల చేశారు. దీని వెనుక పోలీసులు, ప్రభుత్వ పెద్దలు, యంత్రాంగం ఉన్నాయి. నకిలీ మద్యం కేసుల దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన సిట్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తోంది. నిష్పాక్షిక దర్యాప్తు కోసం ఈ కేసులను సీబీఐకి అప్పగించండి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, సీబీఐ డైరెక్టర్, సిట్, విజయవాడ పోలీసు కమిషనర్, సీఐడీ డీజీ, అద్దేపల్లి జనార్దనరావు తదితరులను వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు.

ఆటోమోటివ్, ఈవీ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండు



ప్రసంగిస్తున్న సీఐఐ పూర్వ ఛైర్మన్ జేఎస్ ఆర్కే ప్రసాద్. చిత్రంలో వివిధ సంస్థల ప్రతినిధులు

కానూరు, న్యూస్‌టుడే: ఆటోమోటివ్, ఈవీ రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పూర్వ ఛైర్మన్ జేఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. విజయవాడ పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం, పీవీపీఎస్ఐటీ నేతృత్వంలో శనివారం నిర్వహించిన ఆటోమోటివ్, ఈవీ కాన్ఫరెన్సు-2025 ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఈవీ వాహనాలకు మంచి డిమాండ్ ఉందని, ఈ రంగంలో ఉజ్వల భవిత ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 13 పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు వారి ఆవిష్కరణలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సిద్ధార్థ విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, పీవీపీఎస్ఐటీ ప్రిన్సిపల్ కె.శివాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో రూ. 887.23 కోట్ల మెటీరియల్ నిధుల విడుదలకు రాష్ట్రం పాలన అనుమతులు ఇచ్చింది.

మావోయిస్టుల నుంచి త్వరలో దేశానికి విముక్తి

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్యను 125 నుంచి మూడుకి పరిమితం చేశాం
- ఛత్తీస్‌గఢ్ నూతన శాసనసభ భవనాన్ని ప్రారంభిస్తూ ప్రధాని మోదీ వ్యాఖ్యలు

రాయ్‌పుర్: మావోయిస్టుల హింస నుంచి దేశం విముక్తి పొందే రోజు త్వరలోనే రానుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా ఆవిర్భవించి 25 ఏళ్లైన సందర్భంగా రాయ్‌పుర్‌లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో ప్రధాని శనివారం పాల్గొన్నారు. నవా రాయ్‌పుర్ అటల్ నగర్‌లో శాసన సభ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ.. వెనుకబాటుతనానికి మారు పేరుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ ప్రస్తుతం అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి చిహ్నంగా నిలుస్తోందని అన్నారు. "50 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు మావోయిస్టుల హింసతో సతమతమయ్యారు. రాజ్యాంగాన్ని చూపించేవారు సామాజిక న్యాయం పేరుతో మొసలికన్నీరు కారుస్తూ అన్యాయం చేశారు. స్వప్రయోజనాలను మాత్రమే చూసుకున్నారు" అంటూ విపక్ష కాంగ్రెస్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. "11 ఏళ్ల క్రితం దేశవ్యాప్తంగా 125 మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఉంటే.. ఇప్పుడు మూడుకు పరిమితమయ్యాయి. త్వరలోనే దేశం పూర్తిగా మావోయిస్టుల ఉగ్రవాదం నుంచి విముక్తి అవుతుందని నేను హామీ ఇస్తున్నాను" అని ప్రధాని చెప్పారు. నవ రాయ్‌పుర్‌లో శాంతి శిఖర్ సెంటర్ ఫర్ స్పిరిచ్యువల్ అండ్ మెడిటేషన్ ఆఫ్ బ్రహ్మ కుమారీస్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం వికాసం చెందుతుందని. ఇదే తమ ప్రభుత్వ మంత్రమని తెలిపారు. శాసనసభ నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా మోదీ.. ఛత్తీస్‌గఢ్ రాముడి అమ్మమ్మ ఊరు అని పేర్కొన్నారు. ఈ ప్రాంత మేనల్లుడే రాముడని తెలిపారు.

శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రిని సందర్శించిన ప్రధాని

నవా రాయ్‌పుర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న దాదాపు 2,500 మంది చిన్నారులతో మాట్లాడారు. ఆసుపత్రికి చేరుకున్న మోదీకి.. 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్' వ్యవస్థాపకులు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆసుపత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం.. ఆ ఆసుపత్రిలో చికిత్స పొందిన చిన్నారులకు ప్రధాని ధ్రువపత్రాలు అందజేశారు. వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు. పుట్టపర్తి.. దాని చుట్టూ ఉన్న 400కు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్యను సత్య సాయిబాబా ఎలా పరిష్కరించారో చిన్నారులకు మోదీ వివరించారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆసుపత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గావస్కర్ కూడా పాల్గొన్నారు. 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్'లో భాగంగా శ్రీసత్యసాయి సంజీవని ఆసుపత్రులు వందకు పైగా దేశాల్లో వైద్య, విద్య, పోషకాహార రంగాల్లో సేవలందిస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఉచిత పీడియాట్రిక్ కార్డియాక్ చైన్ ఆఫ్ హాస్పిటల్స్‌గా సంజీవని ఆసుపత్రులు గుర్తింపు పొందాయి.



ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ కొత్త భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆవిష్కరించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహం ముందు ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి తదితరులు



రాయ్‌పుర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన బాలికకు ధ్రువపత్రం అందజేస్తున్న ప్రధాని మోదీ.. చిత్రంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ తదితరులు

గ్రహం అనుగ్రహం

2-11-2025 ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం; దక్షిణాయనం; శరదృతువు, కార్తిక మాసం, శుక్లపక్షం
ద్వాదశి: రా. 1-15 తదుపరి త్రయోదశి
పూర్వాభాద్ర: మ. 1-54 తదుపరి ఉత్తరాభాద్ర
వర్జ్యం: రా. 11-08 నుంచి 12-40 వరకు
అమృత ఘడియలు: ఉ. 6-05 నుంచి 7-38 వరకు
దుర్ముహూర్తం: సా. 3-54 నుంచి 4-40 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.6.02; సూర్యాస్తమయం: సా.5.26
క్షీరాబ్ది ద్వాదశి, చిల్కు ద్వాదశి

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	37.0	23.0
నెల్లూరు	35.7	26.7
తిరుపతి	35.2	29.4
అనంతపురం	35.2	22.4
విజయవాడ	34.0	24.4
కడప	34.0	24.0
ఒంగోలు	33.1	26.1
తాడేపల్లిగూడెం	33.0	30.0
శ్రీకాకుళం	33.0	26.0
విశాఖపట్నం	33.0	24.2
గుంటూరు	32.0	27.0
విజయనగరం	31.0	25.0

గుడిమెట్లపై గుండె ఘోష

(మొదటి పేజీ తరువాయి)

రెయిలింగ్ కూలడంతో ప్రమాదం: హరిముకుంద పండా అనే వ్యక్తి నిర్మించిన ఈ ఆలయాన్ని నాలుగు నెలల కిందటే ప్రారంభించారు. ఇప్పటివరకు ఏరోజూ 2వేలకు మించి భక్తులు రాలేదు. మంచిరోజు అన్న భావనతో ఒక్కసారిగా 15వేల మందికిపైగా తరలివచ్చారు. ఆలయంలోకి వెళ్లడానికి, తిరిగి రావడానికి 12 అడుగుల మెట్ల మార్గమే ఉంది. అక్కడ స్టీల్ రెయిలింగ్ ఏర్పాటుచేశారు. వెళ్లేవారు, బయటకు వచ్చేవారి తాకిడి తట్టుకోలేక రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో మెట్లపై నుంచి భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. పడిపోయిన రెయిలింగ్ కింద కొందరు ఇరుక్కుపోయారు. తొక్కిసలాటలో భక్తులు కాళ్ల కింద నలిగిపోయి ఊపిరాడక విలవిల్లాడిపోయారు. ఆలయ ఆవరణలో వారి హాహాకారాలు మిన్నంటాయి. ఘటనా స్థలంలోనే ఏడుగురు, ఆసుపత్రిలో మరో ఇద్దరు చనిపోయారు. గాయపడిన వారిలో చాలామందికి కాళ్లు, చేతులు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని టెక్కలి, శ్రీకాకుళం ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు పలాస ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు.

బాధితులకు అచ్చెన్న ఓదార్పు

విషయం తెలియగానే నందిగాం మండలంలో పింఛన్ల పంపిణీలో ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి ఓదార్చారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆలయం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి వివరాలు తెలుసుకుని.. సహాయక చర్యలు ముమ్మరం చేశారు.



ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసిన భక్తులు

మృతుల వివరాలు

- ఏదూరు చిన్నమ్మి (50), రామేశ్వరం, టెక్కలి మండలం
- రాపాక విజయ (48), పిట్టలసరియా, టెక్కలి మండలం
- మురిపింటి నీలమ్మ (60), దుక్కవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం
- దువ్వు రాజేశ్వరి (60), బెల్లుపటియ, మందస మండలం
- చిన్ని యశోదమ్మ (56), శివరాంపురం, నందిగాం మండలం
- రూప (21), గుడ్డిభద్ర, ఒడిశా
- బోర బృంద (67), బోయవీధి, మందస
- డొక్కర అమ్ములమ్మ (55), సూర్యాకాలనీ, పలాస
- లొట్ల నిఖిల్ (13), బెంకిలి, సోంపేట మండలం

ఏప్రిల్‌లోనే ప్రారంభం.. అంతలోనే విషాదం

పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని విజయ వేంకటేశ్వరాలయాన్ని 'ఉద్దానం చిన్న తిరుపతి'గా పిలుస్తారు. దీన్ని కాశీబుగ్గకు చెందిన హరిముకుంద పండా తన ఎస్టేట్‌లోని 12.40 ఎకరాల్లో నిర్మించారు. ఓసారి తిరుపతి వెళ్లినప్పుడు శ్రీవారి దర్శనం సరిగ్గా జరగలేదు. దాంతో తానే ఆలయం కట్టాలనుకుని.. 2017లో పునాది వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న ఆలయాన్ని ప్రారంభించారు. 2వేల మంది సామర్థ్యం ఉన్న ఈ ఆలయానికి ఏకాదశి సందర్భంగా 15వేల మందికి పైగా రావడంతో తోపులాట చేసుకుంది. ఘటన జరిగాక ఆలయ ఆవరణలోనే ఉన్న 92 ఏళ్ల హరిముకుంద పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు.


అసలు ఊహించలేదు



ఆలయానికి రోజుకు రెండువేల మంది వరకు వస్తుంటారు. భక్తులకు ప్రసాదవితరణ చేసి పంపిస్తాను. ఇలా జరగడం దురదృష్టకరం. ఇంత మంది వస్తారని అసలు ఊహించలేదు. అందుకే పోలీసులకూ సమాచారం ఇవ్వలేదు. - హరిముకుంద పండా

తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు

శ్రీకాకుళం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాశీబుగ్గ ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమగ్ర విచారణకు ఆదేశించారు. టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎస్పీ కేవీ రమణ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్‌లను విచారణాధికారులుగా నియమించారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటుచేశారు. తొక్కిసలాట జరిగి 9 మంది భక్తుల మృతికి నిర్లక్ష్యమే కారణమని భావిస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు.



పోలవరం నిర్వాసితులకు ₹1,000 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)


పరిహారం కింద రూ.1000 కోట్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడారు.

ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు

'ఈ పరిహారం చెల్లింపునకు సీఎఫ్ఎంఎస్ ఖాతా, మరొకటి పెట్టి జాప్యం చేయరాదని.. తన కోసం వేచి చూడొద్దని, వెంటనే అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అందులో భాగంగానే ఈ రోజు మీ ఖాతాలకు డబ్బులు వస్తున్నాయి. 20 రోజుల్లో అందరికీ జమవుతాయి. ఎవర్కైనా రాకపోతే టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తాం. జమకాకపోతే అందుకు కారణం తెలియజేయాలని యంత్రాంగానికి ఆదేశాలిచ్చాం. 2016లో నిర్వాసితులకు మా ప్రభుత్వమే రూ.700 కోట్లు ఇచ్చింది. 2025 జనవరిలో రూ.900 కోట్లు, ప్రస్తుతం వెయ్యి కోట్లతో కలిపి రూ.2600 కోట్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుంది' అని మంత్రి నిమ్మల తెలిపారు.

దళారులపై కేసుల నమోదుకు ఆదేశం

పరిహారం ఇప్పిస్తామనే దళారులను గుర్తించి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీకి మంత్రి సూచించారు. అనంతరం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్ర పటాలకు నిర్వాసితుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. సభ ముగిసే సమయానికి నిర్వాసితుల ఖాతాల్లో రూ.40 కోట్లు జమైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పోలవరం, రంపచోడవరం ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, శిరీష, జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, సహాయ పునరావాస కమిషనర్ ప్రశాంతి, ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు. చిత్రంలో ఎమ్మెల్యేలు బాలరాజు, శిరీష, జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, అధికారులు

మా లక్ష్యం.. ప్రజా క్షేమం



కాశీబుగ్గ దుర్ఘటన నేపథ్యంలో ప్రజావేదికపై మౌనం పాటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, హిందూపురం ఎంపీ పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టరు శ్యామ్‌ప్రసాద్, పీ4 లబ్ధిదారులు, దత్తత తీసుకున్నవారు

(మొదటి పేజీ తరువాయి)

కలుపుకొని పకడ్బందీగా ముందుకెళ్లాం. రూ.5,200 కోట్ల ఆస్తి నష్టం జరిగినా ప్రాణనష్టాన్ని ఇద్దరికే పరిమితం చేశాం. నాతోపాటు మంత్రివర్గం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా పనిచేశాయి. రహదారులు స్తంభించినా, విద్యుత్తు సరఫరా నిలిచినా వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాం. ఇందుకు ఉద్యోగులను అభినందిస్తున్నాను' అని చెప్పారు. నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేస్తామన్నారు. సీఎం ప్రసంగంలో ముఖ్యాంశాలివీ..

ప్రజల మనిషిగా నేరుగా ఇంటి వద్దకే..

వైకాపా పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధి చేస్తేనే సంక్షేమానికి డబ్బులు వస్తాయి. సంక్షేమం కూడా సజావుగా ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం పెట్టాను. నేను కూడా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కొచ్చు. పరదాలు కట్టుకొని రావచ్చు. ప్రజల మనిషిగా మీ ఇంటికి వచ్చి, పింఛన్ ఇస్తున్నా.



పెద్దన్నవారిపల్లి గ్రామంలో మేడా మల్లయ్యకు పింఛను సొమ్ము అందజేస్తున్న సీఎం చంద్రబాబు

ఇదే గత పరిపాలనకు, నేటి పాలనకు తేడా. నేను ఏ కార్యక్రమాన్నైనా వాయిదా వేస్తున్నాను కానీ పింఛన్ల పంపిణీ మాత్రం వాయిదా వేయను. ఎందుకంటే వయోవృద్ధులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు ఇలా ఎందరో వాటి కోసం నిరీక్షిస్తారు. పింఛన్ల కోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్న ఘనత దేశంలో కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. (2028 వస్తే తాను ఎమ్మెల్యేగా ఎన్నికై 50 ఏళ్లు అవుతుందని గుర్తుచేసుకున్నారు.)

పులివెందులలో రక్తం పారించారు

ఓ నాయకుడు (జగన్) తనది రాయలసీమ అని మాట్లాడతాడు. నేను కూడా సీమలోనే పుట్టాను. ఆయన పులివెందులకు కూడా నీరివ్వలేకపోయారు. కదిరిలో గొడ్డలి కొని.. పులివెందులలో రక్తం పారించారు. మేం అధికారంలోకి వచ్చాక ఇక్కడ హంద్రీ-నీవా ద్వారా నీరివ్వడమే కాక.. పులివెందులకూ తరలించగలిగాం. వాళ్లు యురేనియం ప్లాంటు తీసుకొచ్చి పేదల జీవితాలతో ఆడుకున్నారు. మేం గూగుల్ ప్లాంట్, కియా మోటార్స్ తీసుకొచ్చి ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నాం.

రాళ్లసీమను రతనాల సీమగా మార్చాం

గతంలో అనంతపురం అంటేనే కరవు గుర్తుకొచ్చేది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. జిల్లాలో ఒక్క చెట్టూ కనపడేది కాదు. రాయలసీమకు నీటిని తీసుకురావాలని మొట్టమొదట ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్. సీమకు హంద్రీ-నీవా నీళ్లిచ్చి రతనాలసీమగా మార్చి చూపించాం. ఇప్పుడు ప్రతి చెరువూ కళకళలాడుతోంది. ఉద్యాన పంటలకు కేంద్రంగా మారింది.

వారి జీవితమే ఫేక్

రాష్ట్రంలో ఒక ఫేక్ పార్టీ ఉంది. వారి జీవితమే ఫేక్. ఇటీవల కర్నూలులో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఓ యువకుడు బెల్టుషాపులో మద్యం తాగి ద్విచక్రవాహనం నడపడం వల్లే ఆ ప్రమాదం జరిగిందని దుష్ప్రచారం చేశారు. అతను ఏ సమయంలో ఎక్కడ మందు తాగాడో ఆధారాలతో వెల్లడించాం. ఆంధ్రా వ్యక్తి ఒడిశాలో పర్మిట్ తీసుకుంటే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారు.

పండగలా సత్యసాయి శతజయంతి

సత్యసాయి శతజయంతి ఉత్సవాలను ఈ నెల 13 నుంచి 23 వరకు రాష్ట్ర పండగలా నిర్వహిద్దాం. ఒకరోజు బాబా నాతో మాట్లాడుతూ.. బంగారం నాకొకటి చేయాలన్నారు. కరవు జిల్లాకు తాగునీరు ఇవ్వాలనుకుంటున్నానని చెప్పారు. ఆ పథకం నిర్వహణ బాధ్యత తీసుకోవాలన్నారు. డబ్బు అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టి అయినా ఇస్తానన్నారు. అయితే బాబా పిలుపుతో భక్తులు భారీగా విరాళాలిచ్చారు. ఎల్అండ్‌టీ ద్వారా నిర్వహణ చేయించాం. వైకాపా ప్రభుత్వం దాని నిర్వహణను సక్రమంగా చేయలేకపోయింది.

తప్పు చేస్తే శిక్ష తప్పదు

పదేళ్ల కిందట జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పిచ్చింది. న్యాయం ఆలస్యమైనా తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందనడానికి ఇది నిదర్శనం. రాష్ట్రంలో ఎక్కడికక్కడ సీసీ, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఎవరు తప్పు చేసినా తప్పించుకోలేరు' అని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు అనగాని, సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీత, పల్లె సింధూరారెడ్డి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదిక సభకు హాజరైన జనం

ఇంకాస్త పోరాడి ఉంటే పులివెందులలోనూ గెలిచేవాళ్లం: చంద్రబాబు

ఈనాడు- పుట్టపర్తి, న్యూస్‌టుడే- తలుపుల: గత సార్వత్రిక ఎన్నికల్లో కాస్త పోరాడి ఉంటే పులివెందులలోనూ గెలిచేవాళ్లమని తెదేపా అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో పార్టీ శ్రేణులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. 'గుజరాత్‌లో వరుసగా భాజపా గెలిచి అధికారంలో కొనసాగుతోంది. ఇక్కడా నిరంతరం గెలిచేలా ఇకపై రాజకీయం చేస్తా. ఈ మేరకు సమష్టిగా పోరాడదాం. పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుంది. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజలు ఆమోదిస్తేనే నాయకులం అవుతాం. ఈ సమావేశంలో మహిళలు పెద్దగా కనపడటం లేదు. పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి' అని దిశానిర్దేశం చేశారు. అనంతరం వందల మంది కార్యకర్తలతో ఫొటోలు దిగి వారిని ఉత్సాహపరిచారు.

కిటికీ ఇనుప కడ్డీల కారణంగానే బందీ అయ్యారు

కర్నూలు బస్సు ప్రమాదంలో వెలుగుచూసిన నిర్మాణ లోపం

ఈనాడు, కర్నూలు: గత నెల 24న కర్నూలులోజరిగిన ఘోర రహదారి ప్రమాదానికి కారణమైన బస్సుకు సంబంధించి కిటికీలకు ఉన్న ఇనుప కడ్డీల కారణంగానే పలువురు ప్రయాణికులు బయటకు రాలేక చివరికి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు విశ్లేషిస్తున్నారు. కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, రూరల్ సీఐ చంద్రబాబు తదితరులు ప్రమాదానికి గురైన బస్సును శనివారం గంటపాటు నిశితంగా పరిశీలించారు. బస్సు లోయర్ బెర్తుల కిటికీల మధ్యలో వాలుగా ఇనుప కడ్డీలు ఉండడంతో చాలామంది ప్రయాణికులు కిటికీల అద్దాలు బద్దలుకొట్టినా బయటకు రాలేకపోయినట్లు అంచనావేశారు. ఆ విషయాన్ని నిర్ధారించుకునేందుకు బస్సు ప్రమాదం నుంచి బయటపడిన కొందరితో మాట్లాడారు. కిటికీకి అడ్డంగా ఉన్న ఇనుపకడ్డీల మధ్య ఉన్న అతి చిన్న మార్గం నుంచి అతికష్టమ్మీద బయటకు వచ్చామని వివరించారు. కాస్త లావుగా ఉండేవారు బయటకు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు.

దర్యాప్తునకు కేంద్ర బృందం రాక: బస్సు ప్రమాదంపై కేంద్ర రవాణా శాఖ అధికారులు సోమవారం నుంచి దర్యాప్తు ప్రారంభించనున్నారు. ఆ మేరకు కేంద్ర అధికారుల బృందం కర్నూలు వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది.

ఏఐ... సామాన్యుడినీ నిపుణుడిగా మారుస్తుంది

? కృత్రిమ మేధను ఎలా చూడాలి.

ఇది కచ్చితంగా ఒక విప్లవమే. కంప్యూటర్ల సామర్థ్యం, ముఖ్యంగా గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ) శక్తి అనూహ్యంగా పెరగడమే ఈ విప్లవానికి పునాది. గుర్రపు బగ్గీల స్థానంలో కార్లు వచ్చినట్టుగా ఇదీ అలాంటి పెద్ద మార్పే. కొన్ని కంపెనీలు కేవలం ఏఐ అనే పేరును తగిలించుకుని, పెద్దగా సత్తా లేకపోయినా భారీగా నిధులు సమీకరిస్తున్నాయి. దీన్ని బుడగ అని చెప్పొచ్చు. కొత్త మందుల తయారీ, క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు చూపడం విప్లవంలో భాగమైతే, కేవలం పేరుకే ఏఐ అని చెప్పుకొనేవి బుడగలో భాగం.



కృత్రిమ మేధ(ఏఐ) విషయంలో వేచి చూసే ధోరణి'తో ఉండే కంపెనీలు ఈ కొత్త యుగంలో తమ మనుగడ అవకాశాలను చేజేతులా వదులుకున్నట్లే. ఏవో కొన్ని కంపెనీలు మాత్రమే ఆవిష్కరణలు లేకుండా నిలదొక్కుకోగలవు. జనరేటివ్ ఏఐ రాకతో ప్రత్యేక నైపుణ్యాలు కొందరికే పరిమితం కాకుండా, అందరికీ అందుబాటులోకి వస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ రోజుల్లో మన జీవితంలో ఏఐ ప్రభావం లేని రంగం దాదాపుగా ఏదీ లేదు.

- నీలేష్ జసానీ

? చాలామంది ఐటీ నిపుణులు 2000 నాటి డాట్-కామ్‌తో ప్రస్తుత ఏఐని పోల్చడాన్ని మీరు ఎలా చూస్తున్నారు

2000 నాటి డాట్-కామ్ బుడగ కేవలం ఊహల మీద నడిచింది. ఇప్పటి ఏఐ విప్లవం అలా కాదు. దీని వెనక సాంకేతిక పురోగతి, డేటా బలం ఉన్నాయి. ఇప్పటికే వైద్యం, న్యాయం వంటి రంగాల్లో కంటికి కనిపించే మార్పులు తెస్తోంది. అంతేకాదు.. ప్రభుత్వాలు ఏఐని ఒక జాతీయ భద్రత, సార్వభౌమాధికార అంశంగా చూస్తున్నాయి.

? ఒకవేళ ఈ ఏఐ బుడగ పేలినా... భవిష్యత్తుకు ఉపయోగపడేవి ఏమైనా మిగులుతాయా

డాట్-కామ్ బుడగ తర్వాత ఫైబర్ ఆప్టిక్స్ మిగిలి డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చాయి. అలాగే, ప్రస్తుత ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యం, సెమీకండక్టర్ల తయారీ, అత్యాధునిక మెమొరీ చిప్‌లు, రాబోయే దశాబ్దాల ప్రగతికి వెన్నెముకగా నిలుస్తాయి. రేపు నిజంగానే ఏఐ మార్కెట్ పడిపోయినా, ఈ సాంకేతిక పునాది మాత్రం పదిలంగా ఉండి, కొత్త ఆవిష్కరణలను ముందుకు నడిపిస్తుంది.

? భారతీయ టెక్ స్టార్టప్‌ల పరిస్థితి ఏమిటి? భారీగా పెట్టుబడులు రాకపోతే ఇవి మూతపడే పరిస్థితుల్లోకి వెళ్తున్నాయి. దీనిపై మీరేమంటారు

దీనికి సూటిగా సమాధానం చెప్పడం కష్టం. కేవలం ఒక అద్భుతమైన ఆలోచనతో అంకురాన్ని ప్రారంభించి, యూనికార్న్‌గా మార్చగలిగే అవకాశాలు అంతరించాయి. అనుకరణ పెరిగిన ఈ రోజుల్లో ఒక గొప్ప ఉత్పత్తి/సేవకు ఉన్న బలం బాగా తగ్గిపోయింది. ఇకపై స్టార్టప్‌లు కేవలం తమ ఆవిష్కరణలపైనే ఆధారపడలేవు. ఎంత అద్భుతమైన మోడల్ లేదా ఏజెంటును అభివృద్ధి చేసినా, దాన్ని మించిన మెరుగైన వెర్షన్ వెంటనే మార్కెట్‌లోకి వచ్చే అవకాశం 100శాతం ఉంటోంది. అందువల్ల ఇతరులు సులభంగా అనుకరించలేని అంశాలపై స్టార్టప్‌లను నిర్మించాల్సిన అవసరం ఇప్పుడు కనిపిస్తోంది. ఇందులో ఖాతాదారులతో దీర్ఘకాలిక సంబంధాలు కీలకం... దీన్ని ఇతరులు దక్కించుకోలేరు. ప్రత్యర్థులు పోటీపడలేని విధంగా ప్రత్యేక ఫీచర్లు, మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెట్టే సామర్థ్యంలాంటివి కావాలి. ఆలోచన దశను దాటి, ఆచరణలోకి వచ్చే వరకూ అది పాతది కావొద్దు. నిత్యం వినూత్నంగా ఉన్న అంకురాలకే పెట్టుబడులు వస్తాయి. విజయం సాధిస్తాయి. ఆవిష్కరణలు కొనసాగుతూనే ఉండాలి.

? కృత్రిమ మేధ వినియోగంతో వాస్తవంగా ఆదాయాన్ని సృష్టిస్తున్న రంగాలేవి

రవాణా రంగంలో ఆటోమేషన్.. రోబోటిక్స్‌లో వేగవంతమైన వృద్ధి.. ఏఐ సహాయంతో కొత్త మందుల ఆవిష్కరణ.. కంటెంట్ తయారీలో సమూల మార్పులు.. సినిమా గ్రాఫిక్స్, వృత్తిపరమైన సేవల్లో కొత్త పద్ధతులు.. ఇలా ఎన్నో రంగాల్లో ఏఐ వాడకం బాగా పెరిగింది. ఇవి ప్రయోగాల దశలను దాటి, ఇప్పుడు నిరంతరం ఆదాయాన్ని సృష్టిస్తున్నాయి.

? కేవలం ఏఐతోనే కంపెనీలు విజయం సాధిస్తాయా

నిజమైన బలం పాత పద్ధతుల్లోనే ఉంటుంది. ఉదాహరణకు వినియోగదారులతో బలమైన సంబంధాలు, విస్తృతమైన పంపిణీ నెట్‌వర్క్ వంటివి అసలైన బలాలు. కృత్రిమ మేధకు ఇలాంటి బలాలను జోడించిన కంపెనీ విజేతగా నిలుస్తుంది. ఉత్పాదకతా పెరుగుతుంది. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన వారికే కలిసొస్తుంది. కంపెనీలు ఏఐ విషయంలో ఉద్యోగులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలి. కొత్త ప్రయోగాలు చేసే సంస్కృతిని ప్రోత్సహించాలి.

? ఆర్థిక వ్యవస్థపై ఏఐ చూపించే ప్రభావం ఏమిటి

గతంలో ఒక నైపుణ్యం నేర్చుకోవాలంటే ఎంతో శ్రమ, సమయం పట్టేది. కానీ, ఇప్పుడు ఏఐ మేధోపరమైన కవచంలా పనిచేస్తూ, మన ఆలోచనలకు, సామర్థ్యాలకు అదనపు బలాన్ని ఇస్తోంది. దీనివల్ల సాధారణ వ్యక్తులూ రకరకాల రంగాల్లో నిపుణుల స్థాయి ఫలితాలు సాధిస్తున్నారు. ఈ మార్పు వల్ల కొన్ని సంప్రదాయ సంస్థలకే పరిమితమైన నైపుణ్యాల ఆధిపత్యం పోతోంది. భాష, అవగాహన అడ్డంకులు తొలగిపోతున్నాయి. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ సంపదను కాకుండా, జ్ఞానాన్ని కేంద్రంగా చేసుకొని నడుస్తోంది.

ఈనాడు

కలిసి ఉందాం.. కలిసి తిందాం..

కార్తికం ఒక ప్రత్యేక మాసం. అది ప్రధానంగా హరిహరాత్మకం. దాని స్వభావం సామూహికం. ఒకవైపు రుద్రాభిషేకాలు, ఉపవాసాలు- మరోవైపు కార్తిక నారాయణుడికి కైంకర్యాలు, ప్రసాదాలు. చేతులారంగ శివార్చనలు చేసేవారు ఒకవంక, నోరు నొవ్వంగ హరికీర్తనలు ఆలపించేవారు మరొకవంక. అలాగే- అటు అగ్ని ఆరాధనలు, ఇటు కౌముది(వెన్నెల) ఆస్వాదనలు. కార్తికం ఆధ్యాత్మికపరంగా దేవుడి ఆప్తవచనం. లౌకికంగా జీవన సౌందర్య అన్వేషణం. తీర్థస్నానాలు, జ్వాలాతోరణాలు, ఆకాశదీపాలు, అభిషేకాలు- ఆధ్యాత్మికతకు ఉత్ప్రేరకాలు. అతిలోక సుధాకరుడి(సూపర్‌మూన్) సందర్శనాలు, వనభోజనాలు- ఆత్మసంతృప్తికి ఉద్దీపనాలు. 'న కార్తిక సమో మాసః కార్తికానికి దీటైన కాలం లేదు' అనే ఆర్యోక్తికి అవే నిజమైన కారణాలు. 'చారు నిశీధినీ విమల సాంద్రసుధాకరభాతి(చంద్రకాంతి)తో రోదసి మెరిసిపోతోందన్న నన్నెచోడ మహాకవి వర్ణనకు ఆధారం- కార్తికం కౌముది మాసం కావడమే! ఆధ్యాత్మిక అనుభూతులతో పరవశించాలన్నా, వెన్నెల సొగసులతో మురిసిపోవాలన్నా కార్తికం ఎంతో అనువైన వేదిక. అగ్నిజ్వాలలతోను, కౌముది వికాసాలతోను చీకట్లను తరిమేయడం- కార్తికం ప్రత్యేకత.. అవి లోపలివైనా.. బయటివైనా..

'మనిషి సంఘజీవి' అని మనం చిన్నప్పుడు చదువుకున్నాం. మనం తినే అన్నం ఎవరో పండించింది.. ఉండే ఇల్లు ఎవరో నిర్మించింది.. కట్టే బట్ట మరెవరో నేసింది. మనిషి మనుగడ ఎందరిపైనో ఆధారపడింది. 'మనిషి చెట్టునుంచి పచ్చదనాన్ని, నిప్పునుంచి వెచ్చదనాన్ని తోడుగా తెచ్చుకుని బతుకువాసన పీల్చుకుంటాడు' అన్నారు వర్తమానం కవి యెండ్లూరి. 'నడవకుమీ తెరువొక్కట(వేరేదారిలో) నుడువకుమీ పరుల మనసు నొవ్వగ సుమతీ' అని బద్దెనకవి సూచించినా... 'సజ్జనముల చెలిమి చాలింపగా రాదు, ప్రకృతి నెరుగకున్న భక్తి లేదు' అని వేమన హెచ్చరించినా- పదిమందితో, ప్రకృతితో బంధం పెంచుకొమ్మని చెప్పడానికే! నలుగురితో కలిసి నడవాలన్న పెద్దల సూచనలోని ఆంతర్యమూ అదే. సామాజిక జీవనమంటే 'నేను' అనే ఇరుకు సందులోంచి 'మనం' అనే విశాల రహదారి దిశగా ప్రయాణం. వన సమారాధనల పరమ ప్రయోజనం అదే. అవీ ఈ కార్తిక మాసంలోవే!

'మనిషి అడుగుపెట్టిన చోటల్లా ప్రకృతి ధ్వంసమైపోయింది' అని 'మనిషి-ప్రకృతి' గ్రంథంలో పెర్కిన్స్‌మార్ష్ చెప్పిన మాట పచ్చి నిజం. అందుకు విరుగుడు- తోట విందులు. ఉసిరికను సంస్కృతంలో ధాత్రి అంటారు. ఉసిరి నిజానికి ఆరోగ్యానికి సిరి. తులసి మారేడు ఉసిరి చెట్లను దేవతా వృక్షాలంటారు. వాటి చల్లని నీడలో చేరి కార్తిక దామోదరుణ్ని ఆరాధించడం- ఆధ్యాత్మికం. గోవర్ధనగిరిని ఎత్తాడంటే అర్థం- కృష్ణుడు ఓ కొండదేవరను ఇచ్చాడని! ప్రకృతిలో పరమాత్ముణ్ని దర్శించడం- దాని ఆంతర్యం. తోట విందుల పేరుతో పదిమందీ ఒకచోట కలిసి మర్చిపోయిన స్నేహాలు, సమైక్య జీవన సరాగాలు, బంధుమిత్ర సమాగమాలు, అన్నాన్ని ఆప్యాయతలను కలిపి భుజించడాలు.. వంటివన్నీ లౌకికం! కొసరి కొసరి వడ్డిస్తుంటే, కలిసిమెలిసి ఆరగించడంలోని ఆనందాన్ని రుచి చూసేందుకే తోట విందులు. సమష్టి జీవన సమైక్యస్ఫూర్తికి ఊతమిస్తాయి- వనభోజనాలు. అవి ఆకలి తీర్చేందుకే కాదు- ఆర్తిని నింపేందుకు.. గుండెను కుదిపేందుకు.. బాల్యాన్ని తడిమేందుకు.. ఒక్కమాటలో చెప్పాలంటే- జీవం పోసేందుకు! ఆధ్యాత్మికమా.. లౌకికమా.. సామాజికమా.. అంటే కార్తికం- అన్నింటికోసం! దానికి దీటైన కాలం లేదనడం అందుకే!



నేను వినియోగదారులతో ఎక్కువగా మాట్లాడతాను. వాళ్ల వల్ల నాకు బిజినెస్ వస్తుందా లేదా అని చూడను. మాట్లాడటం వల్ల వాళ్ల జీవితంలో ఏం జరుగుతోంది, ఎలాంటి అనుభవాలు ఎదుర్కొంటున్నారో తెలుస్తుంది. అది సమాజం పట్ల నా అవగాహనను పెంచుతుంది.

– త్రిష్నీత్ అరోరా, ఎథికల్ హ్యాకర్, ఎంట్రప్రెన్యూర్

జీవన చిత్రం

ఎంత కాలం బతికామన్నది ముఖ్యం కాదు. ఎంత బాగా జీవించామన్నది లెక్క. మనసు ప్రశాంతంగా ఉంటేనే జీవితం ఒక కళాఖండంలా మిగులుతుంది. బతుకు కళ అనేది త్యాగం, క్షమ, ప్రేమ అనే రంగులతో రూపుదిద్దుకునే అపురూపమైన చిత్రం.

సమస్యల నుంచి పారిపోకుండా, వాటికి సమాధానాలు వెతుక్కోవడమే జీవితం. ఇతరులకు వెలుగినిస్తే మన జీవితం కూడా ప్రకాశిస్తుంది. మనం లేనప్పుడు కూడా మన జ్ఞాపకాలు నిలిచిపోతే అది నిజమైన జీవితమవుతుంది. బతుకు కళను నేర్చుకున్నవారు ప్రతి రోజును కొత్తగా మార్చుకోగలరు. మనకు లభించే ప్రతి క్షణం ఒక తెల్ల కాన్వాస్ లాంటిది. దానిపై ఏ రంగులు వేసుకోవాలో మనమే నిర్ణయించుకోవాలి. బతుకు కళలో స్వీయ అవగాహన ఉండాలి. మన బలాలు, బలహీనతలు తెలుసుకోవడం ఒక మంచి శిల్పి శిలను అర్థం చేసుకోవడంలాంటిది. ఏ భావన మనలో దృఢత్వాన్ని పెంచుతుందో, ఏ అలవాటు మనను వెనక్కి లాగుతుందో గమనించడం ముఖ్యం.



అంతర్యామి

సమయం తిరిగి రాని వరం. దాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనకు ఉపయోగించడం బతుకు కళలో ప్రధాన సూత్రం. సమస్యల పరిష్కారానికి కొత్త మార్గాలు ఆలోచించాలి. చిన్న చిన్న పనులను సైతం సమయానికి, నాణ్యతతో పూర్తిచేయడం వ్యక్తిత్వానికి పదును పెడుతుంది.

దృక్పథం స్పష్టంగా ఉండాలి. ప్రతికూల పరిస్థితుల మధ్య సైతం అవకాశాలను గుర్తించడం, కష్టాల్లో కూడా పాఠాలను నేర్చుకోవడం జీవన కళాకారుడి లక్షణం. అగ్నిపరీక్షలలోనే ఆత్మవిశ్వాసం బలోపేతమవుతుంది. సంబంధాలూ కీలకమే. చుట్టూ ఉన్న వారి హృదయాలను గెలుచుకోవడం, సహానుభూతి చూపడం, కృతజ్ఞత వ్యక్తపరచడం- ఇవి బతుకు చిత్రంలో ప్రకాశవంతమైన రంగులు. ఇతరులను ప్రోత్సహించగలిగితే, జీవితం మరింత సార్థకం అవుతుంది. దినచర్యల్లోనూ అందాన్ని వెతకడం మనసును యవ్వనంగా ఉంచుతుంది.

బతుకు కళ అనేది ఒక నిరంతర సాధన. ఇది ఒక్కరోజులో నేర్చుకోలేని మేలిమి నైపుణ్యం. క్రమశిక్షణ, ధైర్యం, ప్రేమ, ఆశావాదం ఈ నాలుగింటి తోడ్పాటుతో దాన్ని సాకారం చేసుకోవాలి. ఎప్పుడూ గుర్తుంచుకోవాల్సింది ఒక్కటే- మన జీవన చిత్రానికి మనమే చిత్రకారులం కావాలి. కుంచె మనసైతే, రంగులు మన ఆలోచనలు. కాన్వాస్ మన కాలం. బతుకును కళగా మలచడం ఒక మహోన్నత సృజన.


బతుకు కళ అనేది వాన చినుకుల్లో ఇంద్రధనస్సును వెతకడం లాంటిది. అంటే- కన్నీటి బిందువులోనూ ఒక ముత్యాన్ని చూడగలగడం, చీకటిలోనూ ఒక దీపాన్ని వెలిగించగలగడం. ప్రతి క్షణాన్నీ ఓ రాగంలా ఆలపించడం, ప్రతి అనుభవాన్నీ ఓ పద్యంలా రాయడం. బాధలను కూడా చిత్రంలోని నీడలుగా భావించి, ఆనందాన్ని ఆ చిత్రంలోని వెలుగులా ఆరాధించాలి. జీవితం ఒక ఖాళీ కాన్వాస్ అయితే, మనసు సమపాళ్లలో వేసే సరైన రంగులే దానికి అందం. ఆ వర్ణాలన్నీ కలిసినప్పుడే బతుకు కళ అద్భుతమైన చిత్రమవుతుంది.

– జియో లక్ష్మణ్

చదువుల దిద్దుబాటలో సవాళ్లెన్నో!

భారతదేశంలో విద్యా విధానంలో మార్పులు కొత్తవేమీ కావు. 1968లో మొదటి జాతీయ విద్యా విధానం వచ్చినప్పుడు, సమాన విద్యావకాశాలు కల్పించడం, జాతీయ సమైక్యతను బలపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. చట్టప్రకారం 6-14 సంవత్సరాల బాలబాలికలకు విద్య తప్పనిసరి చేశారు. 1986లో వచ్చిన రెండో విద్యా విధానంలో సామాజిక అసమానతలు తగ్గించడం, నాణ్యమైన విద్య అందించడం, 10+2+3 నిర్మాణం, చిన్నపిల్లల సంరక్షణ-విద్య, ఉపాధ్యాయ శిక్షణ పటిష్ఠత, జాతీయ పాఠ్యాంశ ప్రణాళిక వంటివి విద్యావ్యవస్థ లక్ష్యాలుగా నిర్ణయించారు. 1992లో ఈ విధానాన్ని సవరించి, మహిళా విద్య, వెనుకబడిన వర్గాలు, వృత్తి శిక్షణపై దృష్టి పెట్టారు. ఇవి అప్పటి అవసరాలకు సరిపోయినా- వేగంగా మారుతున్న ప్రపంచం, నేటి విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా లేవని స్పష్టమైంది. ఆధునిక నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆచరణాత్మక విద్యపై మరింతగా దృష్టి అవసరమైంది.

విద్యాభ్యాస ప్రక్రియను ప్రతి దశలో సరికొత్తగా తీర్చిదిద్దాలనేది 2020 జాతీయ విద్యా విధానం ఆశయం. పిల్లల ఆటలతో మొదలు పెట్టి, ఉన్నత విద్యలో క్రెడిట్ బ్యాంకులదాకా ఎన్నో అంశాలను అది ప్రస్తావించింది. ఘనమైన సంకల్పాలెన్నింటినో ప్రకటించింది. ఈ అయిదేళ్లలో సంస్కరణల బాటలో జాతీయ విద్యావిధానం సాధించినదెంత, ఎదుర్కొంటున్న సవాళ్లేంటి... రెండింటినీ సమీక్షించాల్సిన కీలక సందర్భమిది.



జీడీపీలో ఆరుశాతం విద్యారంగానికి వ్యయం చేయాలని ఎన్ఈపీ లక్షించింది. పెట్టుబడులు పెరగకపోతే, ఆశించిన స్థాయిలో సంస్కరణల అమలు సాధ్యం కాదు.

ఉన్నత విద్యలో సంస్కరణలు

ఉన్నత విద్యలో మల్టిపుల్ ఎంట్రీ-ఎగ్జిట్ సిస్టమ్, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ), డిజిటల్ ఐడీలు, నాలుగేళ్ల డిగ్రీలువంటి సంస్కరణలు ప్రవేశపెట్టారు. సుమారు 2.36 కోట్లదాకా విద్యార్థుల క్రెడిట్లు ఏబీసీలో నమోదయ్యాయి. అయితే, ఏబీసీ యాక్టివ్ వినియోగం 12శాతంలోపే ఉంది. డ్రాప్ అవుట్ రేటు ఇంకా 17శాతందాకా నమోదవుతోంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు, ఉపాధ్యాయ శిక్షణ ఫ్రేమ్‌వర్క్ బాలారిష్టాలను ఎదుర్కొంటోంది.

వృత్తి నైపుణ్యం

ఆరో తరగతి నుంచే వృత్తి విద్యను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 65కిపైగా నైపుణ్య సబ్జెక్టులు అందుబాటులో ఉన్నాయి. కానీ వృత్తివిద్యకు అవసరమైన ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన శిక్షకులు, పరిశ్రమలతో భాగస్వామ్యాలు వంటి లోటుపాట్లెన్నో మిగిలే ఉన్నాయి. వృత్తి విద్యపై ఉన్న సామాజిక ముద్రను తొలగించడం కూడా పెద్ద సవాలుగానే ఉంటోంది.

భాషా వివాదాలు

అయిదో తరగతిదాకా మాతృభాషలోనే విద్యా బోధన చేపట్టాలని ఎన్ఈపీ సూచించింది. అయితే పట్టణప్రాంత తల్లిదండ్రులు ఇంగ్లిష్ మాధ్యమం పైనే ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు, మూడు భాషల విధానంపై కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఉపాధ్యాయుల శిక్షణలో లోటుపాట్లు, బహుభాషా పాఠ్యపుస్తకాల కొరత కూడా ఆటంకాలుగా నిలుస్తున్నాయి.

బాలవాటిక

మూడు నుంచి ఎనిమిదేళ్ల పిల్లల మెదడు అభివృద్ధి కోసం ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం కల్పించారు. నిపుణ్ భారత్ మిషన్ ద్వారా 2026-27 నాటికి పిల్లలు ప్రాథమిక అక్షర-గణిత నైపుణ్యాలు సాధించాలనేది లక్ష్యం. అంగన్‌వాడీల్లో సదుపాయాల లోపం, శిక్షణ పొందిన సిబ్బంది కొరత, వనరుల లోటు దీనికి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి.

5+3+3+4 నిర్మాణం

ఆధునిక అవసరాల మేరకు కేంద్ర ప్రభుత్వం 2020 జూలై 29న జాతీయ విద్యా విధానం-2020(ఎన్ఈపీ)ను ప్రవేశపెట్టింది. పుస్తక విజ్ఞానంతో పాటు బోధన నైపుణ్యాలు, ఆచరణాత్మక పరిజ్ఞానం, సృజనాత్మకత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్దేశించారు. పిల్లల్లో ఆసక్తిని, ప్రతిభను ప్రోత్సహించడం, వృత్తివిద్య, ఉపాధ్యాయ శిక్షణ, బహుళ విభాగాల ఉన్నత విద్యా సంస్థలు, సాంకేతిక వినియోగం వంటి అనేక మార్పులు సూచించారు. విద్యార్థుల వయసు, అభివృద్ధి దశలకు సరిపోయేలా 5+3+3+4 మోడల్‌ను ప్రవేశపెట్టారు. మొదటి అయిదేళ్లు (బాలవాటిక నుంచి 2వ తరగతి) ఫౌండేషన్ దశగా పేర్కొన్నారు. తరవాత మూడేళ్లు ప్రిపరేటరీ, ఆపై మూడేళ్లు మధ్యస్థ, చివరి నాలుగేళ్లు సెకండరీ దశగా విభజించారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసనం, బహుభాషా పరిచయం, ఆటలతో అభ్యాసం వంటివి ప్రతిపాదించారు. టీచర్ల శిక్షణ లోపం, త్రిభాషా విధానంపై విభేదాలు, పాఠ్యాంశాలపై వివాదాలు కొన్ని రాష్ట్రాల్లో ప్రతిఘటనకు దారితీశాయి.

ఆశలకు అడ్డుగోడలు

వాస్తవానికి ఎన్ఈపీతో కొత్త ఆశలు చిగురించాయి. బాలవాటికల నుంచి ఫ్లెక్సిబుల్ డిగ్రీల దాకా అన్నీ మంచి ప్రతిపాదనలే. ప్రాథమిక స్థాయిలో ఆటలతో అభ్యసనం, నిపుణ్ భారత్ వంటి ప్రయత్నాలు, ఉన్నత విద్యలో క్రెడిట్ బ్యాంకులు, డిజిటల్ విద్యా వనరుల విస్తరణ, వృత్తి విద్యకు ప్రాధాన్యం వంటివన్నీ కొత్త దిశకు నాంది పలికేవే. అయితే, ఇలాంటి ప్రణాళికలన్నీ పూర్తిస్థాయిలో అమలవ్వాలంటే వనరులు పెరగాలి. విద్యారంగంలో నిజమైన మార్పులు రావాలంటే కేంద్రం-రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి. ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలి. బడుల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలి. గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ పరికరాలు, మాతృభాషలో బోధనకు ఉపకరణాలు అందించాలి. అన్నివిధాలుగా సమర్థంగా అమలు చేస్తేనే, ఎన్ఈపీ పిల్లల భవితను మారుస్తుంది. నిజమైన విద్యా విప్లవాన్ని తీసుకురాగలుగుతుంది.

డిజిటల్ అసమానతలు

కొవిడ్ తరవాత డిజిటల్ లెర్నింగ్ వేగంగా విస్తరించింది. స్కూళ్లలో డిజిటల్ పరికరాలు 2019లో 34శాతం ఉండగా, 2024లో 57శాతానికి పెరిగాయి. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు 44శాతం, ఇంటర్నెట్ సౌకర్యం 30శాతమే ఉంది. 'దీక్ష', 'స్వయం', 'పీఎం ఈ-విద్య' వంటి డిజిటల్ వేదికలు ప్రారంభమైనా, గ్రామీణ విద్యార్థుల్లో వినియోగం తక్కువే. ఇంటర్నెట్ వేగం, పరికరాల లభ్యత, విషయ నాణ్యత వంటి సమస్యల్ని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.




డాక్టర్ మంగళంపల్లి కిరణ్
అసోసియేట్ ప్రొఫెసర్, నానో శాస్త్ర పరిశోధకులు, ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ, అమరావతి

పనిమనిషే... రచయిత్రి!

అమెరికా అంటే చాలామందికి కలల తీరం. భూతల స్వర్గం. మరి అక్కడ పేదరికం లేదా? నిలువ నీడలేని అభాగ్యులు లేరా? గృహహింస లేదా? నిస్సహాయుల శ్రమను దోచుకునే స్వార్థపరులు లేరా? అన్ని సమస్యలూ ఉన్నాయంటూ అమెరికా మరో కోణాన్ని స్వానుభవంతో అక్షరబద్ధం చేశారు స్టెఫానీ ల్యాండ్. 'మెయిడ్: హార్డ్ వర్క్, లో పే, అండ్ ఎ మదర్స్ విల్ టు సర్వైవ్' రచయిత్రి కాకముందు వరకూ స్టెఫానీ జీవితకథ.

'ఇల్లులేని వారు ఉండే షెల్టర్‌లో నా కూతురు నడవడం నేర్చుకుంది...' అంటూ కఠోర వాస్తవాలకు పాఠకుల్ని సిద్ధం చేస్తూ మొదలవుతుంది ఈ పుస్తకం. ముక్కుసూటిగా జరిగింది జరిగినట్లు రాసుకొచ్చిన స్టెఫానీ కథలో మనమూ పాత్రలమై కలిసి ప్రయాణం చేస్తాం. హార్డ్ వర్క్ తాలూకు నొప్పుల్నీ, చాలీచాలని జీతపు బాధల్నీ, బిడ్డను పోషించుకోవడానికి తల్లి పడే అవస్థల్నీ ఆ అక్షరాలు కళ్లకు కడతాయి. స్టెఫానీది మధ్య తరగతి కుటుంబం. పదహారేళ్ల వయసులో జరిగిన కారు ప్రమాదం ఆమెను పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్‌కి గురిచేస్తుంది. తరవాత జీవితంలో ఆమె ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు ఆ సమస్యను మరింతగా పెంచుతాయి. ఎలాగైనా డిగ్రీ చేసి రచయిత్రి అవ్వాలన్న కలతో నగరానికి చేరుతుంది పాతికేళ్ల స్టెఫానీ. బాయ్‌ఫ్రెండ్‌తో అనుబంధం నిలకడైనదీ నమ్మదగినదీ కాదని తెలిసినా అనుకోకుండా గర్భం రావడంతో అతడి మీద ఆధారపడక తప్పదు. అయినా అది ఎంతోకాలం సాగదు.



హింసాత్మక బంధంలో కొనసాగలేక పసిబిడ్డను చంకనేసుకుని బయటపడుతుంది. పుట్టింట్లోనూ సరైన ఆదరణ లభించదు. దాంతో షెల్టర్‌లో తలదాచుకుంటుంది. ఏ పనిలోనూ ప్రత్యేక నైపుణ్యం లేదు కాబట్టి పనిమనిషిగా మారుతుంది. సాటి మనుషుల కష్టాన్ని గుర్తించలేని ఎగువ మధ్యతరగతి వికృత రూపం గురించి చెబుతూ 'వారికి నేనొక పేరులేని భూతాన్ని' అంటుంది స్టెఫానీ. ఆరేళ్లపాటు పనిమనిషిగా పనిచేస్తూ స్టూడెంట్ లోన్లతో, ప్రభుత్వ పథకాల సాయంతో పిల్లను పెంచుతూ తన చదువునూ కొనసాగిస్తుంది. ఆ క్రమంలో స్టెఫానీ పడ్డ తిప్పల్నీ, దిగమింగుకున్న అవమానాల్నీ చదువుతుంటే కడుపులో దేవినట్లవుతుంది. ప్రభుత్వ సాయం పొందడానికే ఎన్నో నియమాలు. వాటన్నింటినీ దాటుకుని ఎలాగో అది పొందితే వాళ్ల గురించి సామాజిక మాధ్యమాల్లో జలగలనీ, డ్రగ్స్ కోసం ప్రభుత్వాన్ని దోచుకునేవారనీ విమర్శలు. అవన్నీ చూస్తుంటే నోట్లో ముద్ద దిగేది కాదట! దారిద్ర్యరేఖను దాటి పైకి రావాలన్న పట్టుదలతో బిడ్డకోసం అవన్నీ భరించానంటుంది. డబ్బు కావాలంటే నిరంతరం పనిచేయక తప్పదు, మరోపక్క స్టూడెంట్ లోన్ తీసుకున్నందుకు పూర్తి సమయం కాలేజీకి హాజరుకావాలి. ఈ రెండింటి నడుమ పిల్లకు తల్లి ప్రేమను అందించలేని నిస్సహాయత... ఆమెను కుంగదీసేది.

ఆరేళ్ల క్రితం విడుదలైన 'మెయిడ్' బెస్ట్ సెల్లర్‌గా స్టెఫానీకి మంచి పేరు తెచ్చింది. రెండేళ్లకల్లా నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్‌గా వచ్చి టాప్ ఫైవ్ షోస్‌లో ఒకటైంది. ప్రతి ఎపిసోడ్ తరవాతా నేషనల్ డొమెస్టిక్ వయొలెన్స్ హాట్‌లైన్ నంబర్ ఇచ్చేవారు. హాట్‌లైన్ ప్రారంభించిన పాతికేళ్లకు మొదటిసారి ఈ సిరీస్ కారణంగా విపరీతంగా ఫోన్లు వచ్చాయట. ఖరీదైన ఉన్నత విద్య, ఆర్థిక అసమానతల గురించి 'క్లాస్' అనే మరో పుస్తకమూ రాశారు స్టెఫానీ. ఉపన్యాసకురాలిగా, జర్నలిస్టుగా గృహహింసపై స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తున్నారామె.

– మిహిర



తుపాకుల నీడలో...

యుద్ధాలు, సాయుధ ఘర్షణలు, ఇతర హింసాత్మక పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా చాలామంది ప్రాణాలు తీస్తున్నాయి. దాంతోపాటు తీవ్ర ఆర్థిక నష్టానికీ కారణమవుతున్నాయి. హింసా పూరిత వాతావరణం వల్ల నిరుడు ఆరు దేశాలు తమ జీడీపీలో 20 శాతానికి పైగా నష్టపోయాయి. కొన్నింటిలో ఇది ముప్పై అయిదు శాతానికన్నా ఎక్కువగా ఉంది. 2024లో హింస వల్ల అత్యధికంగా ఆర్థికమూల్యాన్ని చెల్లించుకున్న పది దేశాలు, వాటి జీడీపీలో వాటిల్లిన నష్టం... (శాతాల్లో)

అఫ్గానిస్థాన్	41.56
ఉక్రెయిన్	40.92
ఉత్తర కొరియా	39.14
సిరియా	33.97
సోమాలియా	24.71
సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్	22.48
కొలంబియా	19.66
పాలస్తీనా ప్రాంతాలు	19.42
బుర్కినా ఫాసో	18.97
సైప్రస్	16.75

(ఆధారం: గ్లోబల్ పీస్ ఇండెక్స్-2025)

జాతి భవితతో చెలగాటమిది!

కన్నేశాడంటే రాత్రికి రాత్రే ఇంటిని గుల్లచేసే గజదొంగ ఉన్నాడనుకోండి.. పోలీసులు ఏం చేయాలి? అతణ్ని అరెస్టు చేసి, పాతనేరాలు నిరూపించి, జైలుకు పంపాలి కదా. అలా కాకుండా ఫలానా దొంగ ఉన్నాడు జాగ్రత్త అని పొడిపొడి అక్షరాలతో ప్రభుత్వ వెబ్‌సైట్‌లో హెచ్చరిక ఒకటి పారేస్తే జనం భద్రంగా ఉంటారా? అలాగే ఆడపిల్లలను వేధించుకుని తినే ప్రబుద్ధులను కటకటాల వెనక్కి నెట్టకుండా.. వాళ్ల జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండండని పోస్టర్లు అంటిస్తే ప్రయోజనం ఏముంటుంది? నకిలీ విశ్వవిద్యాలయాల విషయంలో సర్కారీ యంత్రాంగం తీరు అచ్చంగా ఇలాగే అఘోరిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న దొంగ వర్సిటీలివి అంటూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏటా వెబ్‌సైట్‌లో జాబితాలు ప్రకటిస్తోంది. వాటి గురించి రాష్ట్రాల ఉన్నత విద్యాశాఖలకు, ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాస్తున్నామని సెలవిస్తోంది. దాంతో ఒరుగుతున్నదేంటి? ఆ నకిలీలను నిర్వహించే కేటుగాళ్లను కనీసం తమలపాకుతో అయినా అదిలిస్తున్నారా? తనిఖీలు జరిపి మూయిస్తున్నారా? అబ్బెబ్బే.. ఏమాత్రం ఒళ్లలవకుండా ఏసీ రూముల్లో కూర్చుని జనానికి జాగ్రత్తలు చెప్పడమే నిజమైన ప్రజా సేవ అని బలంగా నమ్మే యంత్రాంగం నుంచి ఇలాంటివన్నీ ఆశించడం అత్యాశే! అందుకే ఏటా అవే నకిలీ వర్సిటీలు యూజీసీ లిస్టులో దర్శనమిస్తున్నాయి. ఎందరో విద్యార్థుల జీవితాలతో అవి యమ దర్జాగా చెలగాటం ఆడుతున్నాయి!

గత నెలాఖరు నాటికి మన దేశంలో 22 నకిలీ వర్సిటీలు ఉన్నాయని యూజీసీ తాజాగా వెల్లడించింది. అందులో పది- దేశ రాజధానిలోనే నిక్షేపంగా వర్ధిల్లుతున్నాయి. ఉత్తర్ ప్రదేశ్‌లో నాలుగు, ఏపీ, పశ్చిమ్ బెంగాల్, కేరళల్లో రెండు చొప్పున, మహారాష్ట్ర, పుదుచ్చేరిల్లో ఒక్కొక్కటి దందా సాగిస్తున్నాయి. దిల్లీలోని ఒకదాని పేరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్! మరొకటేమో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్! ఐఐటీలు, ఐఐఎంలను పోలిన పేర్లతో నిర్భయంగా బోర్డులు తెరిచారంటేనే అర్థమవ్వట్లేదా... అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యం మీద ఆ మోసగాళ్లకు ఎంత గట్టి నమ్మకం ఉందో! యూపీలోని నొయిడాలో మహామాయ టెక్నికల్ యూనివర్సిటీ అని మరొక సార్థక నామధేయ నకిలీ వర్సిటీ ఉంది. దాని వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే యూజీసీ, ఏఐసీటీఈ, ఫార్మాకౌన్సిల్, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్, మెడికల్ కౌన్సిల్.. ఇలా చాంతాడన్ని



పుణ్యభూమి

సంస్థల నుంచి అనుమతులు ఉన్నట్లు చెప్పుకొనే తప్పుడు ప్రకటన కనిపిస్తుంది. దానికి లూధియానాలో కూడా మరో బ్రాంచ్ ఉందట! ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, ఓపెన్ యూనివర్సిటీ పేర్లతో పాటు ఆధ్యాత్మిక చదువులంటూ కొన్ని బోగస్ వర్సిటీలు వలలు విసురుతున్నాయి. నమ్మి వాటిలో చేరిన విద్యార్థులకు డబ్బూ పోయి విలువైన కాలమూ గంగలో కలిసిపోతోంది. మన విద్యావ్యవస్థను పరిహాసాల పాల్జేస్తున్న ఫేక్ వర్సిటీలపై మూడోకన్ను తెరవాల్సింది పోయి.. అరే బాబూ, మా బాధ్యతగా మేం చెప్పాం.. మోసపోతే అది మీ ఖర్మం అన్నట్లు వ్యవహరిస్తున్న వ్యవస్థను ఏమనాలి!?

దొంగ వర్సిటీలకు తోడు బూటకపు కళాశాలలకూ దేశీయంగా కొదవలేదు. నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఇలాంటివి ఇరవైకి పైగా ఉన్నట్లు ఇటీవల గుర్తించారు. ప్రభుత్వ అనుమతులు రాకున్నా ప్రవేశాలు జరిపి తీరా ఆఖరి పరీక్షల సమయంలో పిల్లల భవిష్యత్తును సాకుగా చూపి గుర్తింపునకు ఒత్తిడి తెచ్చే కాలేజీల తెలివితేటలను చూస్తే శకుని కూడా తెల్లమొహం వేయాల్సి వస్తుంది! ఇవి చాలవన్నట్లు నిర్దేశిత ప్రమాణాలు, తగిన మౌలిక వసతులు, అర్హులైన గురువులు, కనీసం పాఠాల ఊసేలేని కళాశాలలు చెదపురుగుల్లా పోగుపడి విద్యార్థుల ఉజ్జ్వల భవితను చీకట్లోకి నెడుతున్నాయి. మన ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో ఘోస్ట్ ఫ్యాకల్టీల కథ అంతులేని వ్యథ. ఉన్నవారూ సరిగ్గా క్లాసులకు రారు. చాలా ఇంజినీరింగ్ కళాశాలల్లో పీహెచ్‌డీలు చేసిన వారికి బదులు బీటెక్ ఉత్తీర్ణులే పాఠాలు చెబుతుంటారు. అలాంటి చప్పుచప్పు కాలేజీల్లో చదివినవారు నేటి నైపుణ్య ఆధారిత ప్రపంచంలో ఎలా నెగ్గుకొస్తారు? ఏనాడూ తరగతులు నిర్వహించిన పాపాన పోకపోయినా, అన్నీ సక్రమంగా నడిచినట్లు కాగితాలపై చూపించి పిల్లల నుంచి భారీగా డబ్బు గుంజి బీఈడీ పట్టాలు ప్రదానం చేసే కాలేజీలకు లెక్కేలేదు. వాటిని చేతపట్టుకుని ఉద్యోగాల్లోకి వచ్చేవారు భావిపౌరులను మేటిగా ఎలా తయారు చేయగలుగుతారు? ఒక ప్రాంతంలో అనుమతులు పొంది మరోచోట అనధికారికంగా కళాశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాలను అడ్డుకునే నాథుడూ లేరు. వాటి మూలంగా అతివిలువైన విద్యాసంవత్సరాన్ని నష్టపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇంకోపక్క 'న్యాక్' గుర్తింపు కోసం అడ్డదారులు తొక్కుతున్న ఉదంతాలు, నకిలీ పట్టాల బాగోతాలు మన చదువుల విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ఉన్నత చదువులకు పట్టిన ఈ మకిలిని వదిలించడానికి ప్రభుత్వాలేం చేస్తున్నాయి మరి అంటే- 'ఆ ఒక్కటీ అడక్కు' అన్నట్లుగా వేడుక చూస్తూ కూర్చుంటున్నాయి! ఇండియా నిజమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ముందు విద్యారంగాన్ని బాగుచేసుకోవాలన్న సోయి సర్కార్లకు వస్తుందంటారా అసలు?

– వేణుబాబు మన్నం

ఏనుగుకు ఎలుకంటే భయమా?

హాయ్! బుజ్జీ!!

నేస్తాలూ.. జూ పార్కులో, సర్కస్‌లో, టీవీల్లో, లేదంటే ఎక్కడైనా గుళ్లలో ఏనుగుల్ని చూసే ఉంటారు కదా! అవి చాలా పెద్ద సైజులో అంతెత్తున, మనం పైకి ఎక్కలేనంతగా ఉంటాయి. ఇకపోతే, ఇళ్లల్లో అటూఇటూ పరుగెట్టే ఎలుకల్ని ఎప్పుడో ఒకసారి చూసే ఉంటారు. ఇవి చిన్నగా ఉంటాయి. ఇంకా చెప్పాలంటే, ఏనుగు కాలిగోరుకన్నా తక్కువ సైజులోనే ఉంటాయి. మరి, ఏనుగులకు ఎలుకలంటే భయమా! ఎలుకల్ని చూడగానే వణికి పోతాయని, వెంటనే వెనుకడుగు వేస్తాయని చెబుతుంటారు. చాలామంది ఇదంతా నమ్ముతారు కూడా! అంతటి భారీ శరీరంతో ఉండే ఏనుగు.. తన కాలిగోటికి్కూడా సరిపోనంత చిన్నసైజులో ఉండే ఎలుకకు భయపడిపోతుందంటే ఆశ్చర్యం వేస్తుంది కదూ! చాలామంది



ఇదంతా నమ్మడానికి కారణం.. ఏనుగు తొండం చివరి నుంచి ఎలుక లోపలికి వెళ్లిపోతుందని, అలా వెళ్లి ఏనుగుకు ఊపిరాడనివ్వదని భావిస్తుంటారు.

నిజం ఏమిటంటే, ఏనుగుకు ఎలుకలంటే ఏ మాత్రం భయం ఉండదు. ఏనుగులే కాదు ఇతరత్రా ఏ జంతువులైనా ఎదురుగా ఎలుక, పాము తదితర ప్రాణులేవైనా అకస్మాత్తుగా ఎదురుపడినప్పుడు కొద్దిగా భయపడతాయి. అనుకోకుండానే, తమకు తెలియకుండానే వెనుకడుగు వేస్తాయి. అదంతా భద్రత కోసం జాగ్రత్త పడటం అనుకోండి. అంతేతప్ప, ఎలుకంటే ప్రత్యేకించి భయమేమీ ఉండదు. ఒకవేళ ఎలుక తొండంలోకి దూరి పైకి పాకే సాహసం చేస్తే ఎలా..అన్నదే మీ అనుమానమా! ఏమీలేదు, ఏనుగు ఒక్కసారి శ్వాస తీసుకుని బయటికి బలంగా ఊదేయగలదు! అంతే! కాకపోతే, ఏనుగులకు తేనెటీగలంటే మాత్రం కొంచెం భయం ఎక్కువ. తేనెటీగ కుడితే బాధగా ఉంటుంది కదా. అందుకని, తేనెటీగల గుంపు కనిపిస్తే మాత్రం ఏనుగులు పక్కకు తప్పుకొని, తమ దారి తాము చూసుకొంటాయి.

– శ్రీజన్

నేనెవర్ని?

1. మూడు అక్షరాల పదాన్ని నేను. 'పురుగు'లో ఉంటాను. కానీ 'పరుగు'లో లేను. 'అత్త'లో ఉంటాను కానీ 'అచ్చు'లో లేను. 'బడి'లో ఉంటాను కానీ 'బలం'లో లేను. ఇంతకీ నేనెవర్ని?

2. నేనో నాలుగు అక్షరాల పదాన్ని. 'చలం'లో ఉంటాను కానీ 'కలం'లో లేను. 'దరువు'లో ఉంటాను కానీ 'పరువు'లో లేను. 'రంపం'లో ఉంటాను కానీ 'పాపం'లో లేను. 'రాగం'లో ఉంటాను కానీ 'రాగి'లో లేను. నేనెవరినో తెలిసిందా?

జవాబులు: 1. పుత్తడి 2. చదరంగం

నిలకడగా కృష్ణా నది వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నదిలో వరద ప్రవాహం శనివారం నిలకడగా ఉంది. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి ఉదయం ఆరు గంటలకు 2,05,950 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేశారు. తర్వాత ప్రవాహం తగ్గింది. ఉదయం తొమ్మిది గంటలకు బ్యారేజీ వద్ద 40 గేట్లను నాలుగు అడుగులు, 29 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తారు. సముద్రంలోకి 1,67,174 క్యూసెక్కులు విడుదల చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ఇదే పరిస్థితి ఉంది.

మేలుకుందాం... మార్చుకుందాం!

దుర్గగుడి ఘాట్‌రోడ్డుకు.. ప్రత్యామ్నాయం ఏదీ?

ఈనాడు, అమరావతి



1.1.2008: దుర్గగుడిలో భవానీ దీక్షల విరమణ వేడుకల వేళ.. భక్తులు ఆలయానికి పోటెత్తారు. క్యూలైన్లు కిక్కిరవడంతో.. ఘాట్‌రోడ్డు మీదుగా వారిని పైకి వదిలేశారు. భారీగా ఘాట్‌రోడ్డు మీదకు రావడంతో.. పరిస్థితి చేయి దాటింది. భక్తులు ఎటూ వెళ్లే వీలులేక.. తొక్కిసలాట జరిగి ఎనిమిది మంది చనిపోగా.. చాలామంది గాయపడ్డారు.

ఈ ఘటనకు సరిగ్గా 17 ఏళ్లు. కానీ.. ఇప్పటికీ ఏ ఉత్సవాలు జరిగినా.. ఆ ఘాట్‌రోడ్డే దిక్కు. వాహనాలు వెళ్లడానికి, దిగడానికి ఒకటే మార్గం. ఘాట్‌రోడ్డు మీద నుంచే ఓ మూలగా క్యూలైన్లను వేయాల్సిన పరిస్థితి. క్యూలైన్లు కిక్కిరిసిపోతే.. ఘాట్‌రోడ్డు మీద నుంచి నడిచి వందల మంది కొండపైకి వచ్చేస్తుంటారు. సెప్టెంబరులో దసరా వేడుకల్లోనూ.. ఇంతే. ఘాట్‌రోడ్డుకు ప్రత్యామ్నాయంగా అనేక మార్గాలను అన్వేషించినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు.

ఈవోలు మారినప్పుడల్లా.. : ఈవోలు మారినప్పుడల్లా.. ప్రత్యామ్నాయ.. నమూనాలు మారిపోతున్నాయే తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. తాజాగా.. కాశీబుగ్గలో వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది చనిపోయిన నేపథ్యంలో.. మనమూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి. సాధారణ రోజుల్లోనే వేలాదిగా.. ఏటా రెండు కోట్ల మంది వస్తుండడంతో. . భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దుర్గగుడికి వచ్చివెళ్లేందుకు సరైన పరిష్కారం కనుగొనాలి.

రెండో ఘాట్‌రోడ్డు ప్రతిపాదన.. : ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు ఓంకారం మలుపు వద్ద కలిసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఇంద్రకీలాద్రిపై చేపట్టాలనే ప్రతిపాదన ఉంది. కె.ఎల్.రావు హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతం నుంచి కొండపైకి మరో ప్రత్యామ్నాయ మార్గం వేయాలని ప్రణాళికలు వేశారు. ఈ ప్రాంతానికి పక్కనే.. గత ఈవో రామారావు హయాంలో ప్రస్తుత ఘాట్‌రోడ్డుకు సపోర్టింగ్ వాల్ నిర్మించారు. ప్రత్యామ్నాయ ఘాట్‌రోడ్డు ప్రతిపాదనను మాత్రం పక్కన పెట్టేశారు.

నమూనాలతో సరి: కొండపైకి కింద నుంచి నేరుగా పిల్లర్ల ద్వారా కనకదుర్గానగర్ మీదుగా ఓ ర్యాంప్‌ను నిర్మించే ప్రతిపాదనలు, నమూనాలు రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. ఏడంతస్తుల మహామండపం మెట్ల మార్గం నుంచి భక్తులను భారీగా పంపడానికి వీల్లేదని అధికారులు హెచ్చరించారు. దీంతో మహామండపం పైభాగం వరకూ చేరేలా ర్యాంప్ వేయాలని నమూనాలు వేసి.. రూ.లక్షలు కరిగించారు. ☛ దసరాల వేళ.. గతంలో పవర్ లిఫ్ట్‌లను కూడా కనకదుర్గానగర్ మీదుగా ఏర్పాటు చేసి.. భక్తులను కొండపైకి తీసుకెళ్లాలని ఏర్పాట్లు చేసినా.. మూణ్నాళ్ల ముచ్చటే అయ్యాయి.

భవానీ మండల దీక్షలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి: భవానీ మండల దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. దుర్గమ్మ ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేసి.. పల్లకీలో ఊరేగింపుగా మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు తీసుకొచ్చారు. ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణతో గణపతి పూజ చేయించి.. లాంఛనంగా దీక్షలు ప్రారంభించారు. అప్పటికే దీక్షా వస్త్రాలు ధరించిన భక్తులు మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తుకు చేరుకున్నారు. అర్చకులు వారికి మాలధారణ చేశారు. భవానీల శరణు ఘోషతో మహామండపం మార్మోగింది. ఈనెల 5 వరకు మండల దీక్షల స్వీకరణకు వీలుందని స్థానాచార్య తెలిపారు. అర్ధ మండల దీక్షల స్వీకరణ ఈనెల 21 నుంచి 25 వరకు చేపట్టవచ్చన్నారు.

దెబ్బతిన్న పంటల రక్షణపై కేవీకే శాస్త్రవేత్తతో ఫోన్‌ఇన్ రేపు





డి.సుధారాణి

మొంథా తుపాను పంటల్ని నిలువునా ముంచేసింది. దీనికి ముందు వర్షాలు చాలా వరకు దెబ్బతీశాయి. వరుస అలజడుల నేపథ్యంలో ఉన్న పంటనైనా కాపాడుకోవాలని రైతు తాపత్రయ పడుతున్నాడు. ఈనేపథ్యంలో వరి, మినుము, చెరకు, తదితర పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు.. మీతోడు' ఆధ్వర్యంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డి.సుధారాణితో ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రైతుల సమస్యలు, సందేహాలకు ఆమె సమాధానాలు ఇస్తారు. అన్నదాతలు చేయాల్సిందల్లా కింది సెల్ నెంబరుకు సూచించిన సమయంలో ఫోన్ చేయడమే.

- ఘంటసాల, న్యూస్‌టుడే

8008 201253

తేదీ: 03-11-2025 సోమవారం
ఉదయం: 11 నుంచి 12 గంటల వరకు

దుర్గగుడి సౌర విద్యుత్తు ప్లాంట్‌లో మార్పులు

రెండు 500 కిలోవాట్లు చొప్పున విభజిస్తూ దరఖాస్తు

ఈనాడు కథనానికి స్పందన

సూర్యారావుపేట : ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానానికి సౌర విద్యుత్తు ఏర్పాటులో దుర్గగుడి అధికారులు మార్పులు చేస్తూ దరఖాస్తు చేసుకున్నారని విద్యుత్తు ఎస్ఈ యు.హనుమయ్య తెలిపారు. సౌర విద్యుత్తు మిగులు ఉన్నా.. దుర్గగుడికి విద్యుత్తు బిల్లులు భారం వస్తోందంటూ 'ఈనాడు'లో 'సౌరభానికి.. నిబంధనల గ్రహణం' శీర్షికన ప్రచురితమైన కథనంపై ఎస్ఈ స్పందించారు. దుర్గగుడికి సంబంధించి 2022, సెప్టెంబరు 5న 1000 కిలోవాట్ల (1 మెగావాట్) సామర్థ్యం ఉన్న సౌర విద్యుత్తు ప్లాంట్‌ను పాతపాడులో ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ ఏపీ ఈఆర్‌సీ నిబంధనల ప్రకారం సౌర విద్యుత్తు ప్లాంట్ 500 కిలోవాట్లకు మించరాదన్నారు. అంతే కాకుండా ఏపీసీపీడీసీఎల్‌తో దుర్గగుడి అధికారులు ఎలాంటి సౌర ఒప్పందం కుదుర్చుకోలేదని వివరించారు. ఈ విషయాన్ని దుర్గగుడి అధికారులకు లేఖ ద్వారా తెలియజేశామని.. వారు ప్లాంట్ సామర్థ్యాన్ని రెండు 500 కిలోవాట్లుగా విభజిస్తూ దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆ దరఖాస్తును వెంటనే అనుమతించామని.. వారు నెట్ మీటరింగ్ ఏర్పాటు చేసుకుంటే ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్తు దుర్గగుడి లెక్కలోకి వస్తుందని ఎస్ఈ వివరించారు.

రేషన్ దందాకు.. రంగు పడుద్ది

అక్రమ రవాణా అరికట్టే కిట్ల సరఫరా

ఈనాడు, అమరావతి

అధికారులు పట్టుకున్నా అవి రేషన్ బియ్యమే అని నిరూపించేందుకు పుణ్యకాలం గడిచిపోతోంది. ఈ ఆలస్యానికి కళ్లెం వేసేందుకు కూటమి సర్కారు వినూత్న ప్రయత్నం చేసింది. పట్టుబడిన వెంటనే ర్యాపిడ్ పరీక్ష ద్వారా అవి రేషన్ బియ్యమా లేక సాధారణ బియ్యమా అని తేల్చి చెప్పేందుకు రంగం సిద్ధం చేసింది. సంబంధిత కిట్లు క్షేత్ర స్థాయికి చేరాయి.



జిల్లాలకు చేరిన 61 కిట్లు.. కృష్ణాకు 43, ఎన్టీఆర్‌కు 18 చొప్పున మొత్తం 61 కిట్లు ఆయా జిల్లాల డీఎం కార్యాలయాలకు సరఫరా చేశారు. అక్కడ నుంచి ఇప్పటికే 90 శాతం కిట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులకు అందజేశారు. త్వరలో వీటితో పరీక్షలు మొదలవుతాయి.

పట్టుకున్న చోటే తేలుస్తారు.. చౌక బియ్యం పట్టుకున్న తర్వాత పట్టుబడిన వారు అవి రేషన్ బియ్యం అని ఒప్పుకోరు. అప్పుడు ఆ బియ్యం నమూనాలు జిల్లాలోని డీఎం కార్యాలయంలోని ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ నిపుణులు పరీక్షించి నివేదిక ఇచ్చే నాటికి ఆలస్యం అవుతుంది. కొన్నిసార్లు నివేదికలు తారుమారు చేసే ప్రమాదం లేకపోలేదు. ఈ జాప్యాన్ని నివారించేందుకు హైడ్రోక్లోరిక్ యాసిడ్, థియోసైనేట్ ద్రావకాలతో ప్రత్యేక కిట్లు అందుబాటులోకి తెచ్చారు.

పరీక్షించేది ఇలా.. పేదలకు పోషకాలు అందించేందుకు ప్రతి వంద బియ్యపు గింజలకు ఐరన్, బీ12, ఫోలిక్ యాసిడ్ పోషకాలున్న ఓ బియ్యపు గింజను (ఫోర్టిఫైడ్ కెనెల్) కలుపుతారు. సాధారణ బియ్యంలో ఈ ప్రత్యేకత ఉండదు. బియ్యం పట్టుకున్నాక అందులో 50 గ్రాముల బియ్యం ప్లాస్టిక్, పేపర్ ప్లేట్‌లోకి తీసుకుంటారు.



బియ్యం మొత్తం తడిసేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను స్ప్రే చేస్తారు. 10శాతం థియోసైనేట్ ద్రావణాన్ని పోయాలి. ప్రత్యేక పోషకాలున్న బియ్యపు గింజలు ముదురు ఎరుపు రంగులోకి మారతాయి. సాధారణ బియ్యం అయితే యథాస్థితిలో ఉంటాయి.

3 నుంచి యువతకు నైపుణ్య శిక్షణ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): నిరుద్యోగ యువత స్వయంఉపాధికి జనశిక్షణ సంస్థాన్‌లో ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ ఎన్.విద్యా కన్నా, డైరెక్టర్ ఎ.పూర్ణిమ తెలిపారు. 3 నుంచి అసిస్టెంట్ డ్రెస్ మేకర్ (3 నెలలు), 5 నుంచి హ్యాండ్ ఎంబ్రాయిడరీ (3 నెలలు), 7 నుంచి అసిస్టెంట్ జ్యూట్ క్రాఫ్ట్ ప్రొడక్ట్ మేకర్ (3 నెలలు), 8 నుంచి బ్యూటీ కేర్ అసిస్టెంట్ (3 నెలలు), 11 నుంచి కటింగ్, టైలరింగ్ (3 నెలలు), 12 నుంచి మెషిన్ ఎంబ్రాయిడరీ (2 నెలలు), 13 నుంచి ఏసీ రిపేర్ (3 నెలలు), హోమ్ క్రాఫ్ట్ (పది రోజులు), 14 నుంచి జామ్, జ్యూస్‌లు (7 రోజులు), 17 నుంచి టెక్స్‌టైల్ ప్రింటింగ్ (2 నెలలు), 23 నుంచి స్మాకింగ్ (15 రోజులు) 24 నుంచి ఫ్యాబ్రిక్ పెయింటింగ్ (15 రోజులు), మిర్రర్ వర్క్ (15 రోజులు) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మొగల్రాజపురంలోని రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్న జనశిక్షణ సంస్థాన్ కార్యాలయం లేదా 0866-2470420 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఎవరీ బంగారు?!

వైకాపా హయాంలో డీజీపీ కార్యాలయం వద్ద కలిశానన్న ఫిర్యాది..

వైకాపా హయాంలో పోలీసు శాఖలో తిష్ఠ వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేష్‌బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. దీనిపై శుక్రవారం పీటీ వారెంట్‌పై నిందితురాలు అరుణను విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.

ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి.. తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.

పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అరుణ నియమించుకున్న ఏజెంటా?

ఈనాడు - అమరావతి

ప్రస్తుతం అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏమాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తెచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా.. నిన్ను నాశనం చేస్తా అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా.. ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్ బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.



అరుణ

భయపడి నాలుగున్నరేళ్ల తర్వాత ఫిర్యాదు

ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు.. విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించమని తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేష్‌బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైకాపా హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండడంతో రమేష్‌బాబు.. ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. ఇందుకు వీరి బెదిరింపులే కారణం. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో. నెల్లూరు పిలిపించి.. వృద్ధుడిని తీవ్రంగా బెదిరించి పంపారు. ఇటీవల అరుణ అరెస్టు తర్వాత.. నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఫిర్యాదుదారుడు రమేష్‌బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్....

తాము ఏ నెంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా ఉండేందుకు అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. ఎక్కడా మొబైళ్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేష్‌బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్నంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏవైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో... రూ.24.50 లక్షలు రమేష్‌బాబు వీరులపాడు వారికి అందజేశారు.

అత్యంత పారదర్శకంగా పింఛన్ల పంపిణీ

కేదారేశ్వరపేట: పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దోహదం చేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. శనివారం ఖుద్దూస్‌నగర్, కేదారేశ్వరపేటలో అధికారులతో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో వివిధ క్యాటగిరీల పింఛన్లకు సంబంధించి లబ్ధిదారులకు రూ.99.43 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. పలువురు లబ్ధిదారులతో ఆయన స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

VEHICLES FOR SALE
Kusalava Hyundai Promise



* 2018 Model Santro AT Just for Rs.3.25 Lakhs
- Air Bags
- ABS
- Automatic

Finance Available with low EMI
1 Lakh per
5 Years - Rs.2,327/-
3 Years - Rs.3,418/-
Conditions apply.
Available More Models
Creta, i 20, Verna, Exter, Nios, G.i10, Swift Dzire, Nexon, Brezza, Polo, Honda City, Baleno etc.
Kusalava Hyundai Ph: +91 99664 20510

For Sale Volvo Buses Seater(5) Volvo B11R BS-IV, June 2018 Model, 13.5 mtr, 52-Seater, BR Registered, Well-Maintained Fleet, Run Approx. 9Lakh Km. Buses Operated under BSRTC Contract (Now Closed) Ideal for Intercity operations. For more details: 98102 99062

రాజమండ్రిలో ప్రముఖ సంస్థకు కాంట్రాక్టుకు తిరిగిన 2022 Sept మోడల్, కండీషన్‌లో గల Bolero- Neo (నియో), N4 వెహికల్స్ 20 మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. సం.ప్ర: 9676144027

BUSINESS SERVICES

BUSINESS OFFER

అమరావతి CRDA పరిధిలో రానున్న జింబ్ ఖానా క్లబ్ కొరకు పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ కావలెను. ✆ 62817 64753.

IndiaStudent.Com AI EdTech Pvt Ltd, Franchise Offer: @ 5L/Dist & We need Invstmnt 5L-5Cr. Good Returns. ✆ 9908981464

లైఫ్‌టైమ్ స్థిరమైన ఆదాయం కావాలా ? ఎలాంటి పెట్టుబడి లేకుండా జీవితకాల అవకాశం. కొద్దిమందికే అవసరం ఉన్నవారు సంప్ర: ✆ 90909 00069

స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యువలరీ వ్యాపారం చేస్తూ, ప్రతిరోజు ఫిక్స్‌డ్ సంపాదన పొందండి! ✆ 63095 72064, 73862 75652.

విజయవాడలోని ప్రముఖ హోల్‌సేల్ మెడికల్ (రన్నింగ్‌లోవున్న) డిస్ట్రిబ్యూటర్‌కు స్లీపింగ్ పార్టనర్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర : 94407 41128.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any Time Any Where ✆ 97043 64389.

SOLAR PRODUCTS

రూ.16000/-తో సోలార్ విద్యుత్ 30సం.లు ఫ్రీగా కరెంటు. రూ. 78,000/- క్యాష్ బ్యాంక్ సబ్సిడి AP టాప్ సోలార్ కంపెనీ. మహాళి నాగరాజు ✆ 81431 25777

BUILDING CONSTRUCTION

Raghava Associates We Do VMC/ APCRDA/ LRS/BPS Approvals, Elevations & Structural Designs, Building Contracts. ✆ 98851 12999.

ARCHITECT & ENGINEERS

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech ఇంజినీర్‌చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5 yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504.

SASI WATER PROOFING
1) బాత్‌రూమ్స్ లీకేజ (టైల్స్ పగలకొట్టకుండా)
2) స్లాబ్ లీకేజ (ఫ్లోరింగ్ పగలకొట్టకుండా కోటింగ్స్)
3) వాటర్ ట్యాంక్ లీకేజ
4) చెదల మందు కొట్టబడును.
5) FOSROC CHEMICALS SHOP
✆ 99121 89279

EDUCATION

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, All Objective సబ్జెక్ట్స్ ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్దతిలో రూ.1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★ 25 yrs. Exp., 5 yrs. Warranty ★ Smell Less ★ Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

Wanted: Steel Ramp for Puzzolana 200 TPH Stone Crusher for Sale: Oil-type Stone Crusher in good Working Condition. 94907 94677, 76608 86583.

భారీపరిశ్రమలోని ఉపయోగించని/ పనికిరాని యంత్ర పరికరాలు కొనబడును. ఏదైనా పరిశ్రమ అమ్మాలని/ కొనాలని ఉన్నా సంప్ర॥ amaravati.hyd26@gmail.com ✆ 94403 78266.

INDUSTRIAL SHED

1828 Sq.yds Industrial Land @ APIIC Kondapalli, Amaravati, AP with compound wall, 25hp power, 5000 sft shed. Cont: 97046 35917

PEOPLE CARE

OLD AGE HOME

విశ్వశాంతి గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 995175 1166, 95052 76677

REAL ESTATE

గొల్లపూడిలో 26 వేలు అద్దె వచ్చు 1500చ.అ. కమర్షియల్ ఆఫీస్ 32 లక్షలు. విజయవాడ వన్‌టౌన్‌లో అద్దెలు వచ్చు బిల్డింగ్స్, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా శ్రీవాసవి రియల్‌ఎస్టేట్స్. ✆ 93970 43430, 98856 40945.

మంచి Investment చేయాలి అనుకుంటున్నారా! అయితే తక్కువ టైంలో ఎక్కువ returns వచ్చే మా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కండ్రిక వెస్ట్ బైపాస్ హైవేను అనుకుని 55 ఎకరాల Residential ప్లాట్స్‌నందు invest చేసుకోగలరు. Pre Launching ఆఫర్ కలదు. ఫ్యామిలీతో సైట్ విజిట్ ఫ్రీ. ✆ 81848 96999.

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో మీ ప్లాట్స్, స్థలాలు, పొలాలు, అమ్మదలచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు. 93999 55545.

బందరురోడ్‌లో CRDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీలో గజం రూ.14000 & 20,000. హౌస్-45లక్షలు/ 68లక్షలు 92460 30956, 92906 68557

గుంటూరు సిటీ, గోరంట్ల, రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 89195 62183.

FLAT FOR SALE

Premium 3BHK Flat 2360 Sq.Ft., Fully Furnished & Ready to Occupy. 2 Car Parkings, Loyola College Road, VJA. ✆ 80999 56788.

Gannavaram 3BHK Flat for sale. 85Lacs 98666 69123, 2BHK 4Flours Building for Sale. 3.5Cr (Under Construction). 76748 19123

VJA, New RTC Colony, E/F, New 2BHK (1400S.Ft) Individual Floor & Ayyappa Nagar, E/F & W/F, 2BHK (1100S.Ft), Semi Furnished, 100% Loan Approval. ✆ 90144 47273.

4 BED ROOM
LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

విజయవాడ, అయోధ్యనగర్, శ్రీనివాస్ హైట్స్-3 మరియు బృందావనంలో కార్, టూవీలర్ పార్కింగ్‌తో 2nd ఫ్లోర్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ రెండు 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 63013 51779.

కానూరు మహదేవపురం కాలనీ వద్ద 1400 S.Ft. గల 3BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 98493 11499, 70328 58359.

విజయవాడ నక్కలరోడ్డు ఆంధ్రహాస్పిటల్ అనుకొని 6 ఫ్లోర్ల న్యూకమర్షియల్ బిల్డింగ్ (2024 ప్లాన్), 1 ఫ్లాట్ 2670 Sft. మొత్తం 12 ఫ్లాట్లు అమ్మకము. ✆ 88856 64444, 92479 86114.

APARTMENT FOR SALE



విజయవాడ చిట్టినగర్ ఏరియాలో 186 చ.గ. గల G+5 అపార్ట్‌మెంట్ లో ప్రతి ఫ్లోర్ 1350 SFT ఫుల్లీ ఫర్నీచర్, కార్ పార్కింగ్ మరియు లిఫ్ట్ సౌకర్యంతో పూర్తిగా కానీ, లేక విడివిడిగా కాని అమ్మబడును.
✆ 98660 72200

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లుతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

విజయవాడ పోరంకిలో బందరురోడ్‌కి 100మీ॥ న్యూ అపార్ట్‌మెంట్ పార్కింగ్ + 5Nos 3BHK ఫ్లాట్స్ మొత్తం బిల్డింగ్ అమ్మకం ✆ 98851 56973.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌ॥ తో గృహప్రవేశంకు సిద్ధముగా ఉన్న ఈస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్స్. ✆ 93946 26067/ 94903 53541.

విజయవాడ: న్యూ 3BHK ఫ్లాట్స్ (1700 SFt.) గద్దె వెంకటరామయ్య నగర్ &న్యూ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) పాయకాపురం, ఉడాకాలనీ. ✆ 86881 98639

3BHK Duplex Flat 2320 Sft two car parking, 66 Yards UDS. 1st Lane, Venkateswara Nagar, VIJ. 94402 32921.

2BHK Apartments for Sale in Eedupugallu With 2Lifts Near to Airport Cost 13 Lakhs. ✆ 96426 61177.

FLAT FOR SALE: West Facing, Fully Furnished 3 BHK New Flat, 1925 Sft, Beside Slate International School, Poranki. Car parking 100 Sft. ✆ 81065 49293.

2 BHK ఫ్లాట్, రీజనబుల్ రేటుకే ప్రసాదంపాడు సాయిబాబా గుడి దగ్గరలో N/E కార్నర్, 100% వాస్తుతో 1st ఫ్లోర్‌లో అమ్మకమునకు కలదు. ✆ 96422 44567

మొగల్‌రాజపురం SBI కాలనీ, 4thలైన్‌లో గృహప్రవేశమునకు సిద్ధముగా దేవిరెసిడెన్సీనందు 3BHK డీలక్స్‌ఫ్లాట్ (2650S.Ft.) అమ్మబడును. ✆ 99497 46789

టైం హాస్పిటల్‌కి ఎదురుగా బందరురోడ్డుకి అతిసమీపమున అశోక్ నగర్ నందు 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 76800 70510.

మొగల్రాజపురం జమ్మిచెట్టు ఫ్లాట్ 302 శ్రీరామ్ ప్రియా రెసిడెన్సీ 3 BHK ఈస్ట్ ఫేస్. ✆ 94910 40015

పోరంకి, సాయినగర్‌లో 2500 SFT గల ఫుల్లీ ఫర్నిష్డ్ 1st ఫ్లోర్ ఫ్లాట్ (ఫ్లోర్‌కి ఒకటి మాత్రమే) అమ్మబడును ✆ 94908 67888.

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడ, గొల్లపూడి, దేవీనగర్, సింగ్‌నగర్, యనమలకుదురు, వెటర్నరీ కాలనీ, తాడిగడపలో అమ్మకమునకు కలవు. ✆ 70134 39314.

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ,నందమూరి నగర్ మారుతి కార్ల షోరూం వెనుక షిర్డీసాయి హైట్స్‌లో పర్నిష్డ్ 3BHK ఫ్లాట్స్ టోటల్‌ప్లింత్ 1,431 SFt, 4th ఫ్లోర్, W/F రెడీటుఆక్యుపై @ 53ల బ్యాంక్‌లోన్ తో. ✆ 98492 42413

మాచవరం SRR కాలేజ్ ప్రక్కన HDFC బ్యాంకు ప్రక్క రోడ్డులో 3 BHK ఫ్లాట్, 1350 S.Ft. అమ్మకం ✆ 94904 08529, 94404 89894.

పటమట న్యూ RTC కాలనీ ప్రైమ్ లొకేషన్
40 అ॥ రోడ్డు (తూర్పు) ఫేస్
ఫ్లోర్‌కి ఒక్క 3 BHK డీలక్స్ ఫ్లాట్
అమ్మకమునకు కలవు
✆ 98668 05653

మొగల్‌రాజ్‌పురం వద్ద - 2,3 BHK, బృందావన్‌కాలనీలో - 2, 3 BHK, లలిత జ్యుయలరీలో 5 BHK డూప్లెక్స్ హౌస్, 3 BHK, పటమటలో 3, 4 BHK (నో బ్రోకర్స్). ✆ 92999 99714.

ముత్యాలంపాడు శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ వారి జంపాని హైట్స్‌లో న్యూ 3BHK డీలక్స్ ఫ్లాట్స్ సేల్. రెడీటు ఆక్యుపై ✆ 90520 66846, 8074815982

పడమట మీసేవ దగ్గర సాయిరమ్య నివాస్ పెంట్ హౌస్ 700 sft (25.8 Sq.Yds) కార్‌పార్కింగ్‌తో 25 లక్షలకి అమ్మకం. ✆ 9848254909.

పోరంకి టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులో కబోర్డ్ వర్క్, కార్ పార్కింగ్, CRDA అప్రూవల్‌తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 92464 75466.

కానూరు, శ్రీరామ్‌నగర్, సిద్దార్థ కాలేజ్‌రోడ్, Opp శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145Sft, డీలక్స్ 3BHK విత్ కబోర్డ్స్, ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకం ✆ 82475 88099

KANURU

3BHK - 1470Sft North, 2BHK-1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445

Sri Lakshmi Nilayam, NTR Marg, Siri Nagar (Opp.Ria Orthopedic Hospital) Just 10 mins from Benz Circle 2BHK 1100 Sq.ft E/F, Car Parking Living: 950 Sq.ft, Site: 48 Sq.Yds Price: 65Lakhs WhatsApp Only: 76720 96106

కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో, E/W, న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్. 56లక్షలు. ✆ 89195 70872, 96428 47736

న్యూ 3 BHK ఫ్లాట్స్
కానూరు విజయలక్ష్మి థియేటర్ దగ్గర మైత్రి నగర్‌లో
1895 S.Ft. గల 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి.
99497 16957

బందరు రోడ్‌కి దగ్గర్లో కానూరు రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన 2400SFt గల న్యూ 3BH డీలక్స్ ఫ్లాట్స్ గలవు. 89196 79256, 99898 55219

3BH తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలవు. ★ బల్లెంవారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు 97017 98726, 89196 79256

TADIGADAPA

150 చ॥గ॥ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు (E/F) తాడిగడప, మనోజ్‌నగర్‌లో అమ్మకానికి కలవు కబోర్డ్స్ & కార్ పార్కింగ్. ✆ 98851 22909.

Tadigadapa donka road Vinod public school road 2 nd floor 2 bhk old for sale. Ph: 98493 61306

తాడిగడప డొంక, వాటర్ ట్యాంక్‌రోడ్ BSR Towers, 1st ఫ్లోర్, 2BHK (950 Sft) ఫ్లాట్ అమ్మకం. ✆ 99122 16465, 79930 95440.

బందరు రోడ్డు సిద్ధార్థ Eng. కాలేజి ఎదురు తాడిగడప పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK (1800 S.Ft.) అమ్మకం. (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

ప్రియ పచ్చళ్ళు Opp. సీతాపురం కాలనీలో 1119చ.అ. ప్లింత్, 70చ.అ. కామన్, 120చ.అ. కార్‌పార్కింగ్, 47 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో 3BHK వెంకట్రామ్ టవర్స్, ఫ్లాట్ నెం.201 బ్యాంకు వారి వేలం ద్వారా అమ్మకం ప్రారంభ ధర: 41,00,000/- ఫోన్: 90301 61117

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్ అమ్మకం 1100SFt, 2nd ఫ్లోర్ లిఫ్ట్ కార్ పార్కింగ్ సౌ॥లతో మనస్విని హైట్స్, చిన్మయి జ్ఞాన మందిరం దగ్గర రామవరప్పాడు. ✆ 83743 34268

3 BHK W/F 1735 Sft 62 UDS 2006 Blt. 75 Lacs. 302 Reshma Apart. Nr. Ayush Apcob Lane Sriramachandra Ngr. VJA. ✆ 9885016655.

GANNAVARAM

గృహప్రవేశమునకు సిద్ధముగా గన్నవరం శ్రీనగర్ కాలనీలో అమరావతి ఎన్‌క్లేవ్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94406 61789.

SATYANARAYANAPURAM

2BHK Flat in S.N. Puram VJA for sale 24 yrs.old Around 1350sft including free space no Car park. ✆ 81798 00259.

VJA , సత్యనారాయణపురం, మాచే నూతనంగా నిర్మించిన 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధముగా కలవు. ✆ 94403 57164, 98666 01999.

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji Street, Sitharampuram, VZA. Near Anil estate. E/F, 279 Sq.Yd. Suitable for both resi & comm purpose. Prime location. Clear title. Ph: 8790277465

గురునానక్ కాలనీ RR గార్డెన్స్‌లో 312 చ॥గ॥లలో కమర్షియల్ & రెసిడెన్షియల్ G+2 ఇండివిద్యువల్ బిల్డింగ్ అమ్మబడను. ✆ 90327 93366.

VJA, బందరురోడ్డుకి దగ్గరలో అశోక్‌నగర్‌లోని కాకతీయ బజారు నందు 242 గజాలలో G+1 ఇల్లు అమ్మకం. ✆ 83416 37777, 77027 74977

అశోక్‌నగర్ టైం హాస్పిటల్ ఎదురు రోడ్డులో 160 చ॥గ॥ల్లో బిల్డింగ్ & కానూరులో తూర్పుఫేస్ 170 గ॥లు రీజనబుల్ రేటుకే. ✆ 85238 99999.

VJA కుమ్మరిపాలెం, గుప్తాసెంటరు, సిటీ బస్టాపు ప్రక్కన 108 చ॥గ॥ ర.జ G+2 బిల్డింగ్ విడిగా, మొత్తంగా అమ్మబడును.1,2 ఫ్లోర్లు కలిపి 65ల. ✆9849831931

174 Sq.Yds. Commercial Stilt+G+2 New Building at Srinagar, Opp. RTC Complex Lane, Vizag. No Brokers. Ph: 8099228855.

Luxury Villas, Flats, Resort for Sale in Goa, Swimming Pool. Daily Rental income. Call: 9881931111. Broker excuse.

VJA సాంబమూర్తిరోడ్ దుర్గాపురం వాకర్స్ ట్రాక్ ఎదురుగా మెయిన్ రోడ్‌లో 221చ॥గ॥ G+2 ఇండివిద్యువల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 8333943849, 8919764267

VJA చిట్టినగర్ Frizerpet Dr. No: 5-7-13 నందు 112 చ.గ.లలో G+1 ఇండివిద్యువల్ బిల్డింగ్ 70 లక్షలకే అమ్మకం. ✆ 98662 52947

3BHK 153 చ.గ. (25x55) W/F CRDA అప్రూవుడ్ (G+1) 30 Ft. రోడ్ కబోర్డ్స్ సౌ.లతో అమ్మకం. కోడూరు కాలనీ, యనమలకుదురు. ✆ 82478 16275.

చిన్న అవుటపల్లి పిన్నమనేని మెడికల్ కాలేజీ ఎదురు రోడ్లో 330 చ॥గ॥ G+4 నార్త్ ఈస్ట్ కార్నర్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52488.

VJA పెదపులిపాక రోడ్డు యనమలకుదురులో 96 గ॥లలో 2B/R న్యూ G+1 బిల్డింగ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలది అమ్మబడును. ✆ 92471 78887.

వినాయక్‌నగర్, యనమలకుదురు నందు 104 చ॥గ॥ (G+1) 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకము. 65 లక్షలు (6 Yrs. Old). ✆ 98857 03515.

VJA రమేష్ హాస్పిటల్ దగ్గర, LIC కాలనీ గ్రూప్‌హౌస్‌లో 1100 S.Ft. E/F, 45 గజాలు అమ్మకం. లోను సదుపాయం. 62 లక్షలు ✆ 78423 88856.

107.5 చ.గ.లలో గల 2BHK గ్రౌండ్ ఫ్లోర్ RCC ఇల్లు దేవినగర్ 6వ లైనులో అమ్మకానికి కలదు. కొనుగోలుదారులు మాత్రమే సంప్ర॥ ✆ 90300 27833

250గ॥లలో డాబాఇల్లు 2 పోర్షన్స్ క్రింద. పైన 1 పోర్షన్ రేకులషెడ్ గజం 25వేలు మచిలీపట్నం నేషనల్ కాలేజి దగ్గర అమ్మకం ✆ 89785 42665

CURRENCY NAGAR

VJA, Ramavarappadu Ring: E/F G+1+1 House in 214 Sq. Yards & 190 Sq, Yards Open Plot for Sale. ✆ 98800 79199, 97406 05740.

SATYANARAYANAPURAM

W/F G+2 Indp. House 172 Sq.yds @ Mutyalampadu, Teacher's Colony, 3rd Ln Govt. Press. Vijayawada ✆ 9281442425/ 9440455760.

LAND FOR SALE

15 Acres Agricultural Road side Land (Vari Polam) for sale at Vinnakota of Krishna Dist. Call: 9985558821

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755.

కృష్ణా NTR జిల్లా విస్సన్నపేట దగ్గర లోని తారు రోడ్డు ఫేస్ చుట్టూ ఫెన్సింగ్ బోర్ సౌకర్యంతో య1-50 సెంట్లు డ్రాగన్ తోట అమ్మకము ✆ 96189 70292

కంకిపాడు ప్రొద్దుటూరు గాయత్రి విహార్ రోడ్డులో PRL గార్డెన్స్ ఎదురుగా 1 ఎకరం Land అమ్మబడును. ✆ 90003 33366.

450 ఎకరాల్లో ★ అవకాడో ★ పామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే ★ 5వ సంవత్సరం నుండి సంత్సరంకి 2లక్షలు ఆదాయం పొందండి ✆ 9133574455

విజయవాడ- Hyd హైవే ప్రక్కల కంచికచర్ల, పరిటాల, నందిగామ, జగ్గయ్యపేట, అమరావతిలలో 10, 30, 50 ఎకరముల పొలాల బిట్లు అమ్మకం. 8121714569.

RAMAVARAPPADU

రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర లేఅవుట్లకు అనుకూలమైన ఎకరం భూమి అమ్మకానికి కలదు. కాల్ : 7288861234.

PLOT FOR SALE

Gunadala, Near Prime Avenue Jewel City, HP Petrol Bunk, Layout East & West 200, 400 Sq. Yards Plots. ✆ 88825 79999.

పోరంకి to నిడమానూరు రోడ్డుకి 2వ బిట్టు నార్త్‌ఫేస్ 850చ॥గ॥లు సౌత్‌ఫేస్ రోడ్డులో E/F 195 చ॥గ॥లు అమ్మకం. ✆ 99859 34555.

బందరు రోడ్డుకి 1KM గంగూరు బిగ్‌బాస్కెట్ ఎదురు ఇంటి నిర్మాణమునకు అనువైన W/F 278 చ॥గ॥లు అమ్మకం. ✆ 93476 00733.

గన్నవరంలో పాలిటెక్నిక్ నుండి హైవేకి వెళ్లే ఉత్తరం రోడ్డులో 5 ఫ్లాట్‌ల తరువాత 3 సెంట్స్ అమ్మకమునకు కలదు. ✆ 73829 02887, 96404 41792

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, విజాన్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదుల నాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

ఓపెన్ ఫ్లాట్ 169 గ॥ మంచి ప్రైమ్ లొకేషన్, రామలింగేశ్వరనగర్, బెంజ్‌సర్కిల్ దగ్గర, తక్కువ ధరకే, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 91778 57001.

పొట్టిపాడు టోల్‌గేట్‌కి 1/2km లో తారురోడ్డు ప్రక్కన సెంటు 2,60,000/- & ఇళ్ళ ప్రక్కన 1,65,000/- 10, 20 సెంట్లు కలవు. ✆ 78933 89194.

రాజధాని అమరావతి అనంతవరంలో 300 చదరపు గజముల రెసిడెన్షియల్ స్థలము అమ్మకమునకు కలదు. (డైరెక్ట్ పార్టీస్) ✆ 73968 40626.

Guntur to Vijayawada Nagarjuna University Highway 3rd Bit 550 Sq.Yds. Sekhar Babu ✆ 9440337476, 9948862363.

స్థలము అమ్మకం
పొమర్రు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర, అనిత గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఎ.1.37 సెంట్లు విస్తీర్ణం గల నివాస స్థలము యొక్క కనీసపు ధర రూ.1,11,30,000/-గా నిర్ణయించి బ్యాంకు వేలము నందు అమ్మబడును.
98496 36969
83309 52080

Baghamberpet PRIME Location Plot 120 Sq.yard/ 1080 Sqft Contact: 9884758983

VJA భారతినగర్ 4వ రోడ్డులో W/F 45x55 కొ॥తో 275చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకం. నోబ్రోకర్స్ ✆ 99081 88188, 99490 59900.

CRDA ఓపెన్‌ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్ ఔటర్ రింగ్ వెస్ట్ బైపాస్ గన్నవరం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో బ్యాంక్ లోన్‌తో సేల్. ✆ 98490 79557.

బందరురోడ్డు, పోరంకి, ఈడుపుగల్లు, ఆకునూరు, పామర్రు (హైవేఫేస్) ఏలూరు రోడ్డు, గూడవల్లిలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు అమ్మకానికి కలవు ✆ 97012 84449.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్ సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ॥గ॥ ప్లాట్ అమ్మకమునకు కలదు సంప్ర : 98483 43355.

హరివిల్లు వారి మెగా గేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

విజయవాడ మధురానగర్ పప్పులమిల్లు ఎదురు రోడ్డులో 140 గజాల రేకులషెడ్ ఉత్తరం రోడ్డు21x60 కొలతలు గల స్థలం అమ్మకం.సంప్ర ✆ 9866121779

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CCరోడ్లతో విల్లాస్ & విల్లాప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో. ✆ 92473 90000.

పాత పొన్నూరు వీరాంజనేయనగర్ అప్రూవ్డ్ లేఅవుట్ LP.No: 144/87 W/F, 325+255= 580గ॥ అమ్మకం ✆ 94409 47645, 82478 25050.

విజయవాడ సూర్యారావుపేట, చలసాని వెంకట కృష్ణయ్య వీధిలో N/E ఈశాన్యం 140 చ॥గ॥లు అమ్మకం. ✆ 90009 00559, 99596 48467.

విజయవాడ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీలో, తూర్పుఫేస్ (38x68 కొ.) 287 గ. ఖాళీ స్థలం అమ్మబడును. (నో బ్రోకర్స్) ✆ 99517 90136.

పోరంకి బందరురోడ్డు శివాలయం సమీపంలో వెస్ట్ ఫేస్ 940 చ॥గ॥లు అమ్మకం. చ॥గ॥ 36000/- . ✆ 90003 33366

ప్రసాదంపాడు విజయవాడ ఆయుష్ హాస్పిటల్ నుండి నందమూరి ప్రసాద్ రోడ్ 2KM ఉత్తరం-తూర్పుఫేస్ 1230చ॥గ॥ (2రోడ్లు) గజం: 75K. ✆ 88866 08888.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

మచిలీపట్నం ఆటోనగర్ ప్రక్కన పోతేపల్లిలో మెయిన్‌రోడ్ ప్రక్కన రైల్వేగేటుకు దగ్గరలో తూర్పు ఉత్తరం ఫేసింగ్‌తో 440చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 90301 62444

కంచికచర్ల మండలం, పరిటాల గ్రామంలో, ఇళ్లకు మధ్యలో 15 సెంట్లు & 25 సెంట్లు స్థలములు సెంటు 4 లక్షలు మాత్రమే. ✆ 86105 36141.

VJA పోరంకి 40 అ.రోడ్స్ CRDA గేటెడ్‌కమ్యూనిటీలో 174, 220, 330, 500గ. ప్లాట్లు చ.గ.28,500/- స్పాట్ Reg. బ్యాంక్‌లోన్‌తో ✆ 98498 65959

అమరావతి రాజధానిలో 200 అ. ORRకి దగ్గరగా మరియు హరివిల్లువారి అన్ని CRDA వెంచర్లలో 200, 300, 400 గ. డైరెక్ట్‌సేల్. ✆ 92464 73929

GANNAVARAM

గన్నవరం ఎయిర్‌పోర్ట్ 9KM రైల్వేస్టేషన్ 6KM పరిధిలో, పోలవరంకాల్వ ప్రక్కన, 100 అ.రోడ్డు, 10, 12, 15సెం. ప్లాట్లు. సెం. 2.5ల ✆ 99636 43786

NUNNA ROAD

256 చ॥గ॥ స్థలం తూర్పు (East) సింగ్‌నగర్ మెయిన్ రోడ్డుకి 130 మీటర్ల దూరంలో విజయవాడ NTR. Ph: 9063781000, 9154542000.

MANGALAGIRI

మంగళగిరి Delight దాబా ప్రక్కన సందులో 221చ॥గ॥, నార్త్‌ఫేస్ ఖాళీ స్థలము అమ్మకం. ఇల్లు/గోడౌన్కు అనుకూలము. 79894 27931, 98490 73671.

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ బిట్ 1000 చ॥గ॥ అమ్మకానికి లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. సం॥ప్ర॥ ✆ 9849546408.

Above 10,000 S.Ft. Plus House Built in 428 Sq. Y in Commercial Area Close to Bundar Rd & Pantakaluva Rd, P&T Colony-3 Suitable for Commercial Purpose. ✆ 94915 44908

విజయవాడ గొల్లపూడి మార్కెట్ యార్డ్ దగ్గర నూతనముగా నిర్మించిన కమర్షియల్ షాప్స్ 35 లక్షలకే అమ్మకం. Ready to Occupy. ✆ 99851 51976.

గన్నవరం దగ్గర వీరపనేనిగూడెంలో 1ఎకరం 33 సెంట్లు స్థలంలో గల ఇండస్ట్రియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 93472 52458.

VJA వన్‌టౌన్ శివాలయంవీధి విజయభాను కాంప్లెక్స్ 1st ఫ్లోరునందు షాపునెం: 21 & 22 మొత్తం 258 SF.t గల షాపులు అమ్మకం/అద్దెకు ✆ 96526 91177

WANTED

సత్యనారాయణపురం లేదా దగ్గర ఏరియాలో ఇల్లు లేదా స్థలం కావలెను కాంటాక్ట్ శర్మ, తెనాలి ✆ 9940128400.

PROPERTY FOR SALE

New RTC colony, Vijayawada: (Autonagar Bus stand ku eduru road lo) - Housing plot 147 gajalu amma kaniki kaladu : contact @9949563175.

LEASE/ SALE

A.P. స్టేట్‌లో ఫస్ట్ గేమ్‌జోన్ 5ఏళ్ల విశ్వాసంతో చిలకలూరిపేటలో బాగా నడుస్తున్న గేమ్‌జోన్ మంచి లాభాలతో సేల్/ లీజుకి అందుబాటులో ఉంది. ✆ 92478 65416.

చిట్టినగర్ వైశ్యా కాలనీలో 3 అంతస్తుల బిల్డింగ్‌లో 3 పోర్షన్లుగా అమ్మకం లేదా అద్దెకు. కృష్ణలంక శంకరమఠంవీధిలో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్లు అద్దెకు ✆ 98481 10301, 9246375420

TO LET

VJA MG రోడ్డు D అడ్రస్ మాల్ ప్రక్క సందు మారుతి సుజుకి సర్వీస్ సెంటర్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్ ఫ్లోర్‌కి 2300 S.Ft.తో 3 ఫ్లోర్‌లు అద్దెకు కలదు. Ph: 63051 06597.

2 BHK Independent House 2nd Floor for Rent. Near Nalanda School, Beside Trendset Mall, Benz Circle, VJA. ✆ 99497 76210.

విజయవాడ PVP రోడ్డు, మొగల్‌రాజపురంలో
3 BHK ఫ్లాట్ రెసిడెన్స్/ ఆఫీస్/గోడౌన్స్‌కు అద్దెకు
88858 89922
92993 58470

VJA వెటరనరీ కాలనీ రోడ్ 3లో 2 BHK ఫస్ట్ ఫ్లోర్ మార్బుల్ ఫ్లోరింగ్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98669 11607

3BHK, 4th Fl, E facing గంగా, Dolphin Estates, Good Ventilation, కామయ్యతోపు బందర్ రోడ్ contact: 98482 36907

3BHK 1600SFt డీసెంట్ ఫ్లాట్ 2nd ఫ్లోర్, W/F, స్పేషియస్ కార్ పార్కింగ్ అన్నివసతులతో లక్ష్మీ రెసిడెన్సి, M.R.పురం వద్ద అద్దెకు ✆ 98854 42812.

గుణదల 3 వంతెనల సెంటర్, షిర్డిసాయినగర్ 2వ లైన్‌లో ఈస్ట్‌ఫేస్ 1stఫ్లోర్ 2 BHK ఇండివిద్యువల్ హౌస్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ✆ 99484 20818

COMMERCIAL

600 Sq.ft G/F Semi Furnished Commercial Office Space For Rent at Old PNT Colony, Beside Nirmala Convent. ✆ 70368 82222

South facing G+3 Commercial building with 2 lifts Close to all transport hubs & one town Wholesale market for rent. Bhavanipuram, Vijayawada. Cont no: 92471 41718.

వన్‌టౌన్ శ్రీను హోటల్ ప్రక్కసందులో, లిఫ్ట్ బిల్డింగ్ ఎదురు, 12x22 కొ.గల షాపు ఫుల్లీ ఫర్నిచర్, రెడీమేడ్, ఫ్యాన్సీ, బొటిక్, టైలరింగ్, స్టీల్, హోమ్ అప్లయన్స్‌కు అనువుగా ఉన్న షాపు అద్దెకు కలదు. ✆ 93481 81920.

VJA, భారతీనగర్ దగ్గర ఆయుష్ హాస్పిటల్ రోడ్డులో
1750 S.Ft. కార్పెట్ ఏరియా కలిగిన కమర్షియల్ స్పేస్
అద్దెకు ఇవ్వబడును.
✆ 94917 13123

చిట్టినగర్ సెంటర్, ఓల్డ్ పోస్టాఫీస్ బిల్డింగ్‌లో 170గ॥ 1st ఫ్లోర్ ఆఫీస్/ ఫైనాన్స్ సంస్థలు/ C&F ఏజన్సీలు, ఇతర కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 80084 17110.

విజయవాడ రామవరప్పాడు NH ఫేసింగ్ GF 2300 S.Ft, FF 2500 S.Ft, సెల్లార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు కలదు. ✆ 94937 94159.

VJA పటమట పంటకాలువ రోడ్డు 3600 S.Ft. గల G+2 కమర్షియల్ బిల్డింగ్, SBI ప్రక్కన 3rd ఫ్లోర్ 1600 S.Ft. అద్దెకు. ✆ 81433 23334

నున్నలో 3 ఫ్లోర్స్ బిల్డింగ్ అద్దెకు
నున్న D Mart దగ్గర 3 ఫ్లోర్స్ బిల్డింగ్ Each ఫ్లోర్ 2 Flats, Each Flat 1300 అ॥
కమర్షియల్ పర్పస్, ఆఫీసులకు, హాస్టల్స్‌కు, లాడ్జిలకు అద్దెకు
✆ 88865 85558
Whatsapp: +61420 488854

VJA లబ్బీపేటలో 9000 sft కాలేజీలకు బ్యాంక్స్, గోడౌన్స్, గోల్డ్‌షాపులు,హాస్టల్స్‌కు అద్దెకు / లీజుకు ఇవ్వబడును ✆ 77939 29255, 77027 99355

పాయకాపురం, రాజీవ్‌నగర్‌లో 1,2&3 అంతస్తుల బిల్డింగు ప్రతి ఫ్లోర్ 1100 sft మొత్తంగా/ విడివిడిగా లిఫ్ట్, పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 96424 61965.

Tolet
వినాయక్ థియేటర్, సెంటిని హాస్పిటల్ ప్రక్కన, రోడ్ ఫేసింగ్ గ్రౌండ్, 1st ఫ్లోర్ మొత్తం 3200 చ.అ. బిల్డింగ్, కమర్షియల్‌కు, ఆఫీసులకు అద్దెకు
93936 40662
Whatsapp

కొత్తపేట బ్రాహ్మణవీధి నందు మెయిన్ రోడ్డులో సుమారు 1000 చ.అ. విస్తీర్ణముగల బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ ఆఫీస్/గోడౌన్ కొరకు అద్దెకు కలదు. ✆ 94495 99028.

విజయవాడ, బీసెంట్‌రోడ్డు సమీపాన ఏలూరురోడ్డు సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కు అతిదగ్గర్లో 5 షాపులు అద్దెకు కలవు సంప్రదించండి. ✆ 63003 49570.

COMMERCIAL SPACE FOR RENT
Opp: KIA Service Center, 100 Ft.Mahanadu Road, VJAYAWADA
- 100% Vastu
- 100 Ft. Road Facing
- Ground Floor 5000 Sft
- Ready to Occupy
- Suitable for Banks, Show Rooms, Office Space Etc.,

S V PRIDE
✆: 93999 31323

విజయవాడ సింగ్‌నగర్ YSR రింగ్‌రోడ్ దగ్గర కమర్షియల్ న్యూ బిల్డింగ్ 1వ & 4వ ఫ్లోర్లు (ఫ్లోర్ 5000 sft) అద్దెకు కలవు. ✆ 92464 75133.

బందరు రోడ్ పార్క్యాన్ మురళీపార్క్ ప్రక్కన వెంకటేశ్వర కాంప్లెక్స్ గ్రౌండ్‌ఫ్లోర్ & రెండవ అంతస్తులో అద్దెకు కలవు. ✆ 99492 10888, 98854 33858

గొల్లపూడి అయ్యప్పస్వామి గుడి దగ్గరలో (2 రోడ్లు) హైవేఫేసింగ్ 4800 Sft. 3 ఫ్లోర్లు అద్దెకు కలవు. ఆఫీసులకు ప్రాధాన్యత. సంప్రదించండి ✆ 70131 08383.

SECOND SALE

టిఫిన్ సెంటర్‌కి సంబంధించిన పొయ్యలు, కళాయిలు, గిన్నెలు, గ్రైండర్ మొ॥ & ఎలక్ట్రికల్ చెరుకు మిషన్ అమ్మకానికి కలవు ✆ 70320 72432

JOBS

Wanted Real Estate Marketing Executives and Female Telecallers. LIC Colony, Vijayawada. ✆ 94324 54545.

Wanted Immediately Primary Maths Teacher & High School English Teacher in 1Town, VJA. ✆ 77024 41807/ 98495 78303.

Wanted Telecallers & Marketing Agents on Commission basis for well reputed Real Estate Company. ✆ 81848 96999.

100 లీలాండ్ లారీలు ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కం.కి వెహికల్ మెకానికల్ ఫోర్‌మెన్ కొరకు 10 సం. అనుభవం సూపర్‌వైజర్స్ కావ॥, వ. 30-40లోపు. ✆ 80190 11178

VJAలోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌లో పనిచేయుటకు సిస్టమ్ ఆపరేటర్లు, సేల్స్‌గర్ల్స్, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు కావలెను. సంప్ర ✆ 95779 23333.

స్వగృహఫుడ్స్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గర్ల్స్ కావలెను. అర్హత 10th, పార్ట్‌టైం/ఫుల్‌టైం. 20 సం. -35సం.లోపు. MG రోడ్ VJA ✆ 81425 45000

ప్రముఖ నిర్మాణ సంస్థ నందు పనిచేయుటకు 0-5 సం.ల అనుభవంగల సివిల్ (Civil) ఇంజినీర్స్ మరియు సూపర్‌వైజర్స్ కావలెను. చిరునామా-తుళ్ళూరు(v), గుంటూరు(D) అమరావతి. ✆ 80741 48454/ 90001 23286

VJA బెంజిసర్కిల్ జ్యోతి కన్వెన్షన్ వెనుక హోటల్ భవాని విలాస్‌లో పనిచేయుటకు స్టాల్ బాయ్స్ 1 గర్ల్స్ కిచెన్ హెల్పర్స్ క్యాషియర్ కావలెను. ✆ 90004 95555

ప్రముఖ డిజిటల్ ప్రెస్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. Q:10th, ఇంటర్, ఏలూరు రోడ్డు రామమందిరం ఎదురు, VJA ✆ 93934 35363

Furniture Showroom Requires Male Helpers Q: 10th / Inter (25-45). Alankar Steel Products, Museum Road, VJA . ✆ 70325 78687

Practical Training in Tally, Prime, GST, TDS & TCS Returns. Contact : Veda Computers, VJA-10. ✆ 98485 82191.

Wanted Male/ Female Candidates For Data Entry & Marketing Executive. Good Salary For The Right Candidates @ Elite Grains, MG Complex, Gollapudi, Vijayawada. Contact: 97955 35352.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Primary Social Teacher (3 to 6 Classes). Salary 12k. To work in Private School Patamata VJA. Ph: 90300 07495/96.

Wanted Male Office Clerk for 17 Yr. Old Pharma Company at Vijayawada Inter/Degree with 1Yr. Computer exp. ✆ 76590 13180/ 93910 82207.

Wanted female telecallers & Data Entry Operators to work in Sri Medha Junior College, Labbipet. Age: 25-40. Qual: Any Degree. Pay upto 13k+incentives. ✆ 63024 84206.

Required Marketing Sales Executives for Aluminium Glass Railing & Windows. Salary + Incentive + Allowance C: 8500050777.

Wanted Female Video Editor (Fresher / Experienced) at Arun Tattoo Studio, Benz Circle, Vijayawada. ✆ 95057 60918.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th అపైన చదివిన, అనుభవం ఉన్న డ్రైవర్సు కావలెను. భో+ వ+ జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్దులు,పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం 16-18వేలు ✆ 95420 47788, 82475 00574

ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (లేడీస్) మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను. ✆ 94907 55383, 99083 87799.

బెంగుళూరులో తెలుగు డాక్టర్స్ ఇంటిలో ఇంటిపని, వంట చేయుటకు స్త్రీ కావలెను. వయసు:20 నుండి 45 సం. జీతం 20 వేలు+భోజనం+వసతి. ఫోన్: 8106335414.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA పని / సేవ / డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో + వ + జీతం. ✆ 96764 91122.

రామకృష్ణగ్రూప్(AP no.1) Hyd VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ అన్నిరకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో+ వ+జీతం ఇంటర్వ్యూ VJA ✆ 95025 01122, 96769 01122.

భవానీపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు పార్ట్ టైం/ ఫుల్ టైం పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. ✆ 92464 00563, 90305 51555.

రామకృష్ణ గ్రూప్ HYD,VJAకు అనుభవం కల్గిన బైక్‌మెకానిక్‌లు వెంటనే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 94413 81122

MORE CLASSIFIEDS ON PAGES 8

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ప్రకృతి అందాలు ఆకట్టుకున్నాయ్

ఉత్సాహంగా ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు



బహుమతులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

మైలవరం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో విద్యార్థులు అందమైన చిత్రాలు గీసి సత్తాచాటి బహుమతులు అందుకున్నారు. ప్రకృతి అందాలను ఆకర్షణీయంగా మలిచి ఆకట్టుకున్నారు. 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా 'ప్రకృతి అందాలు' అంశంపై శనివారం స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ద్వితీయ ఒకేషనల్ కోర్సు విద్యార్థి బి.రాఘవేంద్ర, ద్వితీయ ఎంపీసీ చదువుతున్న వి.సంకేతన్‌రెడ్డి, ప్రథమ ఒకేషనల్ విద్యార్థిని ఎస్.స్నేహ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వారిని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.హైమావతి, అధ్యాపకులు ఎలిజబెత్, సుమ, అన్వేష్ శ్వేతలు అభినందించారు.



విజేతలతో శ్రీశ్రీ విద్యాసంస్థల ప్రతినిధులు

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో శనివారం ఈనాడు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'మీకు ఇష్టమైన పండగ.. విశిష్టత' అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో కొన్నె వర్షిణి, బాణావత్ పవన్ కుమార్, గంధం పావనిలు ప్రతిభ చూపి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం.పూర్ణచంద్రారెడ్డి వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ప్రిన్సిపల్ సిహెచ్.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు బి.హరి, డి.వేణుబాబు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక



విద్యార్థులతో ప్రిన్సిపల్, పీడీ, అధ్యాపకులు

మైలవరం, న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏడుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఇళ్ల రవి తెలిపారు. మహిళలు, పురుషుల విభాగాల్లో హారిక, లీలాపద్మజ, హబీబుల్లా, సాంబశివరావు, దుర్గాప్రసాద్ (బీఎస్సీ), సీతయ్య, వెంకటరత్నం (బీఏ) ఎంపికైనట్లు చెప్పారు. నవంబరు 2 నుంచి 10వ తేదీ వరకు అమృతసర్‌లోని గురునానక్‌దేవ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని వ్యాయామోపాధ్యాయుడు మన్నేస్వామి, ఎఫ్ఏసీ ఎంఈవో వెంకయ్యలను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

వాగు దాటలేక.. పైరు చూడలేక

వంతెనల నిర్మాణానికి కూటమి ప్రభుత్వంపై అన్నదాతల ఆశలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం (గుంటుపల్లి), న్యూస్‌టుడే

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని వాగులపై వంతెనల నిర్మాణం కూటమి ప్రభుత్వంలో చేపడతారన్న ఆశతో అన్నదాతలు ఎదురు చూస్తున్నాను. వ్యవసాయ కార్మికులు పనుల కోసం, ముంపునకు గురైన పైరులను చూసుకునేందుకు రైతులు వాగులు దాటేందుకు అవస్థలు పడుతున్నారు. మొంథా తుపానుతో పాటు ఇటీవల కురుస్తున్న వర్షాలకు నదీ వరదలు తోడుకావడంతో ఇబ్రహీంపట్నం గ్రామీణ మూలపాడు వద్ద ఉబ్బడి వాగు, జూపూడి వద్ద ఇబ్బడివాగు, చిలుకూరు, కొటికలపూడి గ్రామాల వద్ద ఏనుగుగడ్డ వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు. చెక్‌డ్యాం, వంతెనలు నిర్మిస్తే వారి కష్టాలు తీరతాయని గత వైకాపా ప్రభుత్వ పాలనలో కార్యరూపం దాల్చలేదని ఇప్పుడైనా సమస్య తీర్చాలని కర్షకులు కోరుతున్నారు.



జూపూడి చప్టాపై పొంగిపొర్లుతున్న వాగు

అంచనాలకు మోక్షం లేదు

★ మూలపాడు శివారు ఉబ్బడివాగు వద్ద వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించి నివేదికలు సమర్పించినా ఆమోదం లభించలేదు.

★ జూపూడి వద్ద ఇబ్బడివాగు అవతల సాగు చేస్తున్న దాదాపు రెండు వంద ఎకరాల్లోని పైర్లను చూడడానికి వర్షాకాలంలో రైతులు, కూలీలు వాగు ఉధృతికి ఇబ్బందులు పడుతున్నారు. గత తెదేపా పాలనలో ఎన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావితమైన జూపూడి వద్ద ఈ వాగుపై వంతెన నిర్మాణానికి ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ నిధులను కేటాయించేందుకు ముందుకు వచ్చింది. అది కార్యరూపంలోకి వచ్చే ముందు ప్రభుత్వం మారడంతో ప్రతిపాదన అటకెక్కింది. ★ చిలుకూరు వద్ద ఏనుగుగడ్డవాగుపై ఉన్న లోలెవల్ వంతెన స్థానంలో చెక్‌డ్యాంతో కూడిన హై లెవల్ వంతెన నిర్మిస్తే వాగు పరివాహక పంట పొలాలకు ముంపు తప్పి ఏడాది పొడవునా వాగు పరివాహక ఆయకట్టుకు సాగునీరు, నాలుగు గ్రామాలకు మార్గం ఏర్పడుతుంది. ఈ విషయాలను వివరిస్తూ గ్రామ సర్పంచి జి.సురేష్ అధికారులకు సమర్పించిన వినతిపత్రాలు బుట్టదాఖలయ్యాయి. ఈ వాగుపై కొటికలపూడి వద్ద గతంలో నిర్మించిన చెక్‌డ్యాంలతో పాటు ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అన్నదాతలు వాపోతున్నారు.

ఇలా చేస్తే.. ప్రయోజనం

చిన్నలంక, పెద్దలంక గ్రామాలు జూపూడి డొంక మధ్య కృష్ణానదిపై కనీసం లోలెవల్ వంతెన కడితే లంకవాసులకు వరదల సమయాల్లో ప్రమాదకరమైన పడవ ప్రయాణాలు తప్పుతాయి. ఎన్టీటీపీఎస్ కాలుష్య ప్రభావితమైన ఈ గ్రామాలకు ఎన్టీటీపీఎస్ నుంచి ఏటా వచ్చే సీఎస్ఆర్ నిధులతో వీటిని చేపడితే ప్రభుత్వం ప్రత్యేక నిధుల కేటాయింపులు చేసే అవసరం కూడా ఉండదన్న ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం



గిరిబాబుకు మొక్క అందిస్తున్న ఎంఈవో శంకరరావు, సిబ్బంది

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని విద్యాశాఖ అభివృద్ధికి తనవంతు సాయ చేస్తానని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎన్నారై వల్లభనేని గిరిబాబు పేర్కొన్నారు. శనివారం విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి కె.శంకరరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలవగా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ మేరకు ఆ చెక్కును ఎంఈవోకి అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? మైలవరం భవానీనగర్‌లో ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతుల వల్ల కనీసం నడవలేకపోతున్నాం. గ్రావెల్‌తోనైనా దారిని బాగుచేయాలి. - కోటేశ్వరరావు, మైలవరం

✔ ప్రధాన రహదారి అభివృద్ధిపై చర్యలున్నాం. నిధుల కేటాయింపు సీసీ రహదారి వేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, మైలవరం

? సున్నంపాడు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలో పూడిక పేరుపోయి దోమలతో అవస్థలు పడుతున్నాం. - సీహెచ్ రమేష్, గ్రామస్థుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో కాలువలో పూడిక తీయించి దోమల నివారణకు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు

★ పట్టణంలోని 14వ వార్డులోని కాలువల్లో చెత్త వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారక ఇబ్బందిగా ఉందని స్థానికుడు వెంకటేశ్వరరావు మేమున్నాం మీకు తోడుగా లో ఫిర్యాదు చేశారు. శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. సిబ్బంది పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

స్పందనకు వందనం

స్పందించారు..సంపు సమస్య తీర్చారు

గుర్రాజుపాలెం గ్రామంలో కృష్ణా జలాల సంపుపై మూత లేకపోవడంతో ఆవరణ ప్రమాదకరంగా ఉందని గ్రామస్థులు ఈనాడు దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురింతమవగా పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక ఇంజినీర్ నవీనకుమార్‌లు స్పందించారు. సంపుపై మూత ఏర్పాటు చేయించారు. దీంతో తాత్కాలికంగా సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, జి.కొండూరు

తెదేపా కార్యాలయ నిర్మాణానికి వితరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: తిరువూరు తెదేపా సమన్వయ కమిటీ మాజీ సభ్యుడు పెండెం శ్రీనివాస మల్లయ్య విస్సన్నపేటలో నూతనంగా నిర్మిస్తున్న తెదేపా కార్యాలయానికి రూ.25,000 వితరణ చేశారు. శనివారం నగదును మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావుకు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతకు పలువురు అభినందనలు తెలిపారు.

పింఛన్లతో పేదలకు భరోసా



మైలవరంలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



తిరువూరులో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తెదేపా నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లతో పేదలకు భరోసా అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మైలవరంలోని డౌన్‌సెంటర్‌లో పలువురు లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 42 వేల మందికి రూ.18.18 కోట్లు అందజేస్తున్నట్లు వివరించారు. మొంథా తుపానును ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. ఎంపీడీవో అనురాధ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం తిరువూరు నియోజకవర్గంలో 92 శాతం మంది లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. తిరువూరులోని పలు వార్డుల్లో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, పురపాలిక చైర్‌పర్సన్ కె.నిర్మల, తెదేపా నాయకులు పాల్గొని, కూటమి నాయకులు పాల్గొని అందజేశారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రథమ స్థానం

గొల్లపూడి, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో పింఛనుదారులతో ఆయన మాట్లాడారు.

లారీని ఢీకొట్టిన బస్సు

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పారిశ్రామికవాడ జాతీయ రహదారిపై పెనుప్రమాదం తప్పింది. విజయవాడ నుంచి మైలవరం వెళుతున్న రూట్ నంబర్-350 బస్ డ్రైవర్ కొండపల్లి పారిశ్రామికవాడ వద్దకు రాగానే అక్కడ యూటర్న్ తీసుకుంటున్న ఖాళీ సిలెండర్ల లారీని గమనించకుండా వేగంగా తీసుకెళ్లాడు. ఆ సమయంలో బస్సు ఎడమ భాగం లారీ కుడి భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో వాహనాల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. అయితే బస్సు ఎడమ భాగంలో ప్రయాణికులు లేకపోవడంతో ఎవరికీ గాయాలు కాలేదు. దీంతో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోవడంతో జనసేన నాయకులు శ్రీకాంత్, ట్రాఫిక్ సిబ్బంది సమీపంలోని క్రేన్ సాయంతో వాటిని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



క్రేన్ సాయంతో వాహనాలను పక్కకు తీస్తున్న పారిశ్రామికవాడ కార్మికులు

అవినీతి నిర్మూలనకు కృషిచేయాలి



పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులతో ప్రతిజ్ఞ

మైలవరం, న్యూస్‌టుడే: సమాజంలో పాతుకుపోయిన అవినీతి నిర్మూలనకు తమవంతు కృషి చేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్.శివహరిప్రసాద్ పేర్కొన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన, పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టాలు, అమలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


పత్రికా ప్రకటన

[illegible] ...సెం.మీ. ... డోర్ నెం.6-54ఏ స్థిరాస్తి స్థలము అందుగల యావత్ కట్టడములు ఆస్తికి హద్దులు: **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** షేక్ ఉద్దండు సాహెబ్ గారి స్థలము, **పడమర:** గ్రామ పంచాయితీ తాలూకు స్థలము, **ఉత్తరం:** రోడ్డు.

కె.వి. రాఘవరావు, అడ్వకేట్
సత్యనారాయణపురం, విజయవాడ
సెల్: **98482 58876**
విజయవాడ, తేది: 01-11-2025

సేవలకు ప్రశంసలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ నేపథ్యంలో అత్యుత్తమ సేవలు అందించిన గంపలగూడెం తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. తుపాను కదలికల ఆరంభం నుంచి తీరం దాటే వరకు ఆమె అప్రమత్తంగా ఉంటూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. తోటమూల, ఊటుకూరు, ఆర్లపాడులో పల్లపు ప్రదేశాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 57 కుటుంబాలకు అల్పాహారం, భోజన వసతి, వైద్య సదుపాయం, నిద్రించేందుకు చాపలు ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబానికి ఆర్థికసాయం, బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు.



సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకున్న తహసీల్దార్ రాజకుమారి

వైభవం..దీపోత్సవం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం శనివారం ఏకాదశి సందర్భంగా గంపలగూడెంలో శ్రీరామభజన మందిరంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, కె.నాగేశ్వరరావు సేవా ఫౌండేషన్ భక్త బృందం ఆధ్వర్యంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, రామాయణ పఠనం చేశారు. పాత తిరువూరు వేంకటాచలస్వామి గుడిలోనూ మహిళలు దీపోత్సవం చేశారు.



గంపలగూడెం శ్రీరామభజన మందిరంలో..



తిరువూరు వేంకటాచలస్వామి గుడిలో మహిళల పూజలు

పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శం

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చెవుటూరు పాఠశాలలో...



తిరువూరు: నివాళులర్పించిన ఎమ్మెల్యే కొలికపూడి

కొండపల్లి: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద స్థానిక వైకాపా నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



పెనుగొలను: ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో

తిరువూరు, గంపలగూడెం, తిరువూరు టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పురపాలిక చైర్‌పర్సన్ కె.నిర్మల, కూటమి నాయకుల ఆధ్వర్యంలో, గంపలగూడెం మండలంలోని తోటమూల, పెనుగొలను, గోసవీడు గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు అని.. అతని త్యాగస్ఫూర్తిని ప్రజలు ఇప్పటికీ స్మరించుకుంటున్నారని ఆయన సేవలను కొనియాడారు.

అవీ ఇవీ

కాలువల్లో జమ్ము తొలగింపు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి శివారు తారకరామా ఎత్తిపోతల పథక ప్రాంగణంలో జంగిల్ క్లియరెన్స్ పనులను శనివారం నిర్వహించారు. పథక కాలువతో పాటు ఆ ప్రాంతంలో కొంత కాలం నుంచి జమ్ము పేరుకుపోయింది. దీంతె ఆ ప్రాంత రైతులు పొలాలకు నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పురపాలిక పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. పనులను ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను పర్యవేక్షించారు.

ఇన్వర్టర్ వితరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట మండల ఎంఆర్‌సీ కార్యాలయానికి స్థానిక ఎంపీపీఎస్ మెయిన్ స్కూల్ ఉపాధ్యాయిని వైకుంఠపు వరలక్ష్మి ఆమె భర్త గుడిపూడి దుర్గారావు జ్ఞాపకార్థం ఇన్వర్టర్, బ్యాటరీలను ఎంఈవో కె శంకరరావుకి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఎంఈవో అభినందించారు. ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

జి.కొండూరు, న్యూస్‌టుడే: జి.కొండూరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా వీ.కృపాకుమార్ పదోన్నతి తీసుకుని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బసవలింగేశ్వరరావు, మురళి, రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో వర్తక సంఘం 73వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెండా రావి చెట్టు ఉన్న వర్తక సంఘం భవనంలో దేవతా విగ్రహాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షుడు కె.రామమధుబాబు, కార్యదర్శి ఎస్.నరేంద్రరావు, కోశాధికారి బి.మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొని మిఠాయిలు పంపిణీ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

గంపలగూడెం, తిరువూరు: కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. తిరువూరులోని తన కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.9,43,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 18 విడతలుగా రూ.4.63కోట్లు విలువైన చెక్కులను పేదలకు వైద్య సదుపాయం కోసం అందించినట్లు తెలిపారు.

3న సత్యనారాయణస్వామి వ్రతం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య తెలిపారు. పాల్గొనదలిచిన భక్తులు రూ.516 చెల్లించాలన్నారు. ఉదయం 10 గంటలకు అర్చకులు యాగశాలలో వ్రతం ప్రారంభిస్తారన్నారు.

ముగ్గురు నిందితుల బైండోవర్

మైలవరం: ఎక్సైజ్ మైలవరం సర్కిల్ పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న జి కొండూరుకు చెందిన జి. శిరీష, మైలవరానికి చెందిన దుర్గారావు, ఎల్లమ్మలను తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోండి



విద్యార్థినులకు భూసార పరీక్షల గురించి వివరిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు నేల ఆరోగ్యం, సూక్ష్మ, స్థూల పోషకాలపై అవగాహన కలిగి ఉండాలని గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రం సహాయ సంచాలకులు బి.పద్మజ అన్నారు. పాఠశాల స్థాయిలో భూసార పరిరక్షణ పథకంలో భాగంగా శనివారం రంగాపురం గ్రామంలోని బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రం అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పాఠశాల స్థాయిలో మినీ సాయిల్ లాబొరేటరీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి విశ్లేషణ చేసి నేలలో పోషకాలు స్థాయిని వివరించి ఎరువులను సిఫార్సు చేయాలని సూచించారు. అధికారులు సువర్ణ, ప్రియాంక, సురేష్, మండల వ్యవసాయాధికారి డి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ తబిత, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బుడమేరు గండ్లకు శాశ్వత పరిష్కారం చూపాల్సిందే..



హెడ్ రెగ్యులేటర్‌ను వద్ద సీపీఎం నాయకులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: గతేడాది వరద ముంపునకు గురై బుడమేరు కాలువకు పడిన గండ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ బాబురావు సూచించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్‌ను ఆయన శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, పివి.ఆంజనేయులు, కోటా కల్యాణ్‌తో కలిసి సందర్శించి మాట్లాడారు. హెడ్ రెగ్యులేటర్‌కు నెలల తరబడి మైనర్ మరమ్మతులు, రంగులు వేయడం తప్పా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. రూ.40 కోట్లతో శాంతినగర్ సమీపంలో రిటైనింగ్ వాల్ తప్ప ఎటువంటి అభివృద్ధి పనులు జరగకపోవడం విస్మయానికి గురి చేస్తుందన్నారు. వెలగలేరుకు ఎగువన మరికొన్ని రిజర్వాయర్లు, విజయవాడ వరకు సమాంతర కాలువ, కృష్ణానదిలో కలిసే బుడమేరు డైవర్షన్ ఛానెల్ లోతు, ఎత్తు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు మహేష్, విఠల్‌రావు తదితరులున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఎసిపిసి-21017, డోర్ నెం.59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520 008, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన మొత్తము బకాయి **ది.11-08-2025** నాటికి **రూ.32,06,235.00 (అక్షరాల ముప్పైరెండులక్షల ఆరువేల రెండువందల ముప్పైఐదు రూపాయిలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీతలు: శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, డోర్ నెం: 21-10/2-257/16, 3వ లైన్, దేవుని మండపం రోడ్, మధురా నగర్, విజయవాడ-520 003, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, డోర్ నెం.82-14-41, 3వ వీధి, రామాలయం దగ్గర, బుర్మా కాలని, రాజమండ్రి-533 124, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్, సమీప డోర్ నెం.2-78, "సిరి ఐకానిక్ టవర్స్", ఎ-బ్లాక్, ఫ్లాట్ నెం.7 (పశ్చిమ ఫేస్) (307), 2వ అంతస్తు, గొల్లపూడి, విజయవాడ-521 225, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **అకౌంట్ నెం. 39939530625-హోమ్ లోన్, 39954523948-సురక్ష లోన్, 41292455947-ఇన్‌స్టా టాప్‌అప్ లోన్** వీరిని కోరుతూ **ది:11-08-2025** వ డిమాండ్ నోటీసు మరియు ది:22-08-2025 న పత్రికా ప్రకటన జారీ చేసి మరియు మీకు రిజిష్టర్ పోస్టు ద్వారా జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:30-10-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి **ది.11-08-2025** నాటికి మొత్తము బకాయి **రూ.32,06,235.00 (అక్షరాల ముప్పైరెండులక్షల ఆరువేల రెండువందల ముప్పైఐదు రూపాయిలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత/హామీదారులు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఏ:- కృష్ణా జిల్లా, జిల్లా రిజిస్ట్రార్ పరిధి, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు, గొల్లపూడి గ్రామ పంచాయితీ పరిధి, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం.30, సమీప డోర్ నెం.2-78, విస్తీర్ణం 3504.24 చ॥గు॥లు లేక 2930 చ॥మీ॥ల స్థలమునకు **హద్దులు: తూర్పు:** పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం.30 యొక్క ఆస్తి, **పడమర:** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్యగల విస్తీర్ణం 3504.24 చ॥గు॥లు 2930 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 43 చ॥గు॥లు లేక 35.95 చ॥మీ॥లతోపాటు అన్ని హక్కులు.

షెడ్యూల్ బీ:- షెడ్యూల్ ఎ లోని "సిరి ఐకానిక్ టవర్స్", ఫ్లాట్ నెం.7 (పడమర వైపు), 2వ అంతస్తు, ఎ బ్లాక్ నకు **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** లిఫ్ట్, ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. ఈ హద్దుల మధ్యగల రెండవ అంతస్తు, ఎ బ్లాక్, ఫ్లాట్ నెం.7 (పడమర వైపు), ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా 951 చ॥అడుగులు, కారు పార్కింగ్ 100 చ॥అడుగులు **శ్రీమతి విత్తనాల మహేశ్వరి,** భర్త: వెంకట శ్రీనివాస్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.1396/2021, తేది:27-02-2021, ఇబ్రహీంపట్నం జెయస్ఆర్ఒ.

తేది : 30-10-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దారిలో గణగణ.. గుండెలో దడదడ



ప్రసాదంపాడు వద్ద రహదారి అంతా గుంతలమయం



రామవరప్పాడు సమీపంలో రహదారి మధ్యలో గుంతలు

గుంతలతో ఉన్న ఈ రోడ్డును ఇదేదో... మారుమూల గ్రామాల్లో కచ్చారోడ్డు అనుకుంటే పొరపాటే..కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి ఇది. విజయవాడ సమీపంలోని రామవరప్పాడు నుంచి గన్నవరం వరకు ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి అంతా గుంతలమయంగా మారింది. నిత్యం సాధారణ ప్రజల రాకపోకలతో పాటు, సీఎం, ప్రజాప్రతినిధులు, అధికారగణం అంతా గన్నవరం విమానాశ్రయానికి ఇటు నుంచే ప్రయాణం సాగించాలి. గుంతలతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. చోదకుల గుండెలు అదురుతున్నాయి. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - ఈనాడు, అమరావతి

ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు భారీ తెరలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఆధ్వర్యంలో మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు ఆదివారం స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు నేడు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించాలని విజయవాడలో ఈ ఏర్పాటు చేశామని చెప్పారు. ఆదివారం నవీ ముంబయ్ వేదికగా జరిగే ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుందని, తెరలపై వీక్షించేందుకు నగర వాసులందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఏసీఏకి చెందిన ప్రతిభావంతురాలు శ్రీచరణి మ్యాచ్‌లో ఆడటం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.

జగన్మాత సేవలో న్యాయమూర్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ శనివారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. కార్తిక మాసం సందర్భంగా మల్లేశ్వరాలయంలో నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్‌లతో ఆలయ కమిటీ ఛైర్మన్ రాధాకృష్ణ

ఆత్మీయ సన్మానం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఏపీ విట్ యూనివర్సిటీ వార్షికోత్సవానికి విచ్చేసిన సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణను బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా, ఉపాధ్యక్షుడు పిల్లా శ్రీనివాసరావు తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయస్థానాల సముదాయం చుట్టూ ప్రణాళికాపరంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లానింగ్ గురించి ఆయనకు వివరించారు. బీబీఏ అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని శివనాథ్.. ఎంపీ నిధుల నుంచి రూ.30లక్షలు మంజూరు చేశారని, రెండో విడతలో మరో రూ.30లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.రమణ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సభ్యులు పూర్వ సీజేఐని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.జగదీష్, జాన్ విక్టరీ, ముద్దాడ సత్యనారాయణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ ఎన్.వి.రమణకు శాలువాకప్పి జ్ఞాపిక ఇచ్చి సత్కరిస్తున్న బీబీఏ సభ్యులు

అమరావతి నాకెప్పుడూ ప్రత్యేకమే

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, తుళ్లూరు : అమరావతిలో ఉండడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడి నేల, గాలి, నీరు.. ఇవే నన్ను విద్యార్థి నాయకుడిగా, న్యాయవాదిగా తీర్చిదిద్దాయి. ఆ రోజుల్లో కృష్ణా నదిలో ఈత కొట్టాం.. శివాలయానికి వెళ్లేవాళ్లం. ఈ ప్రాంతంలోని ప్రతీ అంగుళం నాకు తెలిసినట్టే ఉంటుంన్నారు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ. శనివారం అమరావతిలోని విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్లాస్ ఆఫ్ 2025కు చెందిన 3,117 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు, 28 మందికి బంగారు పతకాలు అందించారు.



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న జస్టిస్ ఎన్వీ రమణ

ఫార్మారంగంలో పరిశ్రమ స్థాపించాలని



ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారుపతకం సాధించడం సంతోషంగా ఉంది. కోర్సు చేస్తుండగానే హైదరాబాద్ లోని ఓ సంస్థలో ఏడాదికి రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. భవిష్యత్తులో ఫార్మారంగంలో రాణించి పరిశ్రమ స్థాపించాలన్నది నా లక్ష్యం.- **మేఘన, విజయవాడ**

‘అధైర్యపడొద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది’

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని.. ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శనివారం పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం, చందాపురం, కేతవీరునిపాడు గ్రామాల్లో నష్టపోయిన పత్తి, మొక్కజొన్న, వరి తదితర పంటలను ప్రభుత్వ విప్ సౌమ్యతో కలిసి పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ.. తుపాను తీవ్రతకు పత్తి పంట ఎక్కువగా దెబ్బతిందని తెలిపారు. సీసీఐ నిబంధనలను సడలించి పత్తిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి నందిగామలో ఈ నెల 8న సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 20 వేల ఎకరాల్లో పత్తిపంట దెబ్బతిందని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయశాఖ ఏడీఏ ఐకే శ్రీనివాస్, ఏవో జి.నాగేశ్వరరావు పంట నష్టం గురించి వివరించారు.



పల్లగిరిలో పత్తి చేనును పరిశీలిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే సౌమ్య

☛ వాగులపై చప్టాలు, రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎంపీ శివనాథ్ తెలిపారు. కమ్మవారిపాలెం గ్రామం వద్ద మంగలి వాగును పరిశీలించారు. వాగు వద్దకు కాలినడకన వెళ్లడానికి వీలుపడకపోవడంతో ఎంపీ, ప్రభుత్వ విప్ సౌమ్య ట్రాక్టర్‌పై వెళ్లి పరిశీలించారు. ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దారు సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం, వీరంకి వీరాస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మన్నే కళావతి, సజ్జ అజయ్, గర్మిడి సురేష్, ఆశాలత, రావెళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబు హల్‌చల్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్సీ అనంతబాబు దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ కార్యాలయంలోకి అనుమతి లేకుండా వెళ్లడం శనివారం చర్చనీయాంశమైంది. గత నెల 31న దుర్గమ్మ దర్శనానికి వచ్చిన అనంతబాబును దేవస్థానం సిబ్బంది ఛైర్మన్ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఛైర్మన్ కార్యాలయంలో అందుబాటులో లేరు. తన అనుమతి లేకుండా ఎమ్మెల్సీని తీసుకొచ్చిన సిబ్బందిపై ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం దర్శనం చేసుకొని ఎమ్మెల్సీ అనంతబాబు వెళ్లిపోయారు. ప్రొటోకాల్ ఉన్న వ్యక్తులు ఎక్కడ వేచి ఉండేందుకు గది లేకపోవడంతో దుర్గగుడిలో తరుచూ వివాదాలు జరుగుతున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.

మంచినీళ్లనుకుని ఇంజిన్ ఆయిల్ తాగాడు

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి

మధురానగర్, న్యూస్‌టుడే : మంచినీళ్లనుకుని ఇంజిన్ ఆయిల్ తాగిన వ్యక్తి.. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసుల వివరాల మేరకు.. అజిత్‌సింగ్‌నగర్ రామాగుండోనగర్‌కు చెందిన పడాల వీర వెంకట సత్యనారాయణమూర్తి (48) ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈయనకు లంగ్ ఇన్ఫెక్షన్ ఉంది. విపరీతంగా దగ్గుతుండటంతో గత నెల 28వ తేదీ రాత్రి అజిత్‌సింగ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి ఆటోలో తీసుకువెళ్లారు. అక్కడ బయట కుర్చుని ఉండగా.. విపరీతమైన దాహం వేస్తోందని చెప్పడంతో మంచి నీళ్లు తెచ్చేందుకు భార్య శివపార్వతి ఆసుపత్రి లోపలకు వెళ్లారు. ఈలోగా ఆటోలో ఉన్న మంచినీళ్లనుకుని ఇంజిన్ ఆయిల్ తాగేశారు. దీంతో ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ఖర్చు ఎక్కువ అవుతుండడంతో.. అక్టోబరు 31న విజయవాడలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చనిపోయినట్లు భార్య శివపార్వతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయాల్లో పరిశీలన కమిటీల ఏర్పాటు

భక్తుల భద్రతే ప్రధానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : భక్తుల భద్రతే ప్రధానంగా ప్రతి దేవాలయంలో సమీపాయల పరిశీలన కమిటీలను ఏర్పాటు చేసి, వారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించనున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న వాటితో పాటు, ప్రైవేటు దేవాలయాల్లోనూ భద్రత కల్పించే విషయమై నగరంలోని కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఏసీపీలు, దేవాదాయ శాఖ అధికారులతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి మండలంలో ఎంపీడీవో, తహసీల్దారు, మున్సిపల్ కమిషనర్, ఎస్.ఐ, అగ్నిమాపక, విద్యుత్తు శాఖల ఏఈలు, ఈవో/దేవస్థానం ధర్మకర్త (ట్రస్టీ)/ ఇన్‌స్పెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యూ లైన్లు, తాగునీరు, పార్కింగ్, సీసీటీవీలు, సైన్ బోర్డులు వంటివి పరిశీలించాల్సి ఉందని, నివేదికలు సమర్పించాలన్నారు. గతంలో ఆయా దేవాలయాలకు వచ్చిన భక్తుల సంఖ్య, ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల తాకిడి ఉండే వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి దేవాలయంలో అత్యవసర మార్గం (ఎమర్జెన్సీ ఎగ్జిట్) ఏర్పాటు చేయాలని, అత్యవసర నంబరును తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తగు సూచనలు చేయాలన్నారు. కార్తిక పౌర్ణమి రోజు నిర్వహించే జ్వాలా తోరణం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్.షణ్ముఖం, డీసీపీ సరిత తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యకు నాంది.. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం, న్యూస్‌టుడే : మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం 39వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైద్య విద్యాసంస్థలను ఒకే గూటికి చేర్చి.. మొదటి ఆరోగ్య విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల రావడంతో సేవలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సును యువత అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని సూచించారు. డైరెక్టర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) జి.రఘునందన్ మాట్లాడుతూ వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగడం సంతోషమని, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయానికి వెన్నుదన్నుగా ఉంటామని చెప్పారు.



మాజీ ఉద్యోగులతో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి

☛ విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబరు ఒకటిన ఎన్టీఆర్ యూహెచ్ఎస్ అధికారికంగా ఆవిర్భవించినట్లు చెప్పారు. ప్రస్తుతం విశ్వ విద్యాలయ పరిధిలోని పలు వైద్య విద్య కళాశాలలు పని చేస్తున్నాయని, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది 40 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పించారు. విశ్వ విద్యాలయంలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు శీతలీకరణ గదిని ప్రారంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, చక్రధరరావు మాట్లాడారు. ప్రభుత్వ దంత వైద్య కళాశాల వైద్యులు, వర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

స్వదేశానికి వస్తామని.. తిరిగిరాని లోకాలకు..

గోకరాజుపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: అమెరికాలో స్థిరపడిన కుమారుడి కుటుంబంతో సరదాగా గడిపేందుకు వెళ్లారు ఆ దంపతులు. త్వరలోనే ఇండియాకు వస్తున్నాం అంటూ బంధువులకు సమాచారం అందించారు. ఇంతలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అందరినీ కంటతడి పెట్టించింది. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం గోకరాజుపల్లికు చెందిన పంచుమర్తి శేషగిరిరావు, అనసూయ దంపతులు. అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ సిటీలో స్థిరపడిన కుమారుడు శ్రీనివాస్ కుటుంబంతో సరదాగా గడిపేందుకు ఈ ఏడాది జూన్‌లో వెళ్లారు. అక్టోబరు 04న స్థానికంగా ఉంటున్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు కోడలు మౌనిక, మనుమడు దేవాన్ష్‌లతో శేషగిరిరావు, అనసూయ దంపతులు కారులో బయలుదేరారు. మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో శేషగిరిరావు దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అక్టోబరు 19న మృతిచెందారు. డిసెంబరు 05న స్వదేశానికి వస్తామని తమ బంధుమిత్రులకు ఫోన్ చేసిన శేషగిరిరావు దంపతులు.. అమెరికా నుంచి శనివారం గోకరాజుపల్లికి విగతజీవులుగా రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శేషగిరిరావు కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరామర్శించారు.



శేషగిరిరావు, అనసూయ (పాతచిత్రం)

అంత్యక్రియలకు వెళ్లి.. మృత్యు ఒడికి చేరి..

నందిగామ, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖకు సంబంధం లేకుండా ప్రైవేట్ వ్యక్తి హిందూ శ్మశానవాటికలో చెట్లు నరుకుతుండగా ఘోర ప్రమాదం జరిగింది. కొమ్మలు నరకొద్దని కేకలు వేస్తున్నా వినకుండా అదే పనిగా చేయడంతో ప్రమాదం సంభవించింది. బంధువు అంత్యక్రియలకు శ్మశానవాటికకు వచ్చిన వారిపై విద్యుత్తు స్తంభం పడడంతో ఒకరు మృతి చెందారు. నలుగురు మహిళలకు గాయాలయ్యాయి. నందిగామ బీసీ కాలనీకి చెందిన గుంజి వెంకటస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన అంత్యక్రియలకు బంధువులు స్థానిక హిందూ శ్మశాన వాటిక వద్దకు వచ్చారు. వీరంతా శ్మశానవాటికలో సిమెంట్ రోడ్డు పక్కన ఉన్న దిమ్మెపై కూర్చున్నారు. ఈ సమయంలో ఓ వ్యక్తి అక్కడే చెట్ల కొమ్మలు నరుకుతున్నాడు. కూర్చున్న వారు నరకొద్దని అతనితో వారించినా.. వినకుండా పెద్ద కొమ్మను నరకడంతో అది పక్కనున్న విద్యుత్తు స్తంభంపై పడింది. దీంతో స్తంభం కింద భాగంలో విరిగి అక్కడే కూర్చున్న వారిపై పడటంతో స్థానిక బీసీ కాలనీకి చెందిన తమ్మిశెట్టి రాజు(55), కాంచన, చంద్రిక, రాజమ్మ, తిరుపతమ్మలకు గాయాలయ్యాయి. వెంటనే స్థానిక హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు. మరో ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్తు ఏడీఈ స్టాలిన్ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

జనవరి 9,10,11 తేదీల్లో క్రెడాయ్ ప్రాపర్టీ షో



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న రెరా ఛైర్మన్ శివారెడ్డి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేట్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) విజయవాడ ఆధ్వర్యంలో 11వ ప్రాపర్టీ షో నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9, 10, 11 తేదీల్లో చేపట్టే ఈ షోలో 50 పైగా ప్రాజెక్టులు బిల్డర్స్, డెవలపర్స్‌తో ఏర్పాటు చేయనున్నారని క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ ఛైర్మన్ సి.సతీష్ బాబు పేర్కొన్నారు. నగరంలోని నోవోటెల్ హోటల్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రాపర్టీ షో గోడపత్రికలను ఆంధ్రప్రదేశ్ రెరా ఛైర్మన్ ఆరే శివారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జి.ఎస్.ఆర్.మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.రఘురామ్, కోశాధికారి జి.ఎస్.సాయిరామ్, ఆర్.స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా

విజయవాడ క్రీడలు : మంగుళూరులో గత నెల 28 నుంచి నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ మంగుళూర్ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్- 2025లో నగరానికి చెందిన తమిరి సూర్య చరిష్మ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటి కాంస్య పతకం సాధించింది. భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె శనివారం సెమీ ఫైనల్‌లో అస్మిత చలీహా (ఇండియా) చేతిలో ఓడి తృతీయ స్థానంలో నిలిచిందని శాప్ కోచ్ కె. భాస్కర్ తెలిపారు.



ట్రోఫీ, పతకంతో సూర్య చరిష్మ

హరిహర క్షేత్రం.. కోటి లింగాల సంకల్పం..!



జగ్గయ్యపేట మండలం ముక్త్యాల సమీపంలో కోటిలింగ హరిహర క్షేత్రం.. కోటి లింగాల ప్రతిష్ఠ సంకల్పంతో కొనసాగుతోంది. చుట్టూ పచ్చదనం, పక్కనే కృష్ణమ్మ సరసన, పంచముఖ స్వామి దర్శనంతో అక్కడికి వచ్చిన భక్తులు చక్కటి ఆధ్యాత్మిక అనుభూతి పొందుతున్నారు. కంచికచర్లకు చెందిన గద్దె ప్రసాద్ ఆలోచనతో రెండు దశాబ్దాల కిందట క్షేత్రం ఏర్పాటైంది. ఐదు అవతారాల్లో




(పంచముఖ అమృత లింగేశ్వరస్వామి) శివుడు దర్శనమిస్తున్నారు. ప్రధాన ఆలయానికి నాలుగువైపులా నాలుగు ద్వారాలు, నందీశ్వరులు, ధ్వజ స్తంభాలు ఉండటం ఇక్కడి విశేషం. పంచముఖేశ్వరాలయం ప్రతితో కొలువుదీరిన శివాలయం, కోనేటి రాయుడి పేరుతో పూజలు అందుకునే వేంకటేశ్వరస్వామి ఆలయం ఇక్కడి ప్రధాన ఆలయాలు. ఇక్కడ ఎవరైనా స్వహస్తాలతో లింగ ప్రతిష్ఠ చేసుకునే అవకాశం ఉంది. దాతల సహకారంతో ప్రధాన ఆలయం చుట్టూ 108 ఉపాలయాలు నిర్మించారు. ఇప్పటికి 3 లక్షలకు పైగా లింగాల ప్రతిష్ఠ పూర్తయింది. ఈ క్షేత్రం విజయవాడకు 90 కి.మీ, జగ్గయ్యపేటకు 10 కి.మీ దూరంలో ఉంది. కార్తికంలో వన సమారాధనలకు భక్తులు, సందర్శకులు ఆలయానికి పోటెత్తుతున్నారు.

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట



మేధను మలిచి.. మేటిగా నిలిపి!





విద్యాధరపురం నుంచి చిట్టినగర్ ప్రాంతానికి రాకపోకలు సాగించాలంటే కబేళా సెంటర్, పాల ఫ్యాక్టరీ మీదుగా తిరిగి నగరానికి రావాల్సి వచ్చేది. పాదచారులు ఆంజనేయ వాగు నుంచి కొండపైకి ఎక్కి నాలుగు స్తంభాల సెంటర్‌కు చేరుకుంటారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రముఖ ఇంజినీర్ కె.ఎల్.రావు తన మదిలో మెదిలిన ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సొరంగం మార్గం ఏర్పాటు చేస్తే అటు ఇటు ప్రజల రాకపోకలకు సునాయాసంగా ఉంటుందని గ్రహించారు. భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి నగరంలోకి కూడా వచ్చేందుకు బైపాస్ రోడ్డుగా ఉపయోగపడుతుందని భావించారు. 1964లో చిట్టినగర్ వద్ద కొండను తవ్వి సొరంగం పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక కార్మికులతో పాటు కేరళ నుంచి ప్రత్యేకంగా కార్మికులను రప్పించి పనులు ప్రారంభించారు. పూర్తి కావడానికి రెండున్నర ఏళ్ల సమయం పట్టింది. ఇప్పుడు వేల సంఖ్యలో ప్రజలు ఆ మార్గం ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం దాని నిర్వహణను అధికారులు పట్టించుకోవాలని నగర పౌరులు కోరుతున్నారు.

- ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, చిట్టినగర్

ఆదమరువకు.. అవకాశం ఇవ్వకు..!

సామాజిక మాధ్యమాలతో తస్మాత్ జాగ్రత్త

ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని చిత్రం ఇటీవల ఓ అశ్లీల వెబ్‌సైట్‌లో ప్రత్యక్షమైంది. స్నేహితుల ద్వారా తెలుసుకున్న ఆ యువతి.. వెబ్‌సైట్ చూసి హతాశురాలైంది. ఫొటో కింద ఆమె ఫోన్ నంబరు కూడా ఉండడంతో దానికి విపరీతంగా ఫోన్లు రావడం మొదలైంది. ఫోన్లు చేస్తున్న వారు అసభ్యంగా మాట్లాడటం మొదలు పెట్టడంతో భరించలేకపోయింది. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. విచారణలో ఆమె సహ విద్యార్థి దీనికి ఒడిగట్టాడని బయటపడింది.

- ఈనాడు అమరావతి

స్నేహితులతో పార్టీ.. పండగలు, పబ్బాల నాడు... కొత్త దుస్తుల్లో దిగిన ఫొటోలు.. కాలేజి ట్రిప్‌లో సరదా వీడియోలు.. చివరకు దైవ సన్నిధిలో గడిపిన ఆధ్యాత్మిక సమయం.. సందర్భం ఏదైనా.. తీసిన సెల్ఫీలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం డిజిటల్ యుగంలో సర్వసాధారణమైంది. తమ భావాలను ఇతరులతో పంచుకునేందుకు వీటిని వేదికలుగా వాడుకుంటున్నారు. సమస్తం సోషల్ మీడియా వేదికలపై నలుగురితో పంచుకుంటున్నారు. తమ స్టేటస్‌ను తరచూ అప్‌డేట్ చేస్తున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సాప్, స్నాప్‌చాట్.. తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.



మోసగాళ్లకు అడ్డా...

సోషల్ మీడియా ఖాతాల్లోని ఫొటోలను తీసుకుని నేరగాళ్లు వాటిని మార్ఫింగ్ చేస్తూ బాధితుల స్నేహితులు, బంధువులకు షేర్ చేస్తున్నారు. వాటిని అడ్డుపెట్టుకుని నగ్నంగా వీడియో కాల్స్ చేయమనీ, ఫొటోలు పంపమని మోసగాళ్లు ఒత్తిడి చేస్తున్నారు. సమస్య అంతటితో పరిష్కారం అవుతుందని, ఆ వ్యక్తి చెప్పినట్లే చేస్తున్నారు. ఆ తర్వాత కూడా వేధింపులు ఆగడం లేదు. ఫొటోలను సేకరించి వాటిని డేటింగ్, పోర్న్ సైట్లలో పోస్ట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.



ఇలా ఎదుర్కొందాం..

☛ మార్ఫింగ్ ఫొటోలు, మీ అనుమతి లేకుండా సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న వాటిని గుర్తించి, తొలగించేందుకు StopNCII.org ఆన్‌లైన్ టూల్‌ను సమర్థంగా ఉపయోగించుకోవచ్చు. చిత్రాలను అప్‌లోడ్ చేయకుండానే తొలగించేందుకు అవకాశం ఉంది.

1. తొలుత ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. మీ మొబైల్‌లోని చిత్రం లేదా వీడియోను సెలెక్ట్ చేయండి.
2. మీ పరికరంలోని సంబంధిత చిత్రం లేదా వీడియోకు సంబంధించి డిజిటల్ ఫింగర్ ప్రింట్ (హ్యాష్)ను రూపొందిస్తుంది. మీ పరికరం నుంచి హ్యాష్ మాత్రమే వెళ్తుంది. ఎలాంటి ఫొటో కానీ వీడియో కానీ షేర్ కాదు.
3. మీ కేస్ రిజిస్టర్ అయ్యాక మీకు నెంబరు వస్తుంది. దీని ద్వారా పిన్‌ను ఉపయోగించి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.
4. వివిధ సామాజిక మాధ్యమ వేదికలపై ఆ హ్యాష్‌తో సరిపోలే వాటి కోసం శోధించి, వాటిని తొలగిస్తుంది.
5. ఈ వెబ్‌సైట్ తరచుగా మన హ్యాష్‌లకు మ్యాచ్ అయ్యే వాటి కోసం తనిఖీ చేస్తుంది.

పూజకు పవిత్రం.. సువాసన భరితం!





ఈనాడు, అమరావతి

గులాబీ.. తెలుపు.. పసుపు వర్ణంతో ఆకట్టుకుంటున్న ఈ పుష్పాన్ని.. నాగలింగం, శివలింగం అని పిలుస్తున్నారు. నాగుపాము పడగ నీడలో శివలింగం ఉన్నట్లుగా సహజసిద్ధంగా పూసే ఈ పూలను కార్తిక మాసంలో శివపూజకు ఎంతో పవిత్రమైనవిగా భావిస్తారు. ఈ చెట్టుకు మరో విశిష్టత కూడా ఉంది. కొమ్మలకు కాకుండా, నేరుగా కాండానికి పూలు పూస్తాయి. ఎంతో సువాసన వెదజల్లుతాయి. వీటితో పూజ చేస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. సదరు చెట్టును ఆంగ్లంలో కానన్‌బాల్ అని పిలుస్తారు. కాయలు గుండ్రంగా సపోటా పరిమాణంలో ఉండటమే కారణం. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని భారీ నాగలింగం వృక్షానికి పూసిన పూలివి.

కలంకారీకి జీఐ ఉంది తెలుసా!



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కలంకారీ పరిశ్రమ జిల్లాలోని పెడనలో విస్తరించింది. ఈ హస్తకళలకు కేంద్ర ప్రభుత్వం జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్(జీఐ) జారీ చేసింది. భారతదేశంలో మరెక్కడా ఈ తరహా హస్తకళలు లేవని జీఐ ద్వారా స్పష్టమైంది. చెన్నైలోని జీఐ కార్యాలయం ద్వారా పెడన కలంకారీకి జీఐ జారీ అయింది. అలాగే కొంతమంది ఉత్పత్తిదారులు కూడా దీన్ని వ్యక్తిగతంగా పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ నిర్వహించే ఎగ్జిబిషన్లలో పాల్గొంటున్నారు. కృష్ణా జిల్లాలో ఓ చిన్న పట్టణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశేషం.

- న్యూస్‌టుడే, పెడన

ఎంత లోతో ఎవరికెరుక ?



కొండపల్లి కోటపై ఉన్న ఈ కోనేళ్ల లోతు ఇప్పటికీ ఎవరికీ తెలియదు.. ఎప్పుడో 13వ శతాబ్దంలో కొండపల్లి కొండపై రెడ్డిరాజులు కోట నిర్మించుకున్నారు.. అప్పటికే ఈ కోనేరు ఉందని చరిత్ర చెబుతోంది...అయితే రాచరికపు రోజులు కనుమరుగైన అనంతరం కాలానుగుణంగా ఇద్దరు అత్తాకోడళ్లు ఆ కోనేళ్లలో పడి చనిపోవడంతో వాటికి ఆ పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతున్నారు.. ఎగువ భాగంలో కొండపై పడిన వర్షం నీరు ఇందులోకి చేరడంతో ఇప్పటి వరకు ఎండిపోయిన దాఖలాలు లేవు.. సముద్ర మట్టానికి 1100 అడుగుల ఎత్తులో కొండ ఉండడంతో ఇవి దాదాపు అంతే లోతు ఉంటాయని అంచనా. . బ్రిటీషర్లు సైతం కోనేళ్ల లోతు గురించి అధ్యయనం చేసినా ప్రయోజనం లేదని చరిత్ర చెబుతోంది. కోట సందర్శనకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఇవి ఎంతో ఆహ్లాదం కలిగిస్తున్నా.. అత్యంత ప్రమాదకరమైనవి కావడంతో గతంలో వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు పెట్టారు. అయితే ప్రస్తుతం అవి పనిచేయకపోగా ఫెన్సింగ్ కూడా పూర్తిగా ధ్వంసమైంది.

- న్యూస్‌టుడే, కొండపల్లి

క్రికెట్ రాణులు.. భావితారలు..!

విజయవాడ క్రీడలు, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

ప్రపంచ మహిళా క్రికెట్ వేదికపై భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాతో ఫైనల్‌లో తలపడనుంది. భారత జట్టులోని హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమిమాతో పాటు రాష్ట్రానికి చెందిన శ్రీచరణి వంటి మేటి క్రికెటర్లను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలో ఎంతో మంది యువతులు సాధన బాట పట్టారు. భారత జట్టులో స్థానమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

పిన్న వయసులోనే ప్రతిభ..



గాయత్రీ నగర్‌కు చెందిన వడ్డె ఆంజనేయులు, అనితల కుమార్తె అక్షయ. క్రికెట్‌పై మక్కువతో ఐదేళ్లుగా మెలకువలు నేర్చుకుంటోంది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతోంది. 2019లో వేసవి శిక్షణ శిబిరంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. 2020లో కోచ్ కె.శ్రీనివాస్ వద్ద శిక్షణ పొందింది. నిరంతర కృషితో ఆల్‌రౌండర్‌గా సాధన చేసి రాణించింది. 2024లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 క్రికెట్ టోర్నీలో 74 పరుగులు చేసి.. జట్టును సెమీ ఫైనల్‌కు తీసుకువెళ్లింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రూ.10వేల చెక్కు అందుకుంది. ఇటీవల రాష్ట్ర స్థాయి ఆహ్వానపు అండర్-19 క్రికెట్ టోర్నీలోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించింది. భారత జట్టులో స్థానం సాధించే దిశగా సాధన చేస్తోంది.

తల్లి ప్రోత్సాహంతో సాగుతూ..



అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన మాలకొండ శివకుమార్, జ్యోతి దంపతుల పుత్రిక పూజిత. ఏసీఏ క్రికెట్ కోచ్ కె.శ్రీనివాస్ వద్ద గత ఏడేళ్లుగా క్రికెట్ సాధన చేస్తోంది. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోంది. 2018లో జిల్లా అండర్-16 జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 2019లో ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 టోర్నీలో స్పిన్ బౌలర్‌గా రాణించింది. సెంట్రల్ జోన్ జట్టులో స్థానం సాధించింది. ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీలోనూ తలపడింది. 2022లో మంగళగిరిలో జరిగిన ఏసీఏ ఇంటర్ జోనల్ అండర్-19 టీ20, వన్డే టోర్నీల్లో సత్తా చాటింది. చెన్నైలో.. బీసీసీఐ ఆలిండియా అండర్-19 టీ20 క్రికెట్ టోర్నీలో తలపడగా.. జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. 2023లో ముంబయిలో బీసీసీఐ ఆలిండియా టీ20 క్రికెట్ టోర్నీలో తలపడి రన్నరప్ ట్రోఫీ సొంతం చేసుకోవడానికి దోహదపడింది. అత్యధిక వికెట్లు (16) సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించింది. మూలపాడులోని ఇంటర్ జోనల్ అండర్-23, సీనియర్స్ (మహిళల)టోర్నీల్లో పాల్గొని రాణించింది. ఏసీఏ సీనియర్స్ టీ20 క్రికెట్ జట్టులో స్టాండ్ బైగా నిలిచింది. ఏసీఏ అండర్-23 టీ20 జట్టులో స్థానం సాధిస్తానని ఆశా భావం వ్యక్తం చేస్తోంది పూజిత.

తండ్రి కల నెరవేర్చేందుకు..



ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన పోపూరి హరిబాబు, స్వప్నల పెద్ద కూమార్తె లక్ష్మీ అపర్ణ. కోచ్ కేకే ప్రసాద్ పర్యవేక్షణలో గత అయిదేళ్లుగా సాధన చేస్తోంది. ప్రస్తుతం ఇంటర్ చదువుతోంది. మంగళగిరిలో.. ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-15 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో తలపడి జట్టు విన్నర్ ట్రోఫీ సాధించడానికి దోహదపడింది. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా ప్రతిభ చాటుతోంది. ఏసీఏ అండర్-15 జట్టులో కూడా స్థానం సాధించింది. 2023లో బరోడాలో బీసీసీఐ ఆలిండియా క్రికెట్ టోర్నీ, 2024లో రాజస్థాన్‌లో అండర్-19 క్రికెట్ టోర్నీలో జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' టైటిల్ అందుకుంది. అండర్-19 జట్టులో స్టాండ్ బైగా ఎంపికైంది. ఇటీవల విశాఖలో ఉమెన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీలోనూ రాణించింది.

మునేరు, పాలేరు.. వైవిధ్య సెలయేరు...



కృష్ణా నదిలో కలిసే మునేరు, పాలేరు నదుల(ఏరుల) పుట్టుక తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నాయి. 195 కిలోమీటర్ల పొడవు గల మునేరు పుట్టుక వరంగల్ జిల్లా పాకాల సరస్సు నుంచి ఆరంభం అవుతుంది. ఇది ఖమ్మం జిల్లా మీదుగా ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల మీదుగా ప్రవహించి చందర్లపాడు మండలం ఏటూరు గ్రామం వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. మునేరుకు కూచివాగు, దూళ్ల(డొల్ల) వాగు, నల్లవాగు, ఇసుక వాగు ఉప నదులుగా ఉన్నాయి. మరో నది పాలేరు పుట్టుక వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం కురచపల్లి వద్ద ప్రారంభమవుతుంది. ఇది 104 కిలోమీటర్లు ప్రయాణించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం రావిరాల వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది.

– ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే

సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న

పలువురు ఐపీఎస్‌ల నియామకం

ఈనాడు , అమరావతి: విజయవాడ సైబర్ క్రైమ్ స్టేషన్‌ను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. తొలిసారిగా ఈ విభాగానికి ఇన్‌ఛార్జిగా ఐపీఎస్ అధికారికి పోస్టింగ్ ఇచ్చింది. శనివారం రాత్రి చేసిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో సైబర్ క్రైమ్స్ డీసీపీగా కృష్ణప్రసన్న రానున్నారు. ప్రస్తుతం సీఐడీ ఎస్పీగా ఉన్నారు. మద్యం కేసులో ఏర్పాటైన సిట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు సైబర్‌కు ఏసీపీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించేవారు. ★ గ్రామీణ డీసీపీగా పనిచేస్తున్న మహేశ్వరరాజు ఈగల్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో లక్ష్మీనారాయణ రానున్నారు.

★ విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 గా పనిచేస్తున్న కృష్ణకాంత్ పటేల్.. విజయవాడ డీసీపీ-1గా బదిలీ అయ్యారు. రెండేళ్ల కిందట ఆయన విజయవాడలో నెల రోజులు పనిచేశారు. ఇక్కడి నుంచి తిరుపతి ఎస్పీగా వెళ్లారు.

★ వక్ఫ్ సర్వే కమిషనర్‌గా ఉన్న షేక్ ష్రీన్ బేగం.. విజయవాడ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయ్యారు.

ప్రకృతి ఒడిలో.. పరవశ జడి..!

ఈనాడు, అమరావతి

విజయవాడ నగరంలో.. వారాంతాలు, సెలవు రోజుల్లో అతిపెద్ద వినోదం సినిమా. ఇది తప్పితే.. ఉన్న మరో ఏకైక మార్గం. . సరదాగా కుటుంబాలతో కలిసి హోటళ్లకు వెళ్లి రావడమే. దీంతో అవి కిక్కిరిసిపోతుంటాయి. దశాబ్దాలుగా ఈ రెండింటితోనే అధికంగా కాలక్షేపం చేస్తున్న నగర వాసులు.. ప్రస్తుతం చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాలపైనా దృష్టి సారిస్తున్నారు. చిన్నాపెద్దా కలిసి వెళ్లి సేదదీరి వచ్చేందుకు అనేక ప్రదేశాలు విజయవాడ చుట్టుపక్కలున్నాయి.



కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని మూలపాడుకు కుటుంబాలతో కలిసి వారాంతాల్లో వెళ్లి సేదదీరుతున్నారిలా..

విజయవాడలోని గాంధీకొండ, అమరావతి రాజధాని ప్రాంతం, ఉండవల్లి గుహలు, కొండవీడు, కొండపల్లి కోటలు, మచిలీపట్నం, బాపట్ల బీచ్‌లకు వారాంతాల్లో సరదాగా పిల్లలతో కలిసి ఉదయం వెళితే సాయంత్రం వరకూ గడిపి వచ్చేందుకు అవకాశం ఉంది. ఆయా ప్రాంతాలన్నింటికీ బస్సులు విజయవాడ, గుంటూరు వైపు నుంచి పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి.

సినిమాలకున్న క్రేజే వేరు.. నగరంలోని సాధారణ థియేటర్లలో ఒక్కో దానిలో 600 నుంచి 700, మల్టీప్లెక్స్‌లలో 200-350 వరకూ సీటింగ్ ఉంది. ఆదివారం వస్తే మొత్తం 70 థియేటర్లలో ఒక్కో ఆటకు కనీసం 30వేల మంది చొప్పున సినిమాలు చూస్తుంటారు. నాలుగు ఆటలకు కలిపి 1.20 లక్షల మంది ఉంటారు.

కృష్ణా తీరంలోకి పయనం.. విజయవాడకు ఉన్న అతి పెద్ద వరం కృష్ణా నది. నదీ తీరం, ప్రకాశం బ్యారేజీ, ఘాట్లకు వెళ్లి కాసేపు కూర్చుని సేదదీరి రావొచ్చు.

✪ దేశంలోనే మంచినీటి సరస్సుల మధ్యలో ఉన్న అరుదైన వాటిలో ఒకటైన భవానీద్వీపం ఉంది. పున్నమిఘాట్ నుంచి బోటు ద్వారా ద్వీపానికి వెళ్లి సేదదీరొచ్చు.

✪ ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం,

పిల్లలకు ప్రత్యేకం..

ఆదివారం ఇంట్లో ఉండమంటే పిల్లలు ఊరుకోరు. కాలనీల్లో ఆడుకుందామంటే.. సరైన పార్కులు లేవు, ఆట స్థలాలు కానరావు. అందుకే.. విజయవాడలో అందరికీ అందుబాటులో ఉండేది రాజీవ్‌గాంధీ పార్కు. దీన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. ఇక్కడ పిల్లలకు ఆట పరికరాలు, అమ్యూజ్‌మెంట్ పార్కు, ప్రైవేటు సంస్థల గేమ్ జోన్లు అందుబాటులో ఉన్నాయి.

వాకింగ్, ట్రెక్కింగ్..

ఆదివారం వస్తే.. స్థానికంగా ఉండే క్లబ్‌లు, సంఘాల ఆధ్వర్యంలో వాకింగ్, ట్రెక్కింగ్, రన్నింగ్ కార్యక్రమాలు ఉదయాన్నే ఏర్పాటు చేస్తున్నారు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్(అవారా) ఆధ్వర్యంలో కృష్ణా నది తీరం పరిరక్షణలో పాల్గొనొచ్చు. ✤ కృష్ణా నది ఇసుకలో వారధి వద్ద నడిచి రావొచ్చు. ✤ విజయవాడ అడ్వంచర్స్ క్లబ్(వీఏసీ) ఆధ్వర్యంలో వారాంతాల్లో ప్రకృతితో మమేకమయ్యేలా అనేక కార్యక్రమాలను గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్నారు.



ఆదర్శం... అనుసరణీయం



పర్యావరణ హితం కోసం కృష్ణా జిల్లా కలెక్టరేట్ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ బాలాజీ కొన్ని వారాలుగా ప్రతి శనివారం సైకిల్‌పై విధులకు హాజరవుతున్నారు. 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై మచిలీపట్నంలోని వీధుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తూ కార్యాలయాల శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శబ్ద, వాయు కాలుష్య నివారణ కోసం సాధ్యం కాదన్న పనిని ఆయన చేసి చూపిస్తూ.. జిల్లాలోని అధికారులు, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి ప్రతి శనివారం సైకిల్, కాలినడకన కానీ విధులకు రావాలని సిబ్బందికి సూచించారు. ఆయన ఆచరించి చూపిస్తున్న ప్రయత్నానికి మేము సైతం అంటూ జేసీ నవీన్, డీఆర్వో చంద్రశేఖర్‌రావు, పలువురు అధికారులు సైకిళ్లపై విధులకు హాజరుకాగా..కలెక్టరేట్ ఏవో రాధిక, మిగిలిన వారంతా కాలినడకన వచ్చారు.

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం–న్యూస్‌టుడే, కలెక్టరేట్

అభిమాన సంద్రం

అశ్వారావుపాలెం జడ్పీ ఉన్న పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి అక్టోబరు 31న ఉద్యోగ విరమణ చేసిన కోసూరు **సముద్రాలు**ను విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్థులు శనివారం ఘనంగా సత్కరించారు. సముద్రాలు దంపతులను ఎడ్ల బండిపై కూర్చోబెట్టి శిష్యులే భుజాలపై మోస్తూ, మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో ఊరేగించారు. ప్రధానోపాధ్యాయుడు రవికిరణ్ అధ్యక్షతన సముద్రాలు దంపతులను ఘనంగా సన్మానించారు. సముద్రాలు అంకితభావంతో విధులు నిర్వహించారని, ఆయన పనిచేసిన ప్రతి పాఠశాల నందనవనంగా తీర్చిదిద్దారని ఎంఈవో ఎస్.శివశంకరరావు తెలిపారు. సర్పంచి లంకమ్మప్రసాద్, ఉప సర్పంచి నాగరాజు, విశ్రాంత తెలుగు పండితులు డాక్టర్ గుడిసేవ విష్ణుప్రసాద్, కడవకొల్లు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



– అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే

లఖ్‌నవూ వంటలకు యునెస్కో ఫిదా




లఖ్‌నవూ: నోరూరించే మఖ్మన్ మలాయ్... ముమ ముమలాలే అవధీ బిర్యానీ... మెత్తగా కరిగిపోయే గలౌటీ కబాబ్‌లు... రుచికరమైన చాట్, గోల్‌గప్పా...ఇలా పలురకాల అద్భుతమైన వంటకాలకు ప్రసిద్ధి చెందిన లఖ్‌నవూ నగరం అధికారికంగా అంతర్జాతీయ గుర్తింపును సొంతం చేసుకుంది. యునెస్కో సృజనాత్మక నగరాల నెట్‌వర్క్ (సీఎన్‌ఎన్) జాబితాలో చోటు దక్కించుకుంది. సీఎన్‌ఎన్‌లోని పాకశాస్త్ర నైపుణ్య(గ్యాస్ట్రోనమీ) విభాగంలో ఈ ఏడాది కొత్తగా 58 నగరాలకు ప్రవేశం కల్పించగా వాటిలో మన దేశానికి చెందిన లఖ్‌నవూ కూడా ఉంది. దీంతో ఈ నెట్‌వర్క్‌లో నగరాల సంఖ్య 408కి పెరిగింది. ఇవి 100 దేశాల పరిధిలో ఉన్నాయి. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూ శతాబ్దాల నాటి సంప్రదాయ వంటలకు స్వర్గధామం' అని భారత్‌లోని ఐక్యరాజ్యసమితి విభాగం 'ఎక్స్'లో పేర్కొంది. రుచికరమైన వంటల విభాగంలో లఖ్‌నవూ నగరానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

రూ.11 కోట్లు నెగ్గిన విజేత ఎక్కడో!

దీపావళి పండుగను పురస్కరించుకుని పంజాబ్ ప్రభుత్వం నిర్వహించిన బంపర్ డ్రాలో ఓ అదృష్టవంతుడికి ఏకంగా రూ.11 కోట్ల బహుమతి వరించింది. పన్నులు పోగా రూ.7.7 కోట్లు చేతికి అందుతాయి. అయితే డబ్బు తీసుకునేందుకు ఆ వ్యక్తి మాత్రం రాలేదు. నిబంధనల ప్రకారం 25 రోజులు వేచిచూశాక ఆ డబ్బు ప్రభుత్వపరమవుతుంది. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక ఈ లాటరీ ఫలితాలు వెల్లడయ్యాయి. బఠిండాలో ఓ పంపిణీదారు నుంచి కొన్న టికెట్‌కు ప్రథమ బహుమతి వరించింది. విషయం తెలియగానే అనేకమంది అక్కడకు చేరి మిఠాయిలు పంచుకుంటూ, డప్పులు వాయిస్తూ పండుగ చేసుకున్నారు. టికెట్ కొన్న విజేత అయితే అక్కడ లేడు. ఆన్‌లైన్‌లో ఫలితాలు చూసుకుంటామని చెప్పి చాలా మంది తమ వివరాలు ఇవ్వకుండా వెళ్లిపోతారని, అందువల్ల విజేత ఎవరో తెలియడంలేదని పంపిణీదారు చెబుతున్నారు.



లాటరీ దుకాణం వద్ద సందడి

ఈటీవీ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

పుష్కర్‌లో శ్వేత అశ్వాలు భళా



[illegible] శ్వేత అశ్వాలే. ఒక పక్క డప్పుల మోత మోగుతుంటే దానికి తగ్గట్టు అవి నాట్యమాడుతూ సందర్శకుల్ని కట్టిపడేస్తున్నాయి. రాజస్థాన్‌లోని పుష్కర్‌లో శనివారం అంతర్జాతీయ పశువుల మేళా అత్యంత శోభాయమానంగా కొనసాగింది. మారుతున్న బీట్‌కు అనుగుణంగా ఆడ, మగ గుర్రాలు కాళ్లు, మెడ లయబద్ధంగా ఆడిస్తుండటంతో పర్యాటకులు, ముఖ్యంగా విదేశీయులు మంత్రముగ్ధులు అవుతున్నారు. వాటిలో కొన్ని.. మంచం మీద కాళ్లు పెట్టి విన్యాసాలు చేస్తున్నాయి. పర్యాటక శాఖ నిర్వహిస్తున్న నాట్య పోటీల్లో అవన్నీ తమ శిక్షకులతో కలిసి పాల్గొంటున్నాయి. రాజస్థాన్‌తోపాటు గుజరాత్ నుంచి వచ్చిన గుర్రాలు ఇందులో భాగం పంచుకుంటున్నాయి. సంప్రదాయం, కళల కలబోతగా ఆ ప్రాంగణం కళకళలాడుతోంది.

షట్‌డౌన్‌తో అమెరికాకు రూ.62వేల కోట్ల నష్టం

ఇంటర్నెట్‌డెస్క్: కీలకమైన బిల్లుల విషయంలో అధికార, విపక్ష చట్టసభ సభ్యుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో 31 రోజులుగా అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌ను ఎదుర్కొంటోంది. దీంతో అమెరికా సంపదలో 7 బిలియన్ డాలర్లు (రూ.62,149 కోట్లకు పైగా) ఆవిరైంది. ఈ మేరకు కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది. "ఈ షట్‌డౌన్ వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి 7 బిలియన్ డాలర్ల సంపద శాశ్వతంగా ఆవిరైంది. ఇది ఇంకా కొనసాగితే.. ఆరు వారాలకు 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థికనష్టం ఏర్పడుతుంది" అని బడ్జెట్ ఆఫీస్ అంచనాలు విడుదల చేసింది. ఈ షట్‌డౌన్ పర్యవసానం చిన్నగా మొదలై ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందని కేపీఎంజీ సంస్థలోని చీఫ్ ఎకానమిస్ట్ డయాన్ స్వాంక్ ఆందోళన వ్యక్తంచేశారు. 1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న 2018-19 సమయంలోనూ దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూత పడింది.



ఆ మూడూ అదుపులో ఉంటే సమస్యలు దూరం

మనం మూడు విషయాలపై నియంత్రణ సాధిస్తే, జీవితంలో 99 శాతం సమస్యలు దూరమవుతాయి. అవేంటంటే.. 1.మనసు, 2.నోరు, 3.కడుపు. మనసు అదుపులో లేకపోతే అలవికాని కోరికలు మనల్ని చెడు మార్గంలో నడిపిస్తాయి. నోరు మంచిది కాకపోతే ఇతరులతో సంబంధాలు చెడిపోతాయి. కడుపులో ఖాళీ అన్నదే లేనంతగా నిరంతరం తిండి మీదే ధ్యాస ఉంటే, ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

– మోతీలాల్ ఓస్వాల్, వ్యాపారవేత్త

మన సాగరశక్తికి నింగి నుంచి దన్ను

నేవీకి తోడ్పాటు అందించనున్న సీఎంఎస్-03 ఉపగ్రహం



హిందూ మహాసముద్రంలో దేశ ప్రయోజనాలను రక్షించుకోవడం, వ్యూహాత్మక పైచేయి సాధించడం భారత్‌కు అత్యంత కీలకం. ఈ దిశగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం ప్రయోగిస్తున్న సీఎంఎస్-03 ఉపగ్రహం కీలక ముందడుగు! సాగరంలో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, నేల మీదున్న నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా నౌకాదళ కదలికలకు చెక్ పెట్టడానికి ఇది ఉపయోగపడుతుంది. 4,410 కిలోల ఈ ఉపగ్రహం.. భారత భూభాగం నుంచి భూఅనువర్తిత బదిలీ కక్ష్య (జీటీవో)లోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ అత్యంత బరువైందిగా గుర్తింపు పొందనుంది.

ఏమిటీ ఉపగ్రహం?

సీఎంఎస్-03.. ఒక బహుళబ్యాండ్ ఉపగ్రహం. దేశవ్యాప్తంగా, ఉపఖండం చుట్టూ విస్తరించిన సువిశాల సాగర ప్రాంతంలో టెలికమ్యూనికేషన్ సేవలను మెరుగుపరచడం దీని ఉద్దేశం. ప్రధానంగా భారత నౌకాదళం కోసం ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగిస్తున్నారు.

- సీఎంఎస్-03లో స్వర, డేటా, వీడియో కమ్యూనికేషన్లు రహస్యంగా, భద్రంగా సాగేందుకు సి, ఎక్స్‌టెండెడ్ సి, కేయూ బ్యాండ్ ట్రాన్స్‌పాండర్లు ఉన్నాయి. విదేశీ కమ్యూనికేషన్ సేవలపై ఆధారపడటాన్ని ఈ ఉపగ్రహం తగ్గిస్తుంది.
- యుద్ధనౌకలు, విమానాలు, తీర ప్రాంతంలోని స్థావరాల మధ్య భద్రమైన కమ్యూనికేషన్ లింక్‌లకు మార్గం సుగమం చేస్తుంది. టెలికం సంధానత పెరుగుతుంది. మెరుగైన, అధిక సామర్థ్య బ్యాండ్‌విడ్త్‌ను ఇది అందిస్తుంది. మారుమూల ప్రాంతాలకు డిజిటల్ సేవల లభ్యత పెరుగుతుంది. దీనివల్ల వ్యూహాత్మక అవసరాలతోపాటు పౌర సంస్థలకూ ప్రయోజనం కలుగుతుంది.
- శత్రు దళాలు మన కమ్యూనికేషన్‌ను జామ్ చేసేందుకు ప్రయత్నిస్తే ఈ ఉపగ్రహం అడ్డుకుంటుంది. తీరప్రాంత భద్రత, సముద్ర దొంగతనాలను నిరోధించే ఆపరేషన్లు, విపత్తు సహాయ చర్యలకు ఇది సాయపడుతుంది.
- ఇది భారత తీరం నుంచి 2వేల కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగరజలాల్లో సేవలు అందించగలదు.

నాటి చేదు అనుభవంతో..

సైనిక ఉపగ్రహాల అవసరాన్ని 1999 నాటి కార్గిల్ యుద్ధసమయంలో భారత్ గుర్తించింది. నాడు ఈ తరహా శాటిలైట్లు మన వద్ద లేక పోవడం ఇబ్బందికరంగా మారింది. యుద్ధ ప్రాంత పరిశీలనకు.. ఇతర దేశాలు అందించిన పాత చిత్రాలపై ఆధారపడాల్సిన వచ్చింది. దీనికితోడు సోవియట్ హయాం నాటి మిగ్-25ఆర్ యుద్ధవిమానాలను వాయుసేన నుంచి ఉపసంహరించాక చాలా ఎత్తు నుంచి ఫొటోలు తీయడానికి ఉపగ్రహాలపై ఆధారపడక తప్పని పరిస్థితి భారత్‌కు ఎదురైంది.

- ఈ నేపథ్యంలో సైనిక అవసరాల కోసం రోదసిని ఉపయోగించేందుకు స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్ ఫేజ్-1 ప్రాజెక్టుకు కేంద్రం 2001లో ఆమోదం తెలిపింది. దీనికింద పలు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది. 2013లో ఫేజ్-2కు అనుమతి లభించాక మరికొన్ని శాటిలైట్లను ప్రయోగించింది.
- ప్రస్తుతం సైనిక అవసరాల కోసం మన దేశం 9 శాటిలైట్లను నిర్వహిస్తోంది. వీటిలో జీశాట్-7, జీశాట్-7ఏలు పూర్తిగా సైనిక అవసరాలకే వినియోగిస్తోంది. హైసిస్, కార్టోశాట్, ఎమిశాట్, రీశాట్, ఈవోఎస్ వంటి వాటిని అటు సైనిక, ఇటు పౌర అవసరాలకు ఉపయోగిస్తోంది. మిలటరీ కోసం మరో ఆరు శాటిలైట్లను త్వరలో ప్రయోగించనుంది.

భవిష్యత్‌లో మరింత ఘనంగా..

స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్ ఫేజ్-3 ప్రాజెక్టు కింద కనీసం 52 ఉపగ్రహాల ప్రయోగానికి 2024 అక్టోబరులో కేంద్రం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా నిరంతరం, ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా నేల, సముద్రంపై నిఘాను వేయడంతోపాటు భద్రమైన కమ్యూనికేషన్లకు వీలు కలుగుతుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.26,968 కోట్లు. ఇది సాకారమైతే భారత సైనికశక్తి మరింత ఇనుమడిస్తుంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

పేరుకే డబుల్ ఇంజిన్

నడిపేది దిల్లీ నుంచే: ప్రియాంక



బెగుసరాయ్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ప్రియాంకాగాంధీ

బెగుసరాయ్: బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు పేరుకేనని, నిజానికి ప్రతిదాన్నీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ విమర్శించారు. దీనివల్ల ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్‌కు, బిహార్ ప్రజలకు గౌరవం దక్కడం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. డబుల్ ఇంజిన్ సర్కారు పేరుతో మరోసారి వంచించేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, ఆ వలలో పడొద్దని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. "డిమాండ్లు వినిపించడానికి బిహార్ ప్రజలకు సరైన వేదికే లేదు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ కూడా గౌరవం పొందట్లేదు. రాష్ట్రంలో ప్రస్తుత సమస్యలకు నెహ్రూ-ఇందిరలే కారణమని నిందించడానికే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా తమ సమయాన్నంతా వెచ్చిస్తున్నారు. ఇప్పుడు కోటి ఉద్యోగాల పేరుతో ప్రజల్ని మోసగించాలని చూస్తున్నారు. ఇన్నాళ్లూ ఆ దిశగా ఎందుకు పనిచేయలేదు? ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మందిని తీసేయడం ద్వారా వారెవరికీ హక్కుల్లేకుండా చేశారు. ఓటుహక్కును రాజ్యాంగం కల్పించింది. దానిని తీసేయడమంటే పౌరుల హక్కుల్ని నిరాకరించడమే" అని చెప్పారు. ఎవరైనా డబ్బులతో ప్రలోభపెట్టాలనుకున్నా ఆ డబ్బుతీసుకుని వారికి మాత్రం ఓట్లు వేయవద్దని సూచించారు. ప్రియాంక రెండు సభల్లో పాల్గొనాల్సి ఉన్నా వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితుల్లో ఖరారియా సభను రద్దుచేసుకోవాల్సి వచ్చింది. బెగుసరాయ్‌కి మాత్రం పట్నా నుంచి రోడ్డు మార్గాన చేరుకోగలిగారు.

భారత్‌లో నిఫా నిరోధక యాంటీబాడీల ఉత్పత్తి

- పరిశ్రమల భాగస్వామ్యం కోరిన ఐసీఎంఆర్

దిల్లీ: నిఫా వైరస్ ఇన్‌ఫెక్షన్ చికిత్సకు ఉపయోగించే మోనోక్లోనల్ యాంటీబాడీలను భారత్‌లోనే ఉత్పత్తి చేసేందుకు అడుగులు పడుతున్నాయి. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఇప్పటికే వీటిని విజయవంతంగా పరీక్షించింది. ఇప్పుడు వాటిని భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు వాణిజ్య భాగస్వాముల కోసం అన్వేషిస్తోంది. నిఫా వైరస్ ప్రబలే సీజన్లలో అత్యవసర ప్రాతిపదికన మోనోక్లోనల్ యాంటీబాడీలను తయారుచేసి అందించగల కంపెనీలతో జట్టు కట్టేందుకు సిద్ధమవుతోంది. ఈమేరకు 'ఆసక్తి వ్యక్తీకరణ' పత్రాన్ని విడుదల చేసింది.

ఎం102.4 చాలా ప్రభావవంతం: మోనోక్లోనల్ యాంటీబాడీలు.. ల్యాబ్‌లో తయారు చేసే ఒక రకం ప్రొటీన్లు. హానికారక సూక్ష్మజీవుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు రోగనిరోధక వ్యవస్థ ఉత్పత్తి చేసే యాంటీబాడీలను ఇవి పోలి ఉంటాయి. నిఫా వైరస్ నివారణ, చికిత్సకు ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకూ పూర్తిస్థాయి టీకా లేదా యాంటీవైరల్ అందుబాటులోకి రాలేదు. 'ఎం102.4' అనే పూర్తిస్థాయి మానవ మోనోక్లోనల్ యాంటీబాడీ అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తోందని పరీక్షల్లో తేలింది. ఇప్పటికే భారత్‌లోని కేరళతో పాటు ఆస్ట్రేలియాలోని పలువురు రోగులకు వీటితో చికిత్స అందించారని ఐసీఎంఆర్ తెలిపింది.



రాయ్‌పుర్‌లో షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్మారకంగా ఏర్పాటు చేసిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంను ప్రారంభించిన అనంతరం పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

ఇండో-పసిఫిక్ ప్రాంతం స్వేచ్ఛగా ఉండాలి

- ఇదే భారత్ విధానం
- ఆసియాన్ సదస్సులో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



సదస్సులో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ: స్వేచ్ఛగా, అందరినీ కలుపుకొంటూ, ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులకు లోనుకాకుండా ఇండో-పసిఫిక్ ప్రాంతం ఉండాలని భారత్ కోరుకుంటోందని ఆసియాన్ రక్షణ మంత్రుల సదస్సులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సైనికపరంగా చైనా దూకుడు వైఖరిపై అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మలేసియా రాజధాని కౌలాలంపుర్‌లో జరిగిన ఈ సదస్సులో ఆయన శనివారం మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ప్రతి దేశం సార్వభౌమత్వానికి 'సామూహిక భద్రత' విధానం కీలకమని సూచించారు. "భవిష్యత్తు భద్రత.. కేవలం సైనిక సామర్థ్యాలపైనే ఆధారపడి ఉండదు. ఉమ్మడి వనరుల నిర్వహణ, డిజిటల్, భౌతిక మౌలిక సదుపాయాల భద్రత, మానవతా సంక్షోభం ఎదురైనపుడు సామూహిక స్పందన తదితర అంశాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. యూఎన్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ సీ (యూఎన్‌సీఎల్‌ఓఎస్) ఒప్పందానికి భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్వేచ్ఛా సముద్ర, గగనయాన నిబంధనలు ఏ దేశానికీ వ్యతిరేకం కావని.. ప్రాంతీయ వాటాదారులు ప్రయోజనాల పరిరక్షణకే అవి ఉన్నాయని చెప్పారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా తన సైనిక బలాన్ని పదే పదే ప్రదర్శిస్తున్న తరుణంలో, యూఎన్‌సీఎల్‌ఓఎస్ నిబంధనలు పాటించాలని ఆ దేశాన్ని ఆసియాన్‌లోని పలు దేశాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

బంగారు తాపడాలను రాగి రేకులుగా ఏమార్చే యత్నం

- శబరిమల విగ్రహాల కేసులో మరో నిందితుడి అరెస్ట్



పథనంతిట్ట: శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువు వ్యత్యాసం కేసులో మరో నిందితుడిని శనివారం అరెస్ట్‌చేశారు. ప్రధాన నిందితుడు, పారిశ్రామికవేత్త ఉన్నికృష్ణన్ పొట్టికి సహకరించిన మాజీ ఎగ్జిక్యూటివ్ అధికారి సుధీశ్ నందన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) అధికారులు వెల్లడించారు. 2019లో ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేసిన సుధీశ్‌ను తిరువనంతపురంలోని క్రైంబ్రాంచ్‌లో విచారించిన అనంతరం అరెస్ట్‌చేశారు. ద్వారపాలక విగ్రహాలు బంగారు పూతతో ఉన్నాయన్న విషయం తెలిసినప్పటికీ, అధికారిక పత్రాల్లో వాటిని రాగి తాపడాలుగా నమోదుచేసి ఏమార్చే యత్నం చేసినట్లు సుధీశ్‌పై ఆరోపణలు ఉన్నాయి. 1990 నుంచి శబరిమల ఆలయంతో సంబంధమున్న నిందితుడికి 1998-99ల సమయంలో గర్భగుడి సహా ద్వారపాలకుల విగ్రహాలు బంగారు పూతతో చేశారన్న విషయం తెలుసునని అధికారులు తెలిపారు. ఉన్నికృష్ణన్ ఐడీ కార్డులో పలు మార్పులు చేసి.. ఆయన బంగారాన్ని దొంగిలించడానికి సహాయం చేసినట్లు గుర్తించామన్నారు. 2019లో బంగారు తాపడ విగ్రహాలను ఉన్నికృష్ణన్‌కు అప్పగించినపుడు వాటిని రాగి రేకులుగా సుధీశ్ నమోదు చేశాడని పేర్కొన్నారు. ఉన్నికృష్ణన్ స్నేహితుడు వాసుదేవన్‌ను కూడా సిట్ విచారించింది.

మాస్కో సమీపంలో కీలక చమురు పైప్‌లైన్లపై దాడి చేశాం: ఉక్రెయిన్

కీవ్: రష్యా సైన్యానికి అవసరమైన చమురును సరఫరా చేసే కీలకమైన పైప్‌లైన్లపై మాస్కో సమీపంలో దాడి చేసినట్లు ఉక్రెయిన్ నిఘా వర్గాలు శనివారం వెల్లడించాయి. 400 కి.మీ.పొడవైన ఈ పైప్‌లైన్ల ద్వారా చమురు శుద్ధి కేంద్రాల నుంచి రష్యా సైన్యానికి అవసరమైన పెట్రోల్, డీజిల్, యుద్ధవిమానాల ఇంధనం సరఫరా అవుతోందని తెలిపింది. ఇంధన సరఫరాలు ఆగిపోవడం వల్ల రష్యా సైన్యానికి భారీ నష్టం కలుగుతుందని పేర్కొంది. కాగా, తమ సైనిక దళాలు పొక్రొవ్స్క్ సమీపంలో ఉక్రెయిన్‌కు చెందిన ప్రత్యేక దళాలను ఓడించాయని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యా క్షిపణి దాడిలో ఉక్రెయిన్ పౌరుడు ఒకరు మృతి చెందగా 15 మందికిపైగా గాయపడ్డారు. మైకోలీవ్ ప్రాంతంలో ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి రష్యా 223 డ్రోన్లను ప్రయోగించగా వాటిలో 206 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకటించింది. 98 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా వెల్లడించింది.

పట్నా ఎస్పీని బదిలీచేసిన ఈసీ

దిల్లీ: బిహార్‌లోని మొకామాలో చెలరేగిన హింసలో జన్ సురాజ్ పార్టీ నేత దులార్ చాంద్ యాదవ్ హత్యకు గురికావడంపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. అల్లర్ల నివారణలో విఫలమయ్యారన్న కారణంపై పట్నా రూరల్ ఎస్పీ విక్రమ్ సిహాగ్‌ను శనివారం బదిలీచేసింది. మరో ముగ్గురు అధికారులపైనా క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. దులార్ చాంద్ మేనల్లుడు పియూష్ ప్రియదర్శి జన్ సురాజ్ టిక్కెట్టుపై మొకామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు.

ఇండోర్ గోదాములో అగ్నిప్రమాదం
ఇద్దరు మహిళల మృతి

ఇండోర్: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో శనివారం ఓ రసాయనాల గోదాములో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఇద్దరు మహిళలు చనిపోయారు. ఏకాదశిని పురస్కరించుకుని దీపాల్ని వెలిగించినపుడు మంటలు చెలరేగి గోదాము తగులబడిపోయింది. ప్రమాదంలో గోదాము యజమాని కూడా గాయపడ్డారు.

వస్తే 150.. లేదా 10 లోపే

బిహార్‌పై ప్రశాంత్ కిశోర్ అంచనా




బిహార్‌లోని రాజ్‌గిర్‌లో జన్‌సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ రోడ్‌షో

ఇంటర్నెట్‌డెస్క్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని, లేదంటే 10 కంటే తక్కువ సీట్లకే పరిమితం కావొచ్చని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ అంచనా వేశారు. తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని మీడియా సమావేశంలో స్పష్టంచేశారు. "ప్రజలు జన్ సురాజ్‌ను ఓ ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. సుదీర్ఘంగా నిరాశావాదంతో ఉన్న ఓటర్ల ముందడుగుకు విశ్వాసం అవసరం. నేను ఎన్నికల్లో పోటీచేస్తానని ఎన్నడూ ధ్రువీకరించలేదు. ఒకవేళ పోటీచేస్తే, కర్గహర్ నుంచి బరిలో ఉంటా. బిహార్‌లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయేలకు ప్రత్యామ్నాయం లేదనే అభిప్రాయం ఉంది. కానీ వాస్తవం మరొకటి. 1/3 వంతుమంది ప్రజలు ఈ రెండు కూటములకు ఓటు వేయాలని అనుకోవడం లేదు. 160-170 స్థానాల్లో జన్ సురాజ్ గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నా. ఎన్నికల ఫలితాల అనంతరం కింగ్‌మేకర్‌గా జన్ సురాజ్ ఎదిగినా పొత్తు పెట్టుకోదు. ఒకవేళ సంకీర్ణమే ఏర్పడి, మా పార్టీయే కీలకంగా మారితే నేతలు పార్టీలు మారే అవకాశం ఉంటుంది. వారిని ఆపలేను. సొమ్ము, కేసులు అందుకు కారణం కావచ్చు" అని అన్నారు.

మన దౌత్యానికే ఎదురుదెబ్బ

- కాంగ్రెస్ నేత జైరాం వ్యాఖ్య



దిల్లీ: తజకిస్థాన్‌లోని అయనీ వైమానిక స్థావరంలో భారత్ తన ఆపరేషన్‌ను ముగించడం దేశ వ్యూహాత్మక దౌత్యానికి ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ శనివారం వ్యాఖ్యానించింది. పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. "2000 సంవత్సరంలో తజకిస్థాన్‌లో అయనీ వైమానిక స్థావరాన్ని స్థాపించిన భారత్ అనంతరం మౌలిక సదుపాయాలను విస్తరించింది. ముఖ్య ప్రణాళికలను అమలు చేసేందుకు అయనీ వైమానిక స్థావరం ఉనికిని భారత్ విస్తరించింది. కార్యకలాపాలను క్రమంగా ఉపసంహరించుకోనున్నట్లు భారత్ నాలుగేళ్ల క్రితం స్పష్టమైన సందేశమిచ్చింది. ఏకైక విదేశీ సైనిక స్థావరాన్ని చివరకు మూసేసినట్లు కనిపిస్తోంది. ఇది నిస్సందేహంగా మన వ్యూహాత్మక దౌత్యానికి ఎదురుదెబ్బ" అని జైరాం పేర్కొన్నారు. వైమానిక స్థావరం అభివృద్ధి, ఉమ్మడి కార్యకలాపాల కోసం భారత్, తజకిస్థాన్ మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందం నాలుగేళ్ల క్రితమే ముగిసిన విషయం గుర్తుచేస్తూ ఆయన ఈ మేరకు పోస్ట్‌చేశారు.

వ్యవసాయ కూలీల్లో మూత్రపిండాల వ్యాధి!

దిల్లీ: తమిళనాడులోని ప్రతి 20 మంది వ్యవసాయ కూలీల్లో ఒకరికి దీర్ఘకాల మూత్రపిండ వ్యాధి ఉంటోందని ఓ అధ్యయనం పేర్కొంది. అలాగే ఈ రుగ్మత ఉన్న ప్రతి ఇద్దరిలో ఒకరికి ఇదెందుకు తలెత్తిందన్నది అంతుచిక్కకుండా ఉందని తెలిపింది. మద్రాస్ వైద్య కళాశాల సహా పలు సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నారు. ఈ వివరాలు 'ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఏషియా' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పెద్ద వయసు, మధుమేహం, అధికరక్తపోటు, రక్తహీనత, వారంలో ఆరుబయట పనిచేస్తున్న కాలం వంటి అంశాలకు ఈ సమస్యతో సంబంధం ఉండొచ్చని ఈ కథనం పేర్కొంది. ఎండలో పనిచేయడం వల్ల ఎదురయ్యే వేడి ఒత్తిడి, వ్యవసాయ రసాయనాలు, పర్యావరణ విషతుల్య పదార్థాల ప్రభావం.. భారత్, శ్రీలంక, మధ్య అమెరికాలోని కొన్ని 'హాట్‌స్పాట్'లలో కనిపించిందని తెలిపింది.

600 ఏళ్ల కిందటే మహిళల స్వావలంబన!



ప్రస్తుత టూరీ హట్రీ మార్కెట్

ఈటీవీ భారత్: చైనా, అమెరికా లాంటి దేశాలను చూసి మహిళల స్వయం సమృద్ధి, ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన పాఠాలను నేర్చుకోవాలని కొందరు చెబుతుంటారు. వాస్తవానికి ఆ దిశగా తొలి అడుగులు పడిందే మన భారతదేశంలో. 600 ఏళ్ల క్రితమే రాయ్‌పుర్‌లో మహిళలు ప్రత్యేకమైన వాణిజ్య మార్కెట్‌ను నిర్వహించేవారు. అక్కడికి వెళ్లే కస్టమర్లలోనూ అత్యధికులు మహిళలే ఉండేవారు. చారిత్రక 'టూరీ హట్రీ' మార్కెట్ దీనికి ఉదాహరణ.

స్వాతంత్ర్యం రావడానికి ముందు ఛత్తీస్‌గఢ్‌లో 14 సంస్థానాలు, 36 ఎస్టేట్‌లు ఉండేవి. చరిత్ర పుటల్లో ఇంకా వెనక్కి వెళ్తే క్రీస్తు శకం 1000వ సంవత్సరంలో ఛత్తీస్‌గఢ్‌లో కాలచూరి రాజవంశం పాలన మొదలైంది. 1400వ సంవత్సరంలో ఈ రాజవంశం రెండుగా చీలిపోయింది. ఈ వంశంలోని ఒకవర్గం వారు రాయ్‌పుర్ కేంద్రంగా, మరో వర్గంవారు రత్నపుర్ కేంద్రంగా పాలన సాగించేవారు. రాయ్‌పుర్‌లోని కాలచూరి రాజవంశీకులు నగరంలోని బూడా తలాబ్ ప్రాంతాన్ని తమ రాజధానిగా చేసుకున్నారు. దీనికి సమీపంలో ఉన్న ప్రాంతంలో యువ మహిళా వ్యాపారులను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేక మార్కెట్‌ను వారు నిర్మించారు. దానికి 'టూరీ హట్రీ' అని పేరు పెట్టారు. టూరీ అంటే యువతి (అమ్మాయి) అని, హట్రీ అంటే మార్కెట్ అని అర్థం. ఇప్పటిదాకా రాయ్‌పుర్‌లో ఈ మార్కెట్ కొనసాగుతోంది. దాని పేరునూ మార్చలేదు. ఈ మార్కెట్‌లోని దుకాణాలను అప్పట్లో 12 నుంచి 15 ఏళ్లలోపు అమ్మాయిలే నిర్వహించే వారని చరిత్రకారుడు రామేంద్రనాథ్ మిశ్రా తెలిపారు. అన్ని కులాలు, సామాజిక వర్గాలకు చెందిన యువతులకు ఈ మార్కెట్‌లో దుకాణాలను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని ఆనాడు ఇచ్చారు.

కాలచూరి రాజవంశీకులు ప్రజలకు కులం, సామాజిక వర్గం ఆధారంగా పనిని/వ్యాపారాన్ని కేటాయించేవారు. టూరీ హట్రీ మార్కెట్‌లో మరార్, పటేల్ వర్గాల యువతులు కూరగాయలు అమ్మేవారు. తంబోలి (బరాయ్) వర్గం ప్రజలు పాన్ షాపులు నడిపేవారు. దుస్తులను ఉతికే, చెప్పులను కుట్టే, ధాన్యపు దుకాణాలను స్వయంగా యువతులే నడిపేవారు.

దిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చండి

ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ వినతి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని విజ్ఞప్తి చేస్తూ భాజపా ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. దిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా అది దేశ చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. పాత దిల్లీ రైల్వేస్టేషన్, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పేర్లను కూడా ఇంద్రప్రస్థగా మార్చాలని సూచించారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. 'దేశంలో ఇతర చారిత్రక నగరాలు... ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి మూలాలకు అనుగుణంగా గుర్తింపు పొందాయి. దిల్లీ ఎందుకు అలా ఉండకూడదు? ఈ మార్పు భావితరాల వారికి భారత చరిత్ర, సంస్కృతి, పాండవుల నీతి, ధర్మాన్ని తెలియజేస్తుంది' అని ఖండేల్‌వాల్ లేఖలో పేర్కొన్నారు.

భాజపా ఎంపీ రవి కిషన్‌కు బెదిరింపులు

ఇంటర్నెట్‌డెస్క్: ప్రముఖ నటుడు, ఎంపీ రవి కిషన్‌ను చంపివేస్తామంటూ బెదిరింపులు రావడంతో గోరఖ్‌పుర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తమ వర్గాన్ని అవమానించేలా రవి కిషన్ వ్యాఖ్యలు చేశారని, ఆయనను చంపుతామని పేర్కొంటూ ఓ వ్యక్తి తనకు ఫోన్ చేసి బెదిరించారని ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి శివం ద్వివేది తెలిపారు. ఎంపీని ఉద్దేశిస్తూ.. పలు అభ్యంతరకర వ్యాఖ్యలు కూడా చేశాడని పేర్కొన్నారు. నిందితుడు బిహార్‌లోని అరా జిల్లాకు చెందిన అజయ్ కుమార్‌గా గుర్తించినట్లు సమాచారం. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

63 ఏళ్ల తర్వాత గ్రామానికి మళ్లీ జీవకళ

ఈటీవీ భారత్ యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

1962లో భారత్-చైనా యుద్ధం తర్వాత సరిహద్దు గ్రామాల నుంచి వలసలు వెళ్లినవారు ఇన్నేళ్ల తర్వాత తిరిగి స్వగ్రామాలకు వస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని పిథోరాగఢ్ జిల్లా జోహార్ లోయలోని మారుమూల గ్రామం మిలమ్‌లో ఇప్పుడు తొలిసారిగా హోమ్‌స్టే కూడా అందుబాటులోకి వచ్చింది. కొత్తగా నిర్మించిన ఇల్లు దీనికి వేదికయింది. ప్రభుత్వం చేపట్టిన వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమం దీనికి దోహదపడింది. యుద్ధం జరిగినప్పటి నుంచి ఈ గ్రామం నిర్మానుష్యంగా మారింది. ఇప్పుడు తిరిగివస్తున్నవారు తమ పాత ఇళ్లకు మరమ్మతులు చేసుకుంటున్నారు. హిమాలయ ప్రాంతంలోని ఈ గ్రామానికి సత్వరం తాగునీరు సహా కనీస సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గతంలో 500 కుటుంబాలు ఈ గ్రామంలో నివసించేవి.

వసుంధర

vasundhara@eenadu.in

? టీనేజీ అమ్మాయిని... నా ముఖం కొరియన్ల స్కిన్‌లా గ్లాసీగా కనిపించాలని కోరిక. ప్రస్తుతం మార్కెట్లో ఎన్నో రకాల కె-బ్యూటీ ట్రీట్‌మెంట్లు, ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటివరకూ వీటివల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని విన్నట్లు లేదు. వీటిని నేనూ ప్రయత్నించొచ్చా? - ఆశ్రిత, హైదరాబాద్


కొరియన్‌లా కనిపించాలి!

ఈతరం అమ్మాయిలు ఎక్కువగా ఈ ట్రెండ్‌ని ఫాలో అవ్వడాన్ని గమనిస్తున్నా. కొరియన్ బ్యూటీకేర్ అంటే రకరకాల సీరమ్స్‌ని ఒకదానిపై మరొకటి లేయరింగ్ చేస్తారు. మొదట హైడ్రేటింగ్ సీరమ్, తర్వాత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సీరమ్, దానిపై మైక్రోఎన్ క్యాప్సుల్ సీరమ్ అదయ్యాక స్నెయిల్ మ్యూచిన్, హైలురోనిక్ యాసిడ్, నియాసినమైడ్ వంటివి వాడతారు. ఇవన్నీ చర్మలోతుల్లోకి ఇంకడం వల్ల ఎక్కువగా హైడ్రేట్ అవుతుంది. గ్లాసీ ఎఫెక్ట్ వస్తుంది. అయితే, అన్ని రకాల చికిత్సలూ అందరికీ నప్పకపోవచ్చు. పైగా కొరియన్ దేశ వాతావరణం మన ప్రాంతానికి భిన్నంగా ఉంటుంది. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. అన్ని రకాల లేయర్స్ వేస్తే మన ఉష్ణోగ్రతలకు చర్మ గ్రంథులు క్లాగ్ అవ్వకుండా ఉంటాయా లేదా అన్నదీ చూసుకోవాలి. అయితే, ఏ రకాన్ని ఎంచుకున్నా ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం ముఖ్యం. ఏ సీరమ్ అయినా నాన్-కమడోజెనిక్ రకమో కాదో చూసి ఎంచుకోవాలి. రోజువారీ స్కిన్‌కేర్ కోసం ఉదయం పూట నాణ్యమైన మాయిశ్చరైజర్ రాసుకున్న తర్వాత యాంటీఆక్సిడెంట్ సీరమ్ విటమిన్ సి లేదా నియాసినమైడ్ సీరమ్ రాసుకోవాలి. తిరిగి రాత్రిపూట హైలురోనిక్ యాసిడ్, స్నెయిల్ మ్యూచిన్ సీరమ్‌లను వాడాలి. మీ వయసు, చర్మతత్వం వాటిని దృష్టిలో ఉంచుకుని రెటినాల్, యాంటీ పిగ్మెంట్ సీరమ్‌లు వాడొచ్చు. అయితే, ఇవి సొంతంగా కాకుండా... నిపుణుల సలహాతో వాడొచ్చు.

డియర్ వసుంధర



- సూరపనేని పద్మావతి
డెర్మటాలజిస్ట్



ఉన్నత చదువులు చదివారామె. ఉద్యోగం కాదు... నలుగురికీ ఉపాధి కల్పించాలి అనుకున్నారు. అందుకు మోక్ష మేరీ ఎంచుకున్న మార్గం యూనిఫామ్‌లు కుట్టి, అందించడం. ఆ ప్రయత్నం ఆమెను మూడు రాష్ట్రాల్లో రాణించేలా చేయడమే కాదు... పారిశ్రామికవేత్తగానూ నిలిపింది!

యూనిఫామ్‌లతో రూ. కోట్ల వ్యాపారం!

హైదరాబాద్‌లోని రామంతాపూర్ మోక్ష మేరీది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తిచేశాక వివాహమైంది. తరవాత సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు మేరీ. ఈమె పాఠశాల విద్యాభ్యాసమంతా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోనే సాగింది. అందుకే ఆ విద్యార్థులకు సౌకర్యవంతమైన యూనిఫామ్‌లు కుట్టిస్తే బాగుంటుందన్న ఆలోచన తట్టింది. దీంతో 2015లో రామంతాపూర్‌లోనే రెండు గదుల రేకుల షెడ్డులో 12 మంది మహిళలతో 'కృషి గార్మెంట్స్' ప్రారంభించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) కింద బ్యాంకు నుంచి రూ.20 లక్షల రుణం తీసుకొని కావాల్సిన మెషీన్లను కొన్నారు. తొలి ఏడాదే రూ.25 లక్షల టర్నోవర్ చేశారు. మూడో ఏడాదికి రూ.2 కోట్లకు చేరేసరికి వ్యాపారంపై మరింత నమ్మకం పెరిగింది. దీంతో గిరిజన, బీసీ గురుకులాలకూ యూనిఫామ్‌లు అందించాలనుకున్నారు మేరీ.

అయితే ఇందుకు టెండరు సాధించాలి. ప్రయత్నించి కాంట్రాక్టు దక్కించుకున్నారు. ఇందుకు కావాల్సిన ముడిసరకును గుజరాత్, తమిళనాడు, పంజాబ్, మహారాష్ట్రల నుంచి... కుట్టు, కటింగ్‌లకు ప్రత్యేకమైన మెషీన్లను బెంగళూరు నుంచి తెప్పించుకున్నారు. నాణ్యత పాటిస్తూ ఆర్డర్లు సకాలంలో పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆపై వ్యాపారాన్ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలకీ విస్తరించారు మేరీ. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోని గురుకులాలకు యూనిఫామ్‌లూ, క్రీడా సంస్థలకు దుస్తులనూ అందిస్తున్నారు.

పదేళ్లలోనే...

ప్రస్తుతం ఆమె వ్యాపారం రూ.20 కోట్లకు చేరింది. రేకుల షెడ్డు స్థానంలో నాలుగు అంతస్తుల భవనాన్ని సమకూర్చుకున్నారు. ఒంటరి మహిళలు, పేదయువతులకు ఉపాధి ఇవ్వడంతోపాటు వాళ్లు ఉండేందుకు వీలుగానూ ఏర్పాట్లు చేశారు. ఇప్పుడామె దగ్గర 200 మంది ఉద్యోగులున్నారు. బెస్ట్ మాన్యుఫాక్చరర్ అవార్డునీ అందుకున్నారు. తాజాగా వనస్థలిపురంలోనూ మరో యూనిట్‌ని ప్రారంభించారు మేరీ.



- ఎం.శ్రీహరి, ఉప్పల్

22ఏళ్ల అమ్మాయి... 100 మందికి అమ్మయ్యింది!



ఇరవైల్లో ఉన్న యువత ఎవరికైనా సరదాలు, సంతోషాలే ప్రపంచం. కానీ, తమిళనాడుకి చెందిన 22 ఏళ్ల షాలిని మాత్రం తనకు సేవే ఆనంద మార్గం అంటూ మరికొంతమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

అప్పటికి షాలిని వయసు పందొమ్మిదేళ్లు. తండ్రితో కలిసి ఓ పనిమీద కారులో బయలుదేరారు. గమ్యం చేరకుండానే ఓ పెద్ద ప్రమాదం. తీవ్రగాయాల పాలైన తండ్రి ప్రాణాలను కాపాడమని... ఆమె చుట్టూ ఉన్నవారిని ఎంతగానో అర్థించారట. ఏ ఒక్కరూ స్పందించలేదు సరికదా! మానవత్వం మరిచి ఫొటోలూ, వీడియోలు తీశారు. ఆ ఘటన షాలినిపై చెరగని ముద్రవేసింది. దాంతో నాన్న చనిపోయిన బాధనే కాదు... ఆ సంఘటననూ మరిచిపోలేకపోయారు. ఆపై ఒంటరితనం ఆమెకు ఎన్నో పాఠాలనూ నేర్పింది. దాంతో తనలా కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన ఆడపిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు షాలిని. ప్రమాదం జరిగే నాటికి తను ఓ డిజిటల్ మార్కెటింగ్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆ సమయంలోనే సామాజిక మాధ్యమాల ద్వారా బ్రాండింగ్ చేయడం, ఆదాయం పొందడం వంటివన్నీ చూశారట. ఇక, వాటిని తాను ప్రజోపయోగం కోసం ఉపయోగించాలనుకున్నారు.

చదువుల సాయం...

సోషల్‌మీడియా హడావుడి లేనప్పుడే షాలిని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో స్వచ్ఛందంగా సేవలందించేవారు. వారాంతాల్లో వారితో గడిపి వచ్చేవారు. తండ్రి మరణం తర్వాత అలాంటివారిపై మరింత సానుభూతి పెరిగిందామెకు. అలాంటివారికి చేయూత అందించేందుకు 'ది రాబర్ట్స్ ట్రస్ట్'ని ఏర్పాటు చేశారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలు, యువతుల కథలను ఇన్‌స్టా వేదికగా పంచుకోవడం మొదలుపెట్టారు. ఈ పోస్టులకు పెద్ద ఎత్తున ఆదరణ లభించడమే కాదు... వారి జీవితాలు బాగుపడేందుకు అవసరమైన సాయమూ దాతల నుంచి అందుతోంది. 'సేవ చేయాలంటే డబ్బు కావాలనుకుంటారు చాలామంది. కానీ, కాస్త సమయం కేటాయించి... ఓదార్పునిచ్చినా చాలు. అలా నేను కలిసిన వారిలో ఓ అమ్మాయి తనకి కేవలం పాఠ్యపుస్తకాలు ఇస్తే చాలంది. ఇంకో యువతి నా అనుకునే ఓదార్పు కావాలనుకుంది. ఇవన్నీ పెద్ద సమస్యలేం కాదు. కానీ, వాటిని తీర్చడం ద్వారా వాళ్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపొచ్చు. ఎమోషనల్ హీలింగ్ చేయొచ్చు' అని చెబుతారామె. ప్రస్తుతం షాలిని ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థ తమిళనాడులో 100 మంది అమ్మాయిల చదువులకు సాయం చేస్తున్నారు. మహిళలు, దివ్యాంగులు చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించడంలో చేయూతగా ఉంటున్నారు. అన్నట్లు చెప్పనేలేదు కదూ... టెడెక్స్ స్పీకర్ కూడా అయిన షాలినీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకి రెండులక్షల మందికిపైగా ఫాలోవర్లూ ఉన్నారు.



బంగారం - వెండి



01న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,24,720	1,13,150	1,53,221
విజయవాడ	1,18,920	1,12,750	1,52,700
ప్రొద్దుటూరు	1,21,300	1,11,600	1,52,500
రాజమహేంద్రవరం	1,23,000	1,12,750	1,66,000
విశాఖపట్నం	1,22,550	1,12,750	1,55,000
తమిళనాడు	-----	1,13,100	1,66,000

మీకు తెలుసా!



నవజాత శిశువులు పుట్టిన ఆరునెలల వరకూ ప్రతి రెండు మూడు గంటలకోసారి మూత్ర విసర్జన చేస్తారట. వాళ్ల మూత్రపిండాలు అభివృద్ధి చెందే దశలో ఉండటమే ఇందుకు కారణం.

ప్రపంచ వేదికపై ప్రకృతి ప్రతినిధి!

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యాలుగా ఐదు సంవత్సరాలు కష్టపడ్డారు. ప్రకృతి విసిరే సవాళ్లను తిప్పికొడుతూ పరిష్కార మార్గాలను కనుగొన్నారు. ఫలితమే... అబుదాబిలో జరిగిన వరల్డ్ కన్జర్వేషన్ కాంగ్రెస్ 2025లో మన దేశానికి ప్రాతినిధ్యం వహించారు సుస్మీ శివాని పాధి.

ప్రపంచంలోనే అతిపెద్ద పర్యావరణ సంస్థ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్). నాలుగు సంవత్సరాలకోసారి జరిగే ఈ సమావేశంలో దాదాపు 160 దేశాల పర్యావరణ శాస్త్రవేత్తలు పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణంలో వస్తున్న మార్పులు, వాటిని ఎలా అధిగమించాలి వంటి సమస్యల పరిష్కార మార్గాల గురించి ఇక్కడ చర్చలు జరుపుతారు. భూమి రక్షణ, కాలుష్య నియంత్రణకోసం నూతన ఆవిష్కరణలు చేసిన అభ్యర్థుల్ని, వాళ్ల ప్రాజెక్టుల్ని ఎంపికచేస్తారు. ఈసారి ఆ అవకాశాన్ని సుస్మీ శివాని పాధి దక్కించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పదిహేనుమంది 'యంగ్ ఛేంజ్ మేకర్స్'ని గుర్తించగా వాళ్లలో మనదేశం నుంచి శివాని పాధి ఎంపికవ్వడం విశేషం. వాతావరణ మార్పులపై ఆమె చేసిన 'ప్రాజెక్ట్ డాల్ఫిన్'ను ప్రపంచ వేదికపై వివరించారామె. పర్యావరణంలో వచ్చే మార్పులు, అవి విసిరే సవాళ్లు ఎలా ఎదుర్కోవాలో అందరికీ కళ్లకు కట్టినట్లు చూపించారు. సుస్మీ శివానిది బ్రహ్మపురలోని గణేశ్ నగర్. అమ్మ సస్మితా మిశ్రా, నాన్న శ్రీకృష్ణ చంద్ర. చిన్నప్పట్నుంచి ప్రకృతి అంటే ఇష్టం ఆమెకు. వ్యర్థాలతో అది కలుషితం అవ్వడం చూసి తట్టుకోలేకపోయారు. అందుకే ప్రాజెక్ట్ డాల్ఫిన్‌ను మొదలుపెట్టారీమె.



ఇదొక మెషీన్ లర్నింగ్, సబ్‌మెరైన్ డిటెక్షన్ సిస్టమ్. ఇది పూర్తిగా కృత్రిమ మేధతో పనిచేస్తుంది. సముద్రాలూ, నదీజలాల్లో కలిసిపోయిన ప్లాస్టిక్‌ని గుర్తించి వేరుచేస్తుంది. మొదట్లో దీన్ని ఊరికోసమే తయారుచేసినా ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దాంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మన్ననలు పొందారామె.

ది రెడ్ రెవల్యూషన్‌తో...

'మాగ్రామంలో ఎక్కడ చూసినా వ్యర్థాలే. దాంతో పర్యావరణంతో పాటు చెరువులూ కలుషితం అయ్యేవి. దీన్ని ఆపాలనుకున్నా. 'ది రెడ్ రెవల్యూషన్ ప్రోగ్రామ్'తో ఊరి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాను. బీచ్‌లు, నదీ పరివాహక ప్రాంతాలు శుభ్రం చేయడం, మహిళలకి నెలసరి ఆరోగ్యంపై అవగాహన మొదలైన కార్యక్రమాలు మొదలుపెట్టా. అదిచూసి ఈ కార్యక్రమంలో పదివేలమంది యువత స్వచ్ఛందంగా పాల్గొనడానికి వచ్చారు. 'ఐయూసీఎన్' అవకాశం నా బాధ్యతను మరింత పెంచింది. నాకు దక్కిన ఈ గౌరవం దేశానికే అర్పిస్తున్నా. నా ఈ ప్రయాణంలో చాలా నేర్చుకున్నా. రాబోయే రోజుల్లో మరెందరినో పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయించాలి. అంతేకాదు, భవిష్యత్తులో పర్యావరణ బాధ్యతలను విద్యార్థులే అందిపుచ్చుకోవాలి. వీటన్నింటిని ధైర్యంగా ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం' అంటున్నారు శివాని.

ఆమె కోసం... 3 గిన్నిస్ అవార్డులు!



'అతివా ఆరోగ్యమస్తు' అంటూ... ప్రారంభమైన స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం)అనే కార్యక్రమానికి అరుదైన ఘనత దక్కింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇనిషియేషన్ తాజాగా మూడు గిన్నిస్ అవార్డులను సాధించింది. ఈ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక నెలలోపు 3.21 కోట్ల మంది రిజిస్టర్ అవ్వడం ఒక విశేషమైతే, వారంలోనే 9.94 లక్షల మంది ఆన్‌లైన్‌లో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం నమోదు చేసుకోవడం మరో రికార్డు. ఇక, మూడవది 1.25లక్షల మంది ఒక వారంలోనే(రాష్ట్రస్థాయిలో) స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం. అక్టోబర్ 31న జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ఈ గుర్తింపుని అందుకుంది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకూ జరిగిన ఈ క్యాంపెయిన్‌లో 20కి పైగా మంత్రిత్వ శాఖలు, వైద్య కళాశాలలు, ప్రైవేట్ సంస్థలు, ప్రజాప్రతినిధులు... తమవంతు సేవలందించారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా 19.7లక్షలకు పైగా ఆరోగ్య క్యాంపులు నిర్వహించారు. వీటిల్లో సుమారు 11 కోట్ల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ అడుగు మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక మార్పుకి కారణం అవుతుందని ఆశిద్దాం!

కిడ్స్ కార్నర్

ఆ రెండింటి సమన్వయానికీ..!

పిల్లల్ని ఫోన్‌లు చూడొద్దు అంటే వింటేనా... తిట్టినా, కొట్టినా, భయపెట్టినా ఏం చేసినా వదలరు. అవి ఇస్తేనే కానీ తినం, నిద్రపోం అంటూ మారం చేస్తుంటారు. ఆ పోరు పడలేక తల్లిదండ్రులూ వీటికి హద్దులు పెట్టడం లేదు. కానీ, దీనివల్ల వచ్చే సమస్యలు ఊహకందనివి. ముఖ్యంగా ఈతరం పిల్లల్లో కంటికీ, చేతికీ మధ్య ఉండే సమన్వయం లోపిస్తోందట. ఇటీవల ఓ అధ్యయనం దాదాపు 30శాతం మంది పిల్లలు ఇలాంటి సమస్యలతో సతమతం అవుతున్నట్లు పేర్కొంది. మరి ఈ లోపాన్ని సవరించాలంటే... ఆటల్ని మార్గంగా ఎంచుకోవాలి. వినోదంతోపాటు నైపుణ్యాల్ని ఇచ్చే గ్యాడ్జెట్లు ఇవి...

పడిపోకుండా పట్టుకోవాలి...





చూడటానికి చాలా సులభంగా ఉంటుంది కానీ... ఆడితేగానీ తెలియదు దీనివల్ల వచ్చే ప్రయోజనాలు. ఏకాగ్రత, సమయపాలన, చురుకుదనం, తెలివి లాంటి ఎన్నో నైపుణ్యాల్ని నేర్పుతుందీ 'ఫాలింగ్ అండ్ క్యాచింగ్ స్టిక్' ఆట. ఓ పొడవాటి స్థూపానికి కింద భాగంలో ఆరేడు స్టిక్స్ వరుసగా అమర్చి ఉంటాయి. పై భాగంలో సీలింగ్‌కి వేలాడదీసే విధంగా హుక్ ఉంటుంది. దాని సహాయంతో సీలింగ్‌కి కడితే సరి. రిమోట్, బ్యాటరీ సిస్టమ్‌తో పనిచేస్తుంది ఇది. ఆన్ బటన్ నొక్కితే స్టిక్స్ ఒక్కొక్కటిగా కిందకు పడతాయి. వాటిని నేలను తాకకుండానే పట్టుకోవాలి. స్లో, సెమీ, ఫాస్ట్... వంటి మూడు రకాల వేగాలు ఉంటాయి దీనిలో. సామర్థ్యాన్ని బట్టి నచ్చిన దాన్ని ఎంపిక చేసుకుని బటన్ నొక్కితే సరి. పిల్లలూ, పెద్దలూ అందరూ ఆడొచ్చు.





అల్లికలతో నచ్చిన ఆకారం...

ఫోన్లని ఎక్కువగా వినియోగించే పిల్లలు ఓ పట్టాన దేనిపైనా దృష్టిని పెట్టలేరు. ఏకాగ్రతగా ఏ పనీ చేయలేరు. అలాంటి వారికి కాగ్నిటివ్, మోటార్ నైపుణ్యాలు నేర్పాలంటే ఈ 'స్టిచింగ్ కిట్స్' ఇవ్వాల్సిందే. దీనిలో నాలుగైదు రకాల జంతువుల బొమ్మలుండే కార్డులు వస్తాయి. జంతువుల ఆకారంలో రంధ్రాలు చేసి ఉంటాయి. వీటితో పాటు ఓ ప్లాస్టిక్ సూదీ, ఊలూ వస్తాయి. ఆకారాలకు తగినట్టుగా ముక్కూ, చెవులూ, కళ్లూ... వంటివి చిన్న బాక్సులో ఇస్తారు. సూదిలోకి ఊలుని ఎక్కించి... కార్డుపై ఉండే రంధ్రాల్లో సూచనల అనుగుణంగా కుడితే సరి. తర్వాత గమ్ సహాయంతో మిగతా భాగాల్ని అతికిస్తే... చక్కని బొమ్మ తయారైపోతుంది. ఇది పిల్లలకు కాలక్షేపంగానూ ఉంటుంది. స్క్రీన్ సమయాన్నీ తగ్గిస్తుంది.





కింద పడితే ఓడినట్లే...

'ఆస్ట్రోనాట్ టాయ్ బ్యాలెన్సింగ్ గేమ్' ఇది. దీనిలో ఓ బోర్డ్, 48 ఆస్ట్రోనాట్ బొమ్మలు రెండు రంగుల్లో ఉంటాయి. బోర్డ్‌ను చిన్న స్టాండు మీద అమర్చితే చెట్టు ఆకారంలో ఉంటుంది. ఇద్దరు ఆడే ఈ ఆటలో చెరొక 24 చొప్పున ఆస్ట్రోనాట్స్‌ని తీసుకోవాలి. ఇప్పుడు ఒకరి తర్వాత ఒకరు డైస్ వేసి దానిమీద వచ్చిన నంబరు ప్రకారం ఆస్ట్రోనాట్స్‌ని పడిపోకుండా నిలబెట్టాలి. అలా పెట్టేటప్పుడు అవి పడిపోతే వాళ్లు ఓడినట్లే.

పొగిడితే ఆనందం!



'ఈరోజు భలే కొత్తగా ఉన్నావే...' అని ఒక్కసారి పక్కన ఉన్న అమ్మాయికో... మీ సహోద్యోగికో... ఒక్కసారి చెప్పి చూడండి. వాళ్లు ఎంత ఒత్తిడిలో ఉన్నా అదంతా ఇట్టే దూరం అవుతుంది. పొగడ్తకు పడిపోని అమ్మాయిలు ఉండరు అని ఊరికే అన్నారా! దీనివల్ల ఎన్ని లాభాలో తెలుసా? ఒత్తిడి వల్ల వచ్చే కార్టిసాల్ స్థాయులు తగ్గుతాయి. డోపమైన్ల విడుదల పెరుగుతుంది. ఆత్మస్థైర్యం, నమ్మకం ఏర్పడతాయి. అందం, పని, పరిస్థితులు, చుట్టూ ఉన్న వాళ్ల మాటలు... వంటి ఎన్ని ప్రతికూల అంశాలో అమ్మాయిలూ, మహిళలూ తమని తాము తక్కువగా భావించడానికీ, బాధపడటానికీ. ఓ అధ్యయనం ప్రకారం మహిళలు నెలలో మూడున్నర రోజులపాటు నిరాశ, నిస్పృహలతో విచారంగానే ఉంటారట. చూశారా మరి! నెలలో మూడున్నర రోజులంటే సంవత్సరానికి 42రోజులు. ఇలా ఆలోచిస్తే వాళ్ల జీవితకాలంలో ఎన్ని రోజులు వృథాగా పోతున్నాయో. అసలే ఉన్నదొక్కటే జీవితం... దానిలో చుట్టూ ఉన్న వాళ్లని బాధలో ఉండనిద్దామా? సందర్భానుసారంగా 'డ్రెస్సు బాగుంది... చక్కటి నవ్వు... హెయిర్ స్టైల్ సూపర్' అంటూ ప్రశంసిస్తే పోయేదేముంది. అన్నట్టు ఇది... వాళ్లకూ మీకూ ఇద్దరికీ ఉపయోగమే. వాళ్లని పొగిడితే మాకేంటి లాభం అని కొట్టిపారేయకండి. దీనివల్ల సత్సంబంధాలు ఏర్పడతాయి. ఎదుటివారితో మాట్లాడే విధానం తెలుస్తుంది. కమ్యూనికేషన్ నైపుణ్యాలు బలపడతాయి. మీరు ప్రశంసిస్తే వాళ్లు మాత్రం ఊరికే ఉంటారా ఏం? తిరిగి మీకు వెంటనే ఏదో రకంగా ఆ ఆనందాన్ని ఇచ్చేయరూ. ఓసారి ప్రయత్నించి చూస్తారుగా మరి!

అమ్మాయ్.. అదిగో కప్పు!

ఒక్క అడుగే.. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడానికి!
ఇంకొక్క అడుగే.. ఎన్నో ఏళ్ల శ్రమకు ఫలితం దక్కడానికి!
మరొక్క అడుగే.. మన మహిళల క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించడానికి!
క్రికెట్‌ను పిచ్చిగా ప్రేమించే దేశం సంబరాల్లో మునిగిపోతుందా.. లేక బాధతో నిట్టూర్చుతుందా.. ఇంకొన్ని గంటల్లో తేలిపోతుంది.
సొంతగడ్డపై ప్రపంచకప్ జరుగుతున్నా.. కొన్ని రోజుల ముందు వరకు మన జట్టు కప్పు గెలవడంపై ఎన్నో సందేహాలు! భారత్‌ను ఫేవరెట్‌గా పరిగణించడానికి సంకోచం!
కానీ ఏడుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియాపై ప్రపంచ రికార్డు ఛేదనతో అంతా మారిపోయింది. ఇప్పుడు మన జట్టే టైటిల్‌కు హాట్ ఫేవరెట్! సొంత మైదానం.. కలిసొచ్చే పరిస్థితులు.. ఓ అద్భుత విజయంతో ఫైనల్ చేరిన ఉత్సాహం.. ప్రధాన క్రికెటర్ల సూపర్ ఫామ్.. అన్నీ కలిసి మన జట్టును ట్రోఫీకి అత్యంత చేరువగా నిలబెట్టాయి. కప్పు కలను నెరవేర్చుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం మళ్లీ రాకపోవచ్చు.
మరి హర్మన్‌ప్రీత్ సేన మరో బలమైన అడుగు వేస్తుందా? అంచనాలకు తగ్గట్లు ఆడి దక్షిణాఫ్రికాను ఓడించి ప్రపంచకప్‌నకు తొలి ముద్దు పెడుతుందా?

మహిళల వన్డే ప్రపంచకప్ తుది పోరు నేడే

ఛాంపియన్

- దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ
- తొలి టైటిల్ కోసం ఇరు జట్ల తహతహ

మధ్యాహ్నం 3 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

నవీ ముంబయి

ఆట ఏదైనా ప్రపంచకప్ అత్యున్నత టోర్నీ. అది అందుకోవడం క్రీడాకారుల కల. కానీ భారత మహిళల క్రికెట్లో ఎవ్వరికీ ఇప్పటిదాకా ఆ కల నెరవేరలేదు. ఇప్పుడు ఓ అద్భుత అవకాశం హర్మన్‌ప్రీత్ సేన ముందు నిలిచింది. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఈ జట్టు.. ఆ ఉత్సాహంలో ఆదివారం దక్షిణాఫ్రికాతో ఫైనల్‌కు సిద్ధమైంది. ఇప్పటిదాకా రెండుసార్లు ఫైనల్ చేరినా భారత్‌కు కప్పు దక్క లేదు. ఈసారి జట్టుకు పరిస్థితులు ఎంతో అనుకూలంగా కనిపిస్తున్న నేపథ్యంలో అవకాశాన్ని వదలకూడదన్నది అభిమానుల ఆకాంక్ష. దక్షిణాఫ్రికా వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడడం ఇదే తొలిసారి. కాబట్టి ఈ రాత్రి కొత్త ఛాంపియన్‌ను చూడబో తున్నాం. ఆ కొత్త జట్టు భారతే అయితే దేశంలో సంబరాలకు అంతే ఉండదు.

ఆ రెండుసార్లు..

భారత మహిళలకిది మూడో ప్రపంచకప్ ఫైనల్. 2005లో తొలి సారి తుదిపోరుకు వెళ్లిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో 98 పరుగుల తేడాతో ఓడింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో మొదట ఆసీస్ 4 వికెట్లకు 215 పరుగులు చేయగా.. మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత్ 117 పరుగులకే కుప్పకూలింది. 2017లో ట్రోఫీకి అత్యంత చేరువగా వెళ్లిన భారత్.. 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. అప్పుడూ కెప్టెన్ మిథాలినే. 229 పరుగుల ఛేదనలో భారత జట్టు 219 పరుగులకు ఆలౌటైంది.

ఓడిపోతే ఎంత బాధ కలుగుతుందో మాకు తెలుసు. కానీ ఇప్పుడు గెలిస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నాం. ఆదివారం మాకు ప్రత్యేకమైన రోజుగా మిగిలిపోతుందని ఆశిస్తున్నాం. ఎంతో కష్టపడ్డాం. టోర్నీలో మూడు పరాజయాలు చవిచూసినా మేం నిరాశచెందలేదు. కలసికట్టుగా ఆడాం. ఫైనల్ చేరాం. ఇప్పుడు దేశానికి కప్పు అందించడం కోసం ప్రతి ఒక్కరూ బాగా ఆడాలనుకుంటున్నారు.

– కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్



హర్మన్‌ప్రీత్ లారా వోల్వార్ట్

సమష్టిగా కదిలితే..


స్మృతి

కష్టపడి సెమీస్‌కు అయితే వచ్చేశారు కానీ.. ఆస్ట్రేలియాను దాటి ఫైనల్‌కు వెళ్లడం అసాధ్యమనే అనుకున్నారంతా. కానీ మనమ్మాయిలు గురువారం అద్భుతమే చేశారు. మేటి కంగారూ బౌలింగ్‌ను ఎదుర్కొంటూ, ఏకంగా 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ప్రపంచ రికార్డు బద్దలు కొట్టేశారు. ఈ విజయం జట్టు విశ్వాసాన్ని ఎంతో పెంచి ఉంటుందనడంలో సందేహం లేదు. ఈ ఊపులో తమకు అనుకూల పరిస్థితులుండే డీవై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాను భారత అమ్మాయిలు ఓడించగలరనే ధీమా అభిమానుల్లో కనిపిస్తోంది. కానీ ప్రత్యర్థిని తక్కువ అంచనా వేస్తే కష్టమే. లీగ్ దశలో ఆ జట్టుతో తేలిగ్గా గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టు వదిలి ఓటమి చవిచూసింది భారత్. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల చేతుల్లోనూ ఇలాగే ఓడారు. కానీ సెమీస్‌లో మాత్రం ఆఖరి వరకు పట్టు వదలకుండా పోరాడి నెగ్గారు. ఆ మ్యాచ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన జెమీమా రోడ్రిగ్స్‌పై ఫైనల్లో భారీ అంచనాలే నెలకొన్నాయి. ఫామ్‌తో తంటాలు పడుతున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సరైన సమయంలో జోరందుకుంది. సెమీస్‌లో విఫలమైన స్మృతి మంధాన తుది పోరులో మాత్రం పెద్ద ఇన్నింగ్స్ ఆడాల్సిందే. ప్రతీక గాయంతో అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని షెఫాలి ఆ మ్యాచ్‌లో ఉపయోగించుకోలేకపోయింది. ఫైనల్లో అయినా ఆమె తనదైన శైలిలో చెలరేగుతుందేమో చూడాలి. మిడిలార్డర్లో దీప్తి, రిచా కీలకం. డీవై పాటిల్ పిచ్ స్పిన్‌కు అనుకూలం. స్పిన్ ఆడడంలో ఇబ్బంది పడే దక్షిణాఫ్రికాను ఆ అస్త్రంతోనే దెబ్బ తీయాలి. చక్కటి ప్రదర్శన చేస్తున్న తెలుగమ్మాయి శ్రీ చరణి, దీప్తి కీలకం కానున్నారు. స్నేహ, రాధల్లో ఒకరికి తుది జట్టులో చోటు దక్కుతుంది. రేణుక, క్రాంతి కొత్త బంతిని పంచుకుంటారు. అమన్‌జ్యోత్ నుంచి జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనను ఆశిస్తోంది. వీళ్లందరూ తమ ప్రతిభకు న్యాయం చేస్తే.. జట్టంతా కలిసికట్టుగా సాగితే.. ప్రపంచకప్ కలను నెరవేర్చుకోవడం కష్టమేమీ కాదు.

17

ప్రస్తుత ప్రపంచ కప్‌లో దీప్తి శర్మ అనాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా) పడగొట్టిన వికెట్లు. ఫైనల్లో ఒక వికెట్ తీస్తే దీప్తి నంబర్‌వన్ అవుతుంది.

ఫైనల్‌కు చేరాయిలా..

భారత్

లీగ్ దశలో
- శ్రీలంకపై 59 పరుగుల విజయం
- పాకిస్థాన్‌పై 88 పరుగుల విజయం
- దక్షిణాఫ్రికా చేతిలో 3 వికెట్ల ఓటమి
- ఆస్ట్రేలియా చేతిలో 3 వికెట్ల ఓటమి
- ఇంగ్లాండ్ చేతిలో 4 పరుగుల ఓటమి
- న్యూజిలాండ్‌పై 53 పరుగుల విజయం
- బంగ్లాదేశ్‌తో మ్యాచ్ రద్దు

సెమీస్‌లో
- ఆస్ట్రేలియాపై 5 వికెట్ల విజయం

దక్షిణాఫ్రికా

లీగ్ దశలో
- ఇంగ్లాండ్ చేతిలో 10 వికెట్ల ఓటమి
- న్యూజిలాండ్‌పై 6 వికెట్ల విజయం
- భారత్‌పై 3 వికెట్ల విజయం
- బంగ్లాదేశ్‌పై 3 వికెట్ల విజయం
- శ్రీలంకపై 10 వికెట్ల విజయం
- పాకిస్థాన్‌పై 150 పరుగుల విజయం
- ఆస్ట్రేలియా చేతిలో 7 వికెట్ల ఓటమి

సెమీస్‌లో
- ఇంగ్లాండ్‌పై 125 పరుగుల విజయం

సునిధి ప్రదర్శన..

భారత్-దక్షిణాఫ్రికా మధ్య ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా ప్రముఖ గాయని సునిధి చౌహాన్ ప్రదర్శన ఇవ్వనుంది. ఆమెతో పాటు 60 మంది నృత్యకారుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కొరియోగ్రాఫర్ సంజయ్ శెట్టి ఓ ప్రత్యేక ఫైర్ వర్క్స్ ప్రదర్శన ఇవ్వనున్నాడు. డ్రోన్ డిస్‌ప్లే, లేజర్ షో కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయి.

ప్రపంచకప్ ఫైనల్ చూడాలని..

భారత్‌లో మహిళల క్రికెట్లో ఎప్పుడూ కనిపించని దృశ్యం. టికెట్ల కోసం అభిమానులు గంటల తరబడి నిరీక్షించారు.. వేల రూపాయలు వెచ్చించి టికెట్ కొనేందుకు సిద్ధమయ్యారు. కానీ చాలామందికి నిరాశే ఎదురైంది. భారత్-దక్షిణాఫ్రికా మధ్య మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు ఉన్న డిమాండ్ ఇది. ఆన్‌లైన్‌లో అమ్మకం మొదలైన కాసేపటికే తక్కువ ధర టికెట్లు (రూ.150) ఒక్కటీ మిగ లేదు. ఆన్‌లైన్‌లో ఎక్కువ ధర టికెట్ల ధరలు రూ.6500తో మొదలయ్యాయి. వీఐపీలకు ఇచ్చే ఒక్కో టికెట్ ధర రూ.లక్షా 30 వేలుగా ఉంది.


శ్రీ చరణి

మన చరణి మరోసారి..!

పెద్ద స్కోర్లు నమోదవుతున్న మహిళల ప్రపంచకప్‌లో 5 లోపు ఎకానమీ నమోదు చేయడమే కాక.. 13 మందిని ఔట్ చేసి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో అయిదో స్థానంలో కొనసాగుతోంది తెలుగమ్మాయి శ్రీ చరణి. టోర్నీలో అత్యుత్తమ స్పిన్నర్లలో ఆమె ఒకరు. ఆస్ట్రేలియా 338 పరుగులు చేసిన సెమీస్‌లోనూ ఆమె 10 ఓవర్లలో 49 పరుగులే ఇచ్చి, 2 కీలక వికెట్లు పడగొట్టింది. మధ్య ఓవర్లలో పరుగులు కట్టడి చేస్తూ, వికెట్లు తీస్తూ ప్రత్యర్థులను దెబ్బ కొడుతున్న చరణి.. ఆదివారం కూడా ఇలాగే సత్తా చాటాలని జట్టు ఆశిస్తోంది.

తుది జట్లు (అంచనా)...

భారత్: స్మృతి, షెఫాలి, జెమీమా, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), దీప్తి, రిచా, అమన్‌జ్యోత్, స్నేహ/రాధ, శ్రీచరణి, క్రాంతి, రేణుక

దక్షిణాఫ్రికా: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, అనెకె బోష్, సున్ లుజ్, మరిజేన్ కాప్, సినాలో జఫ్తా, అనేరీ డెర్క్‌సెన్, క్లో ట్రయాన్, నడైన్ డిక్లెర్క్, ఖకా, ఎంలబా

ఆమెతోనే అతి పెద్ద ముప్పు

దక్షిణాఫ్రికాలో కొందరు మేటి క్రికెటర్లున్నారు. వారిలో అత్యంత ప్రమాదకరం.. మరిజేన్ కాప్. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఎందులో అయినా తనకు తానే సాటి అనిపిస్తుంది ఈ ఆల్‌రౌండర్. మంచి పేస్‌తో బౌలింగ్ చేసే కాప్.. ఆరంభంలోనే చకచకా వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్లను ఒత్తిడిలోకి నెడుతుంది. ఆమెను కాచుకోవడం భారత ఓపెనర్లకు సవాలే. ఇక మిడిలార్డర్ బ్యాటింగ్‌లోనూ ఆమె ఎంతో కీలకం. భాగస్వామ్యాలు నెలకొల్పడంలో, పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడడంలో తనది ప్రత్యేక నైపుణ్యం. ప్రస్తుత టోర్నీలో 204 పరుగులు, 12 వికెట్లతో ఆమె సత్తా చాటింది. ఫైనల్లోనూ తనదైన ముద్ర వేయాలని కాప్ చూస్తోంది. ఇక బ్యాటింగ్‌లో జట్టును కెప్టెన్ లారా వోల్వార్ట్ ముందుండి నడిపిస్తోంది. టోర్నీలో ఆమే టాప్‌స్కోరర్. బలమైన ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో 169 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్‌తో ముందే ప్రత్యర్థికి ఓటమిని ఖాయం చేసింది లారా. తన ఓపెనింగ్ భాగస్వామి తజ్మిన్ బ్రిట్స్ సైతం ఫామ్‌లో ఉంది. ఇక ఆల్‌రౌండర్లు నడైన్ డిక్లెర్క్, క్లో ట్రయాన్ టోర్నీలో సూపర్ ఫామ్‌లో ఉన్నారు. లీగ్ దశలో భారత్‌ను దెబ్బ కొట్టింది వీళ్లిద్దరే. ముఖ్యంగా డిక్లెర్క్ విధ్వంసాన్ని భారత్ మరిచిపోయి ఉండదు. వీళ్లిద్దరూ బౌలింగ్‌లోనూ కీలకం. స్పిన్నర్ ఎంలబా ప్రతి మ్యాచ్‌లో సత్తా చాటుతోంది. మధ్య ఓవర్లలో ఆమెను ఎదుర్కోవడం పరీక్షే.

వర్షం పడితే..

ముంబయిలో కొన్ని రోజులుగా వర్షం పడుతోంది. ఆదివారం మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పుంది. సాయంత్రం పూట వరుణుడు పలకరించవచ్చు. ఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే తర్వాతి రోజు నిర్వహిస్తారు. ఆట ఎక్కడ ఆగిందో అక్కడి నుంచి కొనసాగిస్తారు.

పిచ్?

డీవై పాటిల్ పిచ్ బ్యాటింగ్‌కు పూర్తి అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ జరిగిన సెమీఫైనల్లో ఆస్ట్రేలియా 338 పరుగులు చేయగా.. వన్డేల్లో అతి పెద్ద ఛేదనతో భారత్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఇక్కడ స్పిన్నర్లు ప్రభావం చూపుతారు. రాత్రి మంచు ప్రభావం బౌలర్లకు బంతిపై పట్టు చిక్కడం కష్టం కాబట్టి టాస్ గెలిచిన జట్టు ఛేదనను ఎంచుకునే అవకాశాలు ఎక్కువ.


జెమీమా

● భారత్‌తో ఆడిన చివరి మూడు ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లోనూ దక్షిణాఫ్రికానే నెగ్గింది.

44 వన్డే ప్రపంచ కప్‌లో మరిజేన్ కాప్ (దక్షిణాఫ్రికా) వికెట్లు. టోర్నీ చరిత్రలో ఆమే నంబర్‌వన్ బౌలర్.

470 ఈ టోర్నీలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ పరుగులు. ఆమెనే టాప్‌స్కోరర్. స్మృతి మంధాన (389) రెండో స్థానంలో ఉంది. ప్రస్తుత క్రికెటర్లలో అత్యధిక ప్రపంచకప్ పరుగులు (1227) సాధించిన బ్యాటర్ కూడా వోల్వార్టే. ఫైనల్లో లారా ఇంకో 40 పరుగులే చేస్తే.. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులతో అలీసా హీలీ (2021లో, 509) నెలకొల్పిన రికార్డు బద్దలవుతుంది.


బోపన్న

బోపన్న వీడ్కోలు

దిల్లీ: భారత టెన్నిస్‌లో స్టార్ ప్లేయర్లు అనగానే విజయ్ అమృత్‌రాజ్, రామనాథన్ కృష్ణన్, లియాండర్ పేస్, మహేశ్ భూపతి, సానియామీర్జా లాంటి పేర్లు కనిపిస్తాయి.. వారి తర్వాత భారత టెన్నిస్ భారాన్ని భుజాన వేసుకున్న ఆటగాడు రోహన్ బోపన్న. ఈ దిగ్గజ ఆటగాడు సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. 45 ఏళ్ల బోపన్న.. చివరిగా గత వారం జరిగిన పారిస్ మాస్టర్స్‌లో అలెగ్జాండర్ బబ్లిక్ (కజకిస్థాన్)తో కలిసి బరిలో దిగి తొలి రౌండ్లోనే ఓడాడు. "వీడ్కోలు.. కానీ ఇంకా ముగియలేదు. రాకెట్‌ను మాత్రం వదిలేస్తున్నా. కూర్గ్ నుంచి మొదలైంది నా ప్రయాణం. ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటా. బరిలో దిగిన ప్రతిసారి గెలిచేందుకు సర్వశక్తులూ ఒడ్డా" అని బోపన్న తెలిపాడు. 2000లో ప్రొఫెషనల్‌గా మారిన బోపన్న.. విజయవంతమైన డబుల్స్ ప్లేయర్‌గా పేరు తెచ్చుకున్నాడు. రెండు దశాబ్దాల కెరీర్‌లో డేవిస్ కప్, గ్రాండ్‌స్లామ్ టోర్నీలు, ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2017లో దబ్రొస్కీ (కెనడా)తో కలిసి ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ సాధించాడు. కెరీర్‌లో అతడికి అదే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్. తర్వాత 2024లో మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) తోడుగా ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ కైవసం చేసుకున్నాడు. గతేడాది పారిస్ ఒలింపిక్స్ తర్వాత భారత్‌కు ప్రాతినిధ్యం వహించట్లేదు. 2023లో డేవిస్‌కప్‌కు వీడ్కోలు పలికాడు.


సూర్య కుమార్

లెక్క సరిచేస్తారా?

ఆస్ట్రేలియాతో మూడో టీ20 నేడు
మధ్యాహ్నం 1.45 నుంచి

హోబర్ట్: పొట్టి క్రికెట్ సిరీస్‌లో టీమ్ ఇండియా పుంజుకోగలదా? సూర్యకుమార్ సేనకు మరో పరీక్ష సిద్ధం. ఆదివారమే ఆస్ట్రేలియాతో మూడో టీ20. బలమైన జట్టు ఉన్నా, రెండో టీ20లో తేలిపోయిన భారత్.. ఈ మ్యాచ్‌లోనైనా కంగారూల పేస్‌ను సమర్థంగా ఎదుర్కొంటుందా అన్నది చూడాలి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇద్దరూ గత మ్యాచ్‌లో ఎక్స్‌ట్రా బౌన్స్, సీమ్ మూమెంట్ ఉన్న బంతులను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడ్డారు. వీళ్లిద్దరు బ్యాట్ ఝళిపించడం జట్టుకు ఎంతో అవసరం. సంజు శాంసన్, తిలక్ వర్మ, శివమ్ దూబె కూడా పరుగుల బాట పట్టాల్సివుంది. అయితే ఆసీస్ ప్రధాన పేసర్ హేజిల్‌వుడ్ ఈ మ్యాచ్‌కు దూరం కావడం భారత్‌కు సానుకూలాంశమే. యాషెస్ సిరీస్ నేపథ్యంలో అతడికి విశ్రాంతినిచ్చారు. ఈ సిరీస్‌లో మిగతా మ్యాచ్‌ల్లోనూ హేజిల్‌వుడ్ ఆడడు. ఇక ఈ మ్యాచ్‌కైనా అర్ష్‌దీప్ సింగ్‌ను భారత జట్టులోకి తీసుకుంటారా అన్నది ఆసక్తికరం. టీ20ల్లో 100 వికెట్లు పడగొట్టిన ఏకైక భారత బౌలర్ అయినప్పటికీ అతణ్ని ఆడించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "బుమ్రా ఆడితే జాబితాలో రెండో స్థానంలో అర్ష్‌దీప్ పేరు ఉండాలి. బుమ్రా లేకపోతే అర్ష్‌దీప్ పేరే మొదట ఉండాలి" అని మాజీ స్పిన్నర్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. కుల్‌దీప్ స్థానంలో అర్ష్‌దీప్ జట్టులోకి వచ్చే అవకాశముంది. మరోవైపు ఆస్ట్రేలియా ధీమాగా బరిలోకి దిగుతోంది. హేజిల్‌వుడ్ స్థానంలో సీన్ అబాట్ జట్టులోకి రావొచ్చు. మణికట్టు గాయం నుంచి కోలుకున్న మ్యాక్స్‌వెల్.. ఓవెన్ లేదా షార్ట్ స్థానంలో ఆడతాడు. ఆదివారం మ్యాచ్‌కు ఎలాంటి వర్షం ముప్పు లేదు.


మెస్సి

హైదరాబాద్‌కు మెస్సి

కోల్‌కతా: తెలుగు ఫుట్‌బాల్ అభిమానులకు శుభవార్త. భారత్‌లో గోట్ టూర్ సందర్భంగా అర్జెంటీనా సూపర్‌స్టార్ లియోనల్ మెస్సి హైదరాబాద్ కూడా రానున్నాడు. కేరళలో ప్రతిపాదిత అర్జెంటీనా స్నేహపూర్వక మ్యాచ్ రద్దు కావడంతో నిర్వాహకులు మెస్సి బృందాన్ని హైదరాబాద్ తీసుకురావాలని నిర్ణయించారు. డిసెంబరులో గోట్ టూర్‌లో భాగంగా మెస్సి బృందం కోల్‌కతా, హైదరాబాద్, దిల్లీ, ముంబయి నగరాలను సందర్శిస్తుంది. డిసెంబరు 13న హైదరాబాద్ వస్తుంది.

రాణించిన భరత్, అభిషేక్

ఆంధ్ర 222/3

కటక్: ఓపెనర్లు శ్రీకర్ భరత్ (93), అభిషేక్ రెడ్డి (76) సత్తా చాటడంతో ఒడిశాతో రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-ఎ మ్యాచ్‌లో ఆంధ్ర బలమైన స్థితిలో నిలిచింది. తొలి రోజు, ఆట చివరికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లకు 222 పరుగులు చేసింది. అభిషేక్, భరత్ జంట మొదటి వికెట్‌కు 161 పరుగులు జత చేసి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేసింది. సెంచరీ చేసేలా కనిపించిన భరత్.. కొద్దిలో ఆ మైలురాయిని అందుకోలేకపోయాడు. ఆట చివరికి రషీద్ (25 బ్యాటింగ్), కరణ్ షిండే (16 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

వినూమన్కడ్ ట్రోఫీ హైదరాబాద్‌దే



హైదరాబాద్ జట్టు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ అండర్-19 క్రికెట్ జట్టు అదరగొట్టింది. సమష్టి ప్రదర్శనతో వినూ మన్కడ్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. రాజ్‌కోట్‌లో జరిగిన ఫైనల్లో పంజాబ్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 28.2 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. ఆర్యన్ (29), విహాన్ (28) మాత్రమే రాణించారు. యశ్‌వీర్ (3/22), మాలిక్ (2/21), నిపుణ్ రెడ్డి (2/24), యుజైర్ అహ్మద్ (2/25) ప్రత్యర్థిని కట్టడి చేశారు. బదులుగా హైదరాబాద్ 29.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. అలంకృత్ (58 నాటౌట్), అవేజ్ అహ్మద్ (35 నాటౌట్) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. పంజాబ్ జట్టులో ఇషాన్ సూద్ (5/18) సత్తా చాటాడు. విజేత జట్టులోని ఒక్కో సభ్యుడికి రూ.2 లక్షలు, సహాయక సిబ్బందికి రూ.లక్షా 50 వేలు చొప్పున నజరానా ఇవ్వనున్నట్లు హెచ్‌సీఏ ప్రకటించింది.


పంత్

లక్ష్యం 275.. భారత్ 119/4

బెంగళూరు: దక్షిణాఫ్రికా-ఎతో నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత్-ఎ ముందు 275 పరుగుల లక్ష్యం నిలిచింది. ఛేదనలో మూడో రోజు, శనివారం ఆట చివరికి భారత్ 4 వికెట్లకు 119 పరుగులు చేసింది. కెప్టెన్ రిషబ్ పంత్ (64 బ్యాటింగ్) సత్తా చాటాడు. గెలవాలంటే ఇంకో 156 పరుగులు చేయాలి. 32 పరుగులకే 3 వికెట్లు పడినా.. రజత్ పాటీదార్ (28) తోడుగా పంత్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. పాటీదార్ ఆట చివర్లో ఔటయ్యాడు. పంత్‌కు తోడు ఆయుష్ బదోని (0) క్రీజులో ఉన్నాడు. అంతకుముందు దక్షిణాఫ్రికా 199 పరుగులకే ఆలౌటైంది. తనుష్ (4/36), కాంబోజ్ (3/39), గుర్నూర్ బ్రార్ (2/40) ప్రత్యర్థికి కళ్లెం వేశారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 309.. భారత్ 234 పరుగులు చేశాయి.

దివ్యకు షాక్


దివ్య

పంజిమ్: చెస్ ప్రపంచకప్‌లో భారత స్టార్ ప్లేయర్ దివ్య దేశ్‌ముఖ్‌కు షాక్! ఈ టోర్నీలో వైల్డ్‌కార్డుతో ఆడుతున్న ఈ మహిళల ప్రపంచకప్ విజేత తొలి రౌండ్లో సత్తా చాటలేకపోయింది. శనివారం స్టామటిస్ (గ్రీస్)తో పోరులో ఆమె ఓడిపోయింది. రెండో గేమ్‌లో గెలవకపోతే దివ్య ఇంటిముఖం పడుతుంది. గెలిస్తే.. గేమ్ టైబ్రేకర్‌కు వెళుతుంది. గ్రాండ్‌మాస్టర్ లలిత్ బాబు డ్రాతో మొదలుపెట్టాడు. తొలి రౌండ్ తొలి గేమ్‌లో మ్యాక్స్ వార్‌మెర్‌డామ్ (నెదర్లాండ్స్)తో అతడు పాయింట్ పంచుకున్నాడు. మరో తెలుగు తేజం రాజా రిత్విక్.. కజాబెక్ (కజకిస్థాన్)తో డ్రా చేసుకున్నాడు. దీప్తాయన్, ల్యూక్ మెండోంకా, రౌనక్ సద్వాని, ఎస్ఎల్ నారాయణన్, కార్తీక్ వెంకటరామన్ గేమ్‌లు కూడా డ్రా అయ్యాయి.

మరింత చేరువగా
జేఈఈ మెయిన్

- ఈసారి భారీగా పెరిగిన పరీక్ష నిర్వహణ ప్రాంతాలు
- ఏపీలో 8 చోట్ల.. తెలంగాణలో 3 ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు
- దరఖాస్తు ప్రక్రియకు ఈ నెల 27 తుది గడువు
- వర్చువల్ కాలిక్యులేటర్ వినియోగించుకునేందుకు అనుమతి

తొలి విడతకు షెడ్యూల్ ఇలా...

దరఖాస్తులు: నవంబరు 27 వరకు
పరీక్ష రాసే ప్రాంతంపై స్పష్టత: జనవరి మొదటి వారం నాటికి
హాల్‌టికెట్లు: తర్వాత ప్రకటిస్తారు
పరీక్షలు: జనవరి 21 - 30 మధ్య
ఫలితాల విడుదల: ఫిబ్రవరి 12 నాటికి

చివరి విడతకు...

★ జనవరి ఆఖరి వారంలో దరఖాస్తుల స్వీకరణ మొదలవుతుంది.
★ ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ మధ్య పరీక్షలు జరుగుతాయి.
★ తుది ఫలితాలు ఏప్రిల్ 20వ తేదీ నాటికి వెల్లడిస్తారు.

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఎన్ఐటీల్లో బీటెక్/బీఆర్క్ సీట్ల భర్తీకి, జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొందేందుకు నిర్వహించనున్న జేఈఈ మెయిన్-2026 ఈసారి విద్యార్థులకు మరింత చేరువ కానుంది. పరీక్ష నిర్వహించే పట్టణాలు/నగరాల సంఖ్య భారీగా పెంచారు. ఏపీలో 8, తెలంగాణలో 3 పట్టణాలను అదనంగా చేర్చారు. దాదాపు 14 లక్షల మంది పరీక్షలు రాస్తుండగా... ఆ సంఖ్యను మరింత పెంచాలని భావిస్తున్న జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) ఈసారి విద్యార్థుల ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి నోటిఫికేషన్ జారీ చేసిన సంస్థ... పూర్తి సమాచారంతో ఇన్ఫర్మేషన్ బులిటెన్‌ను వెబ్‌సైట్‌లో ఉంచింది. ఈసారి వర్చువల్ కాలిక్యులేటర్‌ను వినియోగించుకోవచ్చు. అది కంప్యూటర్‌పైనే ఉంటుంది. దానివల్ల విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని జేఈఈ నిపుణుడు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఐఐటీ జాతీయ సమన్వయకర్త ఉమాశంకర్ తెలిపారు. కాలిక్యులేటర్‌ను కంప్యూటర్‌పైనే ఉంచారని, కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించే ప్రశ్నపత్రం ఫాంట్ సైజు, ఆయా చిత్రాలను పెంచుకొని చదువుకునేందుకు... చూసుకునేందుకు అవకాశం ఇస్తున్నారని చెప్పారు.

పరీక్ష నిర్వహించే పట్టణాలు/నగరాలివే...

ఆంధ్రప్రదేశ్‌లో: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, సూరంపాలెం, తాడేపల్లిగూడెం, భీమవరం, ఏలూరు, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, ప్రొద్దుటూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం గత ఏడాది వరకు ఉన్న పరీక్ష నిర్వహించే ప్రదేశాలు. ఈసారి కొత్తగా అమలాపురం, తిరువూరు, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పుత్తూరు, తాడిపత్రి, రాయచోటిలను చేర్చారు. మొత్తం 30 ప్రాంతాలు.

తెలంగాణలో: పాత కేంద్రాలతో పాటు ఈసారి ఆదిలాబాద్, పెద్దపల్లి, కోదాడ కొత్తగా చేరాయి. మొత్తం 14 ప్రాంతాలు అయ్యాయి.

★ 2024, 2025తోపాటు వచ్చే మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు జేఈఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
★ పరీక్షలను తెలుగు, ఆంగ్లం సహా మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తారు. పేపర్-1 300 మార్కులకు, పేపర్-2 400 మార్కులకు ఉంటుంది.

పిల్లల్లో సృజనాత్మకతను దెబ్బతీస్తున్న హిందీ, ఆంగ్ల భాషలు

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



ఈనాడు, బెంగళూరు: హిందీ, ఆంగ్ల భాషల ప్రభావంతో బాలల్లో సృజనాత్మకత దెబ్బతింటోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. "మాతృభాష నిర్లక్ష్యంతో బాలల్లో ఆలోచన, సృజనాత్మకత తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో పిల్లలు మాతృభాషలోనే చదువులు, అధ్యయనాలు చేపడుతున్నారు. దురదృష్టవశాత్తు భారత్‌లో మాతృభాషను పరిరక్షించే చట్టాలు లేవు. దీంతో ఆంగ్లం, హిందీ భాషల ప్రభావం విద్యార్థులపై ఎక్కువగా ఉండటంతో వారి ప్రతిభ సన్నగిల్లుతోంది. హిందీ, సంస్కృత భాషలపై కేంద్రం అక్కర చూపుతున్నా, ఆయా రాష్ట్రాల మాతృభాషను నిర్లక్ష్యం చేస్తోంది. కన్నడ భాషకు శాస్త్రీయ హోదా ఉన్నా అందుకు తగిన నిధులను అందించడం లేదు. కేంద్రం ఐదైనా మాతృభాషల్లోనే విద్య తప్పనిసరి చేసే చట్టాలను తీసుకురావాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటక రాష్ట్రం ఆవిర్భవించి 69 ఏళ్లు పూర్తైన సందర్భంగా.. కన్నడ భాష పరిరక్షణకు యువత ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు.



వధువు కావలెను

Reddy Boy (34)/6 ft, Sankupala/ Swathi, MS (USA), US citizen, in Atlanta, divorcee, No encumbrance Seeks studied Reddy bride only, willing to settle in US. thatimakula_sudha@yahoo.com / 90008 68636 (D)

కాపు: 29/5'11"/ MBBS, MS జనరల్ సర్జన్ MCH న్యూరోసర్జన్ గల వరుడికి వధువు కావలెను. కులపట్టింపులేదు. only OC, BC వాళ్లు మాత్రమే. ✆ 9704490217 (A)

SC మాల Hindu/ Fair/ B.Tech, M.Tech (IIT Kharagpur) 32y/ 5'.5"/ Data Scientist Bengaluru/ 80 Lakhs PA / వరుడికి తగిన వధువు కావలెను. Preferably Working. Direct Parties: 9494183400.(C)

క్రిస్టియన్ మాల/ 28/5'9"/ B.Tech/ C.Govt. ఇంజనీర్/ రైల్వే/ 12 Lakhs PA/ అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ✆ 6309258463 (A)

Setti Balija 31, B.Tech, LLB, Hyd. 12L PA. own House & Good Properties, Investments. Nice Groom Looking for Suitable Bride. Direct 9246558487 (A)

కమ్మ/ 42సం॥/ MRO/ కుల ప్రసక్తి లేదు/ Wedo/ నో చిల్డ్రన్/ 35 ఎకరాలు పొలము గల వరుడికి 1st or 2nd మ్యారేజ్ వధువు కావలెను. ✆ 95504 12920 (B).

'పెళ్లిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురించబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

వడ్డెర/ కట్నప్రసక్తిలేదు/ B.Tech, IIT/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ 90,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 8341650195 (A)

శెట్టి/ B.Tech/ Govt. సివిల్ ఇంజనీర్ (గెజిటెడ్ ఆఫీసర్)/ GHMC/ 92,000/- PM/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. ✆ 9515942275 (A)

Balija/ Kapu, 37, 5'6", Asst. Professor, C Govt. Regular Seeks Suitable Girl UG/PG upto 37 Yrs. Ph: 7483655952 (A)

Urgent: Caste No Bar 29, 5'9", Naidu, BE, Business, Hyd. 15 Lakhs P/M, 50 Cr. Property seeks any BC, OC Brides. Ph: 8143538383 (A)


Aryavaisya Groom 42Y/ 5'9" Education- M.Sc, B.Ed. Government Lecturer Property- 3 Cr. No Dowry. Contact: 9406289459, 9407772830 (A)

★ ★

విజయనగరం జిల్లా 46 సం॥ల బ్రాహ్మణ అవివాహిత వరునకు తగిన అవివాహిత వధువు కావలెను. సంప్ర: 7780600019. (C)

★ ★ ★

కమ్మ 29 5'10" B.Tech (NIT), M.S. 300K గ్రీన్ కార్డ్ - USA సంపన్న కుటుంబ వరునకు తగిన వధువు కావలెను. ✆ 63034 33873. (I)



వరుడు కావలెను

బ్రాహ్మణ 1995, హరితాస బి.టెక్ జాబ్ లీగల్ డైవర్సీ గల అందమైన అమ్మాయికి తగిన వరుడు కావలెను. ✆ 7386745109, 9014571830 (A)

బ్రాహ్మణ, 26Y, 1st మ్యారేజ్, Fair, Q: 7th క్లాస్, No జాబ్, సొంత ఇల్లు, పౌరోహితం also OK. కట్నప్రసక్తి లేని వరుడు కావలెను. ✆ 9908145264 (A)

గమనిక

పెళ్లిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్రాహ్మణ: 30 Yrs 5'4"/ ఆత్రేయసా గోత్రం/ B.Sc, B.Ed/ Pvt. టీచర్/ రిక్రూట్‌మెంట్/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/ Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK ✆ 9110723130 (A)

బ్రాహ్మణ 28 Yr. తండ్రి లేని వధువుకి 1st/ 2nd మ్యారేజ్ OK/ డిగ్రీ/ బిజినెస్, 50K (PM) & ఇల్లు కల వధువుకి కట్నం ఆశించని వరుడు కావలెను. (Any జాబ్, పురోహితం OK) ✆ 6309407091 (A)

రెడ్డి/ 48/5'4"/ విడో/ కులపట్టింపులేదు DRDO ఎంప్లాయి/ సొంత ఇల్లు/ వెల్ సెటిల్ వధువుకు/ ఇల్లరికం/ వరుడు కావలెను. Ph: 9705894613 (A)

మాల 27/5'4" B.Tech IIT, SWE, 30 Lacs P/A only Daughter వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers ✆ 9493285326 (A)

SC మాల 25/5'5" M.Tech (NIT) డిప్యూటీ మేనేజర్ (Tech) రైల్వే C.Govt. 90,000/- P/M వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Any Govt/ SWE. నో బ్రోకర్స్ ✆ 8977233346 (A)

CNB/ 34/ 5'9"/ M.S./ H-1 వీసా కల్గి SFEగా అమెరికాలో జాబ్ చేస్తున్న వధువుకు అమెరికాలో స్థిరపడిన/ గ్రీన్‌కార్డ్/ ప్రాసెస్‌లో ఉన్న జాబ్ చేస్తున్న వరుడు కావలెను. ✆ 95331 66777 (B).

రెడ్డి 51సం॥/ కుల ప్రసక్తి లేదు/ District ఎడ్యుకేషనల్ ఆఫీసర్/ DEO/ Wedo/ నో చిల్డ్రన్ 12ఎ॥ పొలము గల వధువుకి వరుడు కావలెను. ✆ 95504 12920 (B).

కమ్మ 42సం॥ కుల ప్రసక్తి లేదు Sub-Registraru/ Legally Diverced/ నో చిల్డ్రన్/ 27ఎ॥ పొలము గల వధువుకి వరుడు కావలెను. ✆ 95504 12920 (B).

వివాహ వేదిక

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 (A)

గౌడ్ మ్యారేజ్‌బ్యూరో (only Gouds) 21 సం॥ అనుభవం. గౌడ/ఈడిగ/ శెట్టిబలిజ SSC/ ఇంటర్/డిగ్రీ/ ఇంజనీర్స్/డాక్టర్స్/ NRI పెళ్లిళ్లకై. ✆ 9440454842, 7036801052 (A)

కేవలం యాదవ/ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజాయాదవ్, www.gokulmarriage.com Hyd: 9440831748, GNT/ VIZ: 9440759945, BGL: 8332926034. (A)

స్పెషల్లీ డాక్టర్స్ (15 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్స్‌కి మాత్రమే. 1వ, 2వ, లేటు, దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9866411588 (A)

గంగపుత్రుల (అగ్నికుల క్షత్రియ, బెస్త, గూండ్ల, వాడబలిజ, జాలరి, వడ్డీలు, నెయ్యాల, పల్లెకార్లు, వన్నెరెడ్డి) పెళ్లి సంబంధాలకై సంప్రదించండి. వాట్సాప్ నెంబర్. ✆ 9000541008 (A)

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా పాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర॥ ✆ 9885144375 (A)

కాకతీయ మ్యారేజెస్ వారి అన్నిబ్రాంచెస్‌లో పేదలకు ఫీజులేకుండా అన్నికులాల వారికి సంబంధాలు చూడబడును. Ph: 9391 999 999/ 709 3200 333 (A)

వనజరావు క్విక్ మ్యారేజెస్

పాణిగ్రహణం

పెళ్లి చేయడం గగనం కాదు సుగమం అని నిరూపించి అనేక బ్రాంచీలతో విస్తరిస్తున్న ఏకైక వివాహ వేదిక For all Castes & Religions Call: 9866667755, 9849033795, 9849083241 (A)

వధువు కావలెను

Kamma- Rich ★ 28, 6, BE, MS, $ 250K ★ 26, 6'2", BE, ME, CEO, 10CPA ★ 30, 5'11", BE, MBA, MD, 2C PA ★ 28, 5'9", MBBS, MD ★ 98666- 33988/ 67755/ 98833 (A)

Kapu- Rich ★ 27, 6'1", BE, MS, $ 200K ★ 29, 5'10", BE, ME, MD, 2 CPA, 24, 5'11", BE (IIT), MBA, 60L ★ 28, 6', MBBS, MS, 25L ★ 98490- 33795 ★ 9989889191 (A)

Reddy- Rich ★ 26, 6', BE, MS, $ 300K ★ 29, 5'11", BE, IAS ★ 27, 6', BE, MBA, 50L ★ 28, 5'10", MBBS, MD, 25L ★ 26, 6', CA, 36L ★ 9849083241 ★ 9908891119 (A)

Brahmin ★ 27, 5'11", BE, MS, $ 200K, 50 C ★ 26, 5'9", BE, 26L, 20C ★ 28, 5'10", MBA, CEO, 2 CPA, 50C ★ 29, 6', MBBS, MD, 25C ★ 99899-44464/ 97766 (A)

Vysya ★ 29, 5'9", BE, MS, $ 200K, 25C ★ 27, 5'10", BE, ME, 30L ★ 26, 5'8", BE, MBA, MD, 1C PA, 50C ★ 28, 5'10", CA, 2 CPA ★ 9393823550 ★ 9959982228/9 (A)

Velama ★ 28, 5'10", BE, MS, $ 200K ★ 26, 6', BE, MBA, 36L, 50C ★ 30, 5'9", BE (IIT), 75L, 25C ★ 27, 5'11", MBBS, MD ★ 98490- 83241/ 33795 ★ 9393823550 (A)

Padmashali ★ 28, 5'10", BE, MS, $ 200K ★ 29, 6', BE, 25L, 50C ★ 30, 5'9", BE (IIT), MBA, 60L ★ 29, 5'8", MBBS, MD ★ 99599- 82228/ 29 ★ 99088- 91119 (A)

Gowda ★ 29, 5'11", BE, MS, $ 200K, 25C ★ 28, 5'10", BE (IIT), 60L, 25C ★ 27, 6', BE, MBA, CEO, 2CPA, 50C ★ 30, 5'8", MBBS, MD ★ 98490- 83241/ 33795 (A)

Madiga ★ 26, 5'11", BE, MS, $ 100K, 25C ★ 29, 5'9", BE, ME, 26L ★ 30, 5'7", BE, CEO, 2CPA, 50C ★ 31, 6', MBBS, MD ★ 9959982228/9 ★ 99899-44464/ 97766 (A)

Caste No Bar- Rich ★ 28, 6'2", BE, MS, $ 150K ★ 28, 5'9", MBA, CEO, 2CPA ★ 29, 5'10", BE, MBA (IIM), 60L ★ 27, 6', MBBS, MS ★ 98666- 33988/ 67755 (A)

Divorcee- NCB ★ Rich ★ 35, 6', BE (BITS), MS, $ 350K ★ 34, 5'10", BE, MBA, CEO, 5CPA ★ 40, 5'11", MBBS, MD, 50L ★ 99899- 97766/ 44464 ★ 9959982228/ 9 (A)

వరుడు కావలెను

Kapu- Rich ★ 26, 5'4", BE, MS, Ph.D, $ 200K ★ 25, 5'4", BE, 50L ★ 24, 5'3", MBA, CEO, 1CPA ★ 27, 5'5", MBBS, MS, 25L ★ 98666- 67755/ 33988 ★ 9989997766 (A)

Kamma- Rich ★ 26, 5'4", BE, MS, $ 150K ★ 25, 5'5", BBA, CEO, 10C PA ★ 27, 5'4", BE, MBA, 36L ★ 26, 5'5", MBBS, MD ★ 98490- 33795/ 83241 ★ 9989889191 (A)

Reddy- Rich ★ 25, 5'4", BE, MS, $ 200K ★ 26, 5'6", BE, ME, CEO, 50L ★ 25, 5'4", BE, MBA, 25L ★ 27, 5'5", MBBS, MD, 36L ★ 98666- 67755/ 33988/ 98833 (A)

Brahmin ★ 25, 5'4", BE, MS, $ 150K, 25C ★ 24, 5'6", BE, 25L, 50C ★ 26, 5'4", BBA, 60L, 50C ★ 22, 5'5", MBBS, PG, 25C ★ 98490- 83241 ★ 99599- 82228/ 9 (A)

Vysya ★ 25, 5'5", BE, MS, $ 200K ★ 26, 5'4", BE, MBA, 36L ★ 24, 5'5", BE, 25L ★ 27, 5'4", MBA, 35L ★ 28, 5'5", MBBS, MD ★ 99899- 44464/ 97766 ★ 9849083241 (A)

Yadava ★ 26, 5'6", BE, MS, $ 170K, 25C ★ 26, 5'5", BE, MBA, 25L, 50C ★ 27, 5'3", MBA, 24L, 25C ★ 25, 5'4", MBBS, MS, 50C ★ 98666-67755/ 98833/ 33988 (A)

Mudiraj- Rich ★ 26, 5'4", BE, MS, $ 200K ★ 27, 5'5", MBA, CEO, 2CPA ★ 26, 5'3", BE, 40L ★ 27, 5'6", MBBS, PG, 50L ★ 98490- 83241/ 33795 ★ 9393823550 (A)

Viswabrahmin ★ 25, 5'4", BE, MS, $ 100K, 25C ★ 26, 5'3", BE, 36L ★ 23, 5'5", MBA, 20C ★ 28, 5'5", MBBS, MD, 25L, 50C ★ 9908891119 ★ 99599- 82228/ 9 (A)

Mala ★ 25, 5'4", BE, MS, $ 120K, 25C ★ 25, 5'5", BE, ME, 24L, 20C ★ 26, 5'6", MBA, 20L, 25C ★ 27, 5'4", MBBS, MS, 50C ★ 98490- 83241 ★ 99599- 82228/ 9 (A)

Converted Christian ★ 26, 5'4", BE, MS, $ 200K ★ 25, 5'5", BE, ME, 36L, 50C ★ 27, 5'4", MBA, 24L ★ 28, 5'5", MBBS, MD ★ 98490-33795 ★ 9989889191 (A)

Caste No Bar- Rich ★ 25, 5'4", BE, MS, $ 100K ★ 26, 5'6", BE, 25L ★ 24, 5'7", MBA, CEO, 2CPA ★ 27, 5'5", MBBS, MS, 24L ★ 98490- 33795 ★ 9989997766 (A)

Divorcee- NCB ★ Rich ★ 37, 5'6", BE, MS, $ 150K ★ 33, 5'6", BE, MBA, 50L ★ 29, 5'5", MBBS, MD, 25L ★ 24, 5'6", MBA, 25L ★ 98666 67755/ 33988/ 98833 (A)

నా కుటుంబమే లక్ష్యంగా క్రిమినల్ కేసులు

- రాజ్యాంగ విలువలు కాపాడిన న్యాయమూర్తులకూ వేధింపులు
- రైతుల పక్షాన నిలబడిన వారందర్నీ భయపెట్టే ప్రయత్నాలు
- రైతుల పోరాటం, త్యాగాలతోనే అమరావతి నిర్మాణం
- పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ సంచలన వ్యాఖ్యలు



సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణను సన్మానిస్తున్న వీఐటీ ఛాన్సలర్ విశ్వనాథన్. చిత్రంలో జీవీ సెల్వం, రాజీవ్‌వర్మ, శంకర్ విశ్వనాథన్, ఎస్.వి.కోటారెడ్డి, మధుసూదనరావు

ఈనాడు, అమరావతి: 'నా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని క్రిమినల్ కేసులు పెట్టారు. నాపై ఒత్తిడి తీసుకురావడానికే అలా చేశారని మీ అందరికీ తెలుసు. నన్నే కాదు.. రైతుల పక్షాన మాట్లాడిన వారందరినీ భయపెట్టే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రాజ్యాంగ విలువలు కాపాడిన న్యాయమూర్తులకు బదిలీలు, ఒత్తిళ్లు, వేధింపులు ఎదురయ్యాయి. వారి కుటుంబాలను రాజకీయ కుట్రలకు బలి చేశారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లోనూ న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారు. బాధ్యతగా పనిచేయడమూ కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుంది' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం అమరావతిలోని విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదో స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

అమరావతి రైతుల ధైర్యానికి సెల్యూట్

'చాలామంది రాజకీయ నాయకులు మౌనంగా ఉన్న సమయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అండగా నిలబడ్డారు. మన చరిత్ర, సంస్కృతికి నిలువుటద్దం, నవ్యాంధ్రప్రదేశ్ ఆకాంక్షలకు ప్రతీక అమరావతి. దానిని రాజధానిగా నిలబెట్టుకోవడానికి ఈ ప్రాంత రైతులు ఐదేళ్లపాటు ఎన్నో కష్టాలు పడ్డారు. అణచివేతకు గురయ్యారు. అయినా వారు ధైర్యంగా, శాంతియుతంగా సాగించిన పోరాటం అజరామరం. స్వాతంత్ర్య పోరాటం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన సుదీర్ఘ పోరాటమిది. ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఒత్తిళ్లు వచ్చినా వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి సెల్యూట్. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు' అని జస్టిస్ రమణ పేర్కొన్నారు. 'ఈ గడ్డ నాకెన్నో పాఠాలు నేర్పింది. దేశంలో అత్యయిక పరిస్థితి విధించినప్పుడు కృష్ణా నది దీవుల్లో రహస్యంగా సమావేశమయ్యేవాళ్లం' అని ఆయన గుర్తు చేసుకున్నారు.

కచ్చితమైన సమాచారం పొందడం కష్టం

ప్రపంచాన్ని కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రభావితం చేస్తున్నాయని, నేటి సమాచారయుగంలో కచ్చితమైన సమాచారం పొందడం కష్టమైందని జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చినా మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. వార్తల వక్రీకరణ, రాజకీయ పార్టీలకు అనుకూలంగా పని చేసే మీడియా వల్ల ప్రజాస్వామ్యానికి హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మార్ఫింగ్ వీడియోలు, డీప్‌ఫేక్ బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదన్నారు. యువత వీలైనన్ని భాషలు నేర్చుకోవాలని.. అయితే, మాతృభాషను మరిచిపోవద్దని సూచించారు.

అధికారం మారితే విధానాలు మార్చడం తప్పు

'ప్రభుత్వం మారినప్పుడు పాత విధానాలను రద్దు చేయడం సరికాదు. అలా చేస్తే అభివృద్ధి ఆగిపోవడంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారనడానికి అమరావతి అనుభవమే సాక్ష్యం. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాలకు వాడకూడదని నేను ఒక తీర్పులో చెప్పాను. ప్రభుత్వాలు మారినా న్యాయస్థానాలు, చట్టపరిపాలన దేశానికి స్థిరమైన ఆధారం. అందువల్ల ప్రజలు న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంచాలి' అని జస్టిస్ రమణ ఉద్ఘాటించారు. రాష్ట్రంలో విట్ వంటి సంస్థలు గత ఐదేళ్లలో ఇలాంటి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని నిలబడ్డాయన్నారు.

సవాళ్లకు ఎదురునిలవాలి: రాజీవ్‌వర్మ

గౌరవ అతిథిగా హాజరైన బెంగళూరుకు చెందిన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్ రాజీవ్‌వర్మ మాట్లాడుతూ విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటిని విజయాలకు బాటలుగా వేసుకుని ఎదగాలన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని విట్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ సూచించారు. కార్యక్రమంలో విట్ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ జి.వి.సెల్వం, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్‌చంద్ర ముదిగంటి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం

మొదలైన కౌంట్‌డౌన్ ప్రక్రియ

సూళ్లూరుపేట, తిరుమల, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు చెందిన సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లో ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన కౌంట్‌డౌన్ ప్రక్రియ శనివారం సాయంత్రం మొదలైంది. ప్రయోగానికి 24 గంటల ముందు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. రాకెట్‌కు హైడ్రోజన్, హీలియం నింపే కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ కౌంట్‌డౌన్ ప్రక్రియను పరిశీలించారు. షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా సీఎంఎస్-03 సమాచార ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నారు. ఈ ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడడంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది.



ప్రయోగ వేదికపై ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్

శ్రీవారి సేవలో ఇస్రో శాస్త్రవేత్తలు

రాకెట్ ప్రయోగం నేపథ్యంలో శనివారం తిరుమల వేంకటేశ్వర స్వామిని ఇస్రో ఛైర్మన్ నారాయణన్, షార్ డైరెక్టర్ వి.ఎస్. పద్మకుమార్, పలువురు శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. శ్రీవారి మూలవిరాట్ ముందు ఉపగ్రహ నమూనాలను ఉంచి పూజలు చేయించారు. అనంతరం ఆలయం వెలుపల ఇస్రో ఛైర్మన్ మాట్లాడుతూ 'ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్‌ను ప్రయోగించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. 4,410 కిలోల బరువున్న సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టనున్నాం' అని చెప్పారు. శ్రీకాళహస్తిలోని ముక్కంటి ఆలయం, సూళ్లూరుపేటలోని చెంగాలమ్మ ఆలయంలోనూ పూజలు చేశారు.



ఆలయం ఎదుట నారాయణన్, శాస్త్రవేత్తల బృందం

నిరీక్షణలో ఉన్న 11 మంది ఎస్పీలకు పోస్టింగులు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులను రాష్ట్రప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. కృష్ణకాంత్ పటేల్, లక్ష్మీనారాయణ, షేక్ షెరీన్ బేగం, కృష్ణప్రసన్నలను విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాలకు డీసీపీలుగా నియమించింది. మణికంఠ చందోలుకు విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డీసీపీగా బాధ్యతలు అప్పగించింది. తాజా బదిలీల్లో నిరీక్షణలో ఉన్న 11 మంది అధికారులకు పోస్టింగులిచ్చింది. వీరిలో వై.రవిశంకర్‌రెడ్డి, మోకా సత్తిబాబు దాదాపు ఏడాదిన్నరగా నిరీక్షణలో ఉన్నారు. పనసారెడ్డి కూడా కొన్ని నెలలుగా పోస్టింగ్ కోసం వేచి చూస్తున్నారు. అధిరాజ్‌సింగ్ రాణా, కంచి శ్రీనివాసరావు, ఈజీ అశోక్‌కుమార్, వి.రత్న, ఆర్.గంగాధరరావు, మణికంఠ చందోలు సెప్టెంబరు 13 నుంచి నిరీక్షణలో ఉన్నారు. వీరంతా అప్పటివరకూ వివిధ జిల్లాల్లో ఎస్పీలుగా బాధ్యతలు నిర్వహించి బదిలీ అయ్యారు. వారందరికీ ఇప్పుడు పోస్టింగులిచ్చారు. జంగారెడ్డిగూడెం, చింతూరు, పార్వతీపురం సబ్‌డివిజన్‌లకు యువ ఐపీఎస్ అధికారులను ఏఎస్పీలుగా నియమించారు. ఈ మేరకు సీఎస్ కె.విజయానంద్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు.

బదిలీ అయిన అధికారుల వివరాలివి..

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
1. వీఎన్ మణికంఠ చందోలు	నిరీక్షణ	డీసీపీ, శాంతిభద్రతలు-1, విశాఖపట్నం
2. కృష్ణకాంత్ పటేల	డీసీపీ, విశాఖ	డీసీపీ, శాంతిభద్రతలు-1, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్, విజయవాడ
3. అధిరాజ్‌సింగ్ రాణా	నిరీక్షణ	ఎస్పీ, సైబర్ నేరాలు, సీఐడీ
4. కె.శ్రీనివాసరావు	నిరీక్షణ	ఎస్పీ, నిఘా విభాగం
5. షేక్ షెరీన్ బేగం	వక్ఫ్ సర్వే కమిషనర్	డీసీపీ, ట్రాఫిక్, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్, విజయవాడ
6. ఈజీ అశోక్‌కుమార్	నిరీక్షణ	జాయింట్ డైరెక్టర్, ఏసీబీ
7. వి.రత్న	నిరీక్షణ	ఎస్పీ, మహిళా భద్రతా విభాగం-2, సీఐడీ
8. వై.రవిశంకర్‌రెడ్డి	నిరీక్షణ	కమాండెంట్, ఏపీఎస్పీ 5వ బెటాలియన్, విజయనగరం
9. ఆర్.గంగాధర్‌రావు	నిరీక్షణ	ఎస్పీ, సీఐడీ
10. టి.పనసారెడ్డి	నిరీక్షణ	ఏఐజీ, ఆర్గనైజేషన్
11. పి.వెంకటరత్నం	నిరీక్షణ	ఏఐజీ, ప్లానింగ్, కోఆర్డినేషన్
12. ఎం.సత్తిబాబు	నిరీక్షణ	ఏఐజీ, శిక్షణ
13. బి.లక్ష్మీనారాయణ	నిరీక్షణ	డీసీపీ, రూరల్, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్, విజయవాడ
14. కె.ఎం.మహేశ్వరరాజు	డీసీపీ, విజయవాడ	ఎస్పీ, ఈగల్
15. కృష్ణప్రసన్న	ఎస్పీ, సీఐడీ	డీసీపీ, సైబర్ నేరాలు, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్, విజయవాడ
16. జగదీష్ అడహళ్లి	అదనపు ఎస్పీ, అల్లూరి సీతారామరాజు జిల్లా	ఎస్పీ, సీఎం సెక్యూరిటీ గ్రూప్
17. పంకజ్ కుమార్ మీనా	ఏఎస్పీ, చింతూరు	అదనపు ఎస్పీ (ఆపరేషన్స్), అల్లూరి సీతారామరాజు జిల్లా
18. సురన అంకిత మహవీర్	ఏఎస్పీ, పార్వతీపురం	అదనపు ఎస్పీ (అడ్మిన్), శ్రీ సత్యసాయి జిల్లా
19. ఆర్.సుస్మిత	అసాల్ట్ కమాండర్, గ్రేహౌండ్స్	ఏఎస్పీ, జంగారెడ్డిగూడెం
20. హేమంత్ బొడ్డు	అసాల్ట్ కమాండర్, గ్రేహౌండ్స్	ఏఎస్పీ, చింతూరు
21. మనీషా వంగలరెడ్డి	అసాల్ట్ కమాండర్, గ్రేహౌండ్స్	ఏఎస్పీ, పార్వతీపురం

ఉగ్రవాది రాజా సిద్ధిఖి నివసించిన ఇంట్లో పోలీసుల సోదాలు

విజయపుర, న్యూస్‌టుడే: ఉగ్రవాది రాజా సిద్ధిఖి ఎలియాస్ టైలర్ రాజా గతంలో కర్ణాటకలోని విజయపురలో నివాసం ఉన్న ఇంట్లో తమిళనాడుకు చెందిన తీవ్రవాద నిరోధక బృందం సభ్యులు శనివారం సోదాలు నిర్వహించారు. కోయంబత్తూరులో 1998లో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో రాజా సిద్ధిఖి ప్రధాన నిందితుడు. నాటి ఘటనలో 58 మంది మరణించగా, దాదాపు 250 మంది గాయపడ్డారు. పేలుళ్ల అనంతరం నిందితుడు మహారాష్ట్రలోని కొల్హాపుర్‌కు వెళ్లి టైలరింగ్ పని నేర్చుకున్నాడు. 2014లో విజయపురకు రావడానికి ముందే హుబ్బళ్లి, ఆలమేలలో కొన్ని రోజులు చిన్నచిన్న పనులు చేసుకునేవాడు. విజయపుర ఏపీఎంసీలో కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న అతడిని ఈ ఏడాది మార్చిలో తమిళనాడు నుంచి వచ్చిన తీవ్రవాద నిరోధక బృందం అరెస్టు చేసి తీసుకువెళ్లింది. ఈ నేపథ్యంలోనే తాజా సోదాలు జరిగాయి.

డీఆర్‌డీవో ల్యాబ్‌లకు డైరెక్టర్లుగా తెలుగు తేజాలు



రాజు



రాఘవేంద్రరావు

ఈనాడు, హైదరాబాద్: రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)కు చెందిన హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి కాంప్లెక్స్‌లోని రెండు ప్రయోగశాలలకు ఇద్దరు తెలుగు తేజాలు నూతన డైరెక్టర్లుగా నియమితులయ్యారు. క్షిపణుల పరిశోధనలో అత్యాధునిక రక్షణ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధిలో ప్రధాన ప్రయోగశాలైన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ(డీఆర్‌డీఎల్) డైరెక్టర్‌గా యాదాద్రి జిల్లా రాజపేటకు చెందిన అంకతి రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. మూడు దశాబ్దాలుగా ఆయన క్షిపణి అభివృద్ధి ప్రయోగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కంచన్‌బాగ్‌లోని మిసైల్ కాంప్లెక్స్‌లో ఉన్న అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్‌గా ఏపీలోని విజయనగరానికి చెందిన డాక్టర్ ఎం.రాఘవేంద్రరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. లిక్విడ్ ప్రొపల్షన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా ఈయన పలు ప్రాజెక్టుల్లో ముఖ్యభూమిక పోషించారు.

రేపటి నుంచి ధాన్యం సేకరణ

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ఈనెల 3 నుంచి ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఖరీఫ్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామని, సేకరించిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని శనివారం పేర్కొన్నారు. "రాష్ట్ర వ్యాప్తంగా 5,074 రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తాం. అందుకు 10,700 మంది సిబ్బందిని సిద్ధం చేశాం. రైతులు 73373 59375 నంబరుకు "HI" అనే సందేశం పంపి తమ వివరాల్ని నమోదు చేసుకోవచ్చు" అని చెప్పారు.

వనంలో విందు

కార్తికమాసంలో పూజలు, పెళ్లిళ్ల కోలాహలంతో పాటు ఊరూ వాడా వనభోజనాల సందడి కనిపిస్తుంది. మనసుకు నచ్చిన ఆత్మీయులతో కలిసి పచ్చటి చెట్ల మధ్య పంచభక్ష్య పరమాన్నాలు తింటుంటే.. అంతకంటే ఆనందం ఇంకేముంటుంది! మీ వనభోజనంలో వీటిని చేర్చుకుని చూడండి...

క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ ఇలా!

షెఫ్ స్పెషల్



పిల్లలు కుకీస్‌ను చాలా ఇష్టపడతారు. అందులోనూ క్రాన్‌బెర్రీ పిస్తా కుకీస్ అయితే.. చూసేందుకు ఆకర్షణీయంగా, రుచిలో అద్భుతంగా ఉండి మరింత నచ్చేస్తాయి. వాటిని సులువైన పద్ధతిలో ఇలా చేసి చూడండి.

కావలసినవి: అన్‌సాల్టెడ్ బటర్ - కప్పు, పంచదార పొడి - ముప్పావు కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూన్, మైదాపిండి - 2 కప్పులు, ఉప్పు - చిటికెడు, పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలు (ఆన్‌లైన్‌లో దొరుకుతాయి) - అర కప్పు చొప్పున, వైట్ చాక్లెట్ - అలంకరించేందుకు

తయారీ: క్రాన్‌బెర్రీలను ముక్కలుగా కోసి ఉంచాలి. వెడల్పాటి పాత్రలో వెన్న, పంచదార పొడి, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి ఎలక్ట్రిక్ మిక్సర్‌తో నాలుగు నిమిషాల పాటు బాగా కలపాలి. అందులో కొంచెం కొంచెం మైదా వేస్తూ బీట్ చేయాలి. మొత్తం కలిసిపోయి, మెత్తటి పిండి తయారయ్యింది- అనుకున్నాక.. పిస్తా పలుకులు, డ్రై క్రాన్‌బెర్రీలను జోడించాలి. అవి ఒకే దగ్గర కాకుండా పిండి అంతటా సమంగా ఉండేలా కలపాలి. ఈ పిండిని రెండు భాగాలు చేసి పాలిథిన్ కాగితంతో చుట్టి.. రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. రెండు గంటల తర్వాత పిండిని బయటకు తీసి.. పావు అంగుళం మందం ఉండేలా గుండ్రంగా లేదా, చతురస్రంగా కుకీస్ చేసుకోవాలి. వాటిని బేకింగ్ షీట్ మీద ఒకదానికొకటి తగలకుండా పరిచినట్లు అమర్చాలి. అవెన్‌ను 160 డిగ్రీల సెల్సియస్ వద్ద ప్రీహీట్ చేసి.. 12 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. వైట్ చాక్లెట్‌ను చిలకరించాలి. అంతే.. రుచికరమైన కుకీస్ రెడీ.

కీళ్లనొప్పులను తగ్గిస్తాయివి!

ఆహారం ఆరోగ్యం



కూరలు, రోటిపచ్చళ్లలో నువ్వులపొడి వేశామంటే.. టేస్టు వేరే లెవెల్లో ఉంటుంది. నువ్వుండలు, చిక్కీల గురించి చెప్పాల్సిందేముంది?! నువ్వులు రుచిలోనే కాదు.. పోషకవిలువలు అందించడంలోనూ అదుర్స్! ఇవి ఎన్ని విధాల మేలు చేస్తాయంటే..

- నువ్వులను మన ఆహారంలో చేర్చుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ఎముకలకు పటుత్వం వస్తుంది. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.
- ఆయుర్వేద వైద్యంలో వీటిని మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు.
- రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తంలో చక్కెర స్థాయి క్రమద్ధంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది.
- ముఖానికి మెరుపు వస్తుంది. చర్మం ముడతలు పడకుండా అరికడతాయి కాబట్టి వయసు మీదపడినట్లుండదు.
- నువ్వుల్లో ప్రొటీన్లు, బి1, బి2, బి3, బి5, బి6, బి9, ఇ- విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, పీచు, ఫ్యాటీ యాసిడ్స్, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, సెలీనియం, సోడియం, జింగ్ విస్తారంగా ఉన్నాయి.
- సాధారణంగా వేయించిన నువ్వులను తింటుంటాం. నానబెట్టిన లేదా మొలకెత్తినవి మరీ మంచిది.

బ్రెడ్డు బంగాళదుంపలతో » చిరుతిండి

పొరకవంట



మనందరికీ సాయంత్రమయ్యేసరికి ఏవో చిరుతిళ్లు కావాలనిపిస్తుంది. అలాంటప్పుడు మిర్చిబజ్జీ, సమోసా, పకోడీల్లాంటివి చేస్తాం లేదా తెప్పించుకుంటాం. ఎప్పుడూ అవేనా అనిపించకుండా కొంచెం ప్రత్యేకంగా ఉండాలంటే ఆలూ ట్రయాంగిల్స్ బాగుంటాయి.

ఈ చిరుతిండి కోసం.. బంగాళదుంపలు - 4, బ్రెడ్ స్లైసులు - 6, ఉప్పు - రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద - స్పూన్, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ - అర స్పూన్ చొప్పున, బియ్యప్పిండి - 2 టేబుల్ స్పూన్లు, మొక్కజొన్న పిండి - టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు - గుప్పెడు, నూనె - వేయించడానికి సరిపడా తీసుకోవాలి.

ఎలా చేయాలంటే.. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో నీళ్లలో ముంచి తీసిన బ్రెడ్ స్లైసులను, ఉప్పు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, జీలకర్ర, ధనియాల పొడి, కారం, చిల్లీ ఫ్లేక్స్ జతచేసి కలపాలి. ఇప్పుడు బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి కూడా వేసి ఉండలు కట్టకుండా మరోసారి కలపాలి. ఈ మిశ్రమంతో కాస్త మందమైన రొట్టెలు చేసి.. త్రిభుజాల్లా కట్ చేయాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే.. కరకరలాడే చిరుతిండి సిద్ధమైపోతుంది. ఈ 'ఆలూ ట్రయాంగిల్స్' పల్లీ లేదా పుదీనా పచ్చడితో తింటే సూపర్‌గా ఉంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.. ఇంటిల్లిపాదికీ నచ్చేస్తాయి.

– వి.రోహిత, హైదరాబాద్

అలసంద వడలు



కావలసినవి: అలసందలు - కప్పు, బియ్యప్పిండి - 4 స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, మొక్కజొన్న పిండి - ఒకటిన్నర టేబుల్ స్పూన్, అల్లం ముద్ద, జీలకర్ర - స్పూన్ చొప్పున, ఉల్లిపాయ - 1, పచ్చిమిర్చి - 2, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె - వేయించేందుకు సరిపడా

తయారీ: అలసందలను కడిగి, నానబెట్టాలి. నాలుగు గంటల తర్వాత ఉప్పు చేర్చి.. గ్రైండ్ చేయాలి. పిండిని వెడల్పాటి పాత్రలోకి తీసి.. పసుపు, అల్లం ముద్ద, జీలకర్ర, సన్నగా తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో గారెలు చేసి.. కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని టిష్యూ కాగితం మీదికి తీస్తే.. అదనపు నూనెను పీల్చేసుకుంటాయి. కరకరలాడే అలసంద వడలు కొబ్బరి లేదా పల్లీ పచ్చడితో తింటే వహ్వా అనిపిస్తాయి.

పనీర్ షాహీ కుర్మా



కావలసినవి: పనీర్ - పావు కిలో, ఉల్లి తరుగు, కొబ్బరి తురుము - అర కప్పు, టొమాటో ప్యూరీ - కప్పు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు - పావు స్పూన్, బాదంపప్పులు - 12, జీడిపప్పు - చారెడు, నూనె - 4 స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్టు, కారం, జీలకర్ర - స్పూన్ చొప్పున, ధనియాలు, జీలకర్ర పొడులు, గరంమసాలా - అర స్పూన్ చొప్పున, బిర్యానీ ఆకు - 1, నల్ల యాలకులు - చిన్నవి 2, పుదీనా, కొత్తిమీర తరుగు, పెరుగు - 2 టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: రెండు స్పూన్ల నూనెలో పనీర్ ముక్కలను వేయించి పక్కనుంచాలి. బాదంపప్పులను వేడినీళ్లలో నానబెట్టి పొట్టు తీయాలి. వాటికి కొబ్బరి తురుము, జీడిపప్పు, తగినన్ని నీళ్లు జోడించి గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో మిగిలిన నూనె వేడిచేసి.. బిర్యానీ ఆకు, యాలకులు, జీలకర్ర, అల్లం వెల్లుల్లి పేస్టు, పుదీనా, ఉల్లి తరుగులను వేయించాలి. అవి వేగాక.. పసుపు, జీలకర్ర పొడి, కారం, ఉప్పు, టొమాటో ప్యూరీ జోడించి పచ్చితనం పోయే వరకూ వేయించాలి. అందులో కొబ్బరి మిశ్రమం జతచేసి ఉడికించాలి. పది నిమిషాల తర్వాత వేయించిన పనీర్, గరంమసాలా, ధనియాల పొడర్, పెరుగు చేర్చి కలియతిప్పాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే.. పసందైన పనీర్ షాహీ కుర్మా తయారైపోతుంది.

క్యారెట్ గులాబ్‌జామ్



కావలసినవి: పంచదార - 250 గ్రాములు, పాలు - 200 ఎం.ఎల్, యాలకులు - 4, క్యారెట్లు - 600 గ్రా, మిల్క్ పౌడర్ - 100 గ్రా, నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్మారవ్వ - 5 టేబుల్ స్పూన్లు, నూనె - వేయించేందుకు సరిపడా, పిస్తా పలుకులు - 2 స్పూన్లు

తయారీ: పంచదారలో 200 ఎం.ఎల్ నీళ్లు, యాలకులు చేర్చి సన్న సెగ మీద కలియతిప్పుతుండాలి. కొంచెం చిక్కగా అయ్యాక దించేసి పక్కనుంచాలి. క్యారెట్లు కడిగి.. పీల్ చేసి.. గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. క్యారెట్ ముద్దను వేయించాలి. అది వేగిన తర్వాత పాలు, రవ్వ జతచేసి.. కలియబెడుతుండాలి. పాలన్నీ ఇగిరిపోయి.. పొడిపొడిలాడుతున్నప్పుడు మిల్క్ పౌడర్ జోడించి.. ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేసి.. ఆరేడు నిమిషాల పాటు చల్లారనివ్వాలి. ఈ మిశ్రమంతో చిన్న బాల్స్‌లా చేసి కాగుతున్న నూనెలో దోరగా వేయించాలి. వాటిని పంచదార సిరప్‌లో వేసి, పిస్తా పలుకులు చల్లాలి. అవి ఓ గంట నానితే చాలు.. నోరూరించే క్యారెట్ గులాబ్‌జామ్ రెడీ.

నేతి ఘుమఘుమల ఖోయా ఘేవర్

పొరుగు రుచి

గోవా సంప్రదాయ మిఠాయిల్లో 'ఖోయా ఘేవర్' ఒకటి. తీపి ఇష్టపడే వారికి ఇది ఎంతగానో నచ్చేస్తుంది. ఒకసారి మనమూ రుచి చూద్దామా..



ఖోయా కోసం: కండెన్స్‌డ్ మిల్క్ - అర లీటర్, పంచదార - 2 స్పూన్లు

ఘేవర్ కోసం: మైదాపిండి, నెయ్యి - 3 టేబుల్ స్పూన్ల చొప్పున, పాలు - 2 టేబుల్ స్పూన్లు, ఐస్‌క్యూబ్స్ - 4, శనగపిండి - స్పూన్, నిమ్మరసం - అర స్పూన్

అలంకరించేందుకు: పిస్తా పలుకులు - ఒకటిన్నర స్పూన్, గులాబీ రేకలు - కొద్దిగా

పంచదార సిరప్ కోసం: పంచదార - 4 స్పూన్లు, యాలకుల పొడి - పావు స్పూన్

తయారీ: అర కప్పు నీళ్లలో పంచదార, యాలకులపొడి వేసి మరిగించి.. సిరప్ తయారుచేయాలి. కండెన్స్‌డ్ మిల్క్‌లో రెండు స్పూన్ల పంచదార వేసి కలియతిప్పుతూ సన్న సెగ మీదుంచాలి. బాగా చిక్కగా అయ్యాక సెగ తీసేయాలి. మిక్సీజార్‌లో నెయ్యి, ఐస్ క్యూబులు వేసి గ్రైండ్ చేయాలి. అందులో పాలు, మైదాపిండి, శనగపిండి, నిమ్మరసం జోడించి.. మరోసారి గ్రైండ్ చేయాలి. ప్యాన్‌లో 5 స్పూన్ల నెయ్యి వేడిచేసి.. ఘేవర్ పిండిని చుట్టలా తిప్పుతూ కొంత వేయాలి. నిమిషం ఆగి.. మళ్లీ కొంత పిండి వేయాలి. ఈ ఘేవర్ బంగారు రంగులోకి మారాక.. పళ్లెంలోకి తీయాలి. మిగిలిన పిండితోనూ ఇలాగే చేయాలి. అన్నీ అయ్యాక.. ఘేవర్ మీద పంచదార సిరప్ పోసి.. ఖోయాను చాకుతో పరిచినట్లుగా రాయాలి. దాని మీద పిస్తా పలుకులు, గులాబీ రేకలను చల్లాలి.

పనస పులావ్



కావలసినవి: బాస్మతి బియ్యం - 2 కప్పులు, పనసకాయ ముక్కలు - 3 కప్పులు, పెరుగు - 4 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి - టేబుల్ స్పూన్, ఉల్లిపాయలు - పెద్దవి 2, టొమాటో - 1, పుదీనా, కొత్తిమీర తరుగు - గుప్పెడు చొప్పున, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒకటిన్నర స్పూన్, పచ్చిమిర్చి - 4, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర, కచ్చాపచ్చా దంచిన మిరియాలు, పులావ్ పొడర్ - స్పూన్ చొప్పున, పసుపు - అర స్పూన్, యాలకులు - 3, లవంగాలు - 5, దాల్చినచెక్క - అంగుళం ముక్క, స్టార్‌మొగ్గ - 1, జాపత్రి - కొద్దిగా, బిర్యానీ ఆకులు - 2, జీడిపప్పులు - 10, నిమ్మరసం - పావు స్పూన్

తయారీ: పనసకాయ ముక్కలను నీళ్లలో వేసి ఉంచాలి. బియ్యం కడిగి ఓ పావుగంట నానబెట్టాలి. కుక్కర్‌లో నూనె, నెయ్యి వేడిచేసి.. బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క స్టార్‌మొగ్గ, యాలకులు, లవంగాలు, జాపత్రి, జీలకర్ర, మిరియాలు, జీడిపప్పులు, వేయాలి. అవి వేగాక పుదీనా, ఉల్లి తరుగు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు, పనసకాయ ముక్కలు జతచేసి.. కలియతిప్పుతుండాలి. అవి కాస్త వేగాక... ధనియాల పొడి, గరంమసాలా, పసుపు, ఉప్పు, పులావ్ పొడర్, పెరుగు వేసి కలపాలి. నిమిషం తర్వాత బియ్యం, తగినన్ని నీళ్లు జోడించి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. కుక్కర్ మూత తీసి.. కొత్తిమీర తరుగు, నిమ్మరసం చల్లితే పనస పులావ్ పూర్తయినట్లే. ఇందులోకి కీరదోస రైతా సూపర్‌గా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం అవసరమైనంత మోతాదులో చేసుకోవాలి.

ఆవ పెట్టిన పులిహోర



కావలసినవి: అన్నం - 2 కప్పులు, ఉప్పు - రుచికి తగినంత, చింతపండు - నిమ్మకాయంత, ఆవాలు - ముప్పావు స్పూన్

తాలింపు: నువ్వుల నూనె - పావు కప్పు, ఆవాలు - స్పూన్, పసుపు - అర స్పూన్, శనగపప్పు, మినప్పప్పు - ఒకటిన్నర స్పూన్ చొప్పున, పల్లీలు - గుప్పెడు, పచ్చిమిర్చి - 4, ఎండుమిర్చి - 3, కరివేపాకు - 2 రెబ్బలు, ఇంగువ - తగినంత

తయారీ: ముప్పావు స్పూన్ ఆవాలను నూనె లేకుండా వేయించి.. పొడిచేసి, ఒక స్పూన్ నూనె కలిపి పక్కనుంచాలి. చింతపండును కడిగి పావుగంట వేడినీళ్లలో నానబెట్టాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు, పల్లీలు, శనగపప్పు, మినప్పప్పు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ, సగానికి చీల్చిన పచ్చిమిర్చి, పసుపు ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. చింతపండు గుజ్జు, ఉప్పు జోడించి సన్న సెగ మీదుంచాలి. అడుగంటకుండా కలియతిప్పుతూ ఐదారు నిమిషాల తర్వాత దించేయాలి. వండి సిద్ధంగా ఉంచిన అన్నంలో ఈ తాలింపును, ఆవపిండి మిశ్రమాన్ని వేసి కలియతిప్పాలి. అంతే.. ఘుమఘుమలాడే ఆవ పెట్టిన పులిహోర సిద్ధం.

భలే భలే గోబీ!

చిత్రంగా..



క్యాలీఫ్లవర్.. చూసేందుకు బోన్సాయ్‌చెట్టులా భలే ఉంటుంది కదూ! గోబీతో మసాలా కూర చేసినా.. టొమాటో, బంగాళదుంప, బఠాణీల్లాంటివి జోడించి వండినా వహ్వా అనిపిస్తుంది. సహజంగానే అందమైన క్యాలీఫ్లవర్‌ను మరింత కళాత్మకంగా చూపాలని కాబోలు.. చక్కటి ఆకృతులిచ్చారు. ఆ చాతుర్యాన్ని చూసి ఆనందించండి!

ఈ పకోడీలకు నూనె అక్కర్లేదు

పకోడీలంటే కడాయిలో ముప్పావు వంతు నూనె పోసి వేయించాల్సి ఉంటుంది. కానీ నూనె లేకుండానూ పకోడీలు చేయొచ్చంటే అతిశయం కాదు.



ఈ పకోడీల కోసం.. శనగపిండి - కప్పు, ఉల్లి తరుగు - ముప్పావు కప్పు, ఉప్పు - రుచికి తగినంత, పెరుగు - 3 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు - పావు కప్పు, అల్లం మిర్చి ముద్ద, కారం - స్పూన్ చొప్పున, పసుపు - పావు స్పూన్, జీలకర్ర - అర స్పూన్, పొట్టు తీసిన బంగాళదుంపల తురుము, ఉప్మారవ్వ - అర కప్పు చొప్పున తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. వెడల్పాటి పాత్రలో శనగపిండి, ఉప్మారవ్వ, కొన్ని నీళ్లు, బంగాళదుంపల తురుము, ఉల్లి తరుగు, ఉప్పు, అల్లం మిర్చి ముద్ద, పసుపు, జీలకర్ర, కారం, పెరుగు, కొత్తిమీర తరుగు వేసి కలపాలి. నూనెలో వేయించే పకోడీ పిండి కంటే ఇది మరింత గట్టిగా ఉండాలి. ఉండలు కట్టకుండా కలిసిందనుకున్నాక.. మూత పెట్టేసి ఒక ఇరవై నిమిషాలు నాననివ్వాలి. ఈ మిశ్రమాన్ని నాన్‌స్టిక్ ప్యాన్‌లో పకోడీల్లా వేసి ఒక నిమిషం తర్వాత మూత పెట్టాలి. రెండు నిమిషాలయ్యాక.. మూత తీసి తిరగేసి అటు కూడా కాలనివ్వాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి. ఇవి ఏ చట్నీతోనైనా బాగుంటాయి.

బ్యాచ్‌లర్స్ కిచెన్: కూర.. చారైంది!



'అరె వాసూ! నీకు రెండ్రోజులు తిండి పెట్టకుండా మాడ్చాలిరా' అన్నాను.

'పర్లేదు, మిల్క్ షేక్‌లు తాగి బతికేస్తాగానీ.. నాకెందుకురా శిక్ష? నువ్వు వంట చేసినంతలో ఇంత ఫ్రస్ట్రేషనా?' అన్నాడు వాసు.

'నువ్వు డిస్టర్బ్ చేయడం వల్ల.. ఉప్పు రెండుసార్లు వేశాను' ఉక్రోషంగా అన్నాను.

'ఆడటం తెలీకపోతే తబలా సరిగ్గా లేదన్నారట. నీకు కంగారెక్కువ'

'నన్ను మరీ అండరెస్టిమేట్ చేయకు! మాస్టర్‌షెఫ్‌ని కావాల్సినవాణ్ణి'

'ముందు రోడ్డు పక్కన టిఫిన్‌సెంటర్లో నిరూపించుకో, ఆనక స్టార్‌హోటల్లో చేరు! ఇంతకీ కూర పనికొస్తుందా?'

'రిపేర్ చేస్తాగానీ ఇవాళ్టికి చాయ్ లేదురా! ఈ పాలు కూరలో పోస్తే ఉప్పు బ్యాలెన్సయిపోతుంది'

'లేదులేదు.. నాకు తలనొప్పిగా ఉంది, టీ కావాల్సిందే'

'సరే.. పెరుగుందా?'

'పెరుగూ లేదు, పనీరూ లేదు'

'పోనీ.. పాల ప్యాకెట్ తీసుకురా ప్లీజ్'

'నాకు మీటింగ్ ఉందని చెప్పాగా.. కావాలంటే నువ్వే తెచ్చుకో' అనేసి వాసు స్నానానికి వెళ్లిపోయాడు.





ఇక లాభంలేదని కొంచెం కారం వేశా. ఉహూ ఉప్పు తగ్గలేదు. చింతపండు జోడించా. లాభం లేకపోయింది. కరివేపాకు కారం కనిపిస్తే వేశా.. అయినా బాగవలేదు. శనగపిండి కోసం వెతికా.. ఊళ్లో మా అమ్మ అయితే ఎంచక్కా సరుకులన్నీ డబ్బాల్లో వరుసగా సర్దుతుంది. మేం బ్రహ్మచారులం.. శతమర్కటాల్లా.. ఎప్పుడూ దూకుళ్లే తప్ప.. కుదురుగా, నిదానంగా ఉండటం మాకెక్కడ వీలవుతుంది? ఏది కావాలన్నా ప్యాకెట్ తెచ్చుకోవడం, అవసరమైనంత ఉపయోగించి, మిగిలిందాన్ని అలాగే ఉంచేస్తాం. దాంతో వంటింటి గట్టుమీద, కింద గోడ పొడుగునా బియ్యం, పప్పులు, ఉప్పు, పసుపు, గరంమసాలా, కూరగాయలు.. ఇలా డజన్ల కొద్దీ పొట్లాలూ, కవర్లూను. ఒక్కోటి విప్పి చూడటం, అది కాదని విసిరేయడం.. మొత్తానికి శనగపిండి కాదు గానీ బియ్యప్పిండి దొరికింది. ఓ గుప్పెడు వేసేశా.. ఉండలు కడితే చిరాకేసి గ్లాసుడు నీళ్లు చేర్చా. తీరా ఉప్పూ లేదూ, కారం లేదూ.. కనీసం కూరలా కూడా లేదు.. నీళ్లచారులా తయారైంది. విరక్తిగా స్టవ్వు ఆఫ్ చేశాను. ఇవాళ్టికి సరిపెట్టేసుకోమని వాసుని బుజ్జగించాను. డబ్బాలో అన్నం, ఆవకాయ పచ్చడి వేసుకుని ఆఫీసుకు బయల్దేరాను- 'ఈ ఆడోళ్లు ఏళ్ల తరబడి పద్ధతిగా వంటెలా చేస్తారో?!' అనుకుంటూ.

– రతన్‌బాబు గుమ్మడి, హైదరాబాద్

మీరు వంట చేస్తున్నప్పుడు ఇలాంటి సరదా సన్నివేశాలు ఎదురవుతుంటాయి కదూ! వాటిని సంక్షిప్తంగా రాసి.. 'బ్యాచ్‌లర్స్ కిచెన్'కు పంపండి! మీ పేరుతో ప్రచురిస్తాం.
ఆహా మెయిల్ ఐడీ: aha@eenadu.in

నిర్వహణ లోపం.. అంతులేని నిర్లక్ష్యం

భక్తుల సంఖ్య పెరుగుతున్నా కానరాని జాగ్రత్తలు

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే సోంపేట: కాశీబుగ్గలో శనివారం చోటుచేసుకున్న దుర్ఘటనకు నిర్వహణ లోపం, భద్రతను పట్టించుకోకపోవడమే ప్రధాన కారణం. పాత జాతీయ రహదారికి, రైల్వే, బస్‌స్టేషన్లకు సమీపంలో ఉండటం.. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నేపథ్యంలో ఈ ప్రైవేటు ఆలయానికి రోజుకు రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారు. శనివారం, పండుగరోజుల్లో అన్నసంతర్పణ నిర్వహిస్తుండటంతో ఈ సంఖ్య పెరుగుతున్నా ఆలయ యాజమాన్యం వైపు నుంచి భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు.

ప్రధాన లోపాలు

- రాకపోకలకు ఒకే మార్గాన్ని వినియోగించారు.
- భక్తుల తాకిడికి తగినట్లు బారికేడ్లు లేవు.
- భద్రతా సిబ్బంది, వాలంటీర్లు లేరు.
- భక్తుల రద్దీ పెరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వలేదు.

పోలీసుల వైఫల్యం

ఆలయానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నా పోలీసులు భద్రతపై దృష్టిపెట్టలేదు. ఆ మార్గంలో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించే చర్యలు తీసుకోలేదు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిందని పోలీసు అధికారులను అప్రమత్తం చేయడానికి స్థానికులు ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు. ఆలయంలో రద్దీ నెలకొందని తెలిసినా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు.

కాశీబుగ్గకు జనసేన ఎమ్మెల్యేలు

ఈనాడు, అమరావతి: కాశీబుగ్గకు జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు వెళ్లాలని పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆదేశించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పడంతో పాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, నిమ్మక జయకృష్ణ, లోకం నాగమాధవిలకు ఈ పని అప్పగించారు. వీరు ఘటనకు గల కారణాలు పరిశీలించి పవన్ కల్యాణ్‌కు నివేదిక ఇవ్వనున్నారు. పార్టీ నాయకులు చంద్రమోహన్, కొరికాన రవికుమార్, దానేటి శ్రీధర్, గేదెల చైతన్యలనూ అక్కడికి వెళ్లాలని, సేవలు అందించాలని పవన్‌కల్యాణ్ సూచించారు.

ఆ ఆలయానికి ప్రభుత్వానికి సంబంధం లేదు: కలెక్టర్

తొక్కిసలాట జరిగిన కాశీబుగ్గ ఆలయానికి, ప్రభుత్వానికి సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారికంగా ప్రకటించారు. ఓ వ్యక్తి సొంత నిధులతో ఆ ఆలయాన్ని నిర్మించి నిర్వహిస్తున్నారని వెల్లడించారు



మృతదేహాల వద్ద కన్నీరుమున్నీరవుతున్న కుటుంబసభ్యులు





శోక సంద్రం..

పలాస ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న బంధువులు



తొక్కిసలాటలో సొమ్మసిల్లిన మహిళను తరలిస్తున్న సిబ్బంది

నలిగిన బతుకులు.. చెదిరిన కలలు

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో మరణించిన 9 మంది నేపథ్యాలివీ..

వారంతా బడుగు జీవులు.. రెక్కల కష్టాన్నే నమ్ముకున్నారు. కార్తిక ఏకాదశి రోజున ఇష్ట దైవాన్ని దర్శించాలని ఆలయానికి వెళ్లిన వారి బతుకుల్లో విషాదం అలముకుంది. కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఘటనలో మృత్యువాత పడినవారి వివరాలివీ...

భర్త కళ్లెదుటే ఆగిన ఊపిరి..



టెక్కలి మండలం పిట్టలసరియా గ్రామానికి చెందిన **రాపాక విజయ**(48) రోజుకూలీ. భర్త చిన్నారావు భవన నిర్మాణ మేస్త్రి. భార్యాభర్తలిద్దరూ ద్విచక్ర వాహనంపై దర్శనానికి వెళ్లారు. ప్రమాదంలో విజయ మృతి చెందగా, చిన్నారావు గాయపడ్డారు. రెక్కల కష్టాన్నే నమ్ముకున్న వీరు ఉన్న ఒక్కగానొక్క కుమార్తెకు కొన్నేళ్ల కిందట వివాహం చేశారు.

అక్కడికక్కడే అనంతలోకాలకు..



టెక్కలి మండలం బూరగాం పంచాయతీ రామేశ్వరం గ్రామానికి చెందిన **ఏదూరు చిన్నమ్మి**(50) భర్తతో విడిపోయి కన్నవారింట్లో ఉంటున్నారు. గ్రామంలోని బంధువులు, స్నేహితులు 30 మందితో కలిసి ఆలయానికి వెళ్లారు. తొక్కిసలాటలో చిన్నమ్మి అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె వదిన నీలవేణి, గ్రామస్థులు సూరమ్మ, నాగమ్మ, గౌరి, తార పద్మావతి గాయపడ్డారు.

గ్రామస్థులు చూస్తుండగానే..



మందస మండలం బెల్లుపటియ గ్రామానికి చెందిన **దువ్వ రాజేశ్వరి**(60) భర్త ఐదేళ్ల కిందట చనిపోయారు. ప్రస్తుతం కుమారుడి వద్ద ఉంటున్నారు. గ్రామస్థులతో కలిసి దైవదర్శనానికి వెళ్లిన ఆమె వారంతా చూస్తుండగానే విగతజీవిగా మారారు.

ఆ తండ్రికి ఇక దిక్కెవరు..



గంజాం జిల్లా పాత్రపురం మండలం గుడ్డిభద్ర గ్రామానికి చెందిన **రంగాల రూప**(23) గ్రామస్థులతో పాటు దర్శనానికి వెళ్లారు. తల్లి రెండేళ్ల కిందట మృతి చెందడంతో తండ్రి, కుమార్తె ఉంటున్నారు. నర్సింగ్ కోర్సులో శిక్షణ పొందుతున్న ఆమె చనిపోవడంతో తనకు దిక్కెవరంటూ ఆ తండ్రి గుండెలవిసేలా రోదిస్తున్నారు.

అందరితో వెళ్లి.. విగతజీవిగా మారి..



పలాస పట్టణంలో స్థిరపడిన **డొక్కర అమ్ములమ్మ**(55) తొక్కిసలాటలో మృతి చెందారు. భర్త రాజారావు ఎలక్ట్రీషియన్. వీరికి ముగ్గురు కుమారులు. వీధిలోని మహిళలతో కలిసి గుడికి వెళ్లిన ఆమె విగతజీవిగా మారడంతో స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి.

అమ్మా.. ఏమైందమ్మా..



వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేటకు చెందిన **మురిపింటి నీలమ్మ**(62) కుమారుడు, కోడలితో కలిసి గుడికి వెళ్లారు. ఇంతలో తొక్కిసలాట జరగడంతో క్యూలైన్‌లో కొంచెం దూరంలో ఉన్న కుమారుడు ఆమె వద్దకు వచ్చారు. అప్పటికే ఆమె ఉలుకూపలుకూ లేకుండా పడి ఉండడంతో ఏమైందమ్మా అంటూ సపర్యలు చేశారు. విగతజీవిగా మారడంతో కుప్పకూలిపోయారు. నీలమ్మ భర్త వైకుంఠరావు గతంలోనే మృతి చెందారు.

ఆరిన ఆశల దీపం..



సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన **లొట్ల నిఖిల్**(11) తల్లి అనూష, అక్క భవానీతో కలిసి దర్శనానికి వెళ్లాడు. తోపులాటలో కింద పడిపోవడంతో భక్తుల కాళ్ల కింద నలిగిపోయాడు. నిఖిల్ జింకిభద్ర పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. తండ్రి పాపారావు రిక్షా కళాసి. తల్లి చిన్న దుకాణం నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. విగతజీవిగా మారిన ఒక్కగానొక్క బిడ్డను చూసి ఆ తల్లి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

కూలీ ఇంట విషాదం



మందస బోయవీధికి చెందిన **బోర బృందావతి**(67) రోజుకూలీ. భర్త మృతి చెందడంతో కుమారుడి వద్ద ఉంటున్నారు. దైవదర్శనానికి కాశీబుగ్గ వెళ్లిన ఆమె కానరాని లోకాలకు వెళ్లిపోయారు.

వెళ్లొస్తానని చెప్పి.. తిరిగిరాలేదు..



నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన **చిన్ని యశోదమ్మ**(54)కు భర్తతో విడాకులు కావడంతో స్వగ్రామానికి వచ్చేశారు. సోదరుడి ఇంటి పక్కనే నివాసముంటున్నారు. శనివారం కాశీబుగ్గ వెళ్లొస్తానని వదినకు చెప్పి బయలుదేరిన ఆమె అనంతలోకాలకు వెళ్లిపోయారు.

- న్యూస్‌టుడే యంత్రాంగం

నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

వైద్యారోగ్యశాఖ మంత్రి వెల్లడి

ఈనాడు, అమరావతి: కాశీబుగ్గ ఘటనలో గాయపడిన 32 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్షతగాత్రులకు అందుతున్న సేవలపై శనివారం రాత్రి ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. పలాస సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న 17 మందిలో ఇద్దరు డిశ్చార్జి అయ్యారని, పలాస కిడ్నీ పరిశోధన కేంద్రంలో చికిత్స పొందుతున్న 15 మందిలో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంలోని జెమ్స్‌కు తరలించామని అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల ప్రభుత్వాసుపత్రుల నుంచి 20 మంది వైద్యనిపుణులను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. శ్రీకాకుళం బోధనాసుపత్రి నుంచి జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ వైద్యులను పలాస పంపామని, ప్రస్తుతం రోగుల ఆరోగ్యం నిలకడగా ఉందని డీఎంఈ డాక్టర్ రఘునందన్ వివరించారు.

ఆ రోజు ఆ గుడికి వెళితే పుణ్యమట!

- ఆలయాలపై సామాజిక మాధ్యమాల్లో అతి ప్రచారం
- రద్దీ అనూహ్యంగా పెరగడంతో ప్రమాదంలో భక్తుల ప్రాణాలు

ఈనాడు విశాఖపట్నం, ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం: పర్వదినాల్లో ఫలానా ఆలయాన్ని సందర్శించి పూజలు చేస్తే ముక్తి, మోక్షం, పుణ్యం లభిస్తాయనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో ఇటీవల జోరందుకుంది. ఇన్‌ఫ్లుయెన్సర్ల విశ్లేషణలు, భారీగా లైక్‌లు, లక్షల్లో వ్యూస్ రావడంతో వాటిని చూసిన భక్తులు విపరీతంగా ప్రభావితమవుతున్నారు. 'దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యం తెలుసుకోండి' అంటూ ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఇతర మాధ్యమాల్లో చిత్రాలు, వీడియోలు పోస్ట్ చేసి వైరల్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాలను అనుసరిస్తున్న వారు ఆ విశేషాలు తెలుసుకోవడం వరకు బాగానే ఉన్నా ఊహించని విధంగా ఒకేచోటకు వేల మంది పోటెత్తుతుండడంతో రద్దీ ఏర్పడుతోంది. అదే ప్రమాదాలకు కారణమవుతోంది.

వైరల్ చేశారిలా..: కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయం గురించి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా ప్రచారం జరిగింది. "తిరుమలలో స్వామి దర్శనానికి వెళ్లగా చేదు అనుభవం ఎదురైందని రూ.20 కోట్లతో 12 ఎకరాల సొంత పొలంలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. 92 ఏళ్ల వయసులోనూ హరిముకుంద్ పండా దగ్గరుండి నిర్వహణ చూస్తున్నారు" అంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో వైరల్ అయింది. కార్తిక ఏకాదశి కావడంతో శనివారం పూజలకు అంచనాకు మించి భక్తులు వచ్చారు. పరిస్థితి తొక్కిసలాటకు దారి తీసి అమాయక భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

ఆహారోత్సవానికీ అంతే..: ఇటీవల విశాఖలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆహారోత్సవం నిర్వహించగా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఒకేసారి ఎక్కువ మంది తరలిరావడంతో రోడ్లు కిక్కిరిసి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆహారోత్సవం నిర్వహిస్తున్న ప్రదేశంలో గందరగోళం నెలకొంది. సందర్శకులు ఆహారం కోసం ఎగబడడంతో పరిస్థితి తోపులాటకు దారి తీసింది.



ఆలయం వద్ద బాధిత కుటుంబ సభ్యురాలిని ఓదారుస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



ఆలయంలో క్యూలైన్ రెయిలింగ్ విరిగిపోవడంతో కింద పడిపోతున్న భక్తులు



తొక్కిసలాట చోటుచేసుకున్న ప్రదేశం

అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు రావడంతోనే తొక్కిసలాట

ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రి లోకేశ్



ఘటన వివరాలు లోకేశ్‌కు వివరిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి, చిత్రంలో రామ్మోహన్‌నాయుడు, అనిత, కలిశెట్టి అప్పలనాయుడు, గౌతు శిరీష, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఈనాడు, శ్రీకాకుళం: ఊహించని విధంగా పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతోనే తొక్కిసలాట జరిగిందని మంత్రి లోకేశ్ తెలిపారు. దుర్ఘటన జరిగిన వెంటనే ఆయన హుటాహుటిన కాశీబుగ్గకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పలాస సీహెచ్‌సీకి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. తర్వాత అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ.. 'ఈ దేవాలయాన్ని 92 ఏళ్ల పండా సొంత నిధులతో నిర్మించారు. స్థానిక అధికారులు, పోలీసులకు ఇంతమంది వస్తారని తెలియదు. సాధారణంగా ఉదయం 6-12, మధ్యాహ్నం 3గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారు. ఉదయం వెళ్లాల్సిన భక్తులు ప్రవేశమార్గంలో వెళ్లారు. రద్దీ అనూహ్యంగా పెరగడంతో 11.30కు గుడి లోపలకు వెళ్లే మార్గం మూసేశారు. లోపల ఉన్న భక్తులు దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా, బయట ఉన్నవారిలో కొందరు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట జరిగింది. పై మెట్లమీద ఉన్నవారు కిందకు పడిపోయారు' అని తెలిపారు.

అందర్నీ అప్రమత్తం చేశాం: "భక్తులు ఎక్కువగా వచ్చే ఆలయాల్లో బ్యారికేడ్ల ఫౌండేషన్ ఆరు అంగుళాల వరకు వేస్తారు. కానీ, ఇక్కడ రెండున్నర అంగుళాలే వేశారు. బ్యారికేడ్ల తర్వాత నేరుగా కాంక్రీట్ ఉంది. అటువైపు పడినవారు ఇబ్బంది పడ్డారు. కొంతమంది చనిపోయారు. నాకు విషయం తెలియగానే మొదట ఎమ్మెల్యే శిరీష, తర్వాత మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేశాను. అధికారులతో మాట్లాడాను. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి బాధితులను ఆస్పత్రులకు తరలించారు. ఘటన జరిగినప్పుడు సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఉన్నారు. కదిరిలో ల్యాండ్ అవ్వగానే ఆయనతో మాట్లాడాను. అప్పట్నుంచి సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని కార్యాలయానికి తెలియజేశాం" అని వెల్లడించారు.

కేంద్ర సాయంతో కలిపి రూ.17లక్షల పరిహారం: 'తొక్కిసలాటలో మరణించిన తొమ్మిది మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.3 లక్షలు, కేంద్రం ఇచ్చే రూ.50 వేలు కలిపి రూ.3.50 లక్షలు ఇస్తాం. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తాం. చనిపోయిన వారిలో ముగ్గురు తెదేపా సభ్యులున్నారు. వీరికి అదనంగా ప్రమాద బీమా కింద పార్టీ తరఫున రూ.5లక్షల చొప్పున ఇస్తాం" అని తెలిపారు.



పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ప్రైవేటు ఆలయాల నిర్వహణకు ఎస్‌ఓపీ: "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటి కార్యక్రమాలు, గతంలో ఎంతమంది భక్తులు వచ్చారు, రాబోయే రోజుల్లో ఎంతమంది వస్తారో ముందే వివరాలు సేకరించాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం చంద్రబాబు ఆదేశించారు. దేవాదాయశాఖ కింద ఉన్న ఆలయాలకు ఒక వ్యవస్థ ఉంటుంది. ప్రైవేటు ఆలయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్‌ఓపీ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుంటుంది. గుడిలో ఎక్కడా సీసీ కెమెరాలు లేవు. ఘటన జరిగినప్పుడు లోపల ఎంతమంది ఉన్నారో ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం, ఉచిత బస్సుప్రయాణంతోనూ భక్తులు ఎక్కువగా వచ్చారు" అని వెల్లడించారు.

తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ

ఈనాడు, దిల్లీ, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆలయంలో జరిగిన దుర్ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసినట్లు పేర్కొన్నారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ ద్వారా మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

- ఆలయంలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విచారం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలు సహాయ చర్యల్లో పాల్గొనాలి

– రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత

ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకోవడం కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి బాధితులకు తగిన సహాయ, సహకారాలు అందించాలి. ఆ ప్రాంతంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలి.

బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

– పవన్‌కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి

కార్తిక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరిగింది. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనపై ప్రభుత్వం విచారణ చేపడుతుంది. బాధిత కుటుంబాలను ఆదుకుంటుంది. ఈ మాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూ లైన్ల నిర్వహణను దేవాదాయ అధికారులు పకడ్బందీగా చేపట్టాలి.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

– పీవీఎన్ మాధవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

దేవస్థానంలో జరిగిన విషాద ఘటన కలచివేసింది. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి. బాధిత కుటుంబాలను ఆదుకోవాలి.

తొక్కిసలాట ప్రభుత్వ వైఫల్యమే

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారమివ్వాలి: మాజీ సీఎం జగన్

ఈనాడు, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటకు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని శనివారం 'ఎక్స్'లో డిమాండ్ చేశారు. 'పరిపాలనలో తనను మించినవారు లేరని చంద్రబాబు చెప్పుకొంటున్నారు.. మరోవైపు ఆయన ఘోర వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ప్రజలు, భక్తుల భద్రతను గాలికొదిలేసి రాష్ట్రంలో ఉన్న పోలీసు, నిఘా విభాగాలను చంద్రబాబు పూర్తిగా తన రాజకీయ కక్ష సాధింపులకు వాడుకుంటున్నారు. లేని కల్తీ లడ్డూ వ్యవహారాన్ని సృష్టించి, అందులో రాజకీయ ప్రత్యర్థుల్ని ఇరికించడంపై ఉన్న శ్రద్ధ.. భక్తులకు భద్రత కల్పించడంలో లేదు. ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గ ఆలయానికి భక్తులు వస్తున్నారని తెలిసినా చర్యలు తీసుకోకపోవడం దారుణం. ప్రైవేటు ఆలయం, ఎలాంటి సమాచారం లేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు' అని విమర్శించారు.

వేళకు నిద్రపోకపోతే చేటు



వేళకు పడుకోకపోతే రోగనిరోధక శక్తి తగ్గి ఇన్ఫెక్షన్లు వస్తాయి. జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. ఒంట్లో గ్లూకోజ్, స్టెరాయిడ్లు అవసరాన్ని మించి పెరుగుతాయి. నాలుక చక్కెర పదార్థాలను అధికంగా కోరుకుంటుంది. మనసంతా చికాగ్గా ఉంటుంది. అందుకే సమయానికి నిద్రపోవడాన్ని అలవాటు చేసుకోండి.

– శ్రీకాంత్ మిరియాల, సైకియాట్రిస్ట్

ఆర్సెలార్ మిత్తల్-నిప్పాన్ స్టీల్స్ పర్యావరణ అనుమతికి గ్రీన్ సిగ్నల్

ఈనాడు, అమరావతి: అనకాపల్లి సమీపంలో ఆర్సెలార్ మిత్తల్-నిప్పాన్ స్టీల్స్(ఏఎం/ఎన్‌ఎస్) సంస్థ ఏర్పాటు చేయబోతున్న ఉక్కు కర్మాగారానికి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ(ఈఏసీ) పర్యావరణ అనుమతికి శనివారం సిఫారసు చేసింది. దీంతో ఆ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి అన్ని అనుమతులూ వచ్చినట్టేనని, 14 నెలల రికార్డు సమయంలోనే దీన్ని సాధ్యం చేశామని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. రూ.1.5 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ ఉక్కు కర్మాగారం దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ కర్మాగారంగా రికార్డు సృష్టించనుంది. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో ఆర్సెలార్ మిత్తల్ కర్మాగారానికి భూమి పూజ చేయనున్నారు. మొదటి దశలో 82 లక్షల టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపడతారు. చివరి దశలో దీన్ని 2.40 కోట్ల టన్నుల వరకు విస్తరించనున్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు లోబడి అతితక్కువ కాలుష్య కారకాలు వచ్చేలా పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. కర్మాగారం పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ప్రధాన పరిశ్రమగా నిలుస్తుంది.

3 నెలల్లో భూ కేటాయింపు: 2024 ఆగస్టులోనే మంత్రి లోకేశ్ ఆర్సెలార్ మిత్తల్ సంస్థతో చర్చించారు. ఆ సమయంలో భూమి, విధానపరమైన మద్దతును సంస్థ కోరింది. ప్రభుత్వం 3 నెలల్లోనే భూమి కేటాయించి, ఏక గవాక్ష విధానంలో పూర్తి సహాయ, సహకారాలు అందించింది. ఇంత భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఉక్కు కర్మాగారానికి 14 నెలల్లో అన్ని అనుమతులూ వచ్చేలా చేసి, శంకుస్థాపనకు సిద్ధం చేయడం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', పారదర్శక, పారిశ్రామిక అనుకూల విధానాలకు నిదర్శనమని అధికార వర్గాలు తెలిపాయి. ఏపీ ప్రభుత్వం వేగం, పారదర్శకత, సమర్థత పరిపాలనను ఇది నిదర్శనమని మంత్రి లోకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. "సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పారిశ్రామిక సహాయక వ్యవస్థను అభివృద్ధి చేశాం" అని పేర్కొన్నారు.



నీటిపై తేలే నేల ఫుమిడీ

నీళ్లపై తేలియాడే పూలూ, తేలికపాటి వస్తువులు... ఇలా చాలానే చూసుంటాం. కానీ, నేల నీటిపై తేలడం ఎక్కడైనా చూశారా? దానిపై ఓ ఊరు, ఓ జాతీయ పార్కు ఉన్నాయంటే నమ్ముతారా? లేదంటే... మణిపుర్‌లోని అతిపెద్ద మంచినీటి సరస్సు లోక్‌తక్ పరిసరాలకు వెళ్తే సరి. నమ్మలేని ఆ నిజాన్ని మీరూ చూడొచ్చు. ఈ ప్రాంతం జీవవైవిధ్యానికి చిరునామానే కాదు... ప్రకృతి అందాలకు నెలవు కూడా. సూర్యకిరణాల కాంతికి మిలమిలలాడే మంచి నీటిపై తేలియాడే వృత్తాకారపు పచ్చిక బయళ్లు అద్భుతమైన కాన్వాస్ చిత్రాన్ని తలపించక మానవు. ఇవి సూక్ష్మ ద్వీపాలను పోలి ఉంటాయి. వీటినే స్థానికులు ఫుమిడీలుగా పిలుస్తారు. కుళ్లిపోయిన వివిధ రకాల మొక్కలు, మట్టి, సేంద్రియ పదార్థాలు కలిసి ఫుమిడీలుగా ఏర్పడతాయి. ఈ భాగాలే చిన్న చిన్న ద్వీపాలుగా ఏర్పడతాయి. ఇవి సరస్సు ప్రవాహానికి అనుగుణంగా ఊగిసలాడతాయి. అలాగని మునిగిపోతాయనే భయమూ అక్కర్లేదు. ఎందుకంటే, వీటిపైనే మత్స్యకారులు జీవనం సాగిస్తారు. అంతేకాదు, అక్కడ 300 మంది జనాభాతో చంపు ఖంగ్‌పోక్ అనే ఓ గ్రామమూ ఏర్పడింది. ఈ ఊళ్లో బడులు, గుడులు... అన్నీ ఉన్నాయి. ఇది దేశంలోనే నీళ్లపై తేలియాడే ఏకైక గ్రామంగా పేరొందింది. అనేక పక్షులు, జంతువులకు నెలవైన కెయిబుల్ లామ్జావో నేషనల్ పార్క్ ఇక్కడే ఉంది. ఇది ప్రపంచంలోనే ఏకైక తేలియాడే జాతీయ ఉద్యానవనం. చిత్తడి నేలల సంరక్షణకు ఉద్దేశించిన రామర్స్ సైట్ జాబితాలో స్థానమూ సంపాదించింది. –వసుంధర డెస్క్



ఈ మొక్కలు జడ వేసుకున్నాయ్

అచ్చం మునగకాయల్లా ఉన్న ఈ మొక్కను ఆఫ్రికన్ స్పియర్ లేదా సిలిండ్రికల్ స్నేక్ ప్లాంట్‌గా పిలుస్తారు. థాయ్‌లాండ్ దేశంలోని సాన్సేవిరియా సిలిండ్రికా జాతికి చెందింది. ఈ మొక్కలు మునగకాయల్లా నిటారుగా ఈటెలను పోలి ఉంటాయి. తక్కువ వెలుతురులోనూ బతకడం వీటి ప్రత్యేకత. తూర్పుగోదావరి జిల్లా కడియంలోని ఓ నర్సరీలో వీటిని కుండీల్లో ఉంచి మెలితిప్పి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. వీటిని ఎక్కువగా కార్యాలయాలు, ఇంటి లోపల అలంకరణకు ఉపయోగిస్తుంటారు. ఆకర్షణీయంగా తయారు చేసిన కుండీ మొక్క ఖరీదు రూ.2,500 వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.
– ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, కడియం

తెలుగు రాష్ట్రాల్లో మీమర్లు ప్రతిరోజు రకరకాల మీమ్స్ ఇస్తున్నారు. ఏ కొత్త సినిమా వచ్చినా అందులోని ఆసక్తికర డైలాగులకు హాస్యం జోడించి నెటిజన్లను అలరిస్తుంటారు. వాటిలో కొన్ని సరదాగా ఉంటే.. మరికొన్ని ఆసక్తికరంగా ఉంటున్నాయి!!



ఈ డైలాగులు రోజూ పేలతాయి!

రాజకీయాలు, టాలీవుడ్, క్రీడ అంశాలు, కాలేజీ ముచ్చట్లు, రాష్ట్రాలు, జిల్లాలు, పర్యాటక ప్రదేశాలు, పల్లెటూరి ముచ్చట్లపై ఆసక్తికరమైన మీమ్స్ చేయడం ఎక్కువైపోయింది. ఇప్పుడు చాలా మంది రోజూ వారీ మాటలను కూడా 'మీమ్స్ భాష'లోనే మాట్లాడేస్తున్నారు. ఈ భాషకు సినిమా డైలాగ్‌లే ప్రామాణికం. వివిధ సినిమాల్లో బాగా వైరల్ అయిన డైలాగ్‌లను, మాటలను ఆధారం చేసుకుని పాఠశాల విద్యార్థుల నుంచి.. ఉద్యోగుల వరకు.. ఈ మాటలనే ఉపయోగించడం సరికొత్త ట్రెండుగా మారింది. సామాజిక మాధ్యమాల్లో స్నేహితులకు సరిపోయే పోస్టులు, డైలాగ్‌లు కనిపిస్తే చాలు.. 'ఊడలు పాకినట్లు'గా వీటిని వెంటనే షేర్ చేసేస్తున్నారు.

వర్త వర్మ వర్తు....

జైలర్ సినిమాలోని.. 'వర్త్ వర్మ వర్త్.. మనం చేసేది అంతా వర్త్'.. కళ్లు చెదిరిపోయాయి, మైండ్ బ్లోయింగ్ డైలాగ్ ఎంతో వైరల్ అయింది. మీమర్స్ ఈ డైలాగ్‌ను 'ఏం వాడకం అయ్యా!' అన్న రేంజ్‌లో వాడేస్తున్నారు. కుర్రాళ్లు సైతం ఏదైనా విషయం పట్ల స్నేహితుల అభిప్రాయం అడగడం ఆలస్యం .. 'వర్త్ వర్మ.. వర్తు..' అంటూ డైలాగ్‌ను చెప్పేస్తున్నారు.

మీది మొత్తం 1000 అయింది

స్ట్రీట్ ఫుడ్ అమ్మే ఓ మహిళ చెప్పిన 'మీది మొత్తం 1000 అయింది. రెండు లివర్స్ ఎక్స్‌ట్రా' డైలాగ్.. యువతను భలే ఆకర్షించింది. వారి మాటల్లో డబ్బు/ బిల్లు విషయం వస్తే చాలు.. ఈ డైలాగ్‌ను ఉపయోగిస్తున్నారు. గతేడాది హైదరాబాద్ సిటీ పోలీసులు సైతం.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన ఓ వాహనదారుడికి ఫైన్ వేసిన విషయాన్ని 'మీది మొత్తం 1000 అయింది. యూజర్ ఛార్జెస్ ఎక్స్‌ట్రా' అంటూ 'మీమ్' రూపంలో తెలియజేశారు.

అదంతా అప్పుడండీ..

'అరేయ్ వీడు చాలా మారిపోయాడు రా..! రోజూ బుద్ధిగా లైబ్రరీకి వెళ్లి చదువుకుంటున్నాడు. ఇది వరకలా అల్లరిచిల్లరగా తిరగడం లేదు' అంటూ స్నేహితులు సరదాగా అన్నా.. రోజూ వారీ అలవాట్లను ప్రశ్నించినా... దానికి సమాధానంగా 'అదంతా అప్పుడండీ.. నేను ఇప్పుడు మారిపోయాను' అంటూ రాజా సినిమాలో వెంకటేశ్ కన్నా ఎక్కువగా ఫీల్ అవుతూ డైలాగ్‌ను చెప్పేస్తున్నారు.

సర్ సర్లే.. ఎన్నెన్నో అనుకుంటాం..

అనుకున్న పని కాకపోయినా.. అనుకున్నది అనుకున్నట్టు జరగకపోయినా.. బాలయ్య బాబు చెప్పిన డైలాగ్‌తో సర్దిచెప్పుకొంటున్నారు. తోటివారికీ ఇదే చెప్పి ఓదార్చుతున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అవడం, వెళ్లాల్సిన టూర్ ఆకస్మాత్తుగా క్యాన్సిల్ అవడం, బ్రేక్ అప్.. ఇలా ఏదైనా ప్రతికూల పరిస్థితుల్లో.. 'సర్ సర్లే.. ఎన్నెన్నో అనుకుంటాం.. అన్ని జరుగుతాయా ఏంటీ' అంటూ 'గుండెను రాయి చేసుకుంటున్నారు' యూత్!

రేయ్.. ఎవర్రా మీరంతా?

యుగానికి ఒక్కడు సినిమాలోని ఈ డైలాగ్‌ను.. ఏదైనా ఆశ్చర్యకరమైన సంఘటన జరిగినప్పుడు, స్నేహితులు 'తల తోక లేని పనులు' చేసినా.. సరదాగా వాడుతుంటారు. 'రేయ్.. ఎవర్రా మీరంతా.. ఇలా ఉన్నారేంట్రా..' అంటూ ఉండే డైలాగ్‌ను ఉపయోగించి జిఫ్‌లు, ఫన్నీ వీడియోలు, ఫొటో మీమ్‌లు చాలా వైరల్ అయ్యాయి. కొన్ని సోషల్ మీడియా పేజీలు, యూట్యూబ్ చానెళ్లు సైతం ఈ పేరుతోనే ఉండడం గమనార్హం!

నేను మరీ అంతా..

'టంగుటూరి మిరియాలు తాటికాయంతా' అంటూ అతిశయోక్తులు చెప్పినా.. లేనివి ఉన్నట్లుగా కల్పించి చెప్పినా.. 'నువ్వు అబద్ధాలు చెబుతున్నావనో'.. 'సోది చెప్పకు అనో' అని అనడం లేటైపోయింది. 'నేను మరీ అంత ఎదవలా కనిపిస్తున్నానా.. ఓ మాదిరిగా కూడా కనిపించడం లేదా' అంటూ.. వారి మాటలను సరదాగా ఖండిస్తున్నారు. అయినప్పటికీ వారు అబద్ధాలే కొనసాగిస్తే.. 'చాలా సెకలున్నాయోరా నీలో..అబ్బో.. కమల్ హాసన్..' అంటూ ఆటపట్టిస్తున్నారు.

'ఎవర్రా నువ్వు.. ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావ్'



ఏంటి బ్రో అంత మాట అన్నావ్..

స్నేహితుల మధ్యలో జరిగే సంభాషణల్లో ఎవరైనా 'కట్టె విరుపు మాటలు' మాట్లాడినా.. పొరపాటుగా ఏదైనా అన్నా.. 'ఏంటి బ్రో.. అంత మాట అన్నావ్' అంటూ 'వెంకీ' సినిమాలో బ్రహ్మానందం చెప్పిన డైలాగ్ ఎక్కువగా చెప్పుకుంటున్నారు. వాళ్లు అలాగే సొరకాయ కూతలు కూస్తే.. 'వీడిని ఎవరైనా చూపించండ్రా.. ఆల్రెడీ వదిలేయకండ్రా' అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా డైలాగ్‌ను వాడుకుంటున్నారు.

మినిమం డిగ్రీ ఉండాలి

ఏ విషయంలోనైనా డౌట్ ఉండి.. స్నేహితుల దగ్గర నివృత్తి చేసుకునేందుకు వెళ్తే వారిని.. ఈ డైలాగ్‌తో ఆటపట్టిస్తున్నారు. దాన్ని 'బ్రహ్మవిద్య'లా వివరిస్తూ.. 'ఇవన్నీ వాళ్లకు అర్థం కాదు. మినిమం డిగ్రీ ఉండాలి' అంటూ ఓ వ్యక్తి చెప్పిన డైలాగ్‌ను ఉపయోగిస్తున్నారు.

– ఈనాడు ప్రత్యేక విభాగం



రంగమేదైనా విజయం వారిదే..

1. ప్రతిస్పందన స్వభావాన్ని వదిలి భావోద్వేగ నియంత్రణను అలవర్చుకొనేవారు.
2. స్వీయ సందేహాల స్థానంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొనేవారు.
3. తమ మేధస్సును ప్రదర్శించేందుకు ఆరాటపడకుండా, లోతైన అధ్యయనంతో జ్ఞానాన్ని పెంచుకోవడానికి కృషి చేసేవారు.
4. అభివృద్ధిని పోలికలు, గణాంకాలతో కాకుండా అనుబంధాలతో కొలిచేవారు..

ఏ రంగంలో ఉన్నా విజయం సాధిస్తారు.

– ఆకాంక్షా ప్రియదర్శిని, ఎమోషనల్ వెల్‌నెస్ కోచ్



గిరి.. రహదారి సిరి!

విశాఖ జిల్లా పద్మనాభంలో అనంతపద్మనాభుడు కొలువైన కొండ ఇది. భక్తులు 1,280 మెట్లు ఎక్కి ఆలయానికి చేరుకునే వారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.5 కోట్లు వెచ్చించి ఆలయం వరకు 3.5 కి.మీ. మేర ఘాట్ రోడ్డు వేసింది. పచ్చటి కొండను చుట్టేసిన తారు రోడ్డు.. దానికి రెండు వైపులా వేసిన సిమెంటు రోడ్డు మెరిసిపోతూ ఆకట్టుకుంటోంది. ఘాట్ రోడ్డు మీదుగా వెళ్తుంటే.. కొండ పక్కనున్న గోస్తనీ నది, విశాలమైన పంటపొలాలు చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. –ఈనాడు, విశాఖపట్నం



ఈ ఉడతకూ జంక్‌ఫుడ్డే కావాలట!

ఉడతలు సాధారణంగా పండ్లు, గింజలు, విత్తనాలు తింటుంటాయి. ఇక్కడ కనిపించే ఈ ఉడతను చూడండి. ఎంచక్కా గోడపై కూర్చుని ఇలా బూందీ మిక్చర్ లాగించేస్తోంది. కాకినాడ జిల్లా గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయ ప్రహరీపై శనివారం కనిపించిందీ చిత్రం. కొన్నాళ్ల క్రితం ధాన్యం గింజలు వేయగా తినలేదని.. మిక్చర్ వేస్తే అతిథిలా వచ్చి తింటోందని ఈ కార్యాలయంలో సహాయకుడిగా పని చేసే సత్యనారాయణ చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఈ విషయంలో మాల్దీవులను పొగడాల్సిందే..!

ప్రపంచంలో తొలిసారిగా ఓ దేశం ఒక తరాన్ని మొత్తాన్ని సిగరెట్లకు దూరం చేసేందుకు సిద్ధమైంది. 2007 జనవరి 1 తర్వాత పుట్టిన వారెవరూ సిగరెట్లు ముట్టుకోకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన దేశ పౌరులకు మాత్రమే కాకుండా పర్యాటకులకూ వర్తిస్తుందని తెలిపింది. అదే మన పొరుగున ఉన్న ద్వీప దేశం మాల్దీవులు. ఈ నిషేధం శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. చిన్నపిల్లలకు సిగరెట్లను అమ్మినవారికి రూ.2.90 లక్షలు, ఈ-సిగరెట్లు అమ్మినవారికి రూ.29 వేలు జరిమానాను విధించనుంది. –దిల్లీ



ప్రపంచంలోనే అతి పెద్ద మ్యూజియం



ప్రపంచంలోనే అతి పెద్ద మ్యూజియం ఈజిప్టులో శనివారం ప్రారంభమైంది. కైరోలోని గాజా పిరమిడ్ల దగ్గర నిర్మించిన ఈ మ్యూజియం పూర్తవ్వడానికే దాదాపు రెండు దశాబ్దాలు పట్టింది. ఇందులో దాదాపు 50 వేల వరకు కళా ఖండాలు కొలువుదీరాయి. ఇవన్నీ ఈజిప్టు పురాతన నాగరికతను ప్రతిబింబించేవే. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసీ దీన్ని ప్రారంభించారు. దీని నిర్మాణ వ్యయమే.. దాదాపు 8,320 కోట్లు. ఈ మ్యూజియం వైశాల్యం 24 వేల చదరపు మీటర్లు. ఇందులో 12 ప్రధాన గ్యాలరీలు ఉంటాయి. రాజు తుతున్‌కమన్‌కు చెందిన కళాఖండాలే 5000 వరకు ఉన్నాయి. –కైరో



మచ్చిక @ ఫస్ట్ సైట్

జనావాసాల్లోకి వచ్చే వానరాలు గందరగోళం చేస్తుంటాయి. ములుగు జిల్లాలో ఓ వానరం అందుకు భిన్నంగా.. ఉద్యోగి భుజాలపైకెక్కి తలపై తలపెట్టి విశ్రమించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. శనివారం ఉదయం 11.30 సమయంలో ఏటూరునాగారం ప్రభుత్వ గిరిజన ఆవాస పారిశ్రామిక శిక్షణ కేంద్రం (ఐటీఐ) కార్యాలయంలో ఉద్యోగులు వారి వారి పనుల్లో నిమగ్నమై ఉండగా.. ఓ కోతి లోపలికి వచ్చింది. దాన్ని అందరూ భయాందోళనకు గురై అదిలించినా అది బెదరకుండా మరింత లోపలికి వచ్చింది. ఉద్యోగి మహ్మద్ సాదిక్ దాన్ని చూస్తూ.. ఏం కావాలి.. ఏమైనా తిన్నావా.. అని పలకరించడంతో ఆయన దగ్గరకు వెళ్లింది. నెమ్మదిగా భుజాలపైకి ఎక్కింది. కొద్దిసేపు మౌనంగా కూర్చుని తలపై తల వాల్చి నిద్రపోయింది. సాదిక్ కూడా దాని నిద్రకు భంగం కలగకుండా కదలకుండా ఉండిపోయారు. సిబ్బంది ఆశ్చర్యానికి గురవుతూ ఆ వానరాన్ని మౌనంగా తిలకిస్తూ ఉండిపోయారు. సుమారు అరగంట పాటు అలా విశ్రాంతి తీసుకున్న వానరం.. మెల్లిగా భుజాలపై నుంచి దిగి మహ్మద్ సాదిక్ వైపు ఆత్మీయ మిత్రుడిలా చూస్తూ బయటకు వెళ్లిపోయింది. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోచ్ కూడా అయిన సాదిక్ తొట్రుపడకుండా ఓపికతో ఉండడం అక్కడివారిని ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, ఏటూరునాగారం

'సుత్తి' ఉంది.. భయం లేదు!



మాలేపాటి బాలాజీ

'ప్రయాణికులకు విన్నపం.. ఈ బస్సులో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు ప్రధాన ద్వారం, డ్రైవర్ డోర్‌తో పాటు.. మరో రెండు అత్యవసర మార్గాలు ఉన్నాయి. స్లీపర్ బస్సుల్లో ఇవి కుడివైపున వెనుక నుంచి రెండో సీటు దగ్గర ఒకటి, బస్సు వెనుక వైపు ఉన్న అద్దం మధ్యలో మరొకటి ఉంటాయి. (మామూలు బస్సుల్లో అయితే వెనుక నుంచి కుడివైపు మూడో సీటు దగ్గర అత్యవసర ద్వారం ఉంటుంది).. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలు ఆర్పేందుకు స్లీపర్ బస్సుల్లో రెండు అగ్నిమాపక పరికరాలు ఉంటాయి. ఒకటి డ్రైవర్ సీట్ పక్కన, రెండోది చివరిలో మధ్య సీటు కింద ఉంటాయి. అద్దాలు పగలగొట్టేందుకు ప్రతి విండో వద్ద సుత్తులు ఉంటాయి. ఆపత్కాలంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు వాటిని వినియోగించండి..' అంటూ తిరుపతి డిపోల పరిధిలోని ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. కర్నూలు బస్సు దుర్ఘటన నేపథ్యంలో స్థానిక సామాజిక కార్యకర్త, రోడ్డు ప్రమాదాల విశ్లేషకుడు మాలేపాటి బాలాజీ చొరవ తీసుకుని ఆర్టీసీ అధికారులను ప్రేరేపించడంతో ఈ కార్యక్రమం మొదలైంది. ఈ హెచ్చరికలను మూడు భాషల్లో (తెలుగు, హిందీ, ఇంగ్లిష్) తెలియజెప్పేలా ప్రత్యేక పరికరం ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయమై బాలాజీ చాలా ఏళ్లుగా డ్రైవర్లు, డిపో మేనేజర్లు, సిబ్బందితో తన ఆలోచనలను పంచుకుంటున్నారు. చిత్తూరు జిల్లాలోని మొగిలిఘాట్ డిజైన్ సరిగా లేకపోవడంతోనే ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని.. జాతీయ రహదారుల అధికారులకు చెప్పి ప్రత్యేక సూచికలు ఏర్పాటు చేయించారు.
–ఈనాడు డిజిటల్, తిరుపతి; ఈనాడు, ఏలూరు

ఇలా అందరూ ఎందుకు చెప్పరు?

విమానాలు బయలుదేరే ముందు ఎయిర్ హోస్టెస్‌లు ప్రయాణికులకు పలు జాగ్రత్తల గురించి వివరిస్తారు. సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఆక్సిజన్ అందక ఊపిరి తీసుకోవడం కష్టమైతే అందుబాటులో ఉండే మాస్క్‌లు తీసి పెట్టుకోవాలని, అత్యవసర ద్వారాలు ఫలానా నంబరు సీట్ల వద్ద ఉంటాయని తెలియజేస్తారు. ప్రమాద సమయాల్లో ఎలా బయటపడవచ్చో క్షుణ్నంగా వివరిస్తారు. ఇవన్నీ ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకే. కానీ ఆర్టీసీలో తిరుపతిని మినహాయిస్తే మిగతా జిల్లాల్లో ఇలాంటి ప్రయత్నం జరగడంలేదు. అలాగే నిత్యం వందల ట్రావెల్స్ బస్సులను నడిపే నిర్వాహకులు ఈ దిశగా చొరవ తీసుకోవడంలేదు.



తిరుపతిలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ అధికారులు

లాభాల ఆ 'కర్షకులు'



మద్దతు ధర వస్తుందో, రాదో అనే దిగులు లేదు.. ఏ మార్కెట్‌కి తీసుకెళ్లి అమ్మాలి అనే చింతే లేదు. ఆ ఊరి కర్షకుల శ్రమకు లాభాల పంట విరగకాస్తోంది. ఊరంతా ఏకమై, ఏకరీతి సాగును నమ్ముకున్న ఫలితం ఇది. ఆ ఆదర్శ గ్రామ రైతులు నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ వాస్తవ్యులు. ఏటా ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, ధరల పతనం.. ఆ ఊరి రైతులనూ పట్టి పీడించేవి. అది కొన్నాళ్ల కిందటి మాట. ఎప్పుడైతే ఊరిలోని 162 మంది రైతులు ఏకమయ్యారో వాళ్ల తలరాత మారిపోయింది. 2021 నుంచి వాళ్లందరిదీ ఒకే మాట, ఒకే బాట, సీజన్ ఏదైనా ఒకే పంట. ఒప్పంద సాగుతో 800 ఎకరాల్లో మక్కను పండిస్తూ, నష్టమన్నదే ఎరగకుండా ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విత్తన సంస్థల అభయం.. కొన్ని విత్తనోత్పత్తి సంస్థలు మగ, ఆడ విత్తనాలను ఉచితంగా సరఫరా చేసి, పంటను తిరిగి కొనుగోలు చేసేలా ఈ గ్రామస్థులతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఖర్చులూ భరిస్తూ క్వింటాలుకు రూ.3,900 చొప్పున పంట కొంటున్నాయి. వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయినా ఎకరానికి రూ.56 వేల చొప్పున చెల్లిస్తున్నాయి. ఇక యాసంగిలో రైతులు ఎకరానికి 40 క్వింటాళ్ల వరకు పండిస్తున్నారు. దాదాపు రూ.1.56 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. వానాకాలంలో ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి, యాసంగిలో 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. రెండు సీజన్లలో కలిపి ఊరంతా 52 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంట పండిస్తున్నారు. –న్యూస్‌టుడే, కమ్మర్‌పల్లి

EENADU Vol: 52, Issue: 82 | Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao

ఎన్‌సీఎల్ సిమెంట్ నూతన గ్రైండింగ్ యూనిట్

● అనకాపల్లి సమీపంలో ఏర్పాటు

● 4 మిలియన్ టన్నులకు పెరగనున్న ఉత్పత్తి సామర్థ్యం

'నాగార్జున' బ్రాండ్ సిమెంటును విక్రయించే ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి సమీపంలోని తాళ్లపాలెం వద్ద నూతన సిమెంటు గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది. ఈ యూనిట్‌ను ఈ నెల 3న కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు. సిమెంటుకు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలకు దగ్గరగా ఉన్నందునే, అనకాపల్లిలో నూతన గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ వైస్ ఛైర్మన్ కె.రవి 'ఈనాడు'కు వెల్లడించారు. ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలకు సిమెంటు సరఫరా చేయగలమని తెలిపారు. విశాఖపట్నంలో పలు కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయని, స్టీలు ప్లాంట్ వల్ల ఇక్కడ స్లాగ్, ఫ్లైయాష్ లభ్యత ఉందని.. విశాఖపట్నం పోర్టు అదనపు ఆకర్షణ అని ఆయన వివరించారు. అధిక రవాణా ఖర్చులు పెట్టుకుని, దూర ప్రాంతాలకు వెళ్లి సిమెంటు విక్రయించడానికి బదులు తమకు దగ్గర్లోనే పెద్ద మార్కెట్ కనిపిస్తోందని వివరించారు.

వార్షిక సామర్థ్యం 4 మి.టన్నులకు

కొత్త గ్రైండింగ్ యూనిట్‌తో తమ వార్షిక సిమెంటు ఉత్పత్తి సామర్థ్యం 4 మిలియన్ టన్నులకు పెరుగుతుందని కె.రవి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ యూనిట్ కోసం తీసుకు వచ్చినట్లు వెల్లడించారు. జర్మనీ నుంచి తెప్పించిన వర్టికల్ రోలర్ మిల్లుల వల్ల ఇంధన పొదుపుతో పాటు నాణ్యమైన సిమెంటు తయారు చేసే అవకాశం కలుగుతుందన్నారు. ప్రాసెస్ ఆటోమేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, సిమెంటు ధూళిని పోగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కొత్త యంత్రాల నిర్వహణ ఖర్చులు కూడా తక్కువగా ఉంటాయన్నారు. 5 మెగావాట్ల సామర్థ్యం గల సొంత సౌర విద్యుత్తు ప్లాంటును స్థాపించినట్లు వెల్లడించారు.

ఈ ప్లాంటు వివరాలు

మొత్తం విస్తీర్ణం: 40 ఎకరాలు

పెట్టుబడి: రూ. 250 కోట్లు

ఉపాధి: 3,000 మందికి

ఉత్పత్తులు: పోర్ట్‌ల్యాండ్ స్లాగ్ సిమెంట్, కాంపోజిట్ సిమెంట్, పోజోలానా సిమెంట్, గ్రౌండ్ గ్రాన్యులేటెడ్ బ్లాస్ట్ ఫర్నెస్ స్లాగ్, ఆర్డినరీ పోర్ట్‌ల్యాండ్ సిమెంట్



ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ వైస్ ఛైర్మన్ కె.రవి

బిల్డింగ్ మెటీరియల్స్ సంస్థగా మారతాం

సిమెంటు ఉత్పత్తికే పరిమితం కాకుండా పూర్తిస్థాయి 'బిల్డింగ్ మెటీరియల్స్' సంస్థగా రూపొందాలన్నది ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ లక్ష్యమని వివరించారు. బైసన్ ప్యానెల్ బోర్డులు, రెడీమేడ్ తలుపులు, కిటికీలు, పుట్టీలు, ఏఏసీ బ్లాకులు, రెడీ మిక్స్ కాంక్రీట్ అందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల తమ సంస్థ స్థిరమైన వృద్ధి సాధించే అవకాశం ఏర్పడుతోందని విశ్లేషించారు. కొత్త యూనిట్లో ఉత్పత్తి కార్యకలాపాలను స్థిరీకరించడంపై ప్రస్తుతానికి దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు చెప్పారు. ఇతర ప్రాంతాల్లోని తమ యూనిట్లను విస్తరించేందుకు సిద్ధమవుతున్నాయని, త్వరలో ఆ ప్రాజెక్టులు చేపడతామన్నారు. మౌలిక సదుపాయాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని, దీనికి తోడు ప్రైవేటు నిర్మాణాలు పెరుగుతున్నందు వల్ల సిమెంటు పరిశ్రమ దీర్ఘకాలిక వృద్ధి బాటలో ముందుకు సాగుతుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ, ప్రజాదరణ పొందే సంస్థలు సిమెంటు రంగంలో మనుగడ సాధించగలుగుతాయని తెలిపారు.

- ఈనాడు, హైదరాబాద్

ఈనాడు బిజినెస్ వారాంతం

3 రోజుల్లోనే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్

చిన్న, మధ్య స్థాయి వ్యాపారులకు ప్రత్యేకం

దిల్లీ: చిన్న, మధ్య స్థాయి వ్యాపారుల కోసం సరళీకృత జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ విధానాన్ని జీఎస్‌టీ విభాగం అందుబాటులోకి తీసుకొచ్చింది. శనివారం (నవంబరు 1) నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీని ద్వారా చిన్న, తక్కువ రిస్క్ ఉన్న వ్యాపార సంస్థలు 3 రోజుల్లోనే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ పొందొచ్చు.



వీరు అర్హులు: నెలకు రూ.2.5 లక్షల్లోపు అవుట్‌పుట్ టాక్స్ లయబిలిటీ (సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ/యూటీజీఎస్‌టీ, ఐజీఎస్‌టీ కలిపి) ఉందని స్వీయ మదింపు పత్రాన్ని ఇచ్చే దరఖాస్తుదార్లకు ఈ పథకం వర్తిస్తుంది. జీఎస్‌టీ వ్యవస్థ సైతం డేటా అనలిటిక్స్ ద్వారా దీనికి ఎవరు అర్హులో గుర్తిస్తుంది. ఈ పథకం ద్వారా 96% మంది కొత్త దరఖాస్తుదార్లకు ప్రయోజనం కలుగుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

హైదరాబాద్: వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర శనివారం హైదరాబాద్‌లో రూ.1817.50 నుంచి రూ.6 తగ్గి, రూ.1811.50కి చేరింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధరలో ఏ మార్పూ లేదు.

✦ విమాన ఇంధన (ఏటీఎఫ్) ధరను చమురు సంస్థలు కిలో లీటరుకు రూ.777 పెంచాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో ఏటీఎఫ్ కిలో లీటరు ధర రూ.94,543కు చేరింది. ఏటీఎఫ్ ధర పెరగడం వరుసగా ఇది రెండో నెల. అక్టోబరు 1న కిలో లీటరు ధరను రూ.3,052 పెంచాయి. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో దాదాపు 40% ఇంధన వాటానే ఉంటుంది.

ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్.. అంతర్జాతీయ ఇంధన ధరలు, డాలరుతో రూపాయి మారకపు విలువ ఆధారంగా ప్రతి నెలా ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను సవరిస్తాయి.

ఆజాద్ ఇంజినీరింగ్ లాభం రూ.32 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆజాద్ ఇంజినీరింగ్ రూ.157.8 కోట్ల ఆదాయాన్ని, రూ.32.6 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.113 కోట్లు, నికర లాభం రూ.20.8 కోట్లుగా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబరులో రూ.303.6 కోట్ల ఆదాయాన్ని, రూ.62.04 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది.

మహీంద్రా 7 సీట్ల ఇ-ఎస్‌యూవీ.. ఎక్స్‌ఈవీ 9ఎస్

ముంబయి: మహీంద్రా గ్రూప్ 7 సీట్లు గల విద్యుత్ స్పోర్ట్స్ వినియోగ వాహనానికి (ఎస్‌యూవీ) ఎక్స్‌ఈవీ 9ఎస్ పేరు పెట్టినట్లు ప్రకటించింది. ఆధునాతన ఇంగ్లో ప్లాట్‌ఫామ్‌పై ఈ ఇ-ఎస్‌యూవీని రూపొందించినట్లు తెలిపింది. ఈనెల 27న బెంగళూరులో జరిగే 'స్క్రీమ్ ఎలక్ట్రిక్' కార్యక్రమంలో మహీంద్రా ఎక్స్‌ఈవీ 9ఎస్‌ను ఆవిష్కరించనున్నట్లు పేర్కొంది.

కోడి గుడ్లు

2న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	570
వరంగల్	572
విజయవాడ	575
తూ/ప గోదావరి	580
విశాఖపట్నం	570
చిత్తూరు	593

అక్టోబరులో వాహన విక్రయాలు అదుర్స్

● పండగల సీజన్‌లో పెరిగిన గిరాకీ

● కలిసొచ్చిన జీఎస్‌టీ రేట్ల కోత



వాహన విక్రయాలు గత నెలలో దుమ్ము రేపాయి. పండగల సీజన్‌లో సహజంగానే కొత్త వాహనాలు కొంటారు. దీనికితోడు జీఎస్‌టీ రేట్లను తగ్గించడం కలిసొచ్చింది. గత నెలలో మారుతీ సుజుకీ ఇండియా 2,20,894 వాహన విక్రయాలతో అగ్రస్థానంలో నిలిచిందని, అక్టోబరుకు సంబంధించి సంస్థ అత్యధిక విక్రయాలు ఇవేనని సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. నవరాత్రి ప్రారంభం (సెప్టెంబరు 22) నుంచి 5 లక్షల బుకింగ్‌లు వచ్చాయని, 4.1 లక్షల వాహనాలను కొనుగోలుదార్లకు అందించినట్లు వెల్లడించారు. దేశీయంగా మొత్తం 1,80,675 వాహనాలను విక్రయించామని, 2024 అక్టోబరు నాటి 1,63,130 కంటే ఇవి 10.75% అధికమన్నారు.

✦ నవరాత్రి నుంచి దీపావళి వరకు టాటా మోటార్స్ లక్ష వాహనాలను డెలివరీ చేసింది. ఇందులో 38,000 నెక్సాన్‌లు, 32,000 పంచ్‌లు ఉన్నాయి. ధనత్రయోదశి-దీపావళి డెలివరీలు ఏకంగా 25,000 మార్కును అధిగమించాయి. అక్టోబరులో మాత్రం 61,295 ప్రయాణికుల వాహనాల (పీవీల)నే అమ్మింది. కియా అమ్మకాలు కూడా 30% వృద్ధి చెందాయి. మహీంద్రా అండ్ మహీంద్రా మొత్తం 1,20,142 వాహనాలను విక్రయించగా, ఇందులో 71,624 ప్రయాణికుల వాహనాలు.

✦ కార్ల డెలివరీ కోసం తయారీ కంపెనీలు రైల్వే నెట్‌వర్క్‌ను వినియోగించుకున్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరాలో ఆటంకాలు, వాహన ఉత్పత్తి స్థిరత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ మొబిలిటీ లైట్ వెహికల్ ప్రొడక్షన్ ఫోర్‌క్యాస్టింగ్ అసోసియేట్ డైరెక్టర్ గౌరవ్ వంగాల్ వెల్లడించారు.

అక్టోబరులో వాహన విక్రయాలు

కంపెనీ	2025	2024	వృద్ధి/క్షీణత (%)
మారుతీ సుజుకీ	2,20,894	2,06,434	7
టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్	61,295	48,423	27
టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్	37,530	34,259	10
మహీంద్రా అండ్ మహీంద్రా	1,20,142	95,350	26
హ్యుందాయ్ మోటార్	69,894	53,792	30
టయోటా	42,892	30,845	39
కియా ఇండియా	29,556	22,735	30
నిస్సాన్ మోటార్	9,675	7,273	33
హోండా కార్స్	6,394	5,546	15
టీవీఎస్ మోటార్	5,43,557	4,89,015	11
ఎస్కార్ట్స్ కుబోటా	18,798	18,110	4
అశోక్ లేలాండ్	17,820	15,310	16

హెటిరో ల్యాబ్స్ నక్కపల్లి యూనిట్‌పై యూఎస్‌ఎఫ్‌డీఏ అభ్యంతరాలు

ఫారమ్- 483 జారీ

ఈనాడు, హైదరాబాద్: హెటిరో ల్యాబ్స్‌కు విశాఖపట్నం సమీపంలోని నక్కపల్లి వద్ద ఉన్న యూనిట్‌పై అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ ఎఫ్‌డీఏ) తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తింది. దీనిపై ఫారమ్-483 జారీ చేసింది. యూఎస్ఎఫ్‌డీఏ బృందం గత నెల 19 నుంచి 26 వరకు నక్కపల్లి యూనిట్‌ను తనిఖీ చేసింది. ప్రధానంగా నాణ్యతా ప్రమాణాల్లో లోపాలు గుర్తించింది. నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా లేవని, ఈ యూనిట్ వెలుపల ఉన్న అన్-రిజిస్టర్డ్ టెస్టింగ్ లేబొరేటరీని వినియోగిస్తున్నట్లు ఈ బృందం దృష్టికి వచ్చింది. యూఎస్‌కు ఎగుమతి చేయడానికి ఉద్దేశించిన ఏపీఐ (యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రేడియెంట్స్) ఔషధాలను సరైన పత్రాలు లేకుండా బయటకు తరలిస్తున్నట్లు ఎఫ్‌డీఏ బృందం తన తనిఖీ నివేదికలో పేర్కొంది. ఇటువంటి మరి కొన్ని లోపాలను గుర్తించింది. దీనిపై హెటిరో ల్యాబ్స్ నిర్ణీత గడువులోపు ఎఫ్‌డీఏ బృందానికి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

బంగారం కొనుగోలుపై విక్రయదార్లకు పన్ను రాయితీ తొలగించిన చైనా



చైనాలో విక్రయదార్లు షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజీ నుంచి కొనుగోలు చేసిన బంగారాన్ని తిరిగి విక్రయించే సమయంలో వర్తించే విలువ ఆధారిత పన్ను (వ్యాట్)పై ఇప్పటివరకు మినహాయింపు ఉండేది. ఈ నెల 1 నుంచి ఈ మినహాయింపును రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసిన బంగారాన్ని యథాతథంగా విక్రయించినా లేక ప్రాసెస్ చేసిన తర్వాత విక్రయించినా విలువ ఆధారిత పన్నును సర్దుబాటు చేసుకునే అవకాశం లేదని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బంగారం మార్కెట్‌కు ఈ నిర్ణయం నష్టదాయకమని, రిటెయిల్ వినియోగదార్లకు బంగారం కొనుగోలుపై ఇప్పటి వరకు ఉన్న ఆకర్షణ తగ్గుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

✦ కొంతకాలంగా బంగారం ధర పెరుగుతూ వచ్చినందున, ఎంతో మంది ప్రజలు బంగారం కొనుగోలుకు ముందుకు వచ్చారు. కొనుగోలు పన్నును సర్దుబాటు చేసుకునే అవకాశం ఉండటం కూడా ప్రధాన ఆకర్షణగా ఉంది. దీనివల్ల బంగారం డిమాండ్ గణనీయంగా పెరిగింది. చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజా నిర్ణయంతో బంగారానికి రిటెయిల్ వినియోగదార్ల నుంచి గిరాకీ కొంత తగ్గే అవకాశం ఉందని అంటున్నారు.

జులై - సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం/(నష్టం) 2025-26	నికర లాభం/(నష్టం) 2024-25	మొత్తం ఆదాయం 2025-26	మొత్తం ఆదాయం 2024-25
టాటా కెమికల్స్	77.00	194.00	3877.00	3,999.00
జీహెచ్‌సీఎల్	106.70	154.83	738.32	810.23
నెట్‌వెబ్ టెక్నాలజీస్	31.40	26.20	303.70	251.00
ఫొయెనిక్స్ మిల్స్	303.99	218.09	1146.21	955.06
మహీంద్రా లైఫ్‌స్పేస్	47.91	(14.01)	33.06	15.96
జేకే సిమెంట్	159.25	136.15	3019.20	2560.12
ఓరియంట్ సిమెంట్	49.08	2.32	643.32	544.02

7న పైన్ ల్యాబ్స్ ఐపీఓ



ఫిన్‌టెక్ సంస్థ పైన్ ల్యాబ్స్ ఈ నెల 7న తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుంది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,080 కోట్లను సమీకరించనుంది. మరో 8.23 కోట్ల షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించనున్నారు. నవంబరు 11న ఇష్యూ ముగుస్తుంది. ఓఎఫ్ఎస్‌లో పీక్ ఎక్స్‌వీ పార్టనర్స్, లండన్‌కు చెందిన యాక్టిస్, పేపాల్, మాస్టర్‌కార్డ్ ఏషియా/పసిఫిక్, టెమాసెక్, ఇన్వెస్కో, మాడిసన్.. తదితర ప్రమోటర్లు పాల్గొననున్నారు. కంపెనీ సహ వ్యవస్థాపకుడు లోకేవీర్ కపూర్ కూడా తన షేర్లు అమ్మనున్నారు.

ఈ కంపెనీ భారత్‌తో పాటు మలేషియా, యూఏఈ, సింగపూర్, ఆస్ట్రేలియా, అమెరికా, ఆఫ్రికా తదితర దేశాల్లోనూ డిజిటల్ లావాదేవీలు, చెల్లింపు ప్రక్రియలకు సాంకేతిక మౌలిక వసతులను అందజేస్తోంది. 2024-25లో రూ.11.42 లక్షల కోట్ల స్థూల లావాదేవీలను ఈ కంపెనీ ప్రాసెస్ చేసింది. 2025 జూన్ చివరకు 9.88 లక్షల మంది వ్యాపారులు, 716 బ్రాండ్లు, కంపెనీలు, 177 ఆర్థిక సంస్థలు ఈ కంపెనీ ప్లాట్‌ఫాంను వినియోగించారు.

ఐపీఓకు షాడోఫాక్స్: లాజిస్టిక్స్ సేవల కంపెనీ షాడోఫాక్స్ టెక్నాలజీస్ తన ఐపీఓ ద్వారా రూ.2,000 కోట్ల సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. ఐపీఓ నిధుల్లో రూ.1,000 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.1,000 కోట్లు ప్రస్తుత వాటాదార్లు ఓఎఫ్ఎస్‌లో షేర్ల అమ్మకం ద్వారా లభించనున్నాయి. ఓఎఫ్ఎస్‌లో ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్, ఎయిట్ రోడ్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ మారిషస్ 2, న్యూక్వెస్ట్ ఏషియా ఫండ్ 4(సింగపూర్) వంటి ప్రమోటర్లు పాల్గొననున్నారు.

ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజీలోకి ఎస్‌బీఐ

దిల్లీ: ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్(ఐఐబీఎక్స్)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) చేరింది. ప్రత్యేక విభాగ క్లయింటు(ఎస్‌సీసీ)గా తొలి ట్రేడింగ్‌ను శనివారం చేసినట్లు బ్యాంకు తెలిపింది. ఐఐబీఎక్స్ ద్వారా పసిడిని దిగుమతి చేసుకునే ఆభరణదార్లు, బులియన్ డీలర్లు, ఇతర వర్గాలకు ఉపకరించేలా సరళతర బులియన్ లావాదేవీలను ఒక ప్రత్యేక విభాగ క్లయింటుగా ఎస్‌బీఐ జరుపుతుంది. ఆర్థిక సేవల్లో దిగ్గజంగానే కాకుండా, బులియన్ దిగుమతుల గతిని మార్చే ప్రక్రియలోనూ ఎస్‌బీఐ పాలుపంచుకున్నట్లయిందని బ్యాంకు ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. పసిడి దిగుమతిదార్ల నుంచి వినియోగదార్ల వరకు ఉండే మొత్తం వ్యవస్థకు ఈ పరిణామం ప్రయోజనం కలిగిస్తుందన్నారు. ట్రేడింగ్ కమ్ క్లియరింగ్(టీసీఎమ్) మెంబర్‌గా మారిన తొలి బ్యాంకు కూడా ఎస్‌బీఐనే అని తెలిపారు.

రూ.27 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలు



నగదు రహిత చెల్లింపులకు పండగ జోరు

ఈనాడు – హైదరాబాద్

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు పండగల సీజన్‌లో కొత్త ఉత్సాహం వచ్చింది. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపుల్లో అక్టోబరు సరికొత్త రికార్డులను నెలకొల్పింది. పండగల హడావుడికి వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) 2.0 రేట్ల కోత తోడయినందున, కొనుగోళ్లు అధికమయ్యాయి. ఈ చెల్లింపుల లావాదేవీలు యూపీఐ పద్ధతిలో జరగడంతో వీటి సంఖ్య, విలువ భారీగా పెరిగినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తెలిపింది.

✦ అక్టోబరులో యూపీఐ ద్వారా 2,070 కోట్ల లావాదేవీలు జరిగాయి. వీటి మొత్తం విలువ రూ.27.28 లక్షల కోట్లు. 2016లో యూపీఐ సేవలు ప్రారంభమయ్యాక, ఒక నెలలో ఇంతటి స్థాయిలో లావాదేవీలు జరగడం ఇప్పుడే.

✦ సెప్టెంబరులో 1,963 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. వీటి విలువ రూ.24.9 లక్షల కోట్లు. వీటితో పోలిస్తే అక్టోబరులో లావాదేవీల సంఖ్య 5.6%, విలువ 10% పెరిగింది.

✦ 2024 అక్టోబరుతో పోలిస్తే గత నెలలో లావాదేవీల సంఖ్య 25%, విలువ పరంగా 16% వృద్ధి కనిపించింది.

✦ అక్టోబరు 18న ఒక్కరోజే అత్యధికంగా 75.4 కోట్ల లావాదేవీలు జరిగాయి. నెల మొత్తం రోజుకు సగటున 66.8 కోట్ల లావాదేవీలు జరిగాయి. వాటి సగటు విలువ రూ.87,993 కోట్లు.

ఇతర విధానాల్లో..

✦ తక్షణం నగదు బదిలీ సేవలను అందించే ఐఎంపీఎస్ ద్వారా గత నెలలో 40.4 కోట్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ.6.42 లక్షల కోట్లు.

✦ జాతీయ రహదారులపై టోల్ చెల్లింపుల కోసం వాడే ఫాస్టాగ్ ద్వారా రూ.6,686 కోట్ల విలువైన లావాదేవీలు నమోదయ్యాయి.

✦ ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ఏఈపీఎస్) లావాదేవీల విలువ రూ.30,509 కోట్లుగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో నగదు ఉపసంహరణకు, ఇతర బ్యాంకింగ్ సేవలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోంది.

చందన పరిమళాలకు దూరమవుతున్నాం



● 70% ప్రపంచ మార్కెట్‌ను ఆక్రమించిన ఆస్ట్రేలియా

● దేశీయంగా పూర్వవైభవం సాధించడానికి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి

● శాండల్‌వుడ్ డెవలప్‌మెంట్ కమిటీ నివేదిక

ఈనాడు, దిల్లీ

చందన మార్కెట్‌లో భారత ప్రాభవం కోల్పోయినట్లు కేంద్ర ప్రభుత్వం నియమించిన శాండల్‌వుడ్ డెవలప్‌మెంట్ కమిటీ తన నివేదికలో పేర్కొంది. దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లో అత్యధికంగా పెరిగే ఈ వృక్షజాతిని విపరీతంగా నరికేయడం కారణంగా మేలురకం జన్యురకాలు అంతరించి, నాసిరకం జాతులు మిగిలినట్లు వెల్లడించింది. ఒకవైపు సరఫరా తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో చందనానికి డిమాండ్ విపరీతంగా పెరిగిందని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా 70% మార్కెట్ వాటాను గుప్పిట్లో ఉంచుకున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా వెలిగిన భారత ప్రభావాన్ని పునరుద్ధరించాలంటే, మన ప్రభుత్వాలు జోక్యం చేసుకుని దేశంలో చందన మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించింది.

దిగుమతులే అధికం

2023-24లో మనదేశం నుంచి 0.62 మిలియన్ డాలర్ల విలువైన చందనం ఎగుమతి జరిగితే 5.59 మిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఒకప్పుడు ప్రధాన చందన తైలం ఉత్పత్తిదారుగా ఉన్న భారత్.. క్రమంగా భారీ దిగుమతిదారుగా మారింది. అందుకు కారణం దేశీయంగా కావాల్సినంత చందన కలప దొరకకపోవడమే. ప్రపంచవ్యాప్తంగా చందన మార్కెట్ విస్తరిస్తోంది. 2023లో 265.8 మిలియన్ డాలర్ల మేర ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 502.2 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉంది. ఈ ఏడేళ్లలో 9.4% మేర వార్షిక వృద్ధిరేటు నమోదు చేస్తుందని అంచనా. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, దేశంలో మరోసారి అమూల్యమైన ఈ వనరుపై దృష్టిసారించి మళ్లీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న డిమాండ్‌ను అందుకోవాలి.

పెంపకందార్లకు ఇబ్బందులు నివారించాలి

కేంద్ర ప్రభుత్వం ఇప్పుడున్న చట్టాలు, నిబంధనలను సవరించి చందనం చెట్లను సులభంగా పెంచడంతో పాటు, ఇబ్బందుల్లేకుండా రవాణా, మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలి. పంటపొలాల్లో పెంచిన మొక్కలను పంట ఉత్పత్తిగా పరిగణించాలి. ఇందుకోసం కేంద్ర పర్యావరణ, అటవీశాఖ భారత అటవీచట్టం 1927ని సవరించి, పంట పొలాల్లో పెంచిన చందన మొక్కలను అటవీ ఉత్పత్తుల నుంచి తొలగించాలి. ఆర్థిక సంస్థలు ఈ మొక్కల పెంపకానికి అవసరమైన రుణాలు ఇవ్వడంతో పాటు, బీమా సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వాలు అన్నిరకాల ప్రోత్సాహకాలు అందించాలి. పంట పొలాల్లో పెంచిన చందన ఎగుమతులపై ఉన్న ఆంక్షలను తొలగించాలి. మేలురకం జాతులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిధులు సమకూర్చి, పరిశోధనను ప్రోత్సహించాలి. మార్కెట్, ధరలు, ఇతర విలువ ఆధారిత ఉత్పత్తులకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించి, ఈ రంగంపై ఆధారపడినవారికి అందించాలి. చందన కలపతో చేసే కళాకృతుల వ్యాపారాన్ని సులభతరం చేయాలి. చందన మొక్కల పెంపకం కోసం సంస్థాగతంగా రుణ సౌకర్యం, ప్రోత్సాహకాలు, బీమా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర పర్యావరణం, అటవీ, ఆయుష్ మంత్రిత్వ శాఖలు చర్యలు తీసుకోవాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానం అమలయ్యేలా చూడాలి. ఈ పంటను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రాల స్థాయిల్లోనూ బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈ నివేదిక పేర్కొంది.

ఇష్టం వచ్చినట్లు కొట్టేయడం వల్లే

చందనం చెట్లు ప్రధానంగా కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లోని 9,600 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఎక్కువగా పెరుగుతాయి. ఈ వనరుకున్న ప్రాధాన్యాన్ని గుర్తించకుండా విపరీతంగా కొట్టేయడంతో నాణ్యమైన జాతులన్నీ అంతరించిపోయి, తాలు సరుకు మిగిలిపోయింది. ఈ లోపాన్ని అధిగమించాలంటే మళ్లీ మేలురకం మొక్కల పెంపకంపై దృష్టిసారించాలి. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌లాంటి రాష్ట్రాల్లో చాలా ప్రైవేటు సంస్థలు, సంఘాలు, రైతులు వాణిజ్యపరంగా పెద్దసంఖ్యలో మొక్కల పెంపకం చేపట్టారు. దీనివల్ల పంటపొలాల్లో చందన మొక్కల పెంపకం అన్నది 30,000 హెక్టార్ల దాకా చేరే అవకాశం ఉంది. తర్వాత యేటా 600 హెక్టార్ల మేర విస్తరిస్తుందని అంచనా. ఇది కొంత ఆశాజనకంగా ఉన్నా మొక్కల వృద్ధి, కోత, మార్కెటింగ్ విషయంలో రైతులు ప్రధానంగా సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి రతన్ పి.వాటాల్ నేతృత్వంలో శాండల్‌వుడ్ డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటుచేసింది. ఆ కమిటీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులన్నింటినీ సమీక్షించి ఇప్పుడున్న విధానాలు, న్యాయపరమైన నిబంధనావళిలో మార్పులు సూచిస్తూ సిఫార్సులు చేసింది.

రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇంకా విపణిలోనే: ఆర్‌బీఐ

ముంబయి: రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇంకా విపణిలోనే ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించింది. 2023 మే 19న వీటిని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించే నాటికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు వినియోగంలో ఉండేవి. అందులో ఇప్పటివరకు 98.37% నోట్లు ఆర్‌బీఐకి తిరిగి వచ్చాయి. రూ.2,000 నోట్లను తమ ఖాతాలో జమ చేసుకునేందుకు హైదరాబాద్ సహా 19 ప్రాంతాల్లోని ఆర్‌బీఐ ఇష్యూ కేంద్రాలకు ఈ నగదును తపాలా కార్యాలయాల ద్వారా కూడా పంపొచ్చు.

కోల్ ఇండియా సీఎండీగా సనోజ్ కుమార్ ఝా



దిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా బాధ్యతలు స్వీకరించారు. శనివారం నుంచి మూడు నెలల పాటు లేదా తదుపరి సీఎండీ నియామకం జరిగే వరకు లేదా తదుపరి ఆదేశాల వరకు ఆయన ఈ అదనపు బాధ్యతలు చూస్తారు. కోల్ ఇండియా సీఎండీ స్థానంలోని పీఎమ్ ప్రసాద్ పదవీ విరమణ చేయడంతో, శనివారం ఝా ఈ పగ్గాలు చేపట్టినట్లు బీఎస్ఈకిచ్చిన సమాచారంలో కోల్ ఇండియా పేర్కొంది. నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ ప్రస్తుత సీఎండీ బి.సాయిరామ్‌ను కోల్ ఇండియా ఛైర్మన్ పదవికి సెప్టెంబరులో పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ సెలక్షన్ బోర్డ్(పీఈఎస్‌బీ) సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

ఉర్రూతలూగించనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ షో

● రామోజీ ఫిల్మ్‌సిటీలో ఈ నెల 8న ప్రత్యేక ప్రదర్శన


ఏఆర్ రెహమాన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ లైవ్ షోకు ప్రపంచ ప్రఖ్యాత ఫిల్మ్ స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ముస్తాబైంది. ఈ నెల 8న జరిగే ఈ ప్రత్యేక లైవ్ షోను హైదరాబాద్ టాకీస్ నిర్వహిస్తోంది. ఏళ్ల తరవాత హైదరాబాద్ నగరానికి వస్తున్న ఏఆర్ రెహమాన్ ఈ షోతో సంగీత ప్రియులను ఉర్రూతలూగించనున్నారు. రెహమాన్‌కు సంగీత ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు సాధించిపెట్టిన ఎన్నో మధుర గీతాలతో ఈ ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రదర్శనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు రామోజీ ఫిల్మ్‌సిటీలో పూర్తయ్యాయి. ఈ లైవ్ షో టికెట్లను జొమాటో డిస్ట్రిక్ట్ యాప్‌లో బుక్ చేసుకోవచ్చు. టికెట్ బుకింగ్‌తో పాటు మరిన్ని వివరాలకు కాల్‌సెంటర్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చని తెలిపారు. – న్యూస్‌టుడే, రామోజీ ఫిల్మ్‌సిటీ

ఈనాడు సినిమా

అచ్చియ్యమ్మ విచ్చేసిందహో!


జాన్వీ కపూర్

కథానాయకుడు రామ్‌చరణ్.. దర్శకుడు బుచ్చిబాబు సాన కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. ఆమె ఇందులో అచ్చియ్యమ్మ అనే పాత్రలో కనువిందు చేయనుందని తెలియజేస్తూ చిత్ర బృందం రెండు కొత్త లుక్స్‌ను విడుదల చేసింది. దీంట్లో తనది దేనికీ భయపడని ఫైర్‌బ్రాండ్ లాంటి అమ్మాయి తరహా పాత్రగా ఉంటుందని చిత్ర వర్గాలు తెలిపాయి. క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడి ఉన్న ఈ రూరల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో రామ్‌చరణ్ ఓ ఆట కూలీగా కనిపించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: ఆర్. రత్నవేలు.

సమయంతో పోరాటం


శర్వానంద్

"భారతదేశంలో రూపొందిన తొలి మోటోక్రాస్ రేసింగ్ సినిమా మా 'బైకర్' అని గర్వంగా చెబుతా" అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. మాళవిక నాయర్ కథానాయిక. సీనియర్ హీరో రాజశేఖర్ ముఖ్యభూమిక పోషించారు. యు.వి. క్రియేషన్స్ పతాకంపై వంశీ - ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబరు 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. 'ఇక్కడ ప్రతి బైకర్‌కీ ఒక కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ. చావుకు ఎదురెళ్లే కథ. ఏం జరిగినా పట్టువదలని మొండివాళ్ల కథ...' అంటూ సాగే ప్రచార చిత్రంలో విజువల్స్ అలరిస్తున్నాయి. బైక్ రేసింగ్ దృశ్యాలు చూపు తిప్పుకోనివ్వవు. 'ఇక్కడ గెలవడం గొప్ప కాదు, చివరిదాకా పోరాటం గొప్ప' అనే సంభాషణ కథా నేపథ్యాన్ని పరిచయం చేస్తుంది. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమై నటించిన కథానాయకుడు శర్వానంద్ మాట్లాడుతూ "ఈ సినిమా చేయడం ఒక పెద్ద సవాల్. ఇందులో కనిపించింది ఏదీ విజువల్ ఎఫెక్ట్స్ కాదు. ఇండోనేషియా వెళ్లి అక్కడ నిజమైన బైకర్స్‌తో తీసిన నిజమైన సన్నివేశాలే. చిత్రీకరణలో ఎన్నెన్నో సాహసాలు చేశాం. ఒక గొప్ప సినిమాని చేశామని గర్వంగా చెప్పుకోగలం. నా కెరీర్‌కి ఇదొక గొప్ప మలుపు అవుతుంది. ఇందులో కథానాయకుడు రాజశేఖర్‌తో కలిసి నటించడం గౌరవంగా భావిస్తున్నా. ఆయన నటన చూస్తున్నప్పుడు రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఇలాంటి సినిమా తీయాలంటే నిర్మాతలకి ఎంతో ధైర్యం కావాలి" అన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ "'బైకర్' ప్రయాణాన్ని ప్రతిరోజూ ఆస్వాదించా. శర్వానంద్ ఈ సినిమాని డబ్బింగ్‌తో చూసి 'మీరు చాలా బాగా చేశారు, ఈ పాత్ర చేసినందుకు కృతజ్ఞతలు' అన్నారు. ఈ సినిమా ఓ గొప్ప అనుభవాన్ని పంచుతుంది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఇప్పటివరకూ వచ్చిన రేసింగ్ సినిమాల్ని మించిన ఓ గొప్ప అనుభూతిని పంచుతుందీ చిత్రం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఛాయాగ్రాహకుడు యువరాజ్, నటులు నిరూప్‌తో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా కల్కి



అద్భుతమైన విజువల్స్‌తో సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసి విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'కల్కి 2898 ఏడీ' సినిమా మరోసారి సత్తా చాటింది. ఈ సినిమా 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025'లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. ముంబయిలో జరిగిన ఈ వేడుకలో 2024కి గానూ సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌ల్లో ప్రతిభ చాటిన వారిని పురస్కారాలు వరించాయి. ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన 'స్త్రీ 2' ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ నటీనటులుగా కార్తిక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. 'చందు ఛాంపియన్' చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా 'లాపతా లేడీస్', ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ పురస్కారాలు గెల్చుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్, 'పుష్ప 2'కి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ నిలిచారు. ఎక్స్‌లెన్స్ ఇన్ ఇండియన్ సినిమాగా శిల్పాశెట్టి, అవుట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీగా జీనత్ అమన్, అవుట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీగా ఉషా ఉతుప్ అవార్డులు దక్కించుకున్నారు.


కృతి సనన్


కార్తిక్ ఆర్యన్

హీరోలను మితిమీరి ఆరాధించడం సరైంది కాదు


అజిత్

'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం తర్వాత అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తదుపరి చిత్రంలో భాగంగా మరోసారి దర్శకుడు అధిక్ రవిచంద్రన్‌తో కలిసి పనిచేయనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అజిత్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.."ఈ ప్రాజెక్ట్ చిత్రీకరణను రెండు నెలల్లో ప్రారంభించనున్నారు. చిత్రబృందం వచ్చే ఏడాది జనవరిలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనని విడుదల చేస్తుంద"ని తెలిపారు. అలానే ఆయన ఇటీవల తమిళనాడులో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. దీనికి విజయ్ మాత్రమే కాదు.. అందరూ బాధ్యులేనన్నారు. "సమాజం సమష్టి బాధ్యతతో ఆలోచించాలి. ఎవరినీ తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. కానీ ఈ మధ్య భారీ సమావేశాల సామాజిక ధోరణి ఎక్కువయింది. ఇది ఆందోళనగా మారింది. దీనికి మనందరం కూడా బాధ్యులమే. అభిమానులు తమ అభిమానాన్ని వ్యక్తపరిచే విధానం కొన్నిసార్లు ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టిస్తోంది. మితిమీరిన హీరో ఆరాధన సమాజంలో, ఇండస్ట్రీపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తున్నాయి. దీనివల్ల నటులు నిజజీవితంలోనూ ఎన్నో సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. దీంతో చిత్ర పరిశ్రమకి చెడ్డ పేరు వస్తుంది"అని పేర్కొన్నారు.

దర్శకుడు లోకేశ్ హీరోగా 'డీసీ'


లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బీ

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' లాంటి సినిమాలతో దర్శకుడిగా మంచి క్రేజ్‌ను సంపాదించుకున్నారు లోకేశ్ కనగరాజ్. కొన్ని రోజులుగా ఆయన హీరోగా తెరపైకి రాబోతున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటన్నింటినీ నిజం చేస్తూ.. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న 'డీసీ' చిత్రాన్ని ప్రకటించారు లోకేశ్. వామికా గబ్బీ కథానాయిక. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. శనివారం ఈ సినిమాకు సంబంధించిన వివరాల్ని వెల్లడిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను విడుదల చేసింది నిర్మాణ సంస్థ. ఇందులో దేవదాస్‌గా లోకేశ్, చంద్ర పాత్రలో వామిక కనిపించనున్నారు. "డీసీ రెడీ.." అంటూ అదిరిపోయే నేపథ్యం గీతంతో సాగుతున్న ఈ వీడియోలో ఒంటి నిండా రక్తంతో సరికొత్త అవతారంలో కనిపిస్తూ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్నారు లోకేశ్. వచ్చే ఏడాది వేసవికి విడుదల కానున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి. అనిరుధ్ సంగీతమందిస్తున్నారు.

ఛాంపియన్ ఎలా అయ్యాడు?


రోషన్

'ఛాంపియన్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు హీరో రోషన్. ఆయన.. అనస్వర రాజన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఈ సినిమా డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ చిత్ర గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి.. ఇది ఫుట్‌బాల్ ఆటతో పాటు ప్రేమ, దేశభక్తి అంశాల మేళవింపుగా రూపొందిన చిత్రమని అర్థమవుతోంది. రోషన్ ఇందులో స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మ్యాన్, ఫుట్‌బాలర్ మైఖేల్ సి.విలియమ్స్ పాత్రలో కనిపించనున్నారు. మైదానంలో ప్రత్యర్థుల్ని సవాల్ చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే అతనికి దేశం కోసం ఆడి, ఇంగ్లాండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం వస్తుంది. కానీ, తన జీవితంలో ప్రేమతో పాటు ఇంకొన్ని సవాళ్లు దాగి ఉంటాయి. మరి అవేంటి? చివరికి 'ఛాంపియన్' ఎలా అయ్యాడనేది ఆసక్తికరం. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె మేయర్.

రష్మికకు రెట్టింపు పారితోషికం ఇస్తాం


ధీరజ్, విద్య

"అందరికీ కనెక్ట్ అయ్యే ప్రత్యేకత ప్రేమకథలకు ఉంటుంది. ప్రేక్షకులపై గాఢమైన ప్రభావం చూపించే ప్రేమకథల్ని ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తున్నాం. 'ది గర్ల్‌ఫ్రెండ్' అలాంటి కథే" అంటున్నారు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి. ఈ ఇద్దరి నిర్మాణంలో... రష్మిక, దీక్షిత్ శెట్టి జంటగా తెరకెక్కిన చిత్రమే 'ది గర్ల్‌ఫ్రెండ్'. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ఈ నెల 7న తెలుగు, హిందీ భాషల్లోనూ, ఈ నెల 14న తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో సమావేశంలో ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'కళాశాల నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. రష్మిక ఉన్నారని అందరూ కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రం అనుకుంటున్నారు. కథ.. నాయిక కోణంలో సాగుతుందంతే. దీక్షిత్ శెట్టి మంచి నటుడనే తనని కథానాయకుడిగా ఎంపిక చేసుకున్నాం. కథ ప్రేక్షకులపైన బలమైన ప్రభావం చూపిస్తుంది. మాకే కాదు, రష్మికకూ కథ అంతే నచ్చింది. అందుకే ఆమె పారితోషికం కూడా తీసుకోకుండా నటించారు. మేం మాత్రం సినిమా విడుదల తర్వాత ఆమెకు రెట్టింపు పారితోషికం ఇవ్వబోతున్నాం. ముందస్తు విడుదల వేడుకకికానీ, విజయోత్సవానికిగానీ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయ'న్నారు. "గీతా ఆర్ట్స్ సంస్థలో కథల ఎంపికకు సంబంధించి సమష్టిగానే నిర్ణయం తీసుకుంటాం. మా అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన కథ ఇద"ని చెప్పారు విద్య.

వసుదేవసుతం దేవం


మహేంద్రన్

మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. అంబికా వాణి, జాన్ విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్ర టైటిల్ గీతాన్ని హీరో ఆకాశ్ జగన్నాథ్ ఇటీవల విడుదల చేశారు. "వసుదేవసుతం దేవం" అంటూ సాగే ఈ పాటకు మణిశర్మ స్వరాలు సమకూర్చగా.. చైతన్య ప్రసాద్ సాహిత్యమందించారు. పవన్ - శృతిక సముద్రాల ఆలపించారు. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉందని.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి జిజ్జు సన్నీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

నాగలోకంలోకి రూహ్‌బాబా

గతేడాది 'భూల్ భులయ్యా' చిత్రంలో రూహ్ బాబాగా ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించిన కార్తిక్ ఆర్యన్.. ఇప్పుడు నాగలోకంలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నాగ్జిల్లా'. ఈ ఫాంటసీ అడ్వెంచర్‌కు మృగ్‌దీప్ సింగ్ లంబా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టారు కార్తిక్. "'భూల్ భులయ్యా 3' ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'నాగ్జిల్లా' చిత్రాన్ని మొదలుపెడుతున్నాం" అనే వ్యాఖ్యను జోడించారు. ఇందులో ఆయన పాము, మనిషిలా రెండు భిన్న కోణాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ధర్మ ప్రొడక్షన్స్, మహావీర్ జైన్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇది సైన్స్ ఊహకే అందనిది!


ఆది

ఈ క్రిస్మస్ బరిలో 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'తో థ్రిల్ పంచేందుకు సిద్ధమవుతున్నారు ఆది సాయికుమార్. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని యుగంధర్ ముని తెరకెక్కించారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. అర్చన అయ్యర్, శ్వాసిక కథానాయికలు. రవివర్మ, మధునందన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే కథానాయకుడు ప్రభాస్ శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. "కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి.. అసురుడికి మధ్య జరిగిన ఒక భీకర యుద్ధం ఈ కథకి మూలం" అంటూ సాయికుమార్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి రేకెత్తిస్తూ సాగింది. ఇది దేవుడు, నమ్మకం, సైన్స్ అంశాలతో ముడిపడి సాగే సినిమా. శంబాల గ్రామంలో ఆకాశం నుంచి ఓ భారీ రాయి లాంటి వింత వస్తువు రాలిపడటం.. ఆ తర్వాత నుంచి ఆ ఊర్లో వరుస చావులు మొదలవ్వడం.. ఆ సమస్యను పరిష్కరించడం కోసం హీరో రంగంలోకి దిగడం ట్రైలర్‌లో చూపించారు. "ప్రతి ప్రశ్నకి సైన్స్‌లో ఒక సమాధానం ఉంటుందనుకున్నాను. కానీ, ఇది సైన్స్ ఊహకే అందనిది" అంటూ ట్రైలర్‌లో ఆది సాయికుమార్ చెప్పిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల, ఛాయాగ్రహణం: ప్రవీణ్ కె బంగారి.

అనుపమ్ కొత్త చిత్రం ఖరారు


అనుపమ్ ఖేర్

బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కొత్త సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. ఆయన ఈ ప్రాజెక్ట్ కోసం దర్శక నిర్మాత సూరజ్ బర్జాత్యతో కలిసి పనిచేస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా అధికారికంగా ప్రకటించారు. "ఇంకా పేరు ఖరారు చేయని నా 549వ సినిమా దర్శకుడు సూరజ్ బర్జాత్యతో ప్రారంభమైందని పంచుకోవడానికి సంతోషంగా ఉంది. సూరజ్ నా మొదటి చిత్రానికి ఐదవ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. సుదీర్ఘ కాలం తర్వాత ఆయనతో కలిసి పనిచేయడం సృజనాత్మకతతో కూడిన అద్భుతమైన ప్రయాణంగా భావిస్తున్నాను" అనే క్యాప్షన్‌తో అనుపమ్ ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం గోప్యంగా ఉంచిన ఈ సినిమా తారాగణం వివరాల్ని చిత్రబృందం త్వరలోనే వెల్లడించనుంది.

క్రికెట్ నేపథ్యంలో కామెడీగా

సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం... 'జి.ఓ.ఏ.టి' (గోట్). ఎమ్ చంద్రశేఖర్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే టీజర్‌ని విడుదల చేయనున్నట్లు నిర్మాత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రికెట్ నేపథ్యంలో... కామెడీ ప్రధానంగా సాగే కథ ఇదని, ప్రస్తుతం తుదిదశ నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో పేర్కొన్నారు. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, ఆడుకలం నరేన్, ఆనంద రామరాజు, పమ్మిసాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని తదితరులు నటించారు.


సుధీర్, దివ్యభారతి

'స్కూల్ లైఫ్'.. గుర్తుండిపోతుంది


సావిత్రి, మహేశ్, షన్ను

పులివెందుల మహేశ్ హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన చిత్రం 'స్కూల్ లైఫ్'. గంగా భవాని నిర్మాత. సావిత్రి, షన్ను కథానాయికలు. సుమన్, ఆమని ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ.. "ఇది నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. నేనిప్పటి వరకు పోషించిన పాత్రల్లో నా మనసుకు చాలా దగ్గరైన పాత్ర దీంట్లోనిదే అనిపించింది. రైతులకు అండగా నిలిచే రైతుగా నా పాత్ర ఉంటుంది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ గుర్తుండిపోతుంది" అన్నారు. "ఈ చిత్రానికి కథే హీరో. ఈ సినిమా కోసం నేను ఎన్నో పోగొట్టుకున్నా. క్రౌడ్ ఫండింగ్‌తో నిర్మించిన ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నా" అన్నారు హీరో, దర్శకుడు పులివెందుల మహేశ్. ఈ కార్యక్రమంలో షన్ను, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం చరిత్ర బ్రిటిష్‌పాలిత భారతదేశంలో ప్రారంభమైంది. భారతదేశంలో తమ పరిపాలన కోసం బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలు, సంస్థలు, వ్యవస్థలు, పరిపాలనా అంశాలు ఆ తర్వాతి కాలంలో దేశ రాజ్యాంగ నిర్మాణానికి పునాదులు వేశాయి. భారత రాజ్యాంగ పరిణామ క్రమం 1600 నుంచి 1950 వరకు సాగింది. మొదట పలు యుద్ధాలు గెలుస్తూ తమ స్థానాన్ని పదిలపరుచుకున్న ఆంగ్లేయులు తర్వాతి కాలంలో పలు చట్టాలు రూపొందించి పాలన సాగించారు.

పిట్స్ ఇండియా చట్టం - 1784

రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరించడానికి బ్రిటిష్ పార్లమెంట్ 1784లో ఈ చట్టాన్ని ఆమోదించింది. ఆనాటి బ్రిటిష్ ప్రధాని విలియం పిట్ ఈ చట్టాన్ని ప్రతిపాదించడంతో దీన్ని పిట్స్ ఇండియా చట్టంగా వ్యవహరిస్తారు.


ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ వ్యవహారాల నిర్వహణ కోసం రెండు వ్యవస్థలను ఏర్పాటు చేశారు. అవి:

బోర్డ్ ఆఫ్ కంట్రోల్: ఆరుగురు సభ్యులతో కూడిన ఒక నూతన విభాగాన్ని ఏర్పాటు చేశారు. కంపెనీ రాజకీయ, సైనిక, రెవెన్యూ వ్యవహారాలను దీనికి అప్పగించారు.

కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్: అప్పటికే ఉన్న కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్‌కు వ్యాపార వాణిజ్య విషయాలకు పరిమితం చేశారు. ఇందులో 24 మంది సభ్యులుగా ఉండేవారు.

✦ ఈ రెండు స్వతంత్ర సంస్థలుగా ఏర్పడటమే భారతదేశంలో ద్వంద్వ పాలనకు నాంది పలికిందని చెప్పవచ్చు.

✦ గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలికి ప్రెసిడెన్సీ ప్రాంతాలపై ప్రత్యక్ష నియంత్రణ అధికారాన్ని ఇవ్వడంతోపాటు మండలిలో కొన్ని మార్పులు చేశారు. దీని ప్రకారం గవర్నర్ జనరల్ సభ్యుల సంఖ్య 4 నుంచి 3కి పరిమితమైంది.



క్రమబద్ధీకరణకు ఉద్దేశించిందే..
తొలి లిఖిత రాజ్యాంగ చట్టం!

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

భారత రాజ్యాంగం - చారిత్రక నేపథ్యం

భారత రాజ్యాంగ నిర్మాణ పరిణామ క్రమాన్ని బి.సి.రౌత్ అనే పండితుడు 6 దశలుగా విభజించారు. అవి:

మొదటి దశ: 1600-1773, రెండో దశ: 1773-1858, మూడో దశ: 1858-1909, నాలుగో దశ: 1909-1935 ఐదో దశ: 1935-1947, ఆరో దశ: 1947-1950.

మొదటి దశ (1600-1773)

భారతదేశంలో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించడానికి ఈస్టిండియా కంపెనీకి నాటి ఇంగ్లండ్ మహారాణి ఎలిజబెత్ - I 1600 డిసెంబరు 31న అనుమతులు ఇస్తూ ఒక రాయల్ చార్టర్‌ను జారీ చేసింది.

■ 1612-13 నాటికి మొదటగా సూరత్‌లో పూర్తిస్థాయిలో వర్తక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1639 నాటికి మద్రాసులో వాణిజ్య కేంద్రం ఏర్పాటు చేశారు. అప్పటి విజయనగర పాలకుడు మూడో వేంకటపతి రాయలు నుంచి మద్రాసును కొనుగోలు చేసి సెయింట్ జార్జ్ కోట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మద్రాసు నగర నిర్మాతగా ఫ్రాన్సిస్ డేను పేర్కొంటారు.



■ భారతదేశంలో మొట్టమొదటి మున్సిపాలిటీగా మద్రాసు (1687-1688)ను ఏర్పాటు చేశారు. 1661-68 మధ్య ఈస్టిండియా కంపెనీ వైవాహిక సంబంధాల ద్వారా పోర్చుగీసువారి నుంచి బొంబాయిని పొందింది. ఇక్కడ బ్రిటిష్‌వారు నిర్మించిన కోట పేరు సెయింట్ డేవిడ్ కోట. ఆ తర్వాతి కాలంలో 1698లో కలకత్తాను స్వాధీనం చేసుకున్న బ్రిటిష్‌వారు ఇక్కడ సెయింట్ విలియం కోటను నిర్మించారు. కలకత్తా నగర నిర్మాతగా జాబ్ చార్నోక్‌ని పేర్కొంటారు.

■ 1725లో బొంబాయి, మద్రాసు, కలకత్తాలో ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేయడంతో పాటు, 1726లో మేయర్ కోర్టులను స్థాపించారు. 1726లో బొంబాయి, కలకత్తాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు.

■ 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో ఆంగ్లేయులు విజయం సాధించడంతో భారత్‌లో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు పునాది పడింది. 1764లో జరిగిన బక్సర్ యుద్ధాన్ని బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకు నాంది పలికిన యుద్ధంగా పిలుస్తారు. ఈ యుద్ధం 1765లో జరిగిన అలహాబాద్ సంధితో ముగిసింది. ఈ సంధి ద్వారా బ్రిటిష్‌వారు మొగల్ చక్రవర్తి నుంచి దివానీ హక్కులు పొందారు.

■ ఈస్టిండియా కంపెనీలో జరుగుతున్న అవినీతిని వెలికితీయడానికి బ్రిటిష్ ప్రభుత్వం జనరల్ బుర్గోయిస్ అధ్యక్షతన ఒక రహస్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈస్టిండియా కంపెనీలో అవినీతి పెరిగిపోయిందని, భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ కార్యక్రమాలను క్రమబద్ధం చేయాల్సిందిగా ఈ కమిటీ సిఫార్సు చేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగానే బ్రిటిష్ ప్రభుత్వం రెగ్యులేటింగ్ చట్టం-1773ని తీసుకువచ్చింది.

రెండో దశ (1773-1858)

రెగ్యులేటింగ్ చట్టం-1773:


రెగ్యులేటింగ్ అంటే క్రమబద్ధం చేయడం అని అర్థం. భారతదేశానికి వ్యాపారానికొచ్చి వచ్చిన ఈస్టిండియా కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధం చేయడానికి ఉద్దేశించిన చట్టమే రెగ్యులేటింగ్ చట్టం. దీన్ని భారతదేశానికి సంబంధించిన తొలి లిఖిత రాజ్యాంగ చట్టంగా పేర్కొంటారు. ఈ చట్టమే భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వ కేంద్రీకృత పాలనకు దారితీసింది.

ముఖ్యాంశాలు: దీన్ని భారత రాజ్యాంగ రచనకు మొట్టమొదటి చట్టంగా పేర్కొంటారు.

◆ ఈ చట్టం ఈస్టిండియా కంపెనీ పాలనను నియంత్రించిన తొలి చట్టం.

◆ ఈ చట్టాన్ని 1773 మే 18న నాటి బ్రిటిష్ ప్రధాని లార్డ్ నార్త్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కాబట్టి ఈ చట్టాన్ని 'లార్డ్ నార్త్ చట్టం' అని కూడా పిలుస్తారు.

◆ ఈ చట్టం ప్రకారం బెంగాల్ గవర్నర్ పదవిని గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌గా మార్చారు. అతడికి సలహాలు ఇచ్చేందుకు నలుగురు సభ్యులతో కూడిన కార్యనిర్వాహక మండలిని ఏర్పాటు చేశారు.



◆ మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్: వారెన్ హేస్టింగ్స్

◆ ఈ కార్యనిర్వహణ మండలిలో క్లావెరింగ్, బార్‌వెల్, ఫిలిప్ ఫ్రాన్సిస్, మాన్‌సన్ సభ్యులుగా ఉండేవారు.

◆ వారెన్ హేస్టింగ్స్ 1772లో కలెక్టర్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.

◆ ఈ చట్టాన్ని అనుసరించి మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలను బెంగాల్ రాష్ట్ర పరిధిలోకి తీసుకువచ్చారు.

◆ ఈ చట్టం ప్రకారం 1774లో కలకత్తాలోని పోర్ట్ విలియంలో తొలిసారిగా సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు. ఈ సుప్రీంకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా సర్ ఎలిజా ఇంఫే. ఈయనతో పాటు లెమైస్టర్, జాన్ హైడ్, రాబర్ట్ ఛాంబర్స్‌లను ఇతర న్యాయమూర్తులుగా నియమించారు.

◆ ఈ చట్టం కంపెనీకి 20 సంవత్సరాల పాటు భారతదేశంలో వ్యాపారం చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది.

◆ కంపెనీ పరిపాలన నిమిత్తం డైరెక్టర్ల కూటమి (Court of Directors) ఏర్పడింది.

సెటిల్‌మెంట్ చట్టం - 1781

ఈ చట్టం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం మొదటిసారిగా భారతదేశంలో 'బ్రిటిష్ పాలిత ప్రాంతాలు' అనే అంశాన్ని ప్రకటించింది. దీంతో అధికారికంగా మనదేశంపై ఆంగ్లేయుల అధికారం వ్యవస్థాపితమైంది.

చార్టర్ చట్టం - 1793

బ్రిటిష్ ప్రభుత్వం పిట్స్ ఇండియా చట్టం-1784 తర్వాత చేసిన చట్టాలను చార్టర్ చట్టాలుగా పేర్కొంటారు. చార్టర్ అంటే ఒప్పందం అని అర్థం

● ఈ చట్టం కంపెనీ వ్యాపార, వాణిజ్య హక్కులు, పాలనాధికారాలను మరొక 20 ఏళ్లపాటు పునరుద్ధరించింది. ఈ చట్టం మున్సిపాలిటీలకు చట్టబద్ధత కల్పించి, గవర్నర్ జనరల్‌కు కౌన్సిల్ తీర్మానాలపై వీటో అధికారం కల్పించింది. బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌లోని సభ్యుల జీతాలు, ఇతర ఖర్చులు భారతదేశ రెవెన్యూ నుంచి చెల్లించేవారు. బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలు, మిలటరీ ప్రభుత్వాలపై బెంగాల్ గవర్నర్ జనరల్‌కు పూర్తి అధికారం కల్పించారు.



రచయిత
డా. వి.కుమారస్వామి
విషయ నిపుణులు

818 Word of the Day

Deft

Telugu meaning: తెలివిగల, నైపుణ్యంగల

English meaning: The word deft (డెఫ్ట్) is an adjective that describes someone who is skillful, quick, and clever in movement or action.

Synonyms: Skillful, Dexterous

Antonyms: Clumsy, Awkward

Usage: **1.** The artist's deft brushstrokes brought the painting to life with stunning detail.

2. He handled the difficult situation with deft diplomacy and calm composure.

నో టి ఫి కే ష న్స్

సీనియర్ రెసిడెంట్ పోస్టులు

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) వారణాసి ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య 21. దరఖాస్తు ఫీజు రూ.500. అర్హులైన అభ్యర్థులు 2025, నవంబరు 11లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు

ఏపీ రాజమహేంద్రవరంలోని ఐసీఏఆర్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ కమ్యూనికల్ అగ్రికల్చర్ (ఎన్ఐఆర్‌సీఏ) ఒప్పంద ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 27. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 14 నవంబరు 2025.

నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్ ఫర్ శ్రేష్ఠ 2026

కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఎంట్రన్స్ టెస్ట్ ఫర్ శ్రేష్ఠ - నెట్స్ 2026 పథకానికి ఎన్‌టీఏ ప్రకటన జారీ చేసింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్సీ బాలబాలికలు సీబీఎస్ఈ అనుబంధ ప్రైవేట్ విద్యా సంస్థల్లో తొమ్మిది, పదకొండు తరగతుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 9 నవంబరు 2025.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలకు నేడే (నవంబరు 2) చివరి తేదీ

☛ ఏవీఎన్ఎల్‌లో 98 జూనియర్ టెక్నీషియన్ పోస్టులు. ఎన్ఏసీ/ఎన్‌టీసీ/ఎస్‌టీసీ సర్టిఫికెట్, టెన్త్ ఉత్తీర్ణతతో పాటు కనీసం రెండేళ్ల ఉద్యోగానుభవం ఉన్నవారు అర్హులు.

☛ హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్‌లో జనరల్ మేనేజర్ పోస్టులు. డిగ్రీ, పీజీ లేదా ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

☛ డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో ఉద్యోగాలు. పీజీ, బీటెక్/ఎంటెక్ ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉన్నవారు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

అమర్త్యసేన్
శాస్త్రవేత్తలు విశేషాలు

ఈయన ప్రముఖ ఆర్థికవేత్త, తత్వవేత్త, మేధావి. పేదరికం, సంక్షేమం, సామాజిక న్యాయం, మానవ అభివృద్ధిపై అనేక పరిశోధనలు చేసి ఆర్థిక శాస్త్రవేత్తగా పేరొందారు. ఈయన కేవలం ఆర్థిక వృద్ధిపైనే కాకుండా ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడం గురించి ఆలోచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశం ఉండాలని ఆయన భావించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక సవాళ్లు, మానవాభివృద్ధి సమస్యలను పరిష్కరించడంలో ఈయన ప్రవేశపెట్టిన సిద్ధాంతాలు, చేసిన రచనలు నేటికీ ఎందరో ఆర్థికవేత్తలకు మార్గదర్శకంగా ఉన్నాయి. రేపు (నవంబరు 3) అమర్త్యసేన్ పుట్టిన రోజు సందర్భంగా పోటీపరీక్షల నేపథ్యంలో ఆయన జీవితంలోని ముఖ్య విషయాల గురించి తెలుసుకుందాం..!


ముఖ్యమైన పరిశోధనలు - సిద్ధాంతాలు

1960-70 సమయంలో సేన్ సామాజిక ఎంపిక సిద్ధాంతాన్ని (సోషల్ ఛాయిస్ థియరీ) అభివృద్ధి చేశారు. ఇందులో సామాజిక శ్రేయస్సు ద్వారా ప్రజల ఆదాయం మాత్రమే కాదు సామర్థ్యాలు అభివృద్ధి చెంది, స్వేచ్ఛ లభిస్తుందని పేర్కొన్నారు.

✦ కేవలం జీడీపీ ద్వారానే దేశాభివృద్ధిని అంచనా వేసే పద్ధతిని ఆయన విమర్శించారు. జీడీపీతోపాటు వ్యక్తిగత స్వేచ్ఛ, అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, అసమానతలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. దీన్నే సంక్షేమ ఆర్థికశాస్త్రంగా చెప్పారు.

అవార్డులు - గౌరవాలు

ఎకనామెట్రిక్ సొసైటీ (1984), ఇంటర్నేషనల్ ఎకనామిక్ అసోసియేషన్ (1986-89), ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ (1989), అమెరికన్ ఎకనామిక్ అసోసియేషన్ (1994)లకు అధ్యక్షుడిగా పనిచేశారు.



✦ 2000లో బ్రిటన్ ప్రభుత్వం ఆర్డర్ ఆఫ్ కంపానియన్ ఆఫ్ ఆనర్ అవార్డు ప్రదానం చేసింది. అదే ఏడాది లియోంటీఫ్ బహుమతి పొందారు.

✦ 2010లో ఐసెన్ హోవర్ పతకం లభించింది.


✦ 2011లో అమెరికా ప్రభుత్వం నేషనల్ హ్యుమానిటీస్ పతకం ఇచ్చింది.

✦ 2017లో జోహన్ స్కైట్ బహుమతి పొందారు.

✦ 2020లో జర్మన్ బుక్ ట్రేడ్ శాంతి బహుమతి అందుకున్నారు.

అమర్త్యసేన్ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ఏ సంవత్సరంలో గెలుచుకున్నారు? ఏ విభాగంలో నోబెల్ అందుకున్న తొలి భారతీయుడిగా నిలిచారు? లాంటి సమాచారం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

జనరల్ స్టడీస్ - భౌతికశాస్త్రం
సహజ రేడియోధార్మికత



విశ్వంలో శక్తికి మూలమైన కేంద్రకం అస్థిరంగా ఉంటే అది స్థిరత్వాన్ని పొందే ప్రయత్నంలో విచ్ఛిత్తి చెందడమో లేదా తనకు తానుగా వికిరణాలను వెదజల్లడమో చేస్తుంది. వికిరణాల వల్ల కొన్ని దుష్ప్రభావాలతో పాటు మానవాళికి అనేక ఉపయోగాలు ఉన్నాయి. రేడియోధార్మికతను ప్రదర్శించే మూలకాల ఐసోటోప్‌లను వైద్య, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లో విరివిగా ఉపయోగిస్తారు.

న్యూట్రినో

బీటా క్షయాన్ని, దాని అవిచ్ఛిన్న శక్తి వర్ణపటాన్ని వివరించే ప్రక్రియలో భాగంగా పౌలీ అనే శాస్త్రవేత్త 1930లో మరొక అదృశ్య కణం ఉంటుందని ప్రతిపాదించాడు. ఫెర్మీ అనే శాస్త్రవేత్త ఆ కణాన్ని న్యూట్రినో అని పిలిచాడు.

కేంద్రక సంలీనం

రెండు లేదా అంతకంటే ఎక్కువ తేలికైన కేంద్రకాలు అధిక ఉష్ణోగ్రతల వద్ద కలిసి ఒక స్థిర కేంద్రకంగా ఏర్పడే ప్రక్రియను 'కేంద్రక సంలీనం' అంటారు.

ఆల్ఫా కిరణాలు, బీటా కిరణాలు, గామా కిరణాలు, రేడియో ఐసోటోప్‌లు, రేడియోధార్మిక శ్రేణులు మొదలైన అంశాలతో సహా పూర్తి సమాచారం 'ఈనాడు ఈప్రతిభ' వెబ్‌సైట్‌లో ఈ-బుక్ రూపంలో 'జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Current Affairs



India and the United States signed a 10-year Defence Framework Agreement on 31 October 2025, marking a new era in their growing partnership. The agreement, exchanged between Defence Minister Rajnath Singh and US Secretary of War Pete Hegseth in Kuala Lumpur, provides a long-term policy direction for the US-India Major Defence Partnership.

Vice Admiral Sameer Saxena, AVSM, NM assumed charge as the Flag Officer Commanding-in-Chief, Southern Naval Command on 31 October 2025. He succeeds Vice Admiral V Srinivas PVSM, AVSM, NM. Saxena was commissioned into the Indian Navy on 1 July 1989 and is a specialist in Navigation & Direction.

The Defence Research and Development Organisation (DRDO) handed over 12 Licensing Agreements for Transfer of Technology (LATOTs) covering eight advanced defence products to industry partners during the inaugural session of SAMANVAY 2025.

● These technologies were handed over to various units of Bharat Electronics Limited, Bharat Dynamics Limited, and private firms such as DH Limited, Enertech Engineering Pvt Ltd, Beam Infotech Pvt Ltd, Nibe Ltd, and Panacea Medical Technologies Pvt Ltd.

Punjab's Namitbir Singh Walia from Jalandhar has become an International Master (IM) in Chess by securing the fourth overall position at the 3rd Annemasse International Masters Tournament in France, recently. He began playing chess at the age of six.

For more Current Affairs: Scan QR code

Railway Exams
Reasoning
Grid

Directions (Qs. 1 - 19): *Final the missing term in the Grid.*

1.

2	4	6	8
3	6	9	12
4	8	12	16
5	10	?	20

A) 12 B) 14 C) 15 D) 16

2.

1	3	5	7
2	6	10	14
3	9	15	21
4	?	20	28

A) 8 B) 10 C) 12 D) 14

3.

9	3	0	0
16	4	1	1
25	5	4	2
36	?	9	3

A) 6 B) 7 C) 8 D) 9

4.

8	4	2	1
16	8	4	2
32	16	8	4
?	32	16	8

A) 48 B) 56 C) 64 D) 72

5.

6	12	18	24
8	16	24	32
10	20	30	40
12	?	36	48

A) 22 B) 24 C) 26 D) 28

6.

7	14	28	56
6	12	24	48
5	10	20	40
4	?	16	32

A) 6 B) 8 C) 10 D) 12

7.

1	4	9	16
25	?	49	64
81	100	121	144
169	196	225	256

A) 36 B) 35 C) 38 D) 40

8.

1	8	27	?
2	16	54	128
3	24	81	192
4	32	108	256

A) 64 B) 63 C) 65 D) 60

9.

6	8	11	?
7	9	12	16
8	10	13	17
9	11	14	18

A) 13 B) 14 C) 15 D) 16

10.

2	3	5	7
11	13	?	19
23	29	31	37
41	43	47	53

A) 15 B) 16 C) 17 D) 18

11.

1	2	4	8
3	6	12	24
5	10	20	40
7	14	28	?

A) 10 B) 22 C) 34 D) 56

12.

2	4	8	16
3	9	?	81
4	16	64	256
5	25	125	625

A) 18 B) 27 C) 36 D) 45

13.

1	8	27	64
8	27	?	125
64	125	216	343
512	729	1000	1331

A) 64 B) 66 C) 68 D) 72

14.

1	2	6	24
2	4	12	?
3	6	18	72
4	8	24	96

A) 48 B) 36 C) 72 D) 60

15.

1	3	6	10
2	5	?	14
3	7	12	18
4	9	15	22

A) 9 B) 10 C) 11 D) 12

16.

3	4	5	6
9	16	25	36
3	4	5	6
27	64	125	?

A) 90 B) 110 C) 101 D) 216

17.

1	2	4	8
16	32	?	128
256	512	1024	2048
4096	8192	16384	32768

A) 64 B) 48 C) 32 D) 96

18.

1	2	3	6
12	24	?	96
192	384	768	1536
3072	6144	12288	24576

A) 36 B) 48
C) 60 D) 72

19.

2	4	8	9
3	6	?	8
5	10	3	7
30	240	120	504

A) 20 B) 12
C) 5 D) 6

Scan the QR code for Key

These model questions were prepared by subject experts

జనరల్ స్టడీస్
బయాలజీ

శరీరంలో మంచీచెడుల సమ్మేళనాలు!

శరీరానికి కావాల్సిన స్థూల పోషక పదార్థాల్లో కార్బోహైడ్రేట్‌ల తర్వాత ముఖ్యమైనవి లిపిడ్లు. శరీర కణాల నిర్మాణానికి, శక్తిని అందించడానికి ఇవి అత్యంత అవసరం. కొన్ని రకాల విటమిన్లను శరీరం గ్రహించడంలో, హార్మోన్ల ఉత్పత్తిలో కీలకంగా వ్యవహరిస్తాయి. కొవ్వు, నూనెలతో కూడిన ఈ సేంద్రియ సమ్మేళనాలు సమతౌల్య ఆహారంలో భాగం. అందుకే తినే ఆహారంలో కనీస కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. దీర్ఘకాలిక శక్తి నిల్వలుగా ఉపయోగపడే వీటి ప్రాధాన్యం, రకాలు, లభించే ఆహార పదార్థాల గురించి పోటీపరీక్షల అభ్యర్థులకు కనీస పరిజ్ఞానం ఉండాలి. శరీరానికి మంచి కొలెస్ట్రాల్ చేసే మేలును, చెడు కొలెస్ట్రాల్‌తో కీడునూ తెలుసుకోవాలి.













లిపిడ్లు

'లిపిడ్' అనే పదం గ్రీకు పదమైన 'లిపోస్' నుంచి వచ్చింది. దీనికి అర్థం కొవ్వు. వాడుక భాషలోనూ లిపిడ్ల పదానికి బదులుగా కొవ్వులు అని వాడుతుంటారు. లిపిడ్లు నీటిలో కరగవు. కర్బన ద్రావణాలైన ఈథర్, బెంజిన్, క్లోరోఫాం లాంటి వాటిలో కరుగుతాయి. లిపిడ్ల నిర్మాణాత్మక ప్రమాణాలు కొవ్వు ఆమ్లాలు. సరళ లిపిడ్లలో కొవ్వు ఆమ్లాలతో పాటు గ్లిజరాల్ కలిసి ఉంటుంది.

ఉపయోగాలు ★ దీర్ఘకాలిక శక్తి నిల్వలుగా ఉపయోగపడతాయి. ★ కార్బోహైడ్రేట్‌ల తర్వాత ఇవి శక్తి జనకాలుగా ఉపయోగపడి శ్వాసక్రియలో పాల్గొంటాయి. ★ శ్వాసక్రియలో ఇవి కార్బోహైడ్రేట్‌ల కంటే ఎక్కువ శక్తినిస్తాయి. ★ కణత్వచాల్లో భాగంగా ఉండి కణనిర్మాణానికి సాయపడతాయి. ★ రసాయనికంగా లిపిడ్లు అయిన విటమిన్ - ఎ, డి, ఇ, కె లు శరీరంలో నిల్వ ఉండటానికి ఆహారంలో కొవ్వులు తప్పనిసరి. ★ శరీరంలో వివిధ జీవ అణువుల తయారీకి, హార్మోన్ల తయారీకి కొవ్వులు కావాలి. ★ చర్మం కింద ఉన్న కొవ్వు రక్షణగా పనిచేస్తుంది. ★ ఎడారి మొక్క పత్రాల పైభాగాల్లో ఉండే మైనం పూత (వ్యాక్స్) బాష్పోత్సేక నియంత్రణకు ఉపయోగపడుతుంది.

లభించే ఆహార పదార్థాలు: కొవ్వులు, నూనెలు.. మొక్కలు, జంతువుల ఆహార పదార్థాల నుంచి లభిస్తాయి. జంతు మాంసంలో నేరుగా ఘనరూపంలో ఉండే కొవ్వు, పాలు, పాలపదార్థాలైన వెన్న, నెయ్యి, పెరుగు, గుడ్డు పచ్చసొన, చేప నూనె మొదలైనవి జంతు సంబంధ కొవ్వులకు ఉదాహరణ. మొక్కల గింజల నుంచి లభించే నూనెలైన వేరుశనగ, కొబ్బరి, పామోలిన్, నువ్వులు, కుసుమ, ఆవాలు, పొద్దుతిరుగుడు నూనెల లాంటి వాటి నుంచి లిపిడ్లు లభిస్తాయి. మొక్కల శాఖీయ నూనెలను హైడ్రోజనీకరణకు గురిచేసి వనస్పతిగా మారుస్తారు. ఇది కూడా లిపిడ్‌కు ఉదాహరణ.

కొవ్వుఆమ్లాల రకాలు: కొవ్వు ఆమ్లం అణువులోని పరమాణువుల మధ్య ఉండే బంధాల ఆధారంగా వీటిని 1) సంతృప్త కొవ్వుఆమ్లాలు 2) అసంతృప్త కొవ్వుఆమ్లాలుగా విభజించారు.

సంతృప్త కొవ్వు ఆమ్లాలు

వీటిలో కొవ్వుఆమ్లం అణువులోని పరమాణువుల మధ్య ఎలాంటి ద్విబంధాలు ఉండవు. వీటికి ఉదాహరణలు...

ఎసిటిక్ ఆమ్లం: దీనిలో రెండు కర్బన పరమాణువులుంటాయి. ఇది వెనిగర్‌లో ఉంటుంది.

బ్యుట్రిక్ ఆమ్లం: నాలుగు కర్బన పరమాణువులుంటాయి. వెన్నలో ఉంటుంది.

కాప్రోయిక్ ఆమ్లం: ఆరు కర్బన పరమాణులుంటాయి. వెన్న, కొబ్బరినూనెలో ఉంటుంది.

కాప్రిలిక్ ఆమ్లం: ఎనిమిది కర్బన పరమాణువులుంటాయి. ఇది వెన్న, కొబ్బరి నూనెలో ఉంటుంది.

కాప్రిక్ ఆమ్లం: 10 కర్బన పరమాణువులుంటాయి. వెన్న, కొబ్బరినూనెలో ఉంటుంది.

లారిక్ ఆమ్లం: 12 కర్బన పరమాణువులుంటాయి. వెన్న, కొబ్బరినూనెలో ఉంటుంది.

మిరిస్టిక్ ఆమ్లం: 14 కర్బన పరమాణువులుంటాయి. వెన్న, జాజికాయ కొవ్వు, మొక్కల నుంచి లభించే కొవ్వులో ఉంటుంది.

పామిటిక్ ఆమ్లం: 16 కర్బన పరమాణువులుంటాయి. మొక్కలు, జంతువుల నుంచి లభించే కొవ్వులో ఉంటుంది.

స్టియరిక్ ఆమ్లం: 18 కర్బన పరమాణువులుంటాయి. మొక్కలు, జంతువుల నుంచి లభించే కొవ్వులో ఉంటుంది.

అరాఖిడిక్ ఆమ్లం: 20 కర్బన పరమాణువులుంటాయి. కొబ్బరినూనెలో ఉంటుంది.

బెహనిక్ ఆమ్లం: 22 కర్బన పరమాణువులుంటాయి. కొబ్బరి, రాప్‌సీడ్ నూనెలో ఉంటుంది.

లిగ్నోసెరిక్ ఆమ్లం: 24 కర్బన పరమాణువులు ఉంటాయి. కొబ్బరినూనెలో ఉంటుంది.

అసంతృప్త కొవ్వుఆమ్లాలు:

వీటి అణువులో రెండు లేదా అంతకంటే ఎక్కువ ద్విబంధాలు ఉంటాయి. వీటిని తిరిగి మోనో, డై, ట్రై, పాలి అసంతృప్త కొవ్వు ఆమ్లాలుగా వర్గీకరించారు.

మోనో అసంతృప్త కొవ్వుఆమ్లాలు: వీటిలోని కర్బన పరమాణువుల మధ్య ఒక ద్విబంధం ఉంటుంది. వీటికి ఉదాహరణ..

పామిటోలిక్ ఆమ్లం: దీనిలో 16 కర్బన పరమాణువులుంటాయి.

ఒలిక్ ఆమ్లం: దీనిలో 18 కర్బన పరమాణువులుంటాయి.

యూరిసిక్ ఆమ్లం: దీనిలో 22 కర్బన పరమాణువులుంటాయి.

నెర్వోనిక్ ఆమ్లం: దీనిలో 24 కర్బన పరమాణువులుంటాయి.

ఈ కొవ్వు ఆమ్లాలన్నీ మొక్కలు, జంతువుల నుంచి లభించే కొవ్వుల్లో ఉంటాయి.

డై అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: వీటిలోని కర్బన పరమాణువుల మధ్య రెండు ప్రదేశాల్లో ద్విబంధం ఉంటుంది. వీటికి ఉదాహరణ లినోలియిక్ ఆమ్లం. ఇందులో 18 కర్బన పరమాణువులుంటాయి. ఇది లిన్‌సీడ్, మొక్కజొన్న, సోయా, వేరుశనగ నూనెలు; జంతువుల నుంచి లభించే కొవ్వుల్లో ఉంటుంది.

ట్రై అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: వీటిలో కర్బన పరమాణువుల మధ్య మూడు చోట్ల ద్విబంధం ఉంటుంది. వీటికి ఉదాహరణ లినోలెనిక్ ఆమ్లం. ఇందులో 18 కర్బన పరమాణువులుంటాయి. ఇది లిన్‌సీడ్, రాప్ సీడ్, సోయాబీన్స్ నూనెల్లో ఉంటుంది.

పాలీ అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: వీటిలో కర్బన పరమాణువుల మధ్య మూడు కంటే ఎక్కువ ద్విబంధాలు ఉంటాయి. దీనికి ఉదాహరణ అరాఖిడోనిక్ ఆమ్లం. ఇది వివిధ కొవ్వుల్లో, ఫాస్ఫోలిపిడ్లలో ఉంటుంది. దీనిలో 20 కర్బన పరమాణువులుంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలే కాకుండా మైనంలో ఉండే ఐసోబ్యుట్రిక్ ఆమ్లం, జంతువుల కొవ్వు; మొక్కల శాఖీయ నూనెల్లో ఉండే సెరిబ్రోనిక్ ఆమ్లం, రిసినోలిక్ ఆమ్లం, హైడ్రాక్సీ నెర్వోనిక్ ఆమ్లం లాంటివి కూడా కొవ్వు ఆమ్లాలకు ఉదాహరణగా చెప్పవచ్చు.


ట్రైగ్లిజరైడ్స్: వీటినే తటస్థ కొవ్వులు అంటారు. జంతువుల్లో కొవ్వు నిల్వ రూపమైన అడిపోజ్ కణజాలంలో ఇవి ఎక్కువగా ఉంటాయి. శక్తి నిల్వలుగా పనిచేస్తాయి. మూడు అణువుల కొవ్వు ఆమ్లాలతో ఒక గ్లిజరాల్ అణువు కలిసి ట్రైగ్లిజరైడ్స్‌ను ఏర్పరుస్తుంది. రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువైతే అనారోగ్యం తలెత్తుతుంది.

లిపిడ్లు రకాలు: లిపిడ్లను వాటిలోని నిర్మాణం, అమరిక, ఏర్పడే విధానం ఆధారంగా మూడు రకాలుగా విభజించారు. అవి సరళ లిపిడ్లు, సంయుక్త లిపిడ్లు, ఉత్పన్న లిపిడ్లు. ★ సరళ లిపిడ్లను తిరిగి కొవ్వులు, నూనెలు, మైనంగా వర్గీకరించారు. ★ సంయుక్త లిపిడ్లను తిరిగి ఫాస్ఫోలిపిడ్లు, గ్లైకోలిపిడ్లు, సల్ఫోలిపిడ్లు, లిపోప్రొటీన్లు అనే రకాలుగా విభజించారు. ★ ఉత్పన్నలిపిడ్లకు ఉదాహరణ కొవ్వులో కరిగే విటమిన్‌లైన ఎ, డి, ఇ, కె.

కొలెస్ట్రాల్: ఇది స్టీరాల్స్ అనే ఒక రకమైన లిపిడ్లకు ఉదాహరణ. అన్ని జంతువుల్లో సాధారణంగా ఉంటుంది. నాడీకణజాలం, మెదడులో ఎక్కువగా ఉంటుంది. శరీరంలో జరిగే అనేక జీవక్రియలకు, అనేక పదార్థాల ఉత్పత్తికి ఇది అవసరం. కొలెస్ట్రాల్‌ను రెండు రకాలుగా విభజిస్తారు.

మంచి కొలెస్ట్రాల్: హై డెన్సిటీ లిపో ప్రొటీన్‌ను 'మంచి కొలెస్ట్రాల్' అంటారు. ఇది శరీరంలో చెడ్డ కొవ్వు రక్తనాళాల్లో పేరుకుపోకుండా చూస్తుంది. శరీరానికి కావాల్సిన మంచి కొవ్వును అందిస్తుంది. పాలి అసంతృప్త కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవడం వల్ల ఇది పెరుగుతుంది. సోయా, చేప, అవిసెగింజల నూనెల్లో ఉంటుంది.

చెడ్డ కొలెస్ట్రాల్: లో డెన్సిటీ లిపో ప్రొటీన్, వెరీ లో డెన్సిటీ లిపో ప్రొటీన్ దీనికి ఉదాహరణ. సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉండే ఆహారపదార్థాలు తీసుకోవడం వల్ల ఇది శరీరంలో పేరుకుపోతుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరి ధమనుల్లో చెడ్డ కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండెకు రక్తం అందదు, దాంతో గుండెపోటు వస్తుంది. జంతు సంబంధ కొవ్వు, పామోలిన్, వనస్పతి లాంటి వాటినిఆహారంలో తీసుకుంటే చెడ్డ కొలెస్ట్రాల్ పెరిగే ప్రమాదం ఉంది.



రచయిత: డాక్టర్ బి.నరేష్

మాదిరి ప్రశ్నలు



కరెంట్ అఫైర్స్

■ ఏ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సైనిక వ్యాయామం 'ఎక్సర్‌సైజ్ మైత్రి' 14వ ఎడిషన్‌ను 2025, సెప్టెంబరు 1 నుంచి 14 వరకు మేఘాలయలోని ఉమ్రోయ్‌లో నిర్వహించారు?
జ: భారత్ - థాయ్‌లాండ్

■ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'కపాస్ కిసాన్ యాప్' ఏ పంటకు సంబంధించింది? జ: పత్తి (కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పథకం కింద పత్తి సేకరణను క్రమబద్ధీకరించడానికి ఈ మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించారు.)

■ ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (1969లో ఆసియా పసిఫిక్ కొబ్బరి సంఘం (ఏపీసీసీ) ఏర్పాటుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీని ప్రధాన కార్యాలయం ఇండోనేసియాలోని జకార్తాలో ఉంది.) జ: సెప్టెంబరు 2

■ ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి 100 మరణాల్లో ఎన్ని ఆత్మహత్యగా ఉంటున్నాయి? జ: 1 (2021లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 7.27 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు.)

■ 2024లో ఎంతమంది పౌరులు భారత పౌరసత్వాన్ని వదులుకున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఇటీవల లోక్‌సభలో తెలిపారు? జ: 2,06,378

మరింత సమాచారం

టీమ్‌లో ఇమిడిపోవాలంటే..!

జాబ్ స్కిల్స్



నేటి యువత ఎక్కువగా కార్పొరేట్ ఉద్యోగాలనే కోరుకుంటోంది. ఆ రంగంలో విజయవంతమైన ఉద్యోగిగా కొనసాగడానికి కావాల్సిన ప్రధాన లక్షణం టీమ్ వర్క్‌లో ఇమిడిపోవడమే. కెరియర్ వృద్ధితో పాటు ఉద్యోగం ఇచ్చిన సంస్థ లక్ష్యాలను సాధించడంలో భాగస్వామిగా మారాలంటే ఆ టీమ్ స్పిరిట్ గురించి తెలుసుకోవాలి. దానిపై ప్రత్యేకంగా కాలేజీల్లో పాఠాలు చెప్పరు. అభ్యర్థులే స్వయంగా నేర్చుకోవాలి. అదే సమయంలో టీమ్ సభ్యులతో వృత్తికీ, స్నేహానికీ మధ్య హద్దులు నిర్ణయించుకోవడం కూడా ఎంతో ముఖ్యం. అలాంటి విలువైన లక్షణాలను ఎలా అలవరచుకోవాలో తెలుసుకోవాలంటే **క్యూఆర్ కోడ్** స్కాన్ చేయండి.

దరఖాస్తు చేశారా?



- జిప్‌మర్‌లో సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు (118)
  చివరి తేదీ: 03.11.2025
- ఎన్‌హెచ్‌ఐడీసీఎల్‌లో డిప్యూటీ మేనేజర్ ఖాళీలు
  చివరి తేదీ: 03.11.2025

అమెరికాలో టోర్నడో.. ఆస్ట్రేలియాలో విల్లీవిల్లీ!



భారతదేశం - శీతోష్ణస్థితి

భూగోళంపై ఉత్తర అర్ధ గోళంలో, మూడువైపుల్లో సముద్రాలతో ఉన్న భారతదేశ శీతోష్ణస్థితి రుతుపవన ఆధారితంగా, కాలానుగుణంగా మారుతూ ఉంటుంది. ఏటా నాలుగు ప్రధాన రుతువులు ఏర్పడుతుంటాయి. వాతావరణంలో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువ. ట్రోపో ఆవరణంలో ఉండే జెట్ ప్రవాహాలు, చుట్టూ సముద్రాల్లో ఏర్పడే చక్రవాతాలు, విశాల భూభాగంలోని వివిధ భౌగోళిక స్వరూపాలు తదితరాలన్నీ దేశ వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ఉష్ణమండల రుతుపవన వాతావరణంగా స్థిరపడిన ఈ శీతోష్ణస్థితి స్వరూపంపై పోటీ పరీక్షార్థులకు స్థూల పరిజ్ఞానం ఉండాలి. దేశంలో సంభవించే వివిధ రకాల వర్షపాతాలు, తుపాన్లు, వేడిగాలులకు సంబంధించిన వాతావరణ హెచ్చరికల సంకేతాలను, ప్రాంతాల వారీగా వాతావరణ పరిస్థితులను తెలుసుకోవాలి.

1. కింది వాటిలో కొరియాలిస్ ప్రభావానికి సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
   ఎ) సముద్ర ప్రవాహాలు దక్షిణార్ధ గోళంలో ఎడమ వైపు, ఉత్తరార్ధ గోళంలో కుడివైపు వంగి ప్రయాణిస్తాయి.
   బి) దక్షిణార్ధ గోళంలోని ఆగ్నేయ వ్యాపార పవనాలు భూమధ్య రేఖను దాటగానే కుడి వైపు కదిలి నైరుతి రుతుపవనాలుగా మన దేశంలోకి ప్రవేశిస్తాయి.
   సి) ఈశాన్య వ్యాపార పవనాలు కూడా భూమధ్య రేఖను దాటగానే వాయవ్య రుతుపవనాలుగా రూపాంతరం చెంది ఆస్ట్రేలియా భాగానికి చేరతాయి.
   డి) కొరియాలిస్ ప్రభావం భూభ్రమణం కారణంగా ఏర్పడుతుంది.
   1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   3) ఎ, బి, సి, డి సరైనవి.
   4) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.

2. కింది వాటిని జతపరచండి.

సంవహన వర్షపాతం	రాష్ట్రం
ఎ) అంధీలు	1) పశ్చిమ బెంగాల్
బి) నార్వెస్టర్	2) కర్ణాటక
సి) చెర్రీ బ్లోజమ్స్	3) ఉత్తర్‌ప్రదేశ్
డి) కాలబైశాఖీలు	4) అస్సాం

   1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-1, బి-4, సి-3, డి-2 4) ఎ-1, బి-2, సి-3, డి-4

3. కింది వాటిలో జెట్ స్ట్రీమ్స్‌కు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
   ఎ) సాధారణంగా జెట్ స్ట్రీమ్స్ ట్రోపోఆవరణం పైభాగంలో దాదాపుగా 12,000 మీటర్ల ఎత్తులో అత్యంత వేగంగా వీస్తాయి.
   బి) జెట్ స్ట్రీమ్స్ సాధారణంగా శీతాకాలంలో గంటకు 184 కి.మీ., వేసవి కాలంలో 110 కి.మీ. వేగంతో వీస్తాయి.
   సి) తూర్పు జెట్ స్ట్రీమ్స్ ప్రధానంగా నైరుతి రుతుపవనాలకు కారణమవుతున్నాయి.
   డి) పశ్చిమ జెట్ స్ట్రీమ్స్ ప్రధానంగా ఈశాన్య రుతుపవనాలకు కారణమవుతున్నాయి.
   1) ఎ, బి, సి, డి సరైనవి.
   2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

4. కింది వాటిలో ఉష్ణమండల చక్రవాతాలు, వాటి దేశాలతో జతపరచండి.

చక్రవాతాలు	దేశం
ఎ) విల్లీవిల్లీ	1) అమెరికా
బి) బాగియో	2) జపాన్
సి) టైఫూన్	3) ఆస్ట్రేలియా
డి) టోర్నడో	4) ఫిలిప్పీన్స్

   1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-4, బి-1, సి-2, డి-3 4) ఎ-4, బి-3, సి-2, డి-1

5. కింది వాటిలో బంగాళాఖాత శాఖకు సంబంధించి వాక్యాలను సరిచూడండి.



   ఎ) బంగాళాఖాత శాఖ మన దేశంలోని అండమాన్ నికోబార్ దీవులకు దాదాపుగా మే 20 నాటికి చేరుతుంది.
   బి) బంగాళాఖాత శాఖ మయన్మార్‌లోని అరకాన్ యోమా పర్వతాలను అడ్డుకుని వెనుదిరిగి మళ్లీ రెండు శాఖలుగా విడిపోయి భారత ఉపఖండం మీదుగా ప్రయాణిస్తుంది.
   సి) ఈ బంగాళాఖాత శాఖ బంగ్లాదేశ్ మీదుగా ప్రయాణించి ఈశాన్య భారతదేశంలోని మేఘాలయలో ఉన్న గారో, ఖాసి, జయంతియా కొండల్లోకి ప్రవేశించడంతో ఆ ప్రాంతాలు అధిక వార్షిక వర్షపాతం పొందుతాయి.
   డి) ఈ శాఖ ఉత్తర భారతదేశంలోని మైదానాల మీదుగా, హిమాలయ పర్వత పాదాల వెంబడి ప్రయాణిస్తుంది.
   1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   3) ఎ, బి, సి, డి సరైనవి.
   4) ఎ, సి, డి సరైనవి; బి సరికాదు.

6. కింది వాటిని జతపరచండి.

జాబితా - 1	జాబితా - 2
ఎ) వేసవికాలం	1) చక్రవాత వర్షపాతం
బి) శీతాకాలం	2) పర్వతీయ వర్షపాతం
సి) నైరుతి రుతుపవనకాలం	3) సంవహన వర్షపాతం
డి) ఈశాన్య రుతుపవనకాలం	4) మహవత్ వర్షపాతం

   1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-1, బి-4, సి-2, డి-3 4) ఎ-4, బి-3, సి-2, డి-1

7. కింది వాక్యాలను సరిచూడండి.
   ఎ) భూమి పరిభ్రమణ కాలంలో భూమి, సూర్యుడికి మధ్య అత్యధిక దూరం ఏర్పడే స్థితిని 'అపహేళి' అంటారు.
   బి) భూమి, సూర్యుడికి మధ్య తక్కువ దూరం ఏర్పడే స్థితిని 'పరిహేళి' అంటారు.
   సి) జూన్ 21 నాటికి సూర్యుడు కర్కటరేఖపై ఉంటూ ఉత్తరార్ధ గోళంలో పగటి సమయం ఎక్కువగా ఉంటుంది.
   డి) డిసెంబరు 22 నాటికి సూర్యుడు మకరరేఖపై ఉంటూ దక్షిణార్ధ గోళంలో పగటి సమయం ఎక్కువగా ఉంటుంది.
   1) ఎ, బి, సి, డి సరైనవి.
   2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

జనరల్ స్టడీస్ - జాగ్రఫీ

8. కింది వాటిని జతపరచండి.

సిద్ధాంతం	ప్రతిపాదించినవారు
ఎ) తాప సిద్ధాంతం	1) పి.కోటేశ్వరం
బి) చలన సిద్ధాంతం	2) షేర్‌హగ్
సి) వాయు సంబంధ సిద్ధాంతం	3) హెర్మన్ ఫ్లోన్
డి) టిబెట్ హీట్ ఇంజిన్ సిద్ధాంతం	4) ఎడ్మండ్ హేలీ

   1) ఎ-4, బి-3, సి-2, డి-1 2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-1, బి-4, సి-3, డి-2 3) ఎ-2, బి-1, సి-4, డి-3

9. కింది వాటిలో అరేబియా శాఖకు సంబంధించి వాక్యాలను సరిచూడండి.
   ఎ) అరేబియా శాఖ ప్రధానంగా పశ్చిమ కనుమల ద్వారా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తుంది.
   బి) ఈ రుతుపవనాల వీచే దిశకు సమాంతరంగా ఆరావళి పర్వతాలు ఉండటం వల్ల వాయవ్య రాజస్థాన్‌లో వర్షపాతం సంభవించదు.
   సి) మన దేశంలో అధిక వర్షపాతం దాదాపుగా 70% ఈ అరేబియా శాఖ వల్ల సంభవిస్తుంది.
   డి) అరేబియా శాఖ వల్ల పశ్చిమభాగాన 250 సెం.మీ.ల కంటే అధిక వర్షపాతం సంభవిస్తుంది.



   1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   2) ఎ, బి, సి, డి సరైనవి.
   3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

10. కింది వాటిని జతపరచండి.

చక్రవాతం రకం	పవన వేగం (సరాసరి) కి.మీ./గం.
ఎ) తుపాను	1) 221 కి.మీ./గం. కంటే ఎక్కువ
బి) తీవ్ర తుపాను	2) 119 కి.మీ./గం.నుంచి 221 కి.మీ./గం.
సి) అత్యంత తీవ్ర తుపాను	3) 89 కి.మీ./గం. నుంచి 118 కి.మీ./గం.
డి) సూపర్ సైక్లోన్	4) 62 కి.మీ./గం. నుంచి 88 కి.మీ./గం.

   1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-3, బి-1, సి-2, డి-4 4) ఎ-4, బి-3, సి-2, డి-1

11. అంతర అయనరేఖ అభిసరణ ప్రాంతానికి సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
   ఎ) అంతర అయనరేఖ అభిసరణ ప్రాంతం ప్రధానంగా సూర్యుడి కదలిక మీద ఆధారపడి ఉంటుంది.
   బి) అంతర అయనరేఖ అభిసరణ ప్రాంతం ప్రధానంగా జూన్ నాటికి కర్కటరేఖ మీద కేంద్రీకృతమై ఉంటుంది.
   సి) ఇది ప్రధానంగా డిసెంబరు నాటికి దక్షిణార్ధ గోళంలోని మకరరేఖపై కేంద్రీకృతమై ఉంటుంది.
   డి) అంతర అయనరేఖ అభిసరణ ప్రాంతం ఉష్ణ మండలంలో నిత్యం మార్పులకు లోనవుతుంది.
   1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   2) ఎ, బి, సి, డి సరైనవి.
   3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

12. కింది వాటిని జతపరచండి.

ఆరంభ జల్లులు	అనుకూలించే పంటలు
ఎ) అంధీలు	1) కాఫీ
బి) కాలాబైశాఖీ	2) తేయాకు
సి) నార్వెస్టర్స్	3) వరి, జనుము
డి) చెర్రీ బ్లోజమ్స్	4) చెరకు

   1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-4, సి-2, డి-3
   3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-3, బి-4, సి-2, డి-1

13. కింది వాక్యాలను సరిచూడండి.
   ఎ) హెన్రీ పెడింగ్టన్ ఉష్ణమండల చక్రవాతాలకు 'సైక్లోన్' అనే పేరు పెట్టారు.
   బి) చిల్లాయ్-కలాన్ అంటే కశ్మీర్ ప్రాంతంలో శీతాకాలంలో సంభవించే తీవ్రమైన చలి అని అర్థం.
   సి) చల్లాయ - బచ్చా అంటే కశ్మీర్ ప్రాంతంలో సంభవించే స్వల్పచలి అని అర్థం.
   డి) దక్షిణ డోలనం అంటే హిందూ, పసిఫిక్ మహాసముద్రాల మధ్య అధిక అల్పపీడనం మధ్య జరిగే ఒక ప్రక్రియ.



హెన్రీ పెడింగ్టన్

   1) ఎ, బి, సి, డి సరైనవి.
   2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   3) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.
   4) ఎ, సి సరైనవి; బి, డి సరికావు

14. వాతావరణ హెచ్చరికలకు సంబంధించిన వాక్యాలను జతపరచండి.

ఎ) రెడ్	1) ఎలాంటి సూచనలు జారీ చేయరు.
బి) ఆరెంజ్	2) రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం.
సి) ఎల్లో	3) వాతావరణం ప్రమాదంగా ఉన్నప్పుడు.
డి) గ్రీన్	4) అత్యంత తీవ్ర పరిస్థితులు ఏర్పడినప్పుడు.

   1) ఎ-3, బి-4, సి-2, డి-1 2) ఎ-4, బి-3, సి-2, డి-1
   3) ఎ-1, బి-2, సి-4, డి-3 4) ఎ-1, బి-2, సి-3, డి-4

15. కింది వాక్యాలను సరిచూడండి.
   ఎ) ప్రపంచ వాతావరణ సంస్థను 1950లో జెనీవా ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేశారు.
   బి) భారత వాతావరణ శాఖను 1875 లో ఏర్పాటు చేశారు.
   సి) అమెరికాకు చెందిన థార్న్ వైట్ మొదటిసారి శీతోష్ణస్థితి ప్రాంతాలను 1931లో వర్గీకరించారు.
   డి) భారతదేశంలో లానినో ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తాయి.
   1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
   2) ఎ, బి, సి, డి సరైనవి.
   3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
   4) ఎ, డి సరైనవి; బి, సి సరికావు.



రచయిత: బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-3; 2-2; 3-1; 4-2; 5-3; 6-2; 7-1; 8-1; 9-2; 10-4; 11-2; 12-3; 13-1; 14-2; 15-2.

ఆరెస్సెస్‌పై నిషేధం విధించలేరు

- గతానుభవాల నుంచి పాఠం నేర్చుకోండి: హొసబలే

జబల్‌పుర్: ఎవరో ఒకరి చపలచిత్త ఆలోచనతో ఆరెస్సెస్‌పై నిషేధం విధించలేరని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే పేర్కొన్నారు. జబల్‌పుర్‌లో మూడురోజుల పాటు నిర్వహించిన ఆరెస్సెస్ అఖిలభారత కార్య నిర్వాహక సమావేశం ముగింపు సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరెస్సెస్‌ను నిషేధించాలన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా హొసబలే ఈ సమాధానమిచ్చారు. 'ఆరెస్సెస్‌ను నిషేధించాలని గతంలో మూడు సార్లు యత్నించారు. అప్పుడు సమాజం, న్యాయస్థానం ఏమన్నాయి? అవరోధాలను అధిగమిస్తూ ఆరెస్సెస్ వృద్ధి చెందుతూనే ఉంది. నిషేధం విధించాలంటే అందుకు సరైన కారణం ఉండాలి' అని దత్తాత్రేయ హొసబలే తెలిపారు. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు.



దేశానికి శత్రువులెవరో గుర్తించండి: భాజపా

రాహుల్ గాంధీ అడుగు జాడల్లో నడవడం విరమించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు భాజపా సూచించింది. దేశానికి నిజమైన శత్రువులు ఎవరో గుర్తించాలంటూ హితవు పలికింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను దేశం నిర్వహించుకుంటున్న వేళ ఆరెస్సెస్‌ను అగౌరవపరచాలని ఖర్గే ప్రయత్నించారని భాజపా జాతీయ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా ఆరోపించారు. దేశప్రయోజనాల కోసం శ్రమిస్తున్న సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూడరాదన్నారు.

ఆ మూడు మృతదేహాలు బందీలవి కావు: ఇజ్రాయెల్

డెయిర్-అల్-బలా: రెడ్‌క్రాస్ ద్వారా హమాస్ పంపిన మూడు మృతదేహాలు బందీలవి కావని ఇజ్రాయెల్ శనివారం ప్రకటించింది. వాటిని గాజాకు తిరిగి పంపింది. దీంతో పంపాల్సిన 28 బందీల భౌతికకాయాల్లో ఇప్పటివరకు 17 మందివి మాత్రమే హమాస్ అప్పగించింది. ఇంకా 11 మృతదేహాలను అప్పగించాల్సి ఉంది.


ఉపాధి కల్పనకు కృషి

- సీపీఎం మ్యానిఫెస్టో విడుదల

పట్నా: ఇండియా కూటమి బాటలోనే బిహారీలకు ఉపాధికి కృషి చేస్తామని సీపీఎం హామీ ఇచ్చింది. గుజరాత్ వంటి రాష్ట్రాలకు ప్రజలు వలసపోతున్నారని, అక్కడ వారికి కనీస వేతనం అందడం లేదని పేర్కొంది. శనివారం పట్నాలో ఆ పార్టీ మ్యానిఫెస్టోను సీనియర్ నాయకురాలు బృందా కారాట్ విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి నేతలపై ఎన్డీయే దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడంతో ఇలా ప్రచారానికి దిగిందని అభిప్రాయపడ్డారు.

అభివృద్ధికి, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ

- బిహార్ భవిష్యత్తుకు ఓటేయండి
- అమిత్ షా పిలుపు



పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఈ రెండు కూటముల్లో ప్రజలు దేనిని ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలని సూచించారు. ఆర్జేడీ వస్తే మళ్లీ జంగిల్‌రాజ్ తప్పదని హెచ్చరించారు. శనివారం ఆయన గోపాల్‌గంజ్, సమస్తీపుర్, హాజీపుర్ సభల్లో వర్చువల్‌గా ప్రసంగించారు. '2002 నుంచి గోపాల్‌గంజ్ ప్రజలు.. ఆర్జేడీకి ఓటేయలేదు. రబ్రీదేవి సీఎంగా ఉన్నప్పుడు ఆమె సోదరుడు సాధు యాదవ్.. అరాచకాలను మీరు చూశారు. కొన్ని గ్రామాల్లో నక్సలైట్లకు, సంపన్నుల మిలీషియా సభ్యులకు మధ్య రక్తపాతాన్ని చూశారు. మా మ్యానిఫెస్టోలో రైతులకు, మహిళలకు ఏం చేస్తామో చెప్పాం. ఓటర్ అధికార్ యాత్ర ద్వారా చొరబాటుదార్లకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మద్దతు పలికారు. ప్రతిసారీ బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరును కాంగ్రెస్ పార్టీ వాడుకుంటోంది. కానీ ఆయనకు భారత రత్న ఇవ్వడాన్ని అడ్డుకుంది' అని అమిత్ షా పేర్కొన్నారు.

✦ బిహార్‌లో జంగిల్‌రాజ్‌ను మళ్లీ తేవాలని ఆర్జేడీ భావిస్తోందని, అందుకు నిదర్శనంగానే శివాన్‌లో గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేత అయిన షాబుద్దీన్ కుమారుడికి టికెట్ ఇచ్చిందని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. ప్రతికూల వాతావరణం కారణంగా శివాన్‌కు వెళ్లలేకపోయిన ఆయన వర్చువల్‌గా సభను ఉద్దేశించి ప్రసంగించారు. 'ఆర్జేడీ హయాంలో జంగిల్‌రాజ్ రాజ్యమేలింది. రాష్ట్రం అరాచకత్వం ప్రబలింది. శాంతి భద్రతలు కుప్పకూలాయి. కిడ్నాప్‌లు ఒక పరిశ్రమగా వర్ధిల్లాయి' అని నడ్డా ధ్వజమెత్తారు. శివాన్‌లోని రఘునాథ్‌పుర్‌లో షాబుద్దీన్ తనయుడు ఒసామా షాబుద్దీన్ పోటీ చేస్తున్నారు. రంగ్‌దారీ (బలవంతపు వసూళ్లు), జంగిల్‌రాజ్ (అరాచకత్వం), దాదాగిరి (బెదిరింపులు) ఆర్జేడీ విధానాలని నడ్డా విమర్శించారు. ఆర్జేడీకి ఓటేయవద్దని, ఆ పార్టీ నేతలు లాలు, రబ్రీదేవి, తేజస్వీ, మీసాభారతి బెయిలుపై బయట ఉన్నారని పేర్కొన్నారు.

నాకు వయసు లేదేమో.. పరిణతి ఉంది

- తేజస్వీ యాదవ్ వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలన్నీ దూకుడు పెంచాయి. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ హామీని అమలు చేయడంలో సాధ్యాసాధ్యాలపై మీడియా ఆయనను ప్రశ్నించగా.. అందుకు ఆయన బదులిస్తూ.. తనకు వయసు లేకపోవచ్చుగానీ.. పరిణతి ఉందని పేర్కొన్నారు. దాని ఆధారంగానే హామీ ఇచ్చానని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక న్యాయం, సమ్మిళిత వృద్ధితో బిహార్‌ను భారత్‌లోనే నంబర్‌వన్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.



బిహార్ ఎన్నికల బరిలో పేద అభ్యర్థులు

ఈటీవీ భారత్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన నేతల్లో అత్యధికులు కోటీశ్వరులే. అయితే కొందరు సామాన్యులూ పోటీపడుతున్నారు. కేవలం రూ.1,000, రూ.2,000, రూ.5,000 బ్యాంకు బ్యాలెన్స్ కలిగిన పలువురు అభ్యర్థులు రంగంలో నిలిచారు.

ముజాహిద్ ఆలం: రూ.1,000

బిహార్‌లోని దర్భంగా అర్బన్ అసెంబ్లీ స్థానం నుంచి మహ్మద్ ముజాహిద్ ఆలం పోటీ చేస్తున్నారు. ఆయన ఎస్‌యూసీఐ (కమ్యూనిస్ట్) పార్టీ తరఫున ఎన్నికల బరిలోకి దిగారు. బిహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అత్యంత పేద అభ్యర్థి ఆయనే. ముజాహిద్ ఆలం చరాస్తుల విలువ వెయ్యి రూపాయలే అని ఎన్నికల అఫిడవిట్‌లో ఉంది. గణిత శాస్త్ర గ్రాడ్యుయేట్ అయిన ముజాహిద్ ఆలం, ప్రస్తుతం ఓ ప్రైవేటు స్కూలులో టీచర్‌గా పని చేస్తున్నారు.

శత్రుఘ్న వర్మ: రూ.1,000

పట్నాలోని బార్ అసెంబ్లీ స్థానం నుంచి పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున శత్రుఘ్న వర్మ పోటీ చేస్తున్నారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ వెయ్యి రూపాయలే.

శివకుమార్ యాదవ్: రూ.2,023

ముజఫర్‌పూర్ జిల్లాలోని మీనాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి శివ కుమార్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఆయన ఆస్తుల విలువ రూ. 2,023.

కయాముద్దీన్ అన్సారీ: రూ.25వేలు

అరా అసెంబ్లీ స్థానం నుంచి విపక్ష మహా గఠ్‌బంధన్ కూటమిలోని సీపీఐ-ఎంఎల్ పార్టీ తరఫున కయాముద్దీన్ అన్సారీ పోటీ చేస్తున్నారు. ఆయన వద్ద రూ.20 వేల నగదు, రూ.5వేల బ్యాంకు బ్యాలెన్సున్నాయి.


ఇప్పుడు బిహారీగా ఉండటం గర్వకారణం

- ఎన్డీయేకే ఓటేయండి
- నీతీశ్ పిలుపు

పట్నా: ఇప్పుడు బిహారీగా ఉండటం గర్వకారణమని, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎన్డీయేను గెలిపించాలని జేడీయూ అధినేత, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన వీడియో సందేశాన్ని పార్టీ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. తాను కుటుంబం కోసం ఏమీ చేసుకోలేదని, రాష్ట్రాభివృద్ధే తనకు ప్రాధాన్యాంశంగా ఉండేదని నీతీశ్ తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గణనీయంగా మెరుగుపడ్డాయని వెల్లడించారు. '2005 కంటే ముందు బిహార్ పరిస్థితి ప్రజలకు తెలుసు. శాంతి భద్రతలను అదుపులోకి తెచ్చి చట్టాన్ని పాటించేలా చేశాం. అందుకే ఇప్పుడు ప్రతి ఒక్కరూ బిహారీగా చెప్పుకోవడాన్ని గర్వకారణంగా భావిస్తున్నారు' అని పేర్కొన్నారు.

కె.జి.శంకర్ పిళ్లైకు ఎళుత్తచ్చన్ పురస్కారం

తిరువనంతపురం: కేరళ అత్యున్నత సాహిత్య పురస్కారం ఎళుత్తచ్చన్‌కు ప్రముఖ కవి కె.జి. శంకర్ పిళ్లై ఎంపికయ్యారు. మలయాళ భాష, సాహిత్యానికి చేసిన కృషికి గుర్తింపుగా ఆయన్ను శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. మలయాళం కవిత్వంపై పిళ్లై చూపిన అద్భుతమైన ప్రభావాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి సాజీ చేరియన్ కొనియాడారు. ఐదు దశాబ్దాలుగా ఆయన కవితా రచనలు ప్రతి మలయాళీకి గర్వకారణంగా నిలిచాయన్నారు.



ఇది అధికార మార్పు ఎన్నిక

- ఈసారి బిహార్ ప్రజలు మోసపోవడం లేదు
- 'ఈటీవీ భారత్'తో హిమాచల్ సీఎం

ఈటీవీ భారత్: బిహార్‌లో ఎన్డీఏ 20ఏళ్ల పాలనకు ప్రజలు ముగింపు పలకనున్నారని, మహాగఠ్‌బంధన్ ప్రభుత్వం తప్పక ఏర్పడుతుందని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు పేర్కొన్నారు. ఇది కేవలం ఎన్నిక కాదని, అధికార మార్పు ఎన్నికని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రచారం చేసేందుకు వచ్చిన ఆయన 'ఈటీవీ భారత్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. మహాగఠ్‌బంధన్‌లో సీట్ల పంపకం ఆలస్యమైందన్న విమర్శలపై ఆయన స్పందిస్తూ.. 'ఎలాంటి ఆలస్యం జరగలేదు. ఏ అభ్యర్థి ఏ ప్రాంతం నుంచి పోటీ చేయాలో ముందుగానే స్పష్టత ఉంది. కొన్ని స్థానాల్లో రెండు పార్టీలూ తమ తమ అభ్యర్థులను నిలపాలనుకున్నాయి. 80 శాతం సీట్లపై ఒప్పందం కుదిరిపోయింది. మిగిలిన 20 శాతం సీట్లపై చర్చలు జరిగాయి' అని వివరించారు. మహాగఠ్‌బంధన్ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కేవలం తేజస్వీ యాదవ్ ఫొటో మాత్రమే ఉండటంపై ప్రశ్నించగా.. సీఎం సుఖు స్పందించారు. 'బిహార్‌లో మహాగఠ్‌బంధన్ నేతృత్వం తేజస్వీ యాదవ్‌దే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కేంద్ర నాయకుల ముఖచిత్రాలతో కాకుండా స్థానిక నేతృత్వంలోనే జరుగుతాయి. బిహార్‌లో ఆ నేతృత్వం ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌దే. కాంగ్రెస్ సహాయక పాత్రలో ఉంది. రాహుల్ గాంధీ హిమాచల్‌లో చెప్పిన విధానాలను మేం అమలు చేశాం. అదే దిశగా బిహార్‌లోనూ మార్పు వస్తుంది' అని పేర్కొన్నారు.

నాణేలు, మేకులు, నట్లు, బోల్టులు..

రోగి కడుపులో 400 వస్తువులు

- బయటకు తీసిన వైద్యుడికి గుర్తింపు

మతిస్థిమితం లేని రాజ్‌పాల్‌సింగ్ అనే ఓ వ్యక్తి ప్రతిరోజూ మేకులు, నాణేలు, ప్లాస్టిక్ ముక్కలు వంటివి ఏవి కనిపించినా మింగేసేవాడు. అలాఒకటీ అరా కాదు. కొన్ని వందలు భోంచేసేశాడు. తర్వాత తీవ్ర కడుపునొప్పి వచ్చేది. పంజాబ్‌లోని బఠిండాలో ఉదరకోశ వ్యాధుల నిపుణుడైన డాక్టర్ గగన్‌దీప్ గోయల్‌ను సంప్రదించాడు.



గగన్‌దీప్ గోయల్

స్కానింగ్‌లో కనిపించిన దృశ్యాలు ఆయన్ని విస్మయానికి గురిచేశాయి. ఎండోస్కోపీ విధానంలో మొత్తం 400 రకాల వస్తువుల్ని ఆ వైద్యుడు బయటకు తీశారు. దీనికోసం అయస్కాంతాన్ని వాడారు. దొరికిన వాటిలో 138 నాణేలు, 173 మేకులు, 107 తూటా ముక్కలు, ఐదు నట్లు-బోల్టులు తదితరాలు ఉన్నాయి. రోజుకు నాలుగు గంటలు చొప్పున వరసగా నాలుగు రోజులుపాటు శ్రమిస్తే ఇవన్నీ బయటకు వచ్చాయని డాక్టర్ గోయల్ 'ఈటీవీ భారత్'కు తెలిపారు. జపాన్‌లో ఓ వ్యక్తి ఉదరం నుంచి 350 వస్తువుల్ని శస్త్ర చికిత్స ద్వారా బయటకు తీయడమే ఇంతవరకు ఓ రికార్డుగా ఉండేది. డాక్టర్ గోయల్ దానిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. పైగా ఎలాంటి కోత లేకుండా, ప్రాణాపాయ పరిస్థితి తలెత్తకుండా పనిపూర్తిచేశారు. 2015లో ఇది పూర్తయినా ఆరు నెలల క్రితం చేసిన దరఖాస్తు ఆధారంగా అనేక తనిఖీలు, ధ్రువీకరణల తర్వాత ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆయన పేరు చోటుచేసుకుంది. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు కూడా ఆయన పేరు ఎంపికైంది.



రోగి కడుపు నుంచి తీసిన నాణేలు

స్కూటర్‌లో విషసర్పంతో

ఐదు కి.మీ. ప్రయాణం

విషపూరితమైన సర్పం తన స్కూటర్లో ఉన్నా ఆ విషయం తెలియక ఓ మహిళ అలాగే ఐదు కిలోమీటర్లు ప్రయాణించారు. కేరళలోని కాసరగోడ్‌కు చెందిన షారపునిసా ఓ కళాశాల అధ్యాపకురాలు. రోజూమాదిరిగానే ఇంటి నుంచి బయల్దేరి శిరస్త్రాణం, షూ ధరించి కాలేజీకి స్కూటర్‌పై వెళ్తున్నారు. నాలుగు కి.మీ. వెళ్లాక బ్రేకు పెడల్ వద్ద ఏదో కదులుతున్నట్లు గుర్తించారు. పరికించి చూస్తే అక్కడొక పాము. ఏమాత్రం తడబడినా అది కాటేస్తుందని, ట్రాఫిక్‌లో ప్రమాదానికి దారితీస్తుందని ఆమె గ్రహించారు. భయాన్ని గుండెలోనే దిగమింగుకుని, ధైర్యం తెచ్చుకుని నెమ్మదిగా కాలేజీకి చేరుకున్నారు. ఆ తర్వాత మెకానిక్‌ను పిలిపించి, కొన్ని భాగాలు విడదీయించి, పామును జాగ్రత్తగా బయటకు తీయించారు. ఆ తర్వాతే తన కుటుంబానికి విషయం చెప్పారు. అదృష్టం కొద్దీ తాను బతికి బయటపడ్డానని ఆమె చెబుతున్నారు. హెల్మెట్లు, బూట్లనే కాకుండా వాహనాలనూ పరికించి చూడాలని సూచిస్తున్నారు.



స్కూటర్లో పాము

దుకాణం కాదు..

సజీవ మ్యూజియం

రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో ఓ దుకాణం ఇట్టే కట్టిపడేస్తుంది. దానిపేరు జైపుర్ గన్ హౌస్. అక్కడ రకరకాల తుపాకులు కనిపిస్తాయి. మొగల్ చక్రవర్తి బాబర్ హయాం నుంచి అనుబంధం ఉన్న ఈ దుకాణ యజమాని పేరు మొహమ్మద్ నయీం. ఆయన పూర్వీకులంతా అఫ్గాన్ నుంచి 16వ శతాబ్దంలోనే బాబర్‌తో కలిసి భారత్‌కు వచ్చారు. బాబర్ రాకముందు భారతీయుల యుద్ధతంత్రమంతా కత్తులు, బాణాలు, బల్లేలతో సాగేవి. ఆ తర్వాత ఫిరంగులు, గన్‌పౌడర్ వంటివి వచ్చి రణతంత్ర స్వభావాన్నే మార్చేశాయి. జైపుర్ పాలకునిగా ఉన్న మొగల్ జనరల్.. మహారాజా మాన్‌సింగ్ నిపుణులైనవారిని రప్పించి, సొంతంగా ఆయుధాలు తయారు చేయించడం ప్రారంభించారు. వాటిని కోటలపైనుంచి ప్రయోగించి శత్రువుల్ని హడలెత్తించేవారు. కొన్ని తుపాకుల్ని బ్రిటిష్‌వారు మెచ్చుకుని తమ సైన్యంలో ప్రవేశపెట్టారు. ఇప్పటికీ ఈ దుకాణంలో ఆయుధాల అమ్మకం, మరమ్మతులు నిర్వహిస్తుంటారు.



పాత తుపాకులకు మరమ్మతులు చేస్తూ..

మన్నికకు మారుపేరు నాగ్రా బూట్లు

ఉత్తర్‌ప్రదేశ్ హమీర్‌పుర్ జిల్లా సుమేర్‌పుర్‌లో చేతితో తయారుచేసే బూట్లు ఎంతో ఆదరణ పొందుతున్నాయి. మన్నికలో, నాణ్యతలో వీటికి మంచి పేరుంది. కేంద్రం చేపట్టిన 'ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) పథకంతో ఈ బూట్లకు మరింత గుర్తింపు వచ్చింది. ఆ ఊళ్లో అడుగుపెడితే చాలు. వివిధ పరికరాలతో తోలును తమకు కావాల్సిన ఆకారంలోకి మారుస్తున్న చర్మకారులు కనిపిస్తారు. నాగ్రా బూట్లు అంటే బుందేల్‌ఖండ్ రాజసానికి చిహ్నమని, స్వాతంత్ర్యానికి పూర్వం రాజులు, ప్రముఖులు, సైనికుల కోసం వీటిని తయారుచేయడం మొదలుపెట్టి ఇప్పటికీ కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతారు. మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ మొదలుకొని ఎంతోమంది వీటిపై ఇష్టం పెంచుకున్నవారే. ఒక్కో జత తయారీకి ఆరేడు గంటలు పడుతుంది. రూ.500 ఖర్చయితే రెట్టింపు ఆదాయం వస్తుంది.



స్వేచ్ఛాయుత వాణిజ్యం ప్రస్తావన లేకుండానే ఎపెక్ తీర్మానం

- ట్రంప్ ఆగ్రహానికి గురికాకుండా జాగ్రత్త

గ్యాంగ్జు: దక్షిణ కొరియా నగరం గ్యాంగ్జులో రెండు రోజుల పాటు కొనసాగిన '21 ఆసియా-పసిఫిక్ రిమ్ నేషన్స్' నేతల వార్షిక సదస్సు శనివారం ముగిసింది. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించటానికి ప్రాంతీయ ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలని సదస్సులో తీర్మానించారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపెక్) సదస్సు ముగిసిన రెండు రోజుల తర్వాత గ్యాంగ్జు నగరంలో ఎపెక్ నేతలు సంయుక్త ప్రకటన రూపంలో ఈ తీర్మానాన్ని విడుదల చేశారు. గ్యాంగ్జు నగరానికి సమీప బుసాన్‌లో గురువారం భేటీ అయిన అమెరికా, చైనా అధ్యక్షుల మధ్య సుంకాలపై సయోధ్య కుదిరిన నేపథ్యంలో ఎపెక్ సదస్సు జరిగింది. అయితే, స్వేచ్ఛాయుత వ్యాపారం, బహుళత్వవాదం అనే మౌలిక అంశాలను ప్రస్తావించకుండా ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవాలని మాత్రమే తీర్మానించడం గమనార్హం. స్వేచ్ఛాయుత వ్యాపారం, బహుళత్వవాదాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎపెక్ నేతలు ఈ జాగ్రత్త తీసుకున్నట్లు తెలుస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ), జనాభా పరంగా వస్తోన్న మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో సహకరించుకోవాలని కూడా సదస్సు తీర్మానించింది.

✦ వచ్చే ఏడాది ఎపెక్ సదస్సు చైనాలోని షెన్‌జెన్‌లో జరగనుంది. 2026 నవంబరులో ఆసియా-పసిఫిక్ రిమ్ నేషన్స్ సదస్సుకు తమ దేశం ఆతిథ్యం ఇస్తుందని ముగింపు సభలో ప్రసంగిస్తూ చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ వెల్లడించారు.



దిల్లీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఎర్రకోట వద్ద నిర్వహించిన 'మేరీ దిల్లీ మేరా దేశ్-ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమంలో కళాకారుల ప్రదర్శన



ఛత్తీస్‌గఢ్ 25వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా సంప్రదాయ వేషధారణలో ప్రధాని మోదీ.. చిత్రంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి

గంగానది స్నానం తర్వాతే జీవితంలో మార్పు

- ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ వెల్లడి

వారణాసి: గంగా నదిలో స్నానంచేసి, శాకాహారాన్ని స్వీకరించిన తర్వాతే తనలో గణనీయమైన మార్పులు వచ్చాయని ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహకారంతో శ్రీ కాశీ నట్టుక్కోట్టై నగర సత్రం మేనేజింగ్ సొసైటీ నిర్మించిన నూతన సత్రం(వసతి సౌకర్యం)ను ఆయన ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "ధర్మం ఎదుర్కొనే సంక్షోభం తాత్కాలికమే కానీ శాశ్వతం కాదు. ఈ భవనం దానికి సాక్ష్యంగా నిలుస్తుంది. 25 సంవత్సరాల క్రితం ఉన్న కాశీకి, ప్రస్తుతానికి చాలా తేడా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం ఆదిత్యనాథ్ వల్లే ఈ మార్పు సాధ్యమైంది. నాగరథర్ సమాజం సామాజిక సేవకు నిబద్ధత ఉంది. కొత్త భవనం ఆ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఇది భవనం మాత్రమే కాదు. ఉత్తర-దక్షిణ భారతదేశం మధ్య సాంస్కృతిక బంధంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. తమిళనాడు నుంచి కాశీకి ప్రయాణించే భక్తులకు సహాయం చేసేందుకు 1863లో స్థాపించిన నాగరథన్ సమాజం స్ఫూర్తి నేటికీ కొనసాగుతోంది" అని రాధాకృష్ణన్ కొనియాడారు.

పాఠశాలల పనితీరుపై రిపోర్టు కార్డులు..

- విడుదల చేసిన సీబీఎస్ఈ

దిల్లీ: పాఠశాలల పనితీరుపై తొలిసారిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) రిపోర్టు కార్డులను విడుదల చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10, 12వ తరగతి బోర్డు పరీక్షల్లో పాఠశాలల పనితీరును ప్రాతిపదికగా తీసుకుని రిపోర్టు కార్డును రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు. "రాష్ట్రస్థాయి బోర్డు పరీక్షల్లో అన్ని పాఠశాలలు సాధించిన ఫలితాలను సగటుగా చేసి.. ఏయే సబ్జెక్టుల్లో పాఠశాలలు మంచి ఫలితాలను సాధించాయి, ఎందులో మెరుగవ్వాల్సి ఉందన్న విషయాలను రిపోర్టుల్లో తెలియజేశాం. ఇందులో బాలికలు, బాలుర విద్యా పనితీరును సైతం అంచనా వేశాం. అభ్యసన ఫలితాల్లో లింగ సమానత్వాన్ని నిర్ధారించే దిశగా పాఠశాలలు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది" అని సీబీఎస్ఈ కార్యదర్శి హిమాన్షు గుప్తా తెలిపారు. కేవలం విద్య పరంగానే కాకుండా క్రీడల్లో పాఠశాలలు సాధించిన విజయాలను రిపోర్టు కార్డుల్లో ప్రస్తావించినట్లు చెప్పారు. పాఠశాలల నిరంతర అభివృద్ధిని పెంపొందించడం, విద్యార్థుల ఫలితాలను మెరుగుపరచడమే ఈ చర్యల లక్ష్యమని వివరించారు.

కేరళలో దుర్భర పేదరికం నిర్మూలన

- అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో సీఎం విజయన్

తిరువనంతపురం: దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ అవతరించిందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. కేరళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. "పలు సంక్షేమ కార్యక్రమాలతో దుర్భర పేదరికాన్ని కేరళ అధిగమించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62 లక్షల కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేశాం. 4.70 లక్షల కుటుంబాలకు ఇళ్లు నిర్మించాం. 6000 ప్రజా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశాం. 43 లక్షల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా, 4లక్షల కుటుంబాలకు భూమిని అందించడం ద్వారా రాష్ట్రంలో కడు పేదరికాన్ని జయించాం" అని సీఎం తెలిపారు. కాగా, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు సీఎం ప్రకటనను తప్పుబట్టాయి. తప్పుడు నివేదికలతో ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

వారిద్దరిది నిజమైన ప్రేమే

- పోక్సో కేసులో సుప్రీం కీలక వ్యాఖ్య



దిల్లీ: బాలికతో లైంగిక సంబంధం పెట్టుకొని, తర్వాత ఆమెను వివాహం చేసుకున్న అరుదైన కేసులో వ్యక్తిపై పోక్సో చట్టం కింద చర్యలు నిలిపివేసేందుకు అధికరణం 142 కింద తన సర్వాధికారాలు ఉపయోగించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఈ కేసులో లైంగిక దోపిడీ, లైంగిక వేధింపులనే నేర స్వభావం లేదని, వారిద్దరిది నిజమైన ప్రేమేనని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌ల ధర్మాసనం వ్యాఖ్యానించింది. తన భర్త, ఏడాది కుమారుడితో బాధిత బాలిక సంతోషంగా ఉందని గమనించిన అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. "న్యాయం, నష్ట నివారణ, పునరావాస ప్రయోజనాలను న్యాయస్థానం సమతుల్యం చేయాలి. నిందితుడికి, అతడి భార్యకు రాజీ కుదిరినందున ఈ కేసు విచారణను కొనసాగించలేం. తమపై సానుభూతిని కనబరచాలంటూ నిందితుడి భార్య చేసిన అభ్యర్థనను విస్మరిస్తే ఈ కేసులో న్యాయం జరగదు. పైగా బాధితురాలి భర్తను దోషిగా తేల్చి జైలుకు పంపితే బాలిక, వారి కుమారుడు సమాజంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని.. బాధితురాలిని, తన బిడ్డను విడిచిపెట్టకూడదనే షరతుతో అప్పీలుదారుడిని నిర్దోషిగా ప్రకటిస్తున్నాం" అని ధర్మాసనం పేర్కొంది.

ఐరాసలో పాక్‌ను ఎండగట్టిన భారత్


ఇంటర్నెట్‌డెస్క్: అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివేస్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను వెంటనే ఆపాలని భారత్ డిమాండు చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మన దేశ దౌత్యవేత్త భవికా మంగళానందన్ మాట్లాడుతూ.. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. "ఆ ప్రాంతం(పీవోకే)లోని ప్రజలు ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ కోసం చేస్తున్న తిరుగుబాటును ఆ దేశ (పాకిస్థాన్) దళాలు అణచివేస్తున్నాయి. ఈ క్రమంలో అనేకమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. ఐరాసలో జరిగే చర్చల్లో భారత్‌పై నిందలు మోపేందుకు ఆ దేశ దౌత్యవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. పాక్ ద్వంద్వవైఖరి, కపటత్వంపై సమయం వెచ్చించడం, దృష్టి పెట్టాల్సిన అవసరం భారత్‌కు లేదన్నారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని పునరుద్ఘాటించారు.

డంకీ మార్గంలో అమెరికాకు పయనం..

హరియాణా యువకుడి హత్య

కైథల్: ఉద్యోగ అన్వేషణలో డంకీ మార్గం ద్వారా అమెరికాకు బయలుదేరిన హరియాణా యువకుడిని మానవ అక్రమ రవాణాదారులు బందీగా పట్టుకొని హత్య చేశారు.. కైథల్‌లోని మొహ్నా గ్రామానికి చెందిన యువరాజ్ (18).. 12వ తరగతి ఉత్తీర్ణుడయ్యాడు. కుటుంబాన్ని పోషించుకునేందుకు అమెరికా వెళ్లే క్రమంలో హరియాణాకు చెందిన ముగ్గురు ఏజెంట్లకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించాడు. యువరాజ్‌ను క్షేమంగా అమెరికా చేర్చుతామని కుటుంబ సభ్యులకు ఏజెంట్లు మాట ఇచ్చారు. కొన్ని నెలల తర్వాత యువరాజ్‌ను, మరో యువకుడిని గ్వాటెమాలాలో బందీగా ఉంచినట్లు కుటుంబ సభ్యులకు వీడియోలు వచ్చాయి. ఇటీవల మానవ అక్రమ రవాణాదారుల(డంకర్ల)లో ఒకరు యువరాజ్ కుటుంబాన్ని రూ.3 లక్షలు చెల్లించాల్సిందిగా బెదిరించాడు. డబ్బు చెల్లించిన తర్వాత యువరాజ్‌కు సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం, ఫొటోలు పంపించాడు. ట్రావెల్ ఏజెంట్లకు, డంకర్లకు కలిపి మొత్తంగా రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మారింది కొంతే.. మారాల్సిందెంతో!





- పరిశ్రమలు, ఐటీ రంగం రావాలని కోరుకుంటున్న పట్నా యువతరం
- అలాంటి వారికే ఓటేస్తామని స్పష్టీకరణ
- ఇప్పటికీ ఇతర నగరాలకు వలసే..

దేశంలోని ఇతర నగరాలకు భిన్నంగా ఉండే బిహార్ రాజధాని పట్నాలో ఒకప్పుడు పరిస్థితి భయం భయంగా ఉండేది. కిడ్నాప్‌లు, హత్యలతో అట్టుడికేది. బలవంతపు వసూళ్లకు కేంద్రంగా ఉండేది. ఉపాధి ఎలాగూ ఉండేది కాదు.. వ్యాపారం చేసుకోవాలన్నా జనం భయపడేవారు. గత కొన్నేళ్లుగా ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. ఒకప్పుడు సాయంత్రమైతే నగరం బోసిపోయేది. కానీ ఇప్పుడు సాయం సంధ్యవేళల్లో జనం గంగా నదీ తీరాన సేదతీరుతున్నారు. రాత్రుళ్లు పట్నా మెరీన్ డ్రైవ్‌గా పిలిచే ఆ ప్రాంతంలో వెలుగుజిలుగుల మధ్య ఆహ్లాదంగా గడుపుతున్నారు. కానీ ఇప్పటికీ ఈ నగరం ఎంతో మారాల్సి ఉందని అంటున్నారు అక్కడి యువతరం. పరిశ్రమలు రావాలని, ఐటీ రంగం వేళ్లూనుకోవాలని, స్థానికంగానే ఉపాధి లభించాలని వారు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఇతర నగరాలకు వలస వెళ్లి చదువు కోవాల్సి వస్తోందని, ఉద్యోగాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అలాంటి హామీలిచ్చే నేతలకే ఓటేస్తామని స్పష్టం చేస్తున్నారు. పట్నాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి.

● గత ఎన్నికల్లో పట్నాలోని 9 నియోజకవర్గాల్లో మహాగఠ్‌బంధన్, 5 చోట్ల ఎన్డీయే విజయం సాధించాయి.

అతి పెద్ద పల్లెటూరు నుంచి..

బిహార్‌లో 90శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటారు. పట్టణాలు, నగరాలున్నా అవీ దాదాపుగా గ్రామీణ వాతావరణాన్నే పోలి ఉంటాయి. సరైన రోడ్లు, సౌకర్యాలుండవు. ఒక్క రాజధాని పట్నానే రాష్ట్రంలో అతి పెద్ద నగరంగా ఉంటుంది. అదీ గతంలో అతి పెద్ద పల్లెటూరుగా ఉండేది. నీతీశ్ అధికారంలోకి వచ్చాక ఆ నగరం రూపురేఖలను మార్చారు. మాల్స్ వచ్చాయి. గంగా నదీ తీరాన్ని అభివృద్ధి చేశారు.

బయటికి ఎందుకు వెళ్లాలి?

రాష్ట్రాన్ని వదిలేసి చదువులు, ఉపాధి కోసం బెంగళూరు, నొయిడా, చెన్నైవంటి నగరాలకు ఎందుకు వెళ్లాలని పట్నాలోని యువత ప్రశ్నిస్తోంది. బిహార్‌లో ఇంకా విద్యా వ్యవస్థ మెరుగుపడలేదనేది వారి ఆరోపణగా ఉంది. అయితే విచిత్రంగా ఈ ప్రశ్నలను వారు నీతీశ్‌నే అడుగుతున్నారు. కొద్దో గొప్పో అభివృద్ధి చేసిన ఆయనే ఇవీ చేయాలని వారు కోరుకుంటున్నారు. నీతీశ్ హయాంలో 3 రకాల అభివృద్ధి జరిగిందనేది పట్నా వాసుల అభిప్రాయం. శాంతి భద్రతలు, విద్యుత్తు-రోడ్లు-ఫ్లైవోవర్లు, మహిళల సాధికారత కోసం ఆయన కృషి చేశారని నమ్ముతున్నారు.

● గతంలోని యాదవ్‌రాజ్ వ్యవస్థను తేజస్వీ యాదవ్ ఇప్పటికీ అడ్డుకోలేకపోతున్నారని, యాదవ్-ముస్లింలు ఒకవైపు, మిగతా వారంతా మరోవైపు అన్నట్లుగా ఉన్న పరిస్థితిని ఆయన మార్చలేకపోతున్నారని యువత అభిప్రాయపడుతున్నారు.

● 'నీతీశ్ హయాంలో రోడ్లు, మౌలిక వసతులు బాగుపడ్డాయి. విద్యుత్తుకోతలు తగ్గాయి. కానీ బిహార్‌కు టెక్ పార్కులు, కంపెనీలు రావాలి' అని పట్నా నుంచి చెన్నై వెళ్లి ఉద్యోగం చేస్తున్న ఓ యువతి అభిప్రాయపడ్డారు. మంచి చదువులు కావాలని, ఉద్యోగాలు స్థానికంగా లభించాలని కోరుతున్నారు.

● మహిళలకు భద్రత కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను నీతీశ్ కల్పించారని, ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా మరింత ఎదగాలని ఒడిశాలో చదువుకుంటున్న విద్యార్థిని అభిప్రాయపడ్డారు.

● రాష్ట్రం కోసం తేజస్వీ మాట్లాడుతున్న తీరు తనను ఆకట్టుకోలేదని, ఆయన అధికారంలోకి రావాలనుకుంటే మరింతగా చేయాల్సి ఉందని పుణెలో పనిచేస్తున్న యువతి స్పష్టం చేశారు.

● కొత్త ముఖం రావాలని 25 ఏళ్ల యువతి ఒకరు అభిప్రాయపడ్డారు. మనం ఇంకా పెన్షన్ల పెంపు, సబ్సిడీల గురించే ఆలోచిస్తున్నామని, దీర్ఘకాల ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు.

● మార్పు కోరుకుంటున్నామని, అయితే సమర్థులు ఎవరూ లేరనిపిస్తోందని మరో యువతి అభిప్రాయపడ్డారు.

– నేషనల్ డెస్క్

రాజ్‌భవన్‌లో వివిధ రాష్ట్రాల అవతరణ వేడుకలు

● పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో శనివారం నిర్వహించిన ఏక్ భారత్ – శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో గవర్నర్ అబ్దుల్ నజీర్

ఈనాడు, అమరావతి: వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అవతరణ వేడుకలను శనివారం సాయంత్రం రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. 'ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్'లో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయా రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. "భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, మతం ఇవన్నీ ఐక్యత అనే దారంతో ముడిపడి ఉన్నాయి" అని గవర్నర్ వ్యాఖ్యానించారు. ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హరియాణా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతాలైన దిల్లీ, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, చండీగఢ్, పుదుచ్చేరి అవతరణ వేడుకలను ఈ సందర్భంగా నిర్వహించారు. జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ అవతరణ శుక్రవారం అయినప్పటికీ ఆ వేడుకలనూ శనివారం ఇతర రాష్ట్రాలతోపాటు రాజ్‌భవన్‌లో నిర్వహించారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యా సంస్థల్లో చదువుతున్న ఆయా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వేడుకల్లో పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు.

ఆయుష్ విభాగంలో 107 ఉద్యోగాల భర్తీకి చర్యలు

ఈనాడు, అమరావతి: ఆయుష్ విభాగంలో 107 ఖాళీల భర్తీకి ఆంధ్రప్రదేశ్ వైద్యసేవల నియామక బోర్డు (ఏపీఎంఎస్ఆర్‌బీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. జాతీయ ఆయుష్ మిషన్ కింద ఈ ఖాళీలను భర్తీ చేయనుంది. ఒప్పంద పద్ధతిలో స్టేట్ ప్రోగ్రాం అధికారి, ఫైనాన్స్ మేనేజర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున, జిల్లా ప్రోగ్రాం అధికారి పోస్టులు 26, సైకియాట్రిస్ట్ పోస్టులు 3, ఆయుర్వేద వైద్య పోస్టులు 51, హోమియోపతి వైద్య పోస్టులు 15, యునానీ వైద్య పోస్టులు 6 భర్తీ చేయనున్నారు. పొరుగు సేవల కింద నాలుగు యోగా ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులు భర్తీ చేస్తారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎంఎస్ఆర్‌బీ మెంబర్ సెక్రటరీ ఎం.వి. సూర్యకళ తెలిపారు.

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని వినతి

ఈనాడు, అమరావతి: ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణ, మే నెల పెండింగ్ జీతాల చెల్లింపు సమస్యలపై సీఎం చంద్రబాబుకు కాంట్రాక్టు లెక్చరర్స్ ఐకాస ఛైర్మన్, కోఛైర్మన్‌లు కుమ్మర్కుంట సురేశ్, కల్లూరి శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. "ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి. రెగ్యులరైజేషన్‌కు ఇచ్చిన జీఓ-114 విడుదలై రెండేళ్లు అవుతోంది. కాంట్రాక్టు లెక్చరర్లకు 12 నెలల వేతనం ఇవ్వాలని 2018లో ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2024, 2025లో మే నెల జీతాలు ఇవ్వలేదు. వీటికి సంబంధించిన దస్త్రం సీఎంఓలో ఉంది" అని తెలిపారు.

బెంగళూరులో రేవ్ పార్టీ

● పోలీసుల దాడితో కలకలం

రామనగర, న్యూస్‌టుడే: బెంగళూరు నగరానికి చేరువలో, రామనగర శివార్లలోని కగ్గలిపురలో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న ఒక హోంస్టేపై సీసీబీ పోలీసులు శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో దాడి చేశారు. ఆ సమయంలో అక్కడున్న 135 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో 35 మంది యువతులు ఉన్నారు. 135 మందిలో 102 మంది మాదక ద్రవ్యాలు, మద్యం సేవించినట్లు గుర్తించారు. వీరందరినీ రామనగర జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. విచారణకు పిలిచిన సమయంలో హాజరు కావాలని సూచించి విడిచిపెట్టారు. ఈ హోంస్టే సుహాస్ గౌడ అనే వ్యక్తికి చెందినదని కగ్గలిపుర ఠాణా పోలీసులు తెలిపారు.

రవాణా రంగానికి అంబుడ్స్‌మన్‌ను నియమించాలి

● ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు

ఈనాడు, అమరావతి: రోడ్డు రవాణా రంగానికి చెందిన వివిధ సమస్యల పరిష్కారానికి కేంద్రం ప్రత్యేక అంబుడ్స్‌మన్‌ను నియమించేలా చూడాలని అఖిల భారత మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) దక్షిణాది రాష్ట్రాల జోన్ అధ్యక్షులు, ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు కోరారు. కోల్‌కతాలో జరుగుతున్న ఏఐఎంటీసీ మేనేజింగ్ కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షులు హరీష్ సబర్వాల్‌కు ఈ మేరకు వినతి అందజేసినట్లు ఈశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వాహనం సొంత రాష్ట్రంలో హరిత పన్ను చెల్లించాక, వేరొక రాష్ట్రానికి వెళ్లాక అక్కడ కూడా ఆ పన్ను చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై తగిన సర్క్యులర్ జారీ చేయించాలని కోరారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద ఉండే టోల్‌ప్లాజాల్లోని వేయింగ్ మెషీన్లు ఎక్కువ బరువు చూపిస్తున్నాయని, దీనివల్ల రవాణాశాఖ అధికారులు ఓవర్ లోడింగ్ కేసులు నమోదు చేస్తున్నారని వాపోయారు. వేయింగ్ మెషీన్లలో కచ్చితత్వం ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు ఈశ్వరరావు తెలిపారు.

అమరావతి శిల్ప సంపదను వెనక్కి తేవాలి

● జాస్తి వీరాంజనేయులు

అమరావతి, న్యూస్‌టుడే: బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న అమరావతి శిల్ప సంపదను ఇక్కడికి తెచ్చేందుకు సీఎం చంద్రబాబు లండన్ పర్యటన నేపథ్యంలో చర్చలు జరపాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు ఆయన చంద్రబాబుకు ఓ లేఖ రాశారు. గతంలో లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న శిల్ప సంపదను చంద్రబాబు తిలకించారని, మరోసారి ఆ మ్యూజియాన్ని సందర్శించి శిల్ప సంపదను అమరావతికి తెప్పించేలా అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు.



తుపాను సమయంలో విశేష సేవలు అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులను మొంథా ఫైటర్లుగా గుర్తిస్తూ... ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కరించి ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందించారు. మంత్రులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌లో పదోన్నతుల పండగ

- 1,500 మందికి పైగా కార్యదర్శులకు ఉద్యోగోన్నతి
- రెండేళ్ల కాలపరిమితిని ఏడాదికి సవరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: పంచాయతీరాజ్‌శాఖలో పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పదోన్నతులకు కనీస అర్హత రెండేళ్ల నుంచి ఏడాదికి సడలిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఒకేసారి 1,500 మందికిపైగా పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి లభించనుంది. వీరిలో గ్రేడ్-1 కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్లు 660 మంది డిప్యూటీ ఎంపీడీవోలుగా, మిగతా కార్యదర్శులు ఇప్పుడున్న గ్రేడ్ నుంచి అంతకంటే పైగ్రేడ్‌కు వెళ్లనున్నారు. పంచాయతీ కార్యదర్శులకు భారీగా పదోన్నతులు కల్పించడం ఇదే మొదటిసారి.

● గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులుగా డిప్యూటీ ఎంపీడీవోలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలాల్లో ప్రస్తుతం ఉన్న వారిని కేటాయించడం ద్వారా ఖాళీలు ఏర్పడే అవకాశం ఉందని గమనించిన ప్రభుత్వం.. అర్హత కలిగిన గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు, జిల్లా, మండల పరిషత్, జిల్లా పంచాయతీ కార్యాలయాల్లో సీనియర్ అసిస్టెంట్లకు కలిపి 660 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది.

● ఒక క్యాడర్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలంటే నిబంధనల ప్రకారం ఇప్పుడున్న స్థానంలో రెండేళ్లపాటు విధిగా పని చేయాలి. కూటమి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి పోస్టులను కొన్నింటిని ఏడాది క్రితం పదోన్నతుల ద్వారా భర్తీ చేసింది. రెండేళ్లు పూర్తవ్వని కారణంగా 474 మంది కార్యదర్శులకు పదోన్నతులు కల్పించే విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి.

● పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. సమస్యకు పరిష్కారంగా రెండేళ్ల కాలపరిమితిని ఏడాదికి తగ్గించేలా నిబంధనల్లో సవరణల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించడంతో పదోన్నతులకు మార్గం సుగమం అయింది

ప్రైవేటు ఆలయాలపై ప్రత్యేక దృష్టి

● దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

ఈనాడు, అమరావతి: కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి సొంత నిధులతో నిర్మించి నిర్వహిస్తున్నారని, దీనికి దేవాదాయ శాఖతో ఎటువంటి సంబంధం లేదని ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 2 వేల మంది భక్తుల రద్దీని మాత్రమే ఆ ఆలయం తట్టుకునే అవకాశం ఉండగా, 25 వేల మంది తరలిరావడంతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు. తొక్కిసలాట జరిగి భక్తులు చనిపోవడం బాధాకరమని తెలిపారు. పెద్దఎత్తున భక్తులు వస్తారనే సమాచారాన్ని దేవాదాయ శాఖ అధికారులకు, అక్కడి జిల్లా అధికారులకు ఆ ఆలయం నిర్మించిన వ్యక్తి తెలియజేయలేదని చెప్పారు. ఇకపై ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యమందించండి

● అధికారులకు గవర్నర్ ఆదేశం

ఈనాడు, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు మృతి చెందడంపై గవర్నర్ అబ్దుల్ నజీర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని గవర్నర్ శనివారం ఆదేశించారు.

తొక్కిసలాట ఘటన బాధాకరం: సీపీఐ

కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఓ ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు. "బాధితులకు తగిన పరిహారం, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని ప్రభుత్వాన్ని కోరారు.

● కాశీబుగ్గ ఘటనలోని మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాశీబుగ్గ ఘటనపై సీపీఎం దిగ్భ్రాంతి

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటలో పలువురు మృతి చెందడంపై సీపీఎం రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల్లో మహిళలు, చిన్న పిల్లలు ఉండటం విచారకరమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు, గాయపడిన భక్తులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు.

బాధితులను ఆదుకుంటాం

కాశీబుగ్గలో చోటుచేసుకున్న ఘటన దురదృష్టకరం. భక్తులు అధిక సంఖ్యలో రావడంతోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. విషయం తెలియగానే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. బాధిత కుటుంబాలను, క్షతగాత్రులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

– జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

'తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఆలయాల్లో భక్తుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. ఘటనపై దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'.

– సాదినేని యామినీ శర్మ, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి

భక్తుల మృతి బాధాకరం

'ఆలయానికి వచ్చిన భక్తులు తొక్కిసలాటలో మృతిచెందడం బాధాకరం. ఇది ప్రైవేటు ఆలయం. ఈ అంశంలో రాజకీయాలు తగదు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి.'

– లంకా దినకర్, 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్

ప్రభుత్వం బాధ్యత వహించాలి: రామచంద్ర యాదవ్

కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత వహించాలని బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా జరిగిన ఇలాంటి అన్ని ఘటనలకూ బాధ్యత వహిస్తూ దేవాదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పదవీ విరమణ చేసినా మళ్లీ కొనసాగింపు

- జలవనరులశాఖ ఈఎన్‌సీకి మరో ఏడాది గడువు పెంపు
- ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో అనుభవం లేకున్నా అవకాశం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ కె.నరసింహమూర్తికి శుక్రవారం పదవీ విరమణ ఉండగా ఆయనకు మరో ఏడాది పాటు అదే పోస్టులో కొనసాగే అవకాశం లభించింది. ఈ మేరకు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. పోలవరం చీఫ్ ఇంజినీరుగానూ ఇంతకాలం ఆయనే వ్యవహరించారు. రెండు పోస్టుల్లోనూ ఉన్నారు. ప్రస్తుతం పోలవరం సీఈ పోస్టుపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ఎక్కువ కాలం పని చేసిన అనుభవం నరసింహమూర్తికి లేదు. పైగా ఆయన మెకానికల్ ఇంజినీరు. ఎక్కువ కాలం వాలంతరీలో.. అంటే ఇంజినీర్ల శిక్షణ సంస్థలో, ఆ తర్వాత ఆయకట్టు అభివృద్ధి సంస్థలో పని చేశారు. సర్వీసులో సింహభాగం ఆయన ఆఫీసు కార్యకలాపాల్లోనే ఉన్నారని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో పలు సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. రాష్ట్ర స్థాయిలో కీలకమైన స్థానం ఇది. అలాంటి పోస్టులో ప్రాజెక్టుల్లో ఎక్కువ కాలం పని చేయని అధికారిని నియమించడం సాధారణంగా వాంఛనీయం కాదు. కానీ సర్వీసు నిబంధనల్లో అలాంటివి ఏమీ లేవని.. కీలక స్థానాల్లో పోస్టింగ్ ఇచ్చే క్రమంలో ఈ అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని గతంలో ఈఎన్సీ (పాలన)గా పని చేసిన నిపుణులు పేర్కొంటున్నారు. పైగా ఆయన ఈఎన్సీగా ఇంతకాలం పనిచేసి పదవీ విరమణ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మెకానికల్ ఇంజినీర్‌ను ఇంజినీర్ ఇన్ చీఫ్ పోస్టులో ఏడాది పాటు మళ్లీ కొనసాగించాల్సిన అవసరం ఏమొచ్చిందనేది చర్చనీయాంశమవుతోంది. ఈ అంశాన్ని ప్రస్తుతం ఇంజినీర్ ఇన్ చీఫ్ (పాలన) ప్రతిపాదిస్తే.. ఆ ఫైలును స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి సానుకూలంగా సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనలోని లోపాలను ఆ కమిటీ ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదనేది ప్రశ్నార్థకమవుతోంది.

పదవీ విరమణ చేసిన మరో ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు పోస్టు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర జలవనరుల శాఖలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (కమిషనర్ ఆఫ్ టెండర్లు) పోస్టులో ఉన్న ఎస్.కె.వెంకటాచార్యులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆయనను జలవనరుల శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులో ఏడాది పాటు నియమిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శనివారం ఆదేశాలిచ్చారు. ఆయన సేవలను ప్రస్తుతం జాయింట్ సెక్రటరీ (టెక్నికల్)గా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. స్క్రీనింగ్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

4న తెదేపా క్రమశిక్షణ కమిటీ ముందుకు కొలికపూడి, కేశినేని

ఈనాడు, అమరావతి: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)లు ఈ నెల 4న మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఇద్దరితో ఒకేసారి కాకుండా వేర్వేరుగా మాట్లాడనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీనివాసరావును, సాయంత్రం నాలుగు గంటలకు కేశినేని చిన్నిని హాజరు కావాల్సిందిగా ఇప్పటికే వారికి సమాచారం అందించారు. సీఎం చంద్రబాబు లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన అనంతరం క్రమశిక్షణ సంఘం ఆయనకు నివేదిక ఇవ్వనుంది.

రాత్రికి రాత్రే పంట కోల్పోవడం హృదయ విదారకం

● మొంథా తుపాను నష్టంపై 'ఎక్స్'లో రాహుల్ ట్వీట్

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: నెలల తరబడి పగలనక రాత్రనక అవిశ్రాంతంగా పని చేసిన రైతులు.. రాత్రికి రాత్రే తమ పంట మొత్తాన్ని కోల్పోవడం హృదయ విదారకమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మొంథా తుపానుతో నష్టపోయిన రైతుల కష్టాలపై ఆయన ఎక్స్‌లో స్పందించారు. ఏపీలో మొంథా తుపాను సృష్టించిన విధ్వంసం అనేక జిల్లాల్లో తీవ్ర నష్టాలను మిగిల్చిందన్నారు. ఇళ్లను, జీవనోపాధిని, ప్రియమైన వారిని కోల్పోయిన ప్రతి ఒక్కరికీ సానుభూతి తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తోందని.. ప్రజల కష్టాలు వింటూ తుపాను నష్టాన్ని అంచనా వేస్తోందన్నారు. విధ్వంసం తీవ్రత దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రాహుల్ కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి

● పలు రాష్ట్రాలకు ప్రధాని మోదీ కూడా..

దిల్లీ: అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పంజాబ్, దిల్లీ, అండమాన్ నికోబార్, పుదుచ్చేరిలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అందించిన సేవల్ని కొనియాడారు. ఈ రాష్ట్రాల్లోని ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అభివృద్ధి ప్రస్థానంలో సరికొత్త మైలురాళ్లను ఈ రాష్ట్రాలు చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఛత్తీస్‌గఢ్ 25వ అవతరణ ఉత్సవాలకు హాజరైన ప్రధాని మోదీ. పలు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షల సందేశాలు ఇస్తూ 'ఎక్స్' వేదికగా స్పందించారు. కర్ణాటక ప్రజల్లో ఎంతో స్ఫూర్తి, నైపుణ్యం కనిపిస్తాయని.. సంస్కృతి, సాహిత్యం, సంగీతాలకు అది కాణాచి అని కొనియాడారు. సృజనాత్మకత, నవకల్పనలకు కేరళ నిలయమని అన్నారు. దేశానికి గుండె వంటి మధ్యప్రదేశ్ ఇప్పుడు అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతూ అందరి కలల్ని నెరవేర్చేందుకు సిద్ధమవుతోందన్నారు. రైతుల కఠోరశ్రమ, సైనికుల ధైర్యసాహసాలకు హరియాణా ప్రసిద్ధి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ ఎంతో ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉన్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.

ఉద్యోగులపై చేయి చేసుకున్న చిత్తూరు సంయుక్త కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

● ఏపీసీటీఎస్ఏ అసోసియేషన్ తీర్మానం

ఈనాడు, అమరావతి: దళిత ఉద్యోగులపై చేయి చేసుకున్న చిత్తూరు సంయుక్త కమిషనర్ రఘునాథరెడ్డిని తక్షణం సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలని ఏపీ కమర్షియల్ ట్యాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీసీటీఎస్ఏ) డిమాండ్ చేసింది. విజయవాడలో శనివారం ఆ సంఘ సమావేశం నిర్వహించారు. ఇందులో పలు తీర్మానాలు చేసినట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఆర్ సూర్యనారాయణ, రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఉద్యోగులకు పదోన్నతి అధికారుల దయ, మంత్రి భిక్ష కాదు. ముహూర్తం పేరుతో ఏడాదిగా నిలిపివేసిన అన్ని తరగతుల అన్ని కేడర్లలో పదోన్నతులు తక్షణం ఇవ్వాలి. స్థానిక రిజర్వేషన్ల మేరకు యూనిట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ పరిధిలోనే ఉద్యోగం చేయాలి. ఆ ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు చేయాలి. ప్రాంతీయ కార్యాలయాల వ్యవస్థను రద్దు చేయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచక విధానాలు, వాటి వల్ల జరిగిన విధ్వంసంపై సమీక్ష జరగాలి" అని తీర్మానించినట్లు వారు వెల్లడించారు. వాణిజ్య పన్నుల శాఖలో అహంకారపూరితంగా జరుగుతున్న పాలనా వ్యవహార శైలికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శికి సోమవారం నోటీసు ఇవ్వనున్నట్లు చెప్పారు.

తెదేపా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

ఈనాడు, అమరావతి: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే నినాదంతో పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పార్టీ నేతలు గుర్తుచేశారు.

సమ్మె కాలాన్ని పని దినాలుగా గుర్తించాలి

● ఏపీ పీహెచ్‌సీ వైద్యుల సంఘం

ఈనాడు, అమరావతి: డిమాండ్ల సాధనకు 23 రోజుల పాటు చేసిన సమ్మె కాలాన్ని పని దినాలుగా గుర్తించాలని రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం (ఏపీపీహెచ్‌సీడీఏ) అధ్యక్షుడు డాక్టర్ బి.రవీంద్రనాయక్, ప్రధాన కార్యదర్శి కిశోర్, కోశాధికారి వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ వైద్య విద్యలో అన్ని క్లినికల్ స్పెషాలిటీల్లో ఇన్ సర్వీసు కోటా 20 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంపై శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఏపీకి చెందిన వారిని స్థానికులుగా గుర్తించి పీజీ వైద్య విద్యలో అవకాశాలు కల్పించాలని, సకాలంలో పదోన్నతులు, గిరిజన అలవెన్సులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి సోదరుల కస్టడీకి పిటిషన్

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి జనార్దనరావు (ఏ1), అతడి సోదరుడు జగన్మోహనరావు (ఏ2)లను మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో పోలీసులు శనివారం పిటిషన్ దాఖలు చేశారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందని, ఐదు రోజులు కస్టడీకి అనుమతించాలని కోరారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదుల కౌంటర్ దాఖలుకు కోర్టు నోటీసులు జారీచేస్తూ 3వ తేదీకి విచారణను వాయిదా వేసింది.